# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, డిసెంబరు 13, 2005

12 వ శా. స. V స. వాల్యూం -- IX నంబరు --2

శక సంవత్సరము - 1927, అగ్రహాయణం - 22

## TUESDAY, THE 13th DECEMBER, 2005

**12 L.A. V S. VOL-- IX No. - 2**

22 **- Agrahayan , 1927 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>శ్రీమతి కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. అశోక్‌రావు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

# ( పన్నెండవ శాసనసభ)

## ( ఐదవ సమావేశము : ఎనిమిదవరోజు )

## మంగళవారము, డిసెంబరు 13, 2005

## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము –1)
4. ప్రభుత్వ బిల్లులు
   1. 2005, ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా ఉపాధ్యాయుల, ఇతర ఉద్యోగుల (ప్రస్తుతమున్న కేడర్ల రద్దు, నియామకం, సర్వీసు నిబంధనల క్రమబద్ధీకరణ)( సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

5. సభా కార్యక్రమము

6. ప్రభుత్వ బిల్లులు

1. 2005, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయము (సవరణ) బిల్లు
(2005/ఎల్.ఎ.బిల్లు నెం.42 )

2. 2005, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు, ఉద్యోగములపై పన్ను, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోకి మోటారు వాహనముల ప్రవేశము పై పన్ను, ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోకి సరకుల ప్రవేశముపై పన్ను విధింపు చట్టముల (సవరణ) బిల్లు
(2005/ఎల్.ఎ.బిల్లు నెం.37)

3. 2005, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు, ఉద్యోగులపైపన్ను ( సవరణ) బిల్లు
(2005/ఎల్.ఎ.బిల్లు నెం.38 )

4. 2005, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు
(2005/ఎల్.ఎ.బిల్లు నెం.39 )

5. 2005, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులములు, అనుసూచిత జన జాతుల కమీషను (సవరణ) బిల్లు
(2005/ఎల్.ఎ.బిల్లు నెం.41 )
(ఆమోదించబడినవి )

7. అనధికార తీర్మానము

1. 2005, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (రెండవ సవరణ) ఆర్డినెన్స్ (ఆర్డినెన్స్ నెం.26/2005)ను నిరాకరిస్తూ

8. ప్రభుత్వ బిల్లు

6. 2005, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (రెండవ సవరణ) బిల్లు
(2005/ఎల్.ఎ.బిల్లు నెం.44)
(ఆమోదించబడినది )

&&&&&&&&&&

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

(The House met at 8.30 A.M of the Clock of the House and the Hon'ble Speaker was in the Chair.)

MR. SPEAKER: I have received adjournment motions. The Adjournment Motion given notice of by Sri T. Devender Goud and others regarding input subsidy to be given to the farmers, who lost their crops due to recent floods in the State in particular Ananthapur District is disallowed.

The Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding providing job opportunities to the Non-Telangana region people violating Presidential Order is disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding indiscriminate lathi charge by the Police on Toddy tappers in Hyderabad on 12.12.2005 while they were agitating peacefully for withdrawal of G.O. Ms. No. 767 and other demands is disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding agitation among the farmers for providing remunerative price to the agricultural produce in view of the expected high yields on account of good monsoon is disallowed.

The Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding regularisation of all D.S.C teachers is disallowed.

We go to the Question Hour. Q.No. 4197.

MR. SPEAKER: That issue is also raised yesterday. We are taking up the Question Hour. That issue was raised yesterday in the Zero Hour. మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను చదివి వినిపించాను. దానిని డిజలవ్ చేయడం జరిగింది. మీకు 304 కింద అవకాశం ఇవ్వడం జరుగుతుంది. మీకిచ్చిన అవకాశాన్ని అప్పుడు ఉపయోగిరిచుకోండి. You can utilize. Vijayarama Rao garu, you have been raising the same issue every day in different forms.

(Interruptions)

I have already told you and advised you. We will take up the question hour. Again, the questions will be postponed if you lose the time.

(Interruptions)

Why all this when I have already disallowed the adjournment motions.

నిన్న కూడా ఈ విధంగానే చేశారు. మళ్లీ ఈ రోజు అదే విధానం . ఇది మంచి పద్ధతి కాదు.

( ప్రతి పక్ష సభ్యులందరూ తమ సీట్లలో నిలబడి సభకు అంతరాయం కల్పించారు. ప్ల కార్డులను ప్రదర్శించారు.

' రాష్ట్రపతి ఉత్తర్వుల ఉల్లంఘన రాజ్యాంగ ఉల్లంఘన ''

' గిర్‌గ్లానీ నివేదికను అమలు చేయాలి '

' గీత కార్మికులపై పోలీసుల దౌర్జన్యం నశించాలి. '

' జి.ఓ. 137 ను వెంటనే రద్దు చేయాలి . ' )

మిస్టర్ స్పీకర్ : నిన్న కూడా ఈ విధంగానే సభకు అంతరాయం కల్పించారు. విజయ రామారావు గారూ ఏమిటండీ ఇది. Why the placards? Yesterday I advised you.

(Interruptions)

మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. దానిని నేను డిజలవ్ చేశాను. మీరు నిన్న కూడా ఇలాగే చేశారు. మీరు నన్ను మీట్ అయి విషయాలు చెప్పండి. You come and meet me in my chambers. ఏ విధంగా రావాలో నేను అడ్వైజ్ చేస్తాను. It will not be allowed. I am sorry. We will take up the Question Hour. Yes. You give me notice. You can utilize other options. You give me notice and I will examine. నోముల నర్సింహయ్య గారూ నిన్న మీరు జీరో అవర్‌లో మెన్షన్ చేశారు. You have already mentioned the issue yesterday. గవర్నమెంటు సమాధానం 3 లేక 4 రోజులలో వస్తుంది. నిన్న మీరు ఈ ఇష్యూ గురించి లేవనెత్తారు. You have already mentioned it. How can one issue come up every day?

(Interruptions)

నిన్న ఇదే ఇష్యూ మీరు ఇక్కడ చెప్పారు, మొన్న ఇలాగే చేశారు. 304లో వస్తుంది. అందులో తీసుకుంటామని చెప్పారు. You take action. You give me different notice. what is that? I have already told you. It is not done. You have raised the same issue yesterday. I have already advised you. మీకు అవకాశం వచ్చినప్పుడు ఉపయోగించుకోండి. You can use other options. We will take it up.

(Interruptions)

I have already advised you. Vijayarama Rao garu I have already advised you. You have other options. I have already advised you. I am sorry. You can raise the matter during Zero-Hour.

(Interruptions)

We will take it up. We have already lost seven to eight minutes. We cannot lose the time every day. Only some questions will be answered and other questions will be postponed. You mentioned the same thing yesterday. Narasimhaiah garu, how can the same issue be repeated every day? ఇప్పటికి 7, 8 నిమిషాలు సభా సమయం లాస్ అయింది. మీరు నిన్న కూడా ఇదే విధంగా సభలో మెన్షన్ చేశారు. మీరు చెప్పిన దానికి , మరో విధంగా రావలసిందిగా నేను చెప్పాను. You take further action if you are not satisfied. It cannot be done like that.

(Interruptions)

If adjournment motions are given like this every day I have to rethink. If this is the case all the questions will be postponed. I am sorry. We do not lose time like this.

(Interruptions)

I have already advised you. You can take it up during Zero-Hour.

(Interruptions)

Nothing will go on record. We are in a state of disruption. Nothing will go on record.

(Interruptions)

I am not disputing the seriousness. I have already told you a way out. I am sorry.

(Interruptions)

జీరో అవర్ వస్తుంది. దానిలో మీరు చెప్పండి. You can take it up during Zero-Hour. You can raise it. I am sorry. There is a huge agenda today. There are two short notice questions. Please take your seats.
ఉ.8.40

MR. SPEAKER:మీకు ఒకవేళ రాదు, అంశం ఇంపార్టెంటు అనుకుంటే You use other options. You meet me in my chambers. I will find a way out.

(Interruptions)

I have already told about it. You cannot come to the House in this form. ఈ ఇష్యూకు మార్గాలు ఉన్నాయి

(Interruptions)

I am suggesting. I have already told you. ఆ మార్గాలు మీరు వినియోగించుకోవచ్చు If you do not use it I cannot help. I have already suggested it. Take your seats. You meet me in my chambers. You kindly meet me in my chambers. I will find a way out. Please take your seats. I have already suggested the same thing to you. Nothing goes on record.

(Interruptions)

I have already told you Vijayarama Rao garu. Yesterday you spent 10 to 15 minutes like this. This is not proper. I am sorry.

(Interruptions)

Will you listen to what I am saying? Please listen. Vijayarama Rao garu, this issue you have raised in different forms yesterday including adjournment motions which are not supposed to be done. I have already suggested. ఈ ఇస్యూ ఏవిధంగా టేకప్ చేయాలి.

(Interruptions)

You lose time. I have already told you. You lose time and I am sorry. I have already told you. You are at liberty. I want to find a way out. I have already told and suggested to you how it would come up. I am sorry. You meet me in my chambers. I am suggesting a way out. You meet me in my chambers. We cannot fix up agenda in this House. We will find a way out. I am trying to find a way out. You meet me in my chambers. I will find a way out and try to see that it will come up in discussion. మళ్లీ చర్చ పెట్టమంటే ఎట్లా వస్తుంది Please take your seats. Vijayarama Rao you meet me in my chambers and I will find a way out. నేను మార్గాన్ని చూపిస్తున్నాను That we will decide. We have t o decide. It cannot be decided here.

(Interruptions)

We are going to Question Hour. I have to close the Question Hour. అది మనం నిర్ణయం చేద్దాము You do not lose time. You meet me in my chambers and I will find a way out for all the issues raised here. Please take your seats. Q. No. 4197.

(Interruptions)

You have to discuss the matter in the House in a proper form. You have given adjournment motions. The issue will be solved through discussions and not through disruptions. When will the discussion take place you meet me in my chambers and I will find a way out. It is not done here. It is not in the larger interests of the House.

(Interruptions)

Please take your seats. We have already lost 15 minutes. You have to co-operate with the Chair. నేను ఆల్‌రెడీ మీకు చెప్పాను, మీకు మార్గం చూపించాను You utilize other options. Beyond this I cannot help. Kindly co-operate. Please resume your seats. Everything we are losing. You have to resume your seats. Now, we are taking the question hour. The question hour will close at a certain point of time and after that the rest of the questions will be deemed to have been answered if they are not answered. You have to co-operate. I have already suggested a way out. I am sorry. This is not proper. You come and meet me in my chambers.

(Interruptions)

Vijayarama Rao garu, I have already suggested. మీ అంశాన్ని ఏ రూల్ క్రింద టేకప్ చేయాలి, ఆల్‌రెడీ సజెస్టెడ్ అది ఎప్పుడు టేకప్ చేయాలి You meet me in my Chambers. I am telling time also.

(Interruptions)

It will come up. This is not the way. It will come up. Please resume your seats. What is that you want? What more do you want? I am telling the time by which it will be taken up.

(Interruptions)

Please meet me. No question of denying your opportunities. You will get opportunity. We lose 20 minutes. We are losing the question hour. ప్రశ్నోత్తరములు అందరు సభ్యులు ఉంటారు, మీ ఒపినియన్ చెప్పారు నేను దానికి మార్గం చూపించాను One party cannot hold the House like this. You have expressed your opinion. While disallowing the adjournment motion I have shown you a way out. What more do you want?

What more I can help? I am sorry. As a floor leader you have to co-operate with the Chair. I have already made it clear. I have already shown you a way out. You come and meet me in my chambers. The agenda has to be taken up. This is not the way how business can be taken up here. Already 20 minutes is wasted. You cannot waste the entire time of the House. You have made your point. Beyond this it is not proper. I am sorry. There are ten political parties in this House. There are SNQs. When I have already made it very clear you have to co-operate with the Chair.
ఉ.8.50

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్‌లో ఈవిధంగా మాట్లాడటం ఏమిటి when I make it very clear? You meet me in my Chambers. I will tell you when it will come up. This is not proper.

డా. జి. విజయరామారావు (స్టేషన్‌ఘన్‌పూర్): అధ్యక్షా, ఈ సభలో చర్చ తీసుకున్న తరువాత కూడా ప్రభుత్వం ఉల్లంఘిస్తుంటే ఎలా? గతంలో చర్చను లేవనెత్తాము. చర్చ జరిగినప్పటికీ ప్రభుత్వం స్పృహలేకుండా వ్యవహరిస్తోంది?

MR. SPEAKER: What more do you want ? This is not proper. I am sorry. Vijaya Rama Rao Garu, you are a Senior Member of this House. You have been a Member of Parliament also. You know how the business is conducted.

డా. జి. విజయరామారావు: గతంలో చర్చ జరిగినప్పుడే నిర్ణయం చేసినట్లు ప్రభుత్వం చెప్పలేదా?

MR. SPEAKER: The Government has come forward. If you are not satisfied with the reply, you have your options. You utilize those options. But this is not the way. I am sorry. We have already lost 20 minutes time. I am appealing to the Members not to hold the time of the entire House like this. This is not proper. You come and meet me in my Chambers. It will come up.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్ధిపేట): తెలంగాణా అంశం ఒక్కటైనా చర్చకు తీసుకున్నారా? 304, 72 వంటి నిబంధనలక్రింద నోటీసులు ఇచ్చాము. ఇక్కడ మేమెందుకు ఉన్నాము సర్? హౌస్ నడుస్తున్నప్పుడు ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌కు తూట్లుపొడుస్తూ సుమారు 25 మంది టీచర్స్‌ను ముఖ్యమంత్రిగారు ట్రాన్స్‌ఫర్ చేశారు. ముఖ్యమంత్రిగారే జి.ఓ. ఇప్పించారు. ఈవిధంగా అన్యాయం చేస్తుంటే ఎట్లా?

MR. SPEAKER: I will not allow. I have already mentioned. You please meet me during the tea break. I will find a way out. I am assuring you, I will find a way out. It will come up. Beyond this, I will not allow. Please take your seats. All these matters, we will take up. But not now.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నర్సింహారెడ్డిగారి మాట ఒకటి నేను విన్నాను. ఈ శాసనసభ సమావేశాలు ముగిసేలోపు పిలుస్తామన్నామని చెప్పారు. 21వ తేదీనాడు సమావేశం ఏర్పాటుచేయదలచి మీకు ఆహ్వానాలు కూడా పంపమని చెప్పాము.

(అంతరాయం)

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్): అసెంబ్లీ అయిన తరువాత ఎందుకు? అసెంబ్లీ జరిగేప్పుడే పిలుస్తామన్నారు. మాట తప్పుతున్నారు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోపు అని అన్నాను. 20వ తేదీవరకు బిజినెస్ చాలా హెవీగా ఉన్నది. కనుక శాసనసభ సమావేశాలు ముగియగానే ఇమ్మీడియెట్‌గా 21వ తేదీన ఏర్పాటుచేశాము. ఇది మాట తప్పటం కాదు. క్షమించాలి, మాటకు కట్టుబడి, మాటకు విలువనిచ్చి ఈవిధంగా చేయటం జరుగుతోంది.

MR. SPEAKER: Question No.4197. Please take your seats.

డా. జి. విజయరామారావు: పోతిరెడ్డిపాడు, పోలవరానికి సంబంధించి మంత్రిగారు చెప్పారు. గతంలో 610 జి.ఓ.పైన ముఖ్యమంత్రిగారు నిండు శాసనసభలో చాలా స్పష్టంగా చెప్పారు. అది ఇంప్లిమెంటేషన్‌కు నోచుకోకపోతే, రాష్ట్రపతి ఉత్తర్వులపై ప్రభుత్వానికి స్పృహలేకపోతే మేము ఎక్కడకుపోవాలి? మేమెక్కడ చెప్పాలి? ఎక్కడ లేవనెత్తాలి? ఎవరికి చెప్పాలి? ఎవరికి నివేదించాలి?

MR. SPEAKER : All these matters we will take up. But not now. You cannot hold the House like this. I am sorry. You come and meet me. I will find time for Discussion. I will show you under what Rule and when it will come up. It will be listed. We have to finish today's agenda. I am appealing to you Vijaya Rama Rao Garu, once again that the Government has made its stand very clear. As far as discussion on G.O. No.610 is concerned, you meet me in the Chambers. I will tell you when it will be taken up. But I cannot allow the discussion straight away. Your Adjournment Motion has been disallowed. You cannot hold the House like this. Can't you understand the sensitiveness? When I found a way out. What is this? Already 25 minutes have gone. Now you are losing the question hour. You meet me in my Chambers. You have to cooperate with the Chair.

శ్రీ టి. హరీశ్‌రావు: రేపు ఇస్తారేమో చెప్పండి.

MR. SPEAKER: It will be listed. రేపటి బిజినెస్ ఇప్పుడు చెప్పమంటారా? ఈరోజు ఎజెండా ఇంకా పూర్తికాలేదు. రేపటి బిజినెస్ ఇప్పుడే చెప్పమంటే ఎట్లా? ఈరోజు ఎజెండా పూర్తిచేయటానికి సహకరించండి.

డా. జి. విజయరామారావు: ఈ సభలో చాలాసార్లు చర్చించిన అంశాలే ఇంప్లిమెంట్‌చేయాలని అడుగుతున్నాము.

MR. SPEAKER: Why do you want to talk when it is not going on record. Please take your seats. How can you hold the entire House like this? You cannot take the time of the entire House with such disruptions. All important questions are there. One party cannot take away half an hour time like this. I am repeatedly suggesting you to meet me in my Chambers. You have to listen as to what the Chair says. I am sorry. Now, we have to have a re-look at the Adjournment Motions. This is not the right practice. You cannot behave like this. You meet me in my Chambers. I will let you know. Please take your seats now. That is enough.

(అంతరాయం)

డా. జి. విజయరామారావు: ఇక్కడ చర్చ చేశాము కదా సర్? ఇంకా ఎన్నిసార్లు చర్చిస్తాము సర్? చర్చ చేసినప్పటికీ ఏమి ఫలితం ఉంది? ఎన్నిసార్లు చర్చకు తీసుకుంటాము? ఇంప్లిమెంటేషన్‌కు నోచుకోకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్: మీరు లేవనెత్తిన అంశంపై ఎప్పుడు చర్చ టేకప్ చేద్దామో నిర్ణయిద్దాం.

శ్రీ టి. హరీష్‌రావు: శాసనసభ జరుగుతుంటే ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఉల్లంఘన జరుగుతోంది.

MR. SPEAKER: I cannot help you more than this. What is this? The Chair has made the issue so clear. I cannot adopt any more flexibility than this. I do not know as to what you want? You meet me in my Chambers. I will find a way out. Now please take your seats.

డా. జి. విజయరామారావు: చర్చించిన విషయాలనుగురించి మేము అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్: ఇది పద్ధతి కాదు. పోయిన హౌస్‌లో మాట్లాడిందే ఇప్పుడు మాట్లాడతామంటే ఎట్లా? మరలా మాట్లాడాలంటే ప్రాపర్ రూల్‌క్రింద మాట్లాడాలి. How can you hold the House like this? వేరే రూల్‌క్రింద టేకప్ చేద్దామని సలహా ఇచ్చాను. This is the practice going on for many many years.

(అంతరాయం)

డా. జి. విజయరామారావు: చర్చల ద్వారా మేమేమి రాబట్టాలి? చర్చలద్వారా ప్రభుత్వంనుండి ఏమి రాబట్టాలి?

మిస్టర్ స్పీకర్: చర్చలద్వారానే ఈ సభ నడుస్తుంది. What do you want?

డా. జి. విజయరామారావు: ప్రభుత్వ నిర్ణయం గతంలో ఇక్కడ చెప్పారు. చర్చకూడా జరిగింది. ప్రభుత్వ నిర్ణయం చెప్పినప్పటికీ అమలుకు నోచుకోలేదు.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: మొన్న మీరు రమ్మంటే ఛాంబర్‌కు వచ్చి కలిశాము. ఏమైనది? జీరో అవర్‌లో రెయిజ్‌లో చేయమన్నారు. జీరో అవర్‌లో సమాధానం రాదు.

MR. SPEAKER: You meet me today only in my Chambers. You meet me during the tea break. After question hour and in the tea break. I will serve you some nice hot tea also. Now please take your seats. Question No.4197.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### జాతీయ రహదారులపై నిర్మాణాల నియంత్రణ

ప్రశ్న నెం.61 (4197)

సర్వశ్రీ కె. విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్. మహీధర్‌రెడ్డి, గురునాథ్‌రెడ్డి – గౌరవనీయులైన రోడ్లు, భవనాలశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) రాష్ట్రంలోని జాతీయ రహదారులకు ఇరువైపులా వాణిజ్య, నైవాసిక నిర్మాణాలను క్రమబద్ధంచేయడానికి లేదా నిలిపివేయడానికి చట్టాన్నిచేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) అయితే, ఈ విషయంలో ప్రతిపాదించిన మార్గదర్శక సూత్రాలు ఏవి?

**రోడ్లు, భవనాలశాఖామంత్రి తరపున రెవెన్యూ శాఖామంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ) అవునండీ.

ఆ) నియంత్రణ రేఖ లోపల రైట్ ఆఫ్ వే వెలుపల అన్ని నిర్మాణాలను క్రమబద్ధంచేయడానికి, జాతీయ రహదారుల వెంబడి రైట్ ఆఫ్ వే పరిధిలో నిర్మాణాన్ని నిలిపివేయడానికి కేంద్రప్రభుత్వం, "2002, జాతీయ రహదారుల (భూమి, ట్రాఫిక్) నియంత్రణ చట్టం" అనే ఒక చట్టాన్ని రూపొందించింది.

శ్రీ కె. విష్ణువర్థన్‌రెడ్డి (ఆలూరు): స్పీకర్ సర్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ క్వాడ్రిలేటరల్‌ద్వారా జాతీయ రహదారులన్నింటినీ సుందరంగా చేయటం జరిగింది. కాని ఇప్పటికే రోడ్డుకు ఇరుప్రక్కల గ్రామవాసులుగాని, ఆ ప్రాంతంలో ఉన్న వ్యాపారస్థులుగాని ఎక్కువ ధరలకు స్థలాలకు సేకరించి అక్కడ మరలా కట్టడాలు కడితే మరలా చుట్టుప్రక్కల రహదార్లు చాలా ఇరుకుగా తయారయ్యే పరిస్థితి ఉన్నది.

ఉ.9.00

కాబట్టి వెంటనే నియంత్రణ కనుక ప్రారంభించకపోతే కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వేసిన ఈ జాతీయ రహదారులు పనికి రాకుండా పోయే ప్రమాదముంది. పైగా ఈ రహదారుల మీద రద్దీ ఎక్కువై ప్రయాణీకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారులు వేసేటప్పుడు రోడ్డును ఎత్తుగా లేపి వేయడం వలన, వెంట్స్ సరిగా పెట్టకపోవడంతో డ్రైనేజీ సిస్టం కూడా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి వీటిని రెగ్యులేట్ చేయాల్సిన అవసరముంది. మంత్రి గారు 2002 చట్టం పెట్టామంటున్నారు కాని అది అమలు కావడం లేదు. దాని వల్ల జాతీయ రహదారుల ప్రక్కన ఆ చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు నివాసం ఏర్పరచుకోవడం వల్ల చిన్న చిన్న టౌన్‌షిప్స్ మాదిరిగా ఏర్పడి ప్రయాణీకుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నందున వాటిని వెంటనే తొలగించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరముంది. ఇతర దేశాలలో చూస్తే నేషనల్ హైవేస్ మీద కాని, స్టేట్ హైవేస్ మీద కాని పెట్రోల్ బంకులు తప్ప ఏలాంటి ఇతర కమర్షియల్ యాక్టివిటీస్ వుండవు. కాని మన రాష్ట్రంలో జాతీయ రహదారులను చూస్తే ఎన్నో సమస్యలు ఎస్టాబ్లిష్ అయివున్నాయి. ఈ సమస్యల వల్ల రాబోయే రోజుల్లో చాలా ఇబ్బందులు వచ్చే అవకాశాలున్నాయి కాబట్టి వీటిని వెంటనే నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: స్పీకర్ సర్, సెంట్రల్ యాక్ట్ మేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ఇది. దానిపై ఇంకా ఎక్సర్‌సైజ్ జరుగుతున్నది. ఆ చట్టం ప్రకారం రహదారి పాలకులను నియమించాల్సిన అవసరమున్నది. ఆ మేరకు చీఫ్ ఇంజనీరు గారు ఎనిమిది మంది కార్య నిర్వాహక ఇంజనీర్లను రహదారి పాలకులుగా నియమించడానికి నివేదించడం జరిగింది. అలాగే ఆ చట్టం ప్రకారం హైకోర్టు జడ్జ్ క్యాడర్ అధ్యక్షతన ఒక ట్రిబ్యునల్‌ను కూడా ఏర్పాటు చేయవలసిన అవసరముంది. ఆ ట్రిబ్యునల్ ఇంకా ఏర్పాటు కాలేదు. ఇదంతా కేంద్ర ప్రభుత్వం పరిధిలో చేయవలసివుంది. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని విషయాలను కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. కేంద్రం నుండి దీనికి సంబంధించిన ప్రకటన వచ్చిన వెంటనే అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుంది. గౌరవసభ్యులు చెప్పిన విషయాలతో నేను అంగీకరిస్తున్నాను. కొంతమంది ఇనోసెంట్‌గా గాని, స్వార్థంతో కాని చేసుకున్న ఆక్రమణలను తొలగించవలసిన అవసరముంది. వాటిని తొలగించి రహదారులకు రక్షణ కల్పించవలసిన అవసరం కూడా వుంది. కాబట్టి కేంద్రం నుండి ఈ విషయంలో కమ్యూనికేషన్ వచ్చిన వెంటనే ఈ చట్టం ఫంక్షన్ చేస్తుంది. ఈ చట్టం అమలులోకి వచ్చిన వెంటనే అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. విష్ణువర్థన్‌రెడ్డి: స్పీకర్ సర్, in our neighbouring State like Tamil Nadu, if any village is coming on the National Highway, they are constructing a Fly Over or a by pass. But in our State, in most of the

villages, they have not constructed any Fly Over. జనం ఈ పక్క నుంచి ఆ పక్కకు, ఆ పక్క నుంచి ఈ పక్కకు వెళ్లడానికి ఇబ్బందిగా వుంది. As far as Andhra Pradesh is concerned, they have not utilized the National High Ways for this purpose. I would like to know as to whether the State is thinking in terms of approaching the National High Way Authorities for getting the sub ways and over bridges. Most of the Over Bridges are not constructed in our State whereas in a small town in Tamil Nadu, they have done. They have constructed Over Bridges and street lighting is also done on the Over Bridges. In our State, it is not being done.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి (కొవ్వూరు): అధ్యక్షా, జాతీయ రవాదారులను చాలా సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. కాని వాటి పక్కనే నివాసాలు కూడా వున్నాయి. దీని వలన గ్రామీణ ప్రాంతాలలోని జాతీయ రహదారులలో ఏ వెహికల్ కూడా వంద కిలో మీటర్లకు మించి వేగంతో వెళ్లే పరిస్థితి లేదు. కేంద్ర ప్రభుత్వం యొక్క చట్టం వుందని మంత్రి గారు చెబుతున్నారు. ఆచట్టం ఎక్కడా కనపడడం లేదు. ఈ రోజు రాష్ట్రంలో ఎక్కడ చూసినా కొన్ని వందల యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. అదేవిధంగాగ్రామీణ ప్రాంతాలలో వున్న లెవెల్ క్రాసింగ్స్ వద్ద కూడా చాలా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి కాబట్టి వాటిని నివారించడానికి కంచెలను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఫ్లైఓవర్ బ్రిడ్జెస్‌ను ఏర్పాటు చేసి ప్రజలను ప్రమాదాల నుండి రక్షించాల్సిన ఆవశ్యకతను గుర్తించి ప్రభుత్వంతక్షణమే తగిన చర్యలుతీసుకోవాల్సిన అవసరముందని నేను మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: స్పీకర్ సర్, ఈ చట్టం చాలా సమగ్రంగా వుంది. ఆక్యుపేషన్‌ను నివారించడానికి కాని, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి కాని ఉపయోగపడే విధంగా ఈ చట్టం రూపొందించడం జరిగింది. ఈ చట్టం అమలులోకి వస్తే ఏలాంటి అబ్‌స్ట్రక్షన్స్ లేకుండా వుండే విధంగా మరియు వాటిని ఉల్లంఘించినట్లయితే వాటికి పెనాల్టీలు కూడా విధించే విధంగా వుండడమే కాకుండా ఆర్తులను రక్షించడం కూడా ఈ చట్టం ప్రకారం జరుగుతుంది. రెండవది రోడ్లు వేసేటప్పుడు క్యాటిల్ క్రాసెస్ కాని, బ్రిడ్జెస్ కాని కొన్ని చోట్ల పెట్టలేదని ఎప్పటికప్పుడు వచ్చిన విజ్ఞాపనలనుహైవే అథారిటీ వాళ్లకు మళ్లీ నివేదించడం జరుగుతుంది. వారి వద్ద లభ్యమయ్యే నిధులను బట్టి అప్రాప్రియేట్ టైంలో వాటిని చేపట్టే విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

## సింగరాయ ప్రాజెక్టుకు గండ్లు

ప్రశ్న నెం.62(4216)

శ్రీ కొమిరెడ్డి రాములు –గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి గారుదయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా:

అ. భారీ వర్షాల వల్ల గండ్లు పడినట్టి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం లోని సింగరాయ ప్రాజెక్టుకు శాశ్వత ప్రాతిపదికపై మరమ్మత్తులు చేపట్టిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే,ఆ మరమ్మత్తులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

**అడవులు, పర్యావరణం, శాస్త్ర, సాంకేతిక మరియు చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి(శ్రీ ఎస్.విజయరామరాజు):**

అ. అవునండీ. అయితే పొలాలలో నిలిచి వున్న పంటలను కాపాడడానికి తాత్కాలిక ప్రాతిపదికన పునరుద్ధరణ పనులను చేపట్టడమయింది.

ఆ. 2006, జూన్ నాటికి శాశ్వత పునరుద్ధరణ పనులు పూర్తవుతాయి.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)ః అధ్యక్షా, కరీంనగర్ జిల్లా లోని చెరువులకు సంబంధించి ముందుగానే తగిన నిధులు ఇవ్వకపోడం వల్లనే వాటికి చిన్నచిన్న బండ్స్ పెట్టడం జరిగింది. దానితో అవి ప్రవాహానికి తెగిపోవడం జరుగుతున్నది. అయితే వాటి పునరుద్ధరణ పనులు జూన్,2006 నాటికి పూర్తవుతాయని మంత్రి గారు చెప్పారు ధన్యవాదాలు. నా నియోజకవర్గంలోని రంగాపూర్, బొమ్మెన, గంగనాల ప్రాజెక్టులకు తక్కువ నిధులు కేటాయించడంతో వాటికి చిన్న చిన్న బండ్స్ మాత్రమే ఏర్పాటు చేయడం జరిగింది. దానితో ఓవర్‌ఫ్లో అయినప్పుడు తెగిపోవడం జరుగుతున్నది. అసలు ఈ ప్రశ్న కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి గారి నియోజకవర్గానికి సంబంధించిన ప్రాజెక్టుకు సంబంధించింది. వారు దాని గురించి ఎక్కువగా తెలియజేస్తారు. కాబట్టి దీనితో పాటునా నియోజక వర్గంలోని ఎమ్ ఐ ట్యాంకులకు సంబంధించిన మరమ్మతులు కూడా త్వరితగతిన చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) ః అధ్యక్షా, సింగరాయ ప్రాజెక్టుకు ఒక చరిత్ర వున్నది. దీనికి సంబంధించి నాణ్యతా ప్రమాణాల లోపం కారణంగా గండి పడిందని ప్రజల్లో చర్చ వుంది. అందుచేత దీనిపై విచారణ జరిపిస్తారా? అలాగే ఈ ప్రాజెక్టు ఏసంవత్సరంలోనైనా నిండిందా? ఈ ప్రాజెక్టు కెనాల్స్‌ను సరిగా డిజైన్ చేయనందువల్ల గండ్లు పడ్డాయన్న విషయం వాస్తవమేనా? వాటిని తాత్కాలిక ప్రాతిపదికన కాలువల డిజైన్ మరియు అలైన్‌మెంట్ మార్చడానికి బదులుగా శాశ్వత ప్రాతిపదికనఅలైన్‌మెంట్ మార్పులు చేసి మరమ్మతులు చేయాల్సిన అవసరముంది కాబట్టి ఆ మేరకు ఎస్టిమేట్స్ వేశారా? దానికి ఎంత కాస్ట్ అయ్యింది? తాత్కాలిక ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టనట్లయితే ఆ ప్రవాహానికి తెగిపోయిమరల గండ్లు పడే ప్రమాదముంది కాబట్టి శాశ్వత ప్రాతిపదికన రెండు గుట్టలకు మధ్యన ఒక బెడ్ లాంటిది వేసి దానితో చిన్న చిన్న డ్యాంలను కట్టిస్తే బాగుంటుందని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను. దానిపై ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలని కోరుతున్నాను.

ఉ.9.10

దీని పైన ప్రభుత్వ వైఖరిని తెలుపమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః వెంకటరెడ్డిగారు ప్రశ్నపై ఉప ప్రశ్నలు అడిగారు. I would like to compliment you. I wish everybody should take this as a lead.

SRI SHATHRUCHERLA VIJAYARAMA RAJU: I too compliment him because he has got vested interest. వెంకటరెడ్డిగారి నియోజక వర్గంలో ఇది ఒకటే ప్రాజెక్టు ఉంది. ఈ ప్రాజెక్టు సెప్టెంబర్ 21, 2005న భారీ వర్షాల కారణంగా వరద వచ్చి 102 మీటర్ల మట్టికట్ట కొట్టుకు పోయింది. దాని వల్ల మొత్తం నీరంతా బయటకు వచ్చింది. 1998లో ఈ కట్ట నిర్మాణం జరిగింది. ఈ కాలువ నిర్మాణానికి సంబంధించి ల్యాండ్ అక్విజిషన్ చేయని కారణంగా నాలుగు సంవత్సరాలు డిలే అయింది. తరువాత ఒక సంవత్సరం దాదాపు 780 ఎకరాలకు నీరు కూడా ఇవ్వడం జరిగింది. గత నాలుగు సంవత్సరాల నుండి డ్రౌట్ సిట్యుయేషన్ ప్రివెయిల్ అవడం వల్ల జలాశయాలలో నీరు నిండకపోవడం వల్ల నీరు ఇవ్వడం జరగలేదు. జలాశయాలలో హెచ్‌డి టవర్సు ఉన్నాయి. వాటి వల్ల ఆఫ్ మీటరు వరకు అనుకున్న ఎత్తులో కట్ట నిర్మాణం జరగలేదు. ఎన్‌టిపిసి వారు, ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్ వారు అబ్జక్ట్ చేశారు. వెంకటరెడ్డిగారు కూడా వారితో చర్చలు జరిపారు. దానికి సంబంధించి రివైజ్డ్ ఎస్టిమేట్సు రు.45 లక్షలు కేటాయించడం జరిగింది. - because these HT Lines have to be shifted to somewhere-else. అప్పుడు ఆఫ్ మీటరు కట్ట ఎత్తు పెంచడం వల్ల 2250 ఎకరాలకు నీరు ఇవ్వడం జరుగుతుంది. అందువల్ల బ్రాంచ్ కెనాల్స్ దెబ్బ తినడం జరిగింది. వాటికి శాశ్వత ప్రాతిపదికన ఈ పనులు చేయడానికి దాదాపు రు.3.81 కోట్లు ఎస్టిమేట్సు తయారు అయ్యాయి. మీ అందరికీ తెలుసు. డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వంలో ఎన్ని వేల కోట్ల

రూపాయలు ఖర్చు అయినా రైతులకు కళ్లు నీళ్లు తెప్పించకుండా ఉండాలని చూస్తున్నారు. ఉన్నటువంటి జలవనరులను వినియోగించుకొని అంగుళం కూడా వృధా చేయకూడదని కృత నిశ్చయంతో ఉన్నారు. ఏ ఆర్ డూయింగ్ ఆల్‌సో. రు.65000 కోట్లు ఇప్పటికే ఈ పెండింగ్ ప్రాజెక్టుల మీద ఖర్చు పెట్టడం జరిగింది. ఇది కూడా తప్పక చేస్తాము.

## హైదరాబాద్‌లో సబ్‌వేల ఉపయోగం

ప్రశ్న నెం. 63(3992)

శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన , పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. హైదరాబాదు నగరంలో సబ్‌వేలను చాలా కాలంగా ఉపయోగించకపోవడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతున్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు(శ్రీ కోనేరు రంగారావు)**

అ. నగరంలో రెండు సబ్‌వేలున్నాయి. ఆర్‌టిసి క్రాస్‌రోడ్సు వద్ద గల సబ్ వే ఉదయం 8.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు పని చేస్తున్నది. ఒక స్వీపర్‌తోపాటు రెండు షిఫ్ట్‌లలో నలుగురు సెక్యూరిటీగార్డులు పని చేస్తున్నారు. ఈ సబ్‌వే ప్రస్తుతం ఉపయోగంలో ఉంది.

కోఠీలో ఉన్న మరో సబ్‌వేను పాదచారుల ఉపయోగం కోసం ఉదయం 8.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు తెరిచి ఉంటుంది. ముగ్గురు సెక్యూరిటీ గార్డులు రెండు షిఫ్టులలో పని చేస్తున్నారు. సబ్‌వేను క్లీనింగ్ చేయడానికి మాత్రమే ఒక స్వీపరు ఉన్నారు.

ఆ. సబ్ వేలను మరమ్మత్తు చేసి , రంగులు వేసి విద్యుదీకరించి గరిష్టంగా ఉపయోగించడానికి తెరచి ఉంచడమయింది

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట)ః హైదరాబాదులో రోజు రోజుకు విపరీతమైన ట్రాఫిక్ పెరుగుతుంది. ఈ ట్రాఫిక్‌ను అరికట్టడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. ఈ సర్వీసు రోడ్సు, సబ్‌వేలు వ్యాపార కార్యకలాపాలకు నిలయంగా మారిపోయాయి. కోటిలో ఆంధ్రాబ్యాంకు వద్ద ఉన్న సబ్‌వే , ఛార్మినార్ చౌరస్తా వద్ద సబ్‌వేలలో ప్రజలు నడిచే పరిస్థితి లేదు. వాటికి ధీటుగా ట్రాఫిక్ నియంత్రణ కోసం సర్వీసు రోడ్సు, సబ్‌వేలు నిర్మించాలని ప్రతిపాదనలతో ఇవి నిర్మించడం జరిగింది. మీరు కూడా ఇంటి నుండి అసెంబ్లీకి రావాలంటే ఎంత సమయం పడుతుంది? నేను కూడా ఈ రోజు అసెంబ్లీకి రావడానికి అర్థ గంట ఆలస్యం అయింది. మంత్రిగారు తమ సమాధానంలో సబ్‌వేలు పని చేస్తున్నాయని అన్నారు. కాని ఇక్కడ తాళాలు వేస్తున్న పరిస్థితి ఉంది. లోపల నిలబడడానికి కూడా వీలు లేదు. లైటింగ్ లేదు. అక్కడున్న పరిస్థితులు బాగాలేవు. సర్వీసు రోడ్సులో వ్యాపార కార్యకలాపాలను అరికట్టి హైదరాబాదులో ఉన్న ట్రాఫిక్‌ను నియంత్రించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలపాలి.
ఉ.9.20

శ్రీ నాయని నర్సింహారెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారికి అధికారులు తప్పుడు సమాచారం ఇచ్చారు. చార్మినార్ క్రాస్ రోడ్సులో ఉన్న సబ్‌వే ఫంక్షన్ కావడం లేదు. అది తప్పుడు సమాచారం . సబ్‌వేలో వెళ్లడానికి ప్రజలు భయపడుతున్నారు. లైటింగ్ పెట్టి,

రంగులు వేశామని మంత్రిగారు చెప్పారు. అక్కడ సబ్‌వే క్రింది నుండి డ్రెయినేజి, వాటర్ పైపు లైన్లు వేయడం వల్ల చాలా ఇబ్బందిగా ఉంది. అందువల్లసబ్‌వేలను తీసివేసి డ్రెయినేజి వ్యవస్థను, పైపులైన్లను శాశ్వతంగా సరిచేస్తే బాగుంటుంది.

శ్రీ పి.జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్)ః అధ్యక్షా, ట్రాఫిక్ సమస్య హైదరాబాదులో చాలా ఉంది. మొన్న ఆదివారం రోజున మర్రి శశిధర్ రెడ్డి అధ్యక్షతన సిటీలో ఎమ్ఎల్ఏలందరం కలిసి కూర్చుని ట్రాఫిక్ మీద డీటెయిల్డుగా డిస్కస్ చేయడం జరిగింది. ఆర్‌టిసి క్రాస్ రోడ్సు వద్ద ఉన్న సబ్‌వే గురించి ముషీరాబాద్ ఎమ్ఎల్ఏ నాయిని నర్సింహారెడ్డిగారు చెప్పారు. హైదరాబాదుకు రెండు సబ్‌వేలు సరిపోతాయా? అవి పని చేయడం లేదు. అమీర్‌పేట, లక్డీకాపూల్, పంజాగుట్ట, చాంద్రాయణగుట్ట, చార్మినార్ మొదలైన ప్రాంతాలలో ట్రాఫిక్‌కు ఇబ్బంది అవుతున్నది. 2003వ సంవత్సరంలో మెట్రో ట్రెయిన్‌కు సంబంధించి చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రిపోర్టు సబ్‌మిట్ చేయడం జరిగింది. ఇప్పటికి సంవత్సరం తొమ్మిది నెలలయింది. ఆ రిపోర్టును తొక్కిపెట్టడం జరిగింది. మెట్రో ట్రెయిన్ గురించి డిడిఆర్‌సి మీటింగులో లేవనెత్తాము. రెజల్యూషన్ పాస్ చేసి పంపడం జరిగింది. ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పడం జరిగింది. మెట్రో ట్రెయిన్ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫండ్సు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని మన రాష్ట్రానికి చెందిన జైపాల్‌రెడ్డిగారు, అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్టరుగారు చెప్పారు. సబ్‌వేస్, సర్వీస్ రోడ్సు కన్నా మెట్రోట్రెయిన్ చేస్తే బాగుంటుంది. ఢిల్లీలో మెట్రోట్రెయిన్సులో మూడు లక్షల మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. ఆ విధంగా ఇక్కడ కూడా చేస్తే బాగుంటుంది.

శ్రీ కోనేరు రంగారావుః రెండు సబ్‌వేలు కండిషన్‌లో ఉన్నాయని, అవి పనిచేస్తున్నాయని చెప్పాము. కాని గౌరవసభ్యులు తాళాలు వేశారని చెప్పారు. మూడు నెలల క్రితం డ్రెయినేజ్ సమస్య వచ్చినప్పుడు ఎవరూ వెళ్లకుండా తాళాలు వేసి డ్రెయినేజిని బాగు చేసి కరెంటు ప్రాబ్లమ్ లేకుండా చేసి నడవడానికి కావలసిన అవకాశం కల్పించడం జరిగింది. వీటిని పాదచారులు ఉపయోగించడం లేదు. దీనిని తక్కువగా ఉపయోగిస్తున్నారు. మెట్లు దిగి ఎక్కి పైకి రావడానికి ప్రజలకు ఇబ్బందిగా ఉందని వాటిని వాడడం లేదు. అంతే కాని వేరే ఆలోచన కాదు. ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు కట్టాలని , దానికి కావలసిన కార్యక్రమాన్ని రూపొందించి ప్రయివేటు యాజమాన్యం వారికి అప్పగించడం జరిగింది. రు.9 కోట్ల పైన ఖర్చు పెట్టి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు కట్టడానికి పూనుకుంది. ప్రభుత్వానికి ఒక్క రూపాయి ఖర్చు లేదు. అడ్వర్టయిజ్‌మెంట్ ఏజన్సీలకు వాటి నిర్మాణం చేయడానికి అవకాశం కల్పించాము. వారు కార్యక్రమం రూపొందించి పని చేస్తున్నారు. ఈ బ్రిడ్జిలు పదమూడు చోట్ల కడుతున్నాము. అవి పూర్తి అయితే వీటితో ఉపయోగం లేకపోయినా ఫరవాలేదు. ఇవి ట్రాఫిక్‌ను నియంత్రించడానికి ఉపయోగపడతాయి. గౌరవ సభ్యులు జనార్ధన్ రెడ్డిగారు మెట్రో ట్రెయిన్ గురించి చెప్పారు. అసెంబ్లీలో దానికి సంబంధించి నేను ఇదివరకు సమాధానం కూడా చెప్పాను. ఇది సెపరేట్ క్వశ్చన్ అయినప్పటికీ చెబుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు మెట్రో ట్రెయిన్ మొదలు పెట్టాలని అది త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అడ్వర్టయిజ్‌మెంట్సు ఇచ్చి అనేక మంది ఏజన్సీలను పిలిచి కన్సల్టెంట్సును పిలిచి ప్రజంటేషన్ తీసుకొని, దానికి టెక్నికల్‌గా ఒక కమిటీని వేసి as early as possible the Government has decided to start this work. CM is very particular. దానికి సంబంధించి త్వరలో కార్యక్రమం రూపొందించి మెట్రో ట్రెయిన్ మొదలు పెడతామని తెలియ చేస్తున్నాను.

శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డిః అధ్యక్షా, ఇది పూర్తిగా ట్రాఫిక్ సమస్య. సబ్‌వేల గురించి చెప్పారు. హైదరాబాదులో సర్వీసు రోడ్సుకు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అవి అస్థవ్యస్థంగా ఉన్నాయి. సర్వీసు రోడ్లు ఎక్కడెక్కడ అవసరమో అక్కడ వాటిని ఉపయోగం లోకి తీసుకువస్తారా, లేదా?

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANAGUTTA): Speaker Sir, there is a system of having sub-ways and how to have sub-ways. The Hon'ble Minister said people are not using them. They should be made in such a way that there should not be any other way of crossing the roads other

than using the sub-ways. Then only the concept of sub-way would be successful. In all Metro cities where there are sub-ways, people are not allowed to cross the roads or road-dividers. Such system should be enforced here also. There is a beautiful plan as to how the sub-way should be made and how awareness should be created.

I would like to know whether there is any proposal of coming up with new sub-ways. The Hon'ble Minister has said that Foot Over Bridges would be made. I want to know how many Foot Over Bridges are being made in Old city also. I also want to know how many junctions are there which need to be taken care either by Foot Over Bridges or by Sub-ways in Hyderabad city.

Thirdly the main problem is because of road widening. Road widening should be taken up seriously, but the religious places should not be disturbed. There is a Mosque at Bhanjara Hills. The Managing Committee is being harassed and they have been asked to hand over its land. It is a religious issue. The religious places cannot be disturbed.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, హిందూ మతస్థులను, ముస్లింలను, క్రిస్టియన్లను పిలిచి వారి సజెషన్సు తీసుకుంటే బాగుంటుంది. మేము ఎన్నోసార్లు చెప్పాము. డిడిఆర్‌సి మీటింగులో కూడా చెప్పాము. ఏ మతస్థులైనా వారి సెంటిమెంట్ దెబ్బతినకుండా చేస్తే బాగుంటుంది.........

(అంతరాయం)

మెట్రో ట్రెయిన్స్ విషయంలో మంత్రిగారు చెప్పారు. ఢిల్లీలో మెట్రోట్రెయిన్ ఉంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శ్రీధర్ , ఎమ్.డి. ఆధ్వర్యంలో జరిగింది. బెంగుళూరు, ముంబాయిలలో గుజరాత్, అహ్మదాబాద్‌లలో మెట్రోట్రెయిన్స్ ఉన్నాయి. ఈ సబ్‌వేలు, సర్వీసు రోడ్సు చాలా ఇంపార్టెంట్. అసెంబ్లీ నుండి కూకట్‌పల్లి వెళ్లాలంటే మూడు గంటలు అవుతుంది. ట్రాఫిక్ చాలా సమస్యగా ఉంది. ఫుట్ ఓవర్ బ్రిడ్జిల ప్రతిపాదనను మొదలు పెట్టండి. డిల్లీ, బెంగుళూర్లలో ఫ్లై ఓవర్లున్నాయి. ట్యాంక్‌బండ్ క్రింద ఫ్లై ఓవర్ బ్రిడ్జి కట్టారు. అది యూజ్‌ఫుల్‌గా ఉందా? మెట్రో ట్రెయిన్ గురించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండర్‌టేకింగ్ వారికి శ్రీధర్‌గారికి అప్పచెబితే బాగుంటుంది. వారి సూపర్‌విజన్‌లో త్వరగా చేయమనండి. కార్మికులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)ః అధ్యక్షా, ఈ ఫ్లై ఓవర్సు విషయంలో, ఫుడ్ ఒవర్ బ్రిడ్జెస్ విషయంలో, సబ్‌వేల విషయంలో మనం చాలా సంవత్సరాలు వెనుకకు వెళుతున్నట్లు కనిపిస్తుంది. ఆధునిక పరిజ్ఞానంతో టెక్నికల్‌గా మనం బెంగుళూర్లు ఢిల్లీలో, మలేషియాలో, సింగపూర్‌లో కడుతున్నప్పుడు 20 సంవత్సరాలు వెనుక ఉన్న మోడల్సు డిజైన్లు సిటీలో ఇంప్లిమెంట్ చేస్తున్నాము. ఈ ఫ్లై ఓవర్సు వల్ల పర్పస్ సర్వ్ కావడం లేదు. లాంగ్‌టర్మ్ ఫ్లై ఓవర్సును దృష్టిలో పెట్టుకొని ఆలోచన చేయండి. ఆ విధంగా ప్లాన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి.సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్)ః అధ్యక్షా, సబ్‌వేల విషయంలో ఆర్‌టిసి క్రాస్ రోడ్డు వద్ద ప్రజల సౌకర్యార్థం నిర్మించడం జరిగింది. అక్కడ లైట్సు లేవు. క్రాస్ చేయాలంటే ప్రజలు భయపడుతున్నారు. దానికి పోలీసు నిఘా ఉంటే బాగుంటుంది. ముంబాయిలో సబ్‌వేస్‌ను యూజ్ చేస్తున్నారు.

ఉ.9.30

చాలా ఈజీగా ప్రజలకు బాగుంటుంది. ఫ్లై ఓవర్స్ హైదరాబాదులో లేనట్లయితే హైదరాబాద్ సిటీ చాలా అస్తవ్యస్థంగా ఉంటుంది. నడవడానికి కూడా కష్టంగా ఉంటుంది. చాంద్రాయణగుట్టలోని ఫ్లైఓవర్ చాలా కుంటినడకన నడుస్తుంది. అది ఎప్పటిలోగా పూర్తి చేస్తారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, హైదరాబాదు నగరంలో జనాభా విపరీతంగా పెరిగిపోతుంది. హైదరాబాద్ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలు కలిపి ఇప్పుడున్న పరిస్థితులలో దాదాపు 60 లక్షల జనాభా ఉంటే మరొక ఇరవై సంవత్సరాలలో కోటి ఇరవై లక్షల జనాభా అవుతుంది. ఆ మేరకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసుకోకపోతే చాలా ఇబ్బంది పడతామనే విషయంలో ఏ ఒక్కరికి అనుమానం లేదు. This Government is totally seized of the matter. సభ్యులు చాలా చాలా డిఫరెంట్ సజెషన్స్ ఇచ్చారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జెస్, ఫ్లై ఓవర్స్, మెట్రో ట్రెయిన్స్, అవుటర్ రింగ్ రోడ్స్, సబ్ వేస్, సెటిలైట్ టౌన్స్ అన్నీ అవసరమే. ఇవన్నీ చేసే కార్యక్రమంలో ప్రభుత్వం ఇది. ప్రతి దానికి ప్రోగ్రామ్ చేస్తున్నాము. ప్రోగ్రామ్ ప్రకారం అన్నీ జరుగుతున్నాయి. We have got a road map. ఫుట్ ఓవర్ బ్రిడ్జెస్‌కి సంబంధించి, 12 ఫుట్ ఓవర్ బ్రిడ్జెస్ మొదలు పెట్టడం జరిగింది. టెండర్స్ ఫైనలైజ్ చేయడం, -- they are all going to be modern foot-over bridges. చాలా మట్టుకు అన్ని ఫుట్ ఓవర్ బ్రిడ్జెస్‌కి ఎస్కలేటర్స్‌ని ప్రొవైడ్ చేస్తున్నాము. ఎస్కలేటర్స్ ప్రొవైడ్ చేయడం -- probably this would be for the first time in the country. ఇంకెక్కడైనా ఉన్నాయో లేదో నాకు తెలియదు.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, మొత్తం మీద 30 ఫుట్ ఓవర్ బ్రిడ్జెస్ కావాలని ట్రాఫిక్ స్టడీ చేయిస్తే, ట్రాఫిక్ స్టడీలో కనీసం 30 చోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జెస్ కావాలని చెప్పి చెబుతున్నారు. ఫస్ట్ ఫేజ్ 13 ఫుట్ ఓవర్ బ్రిడ్జెస్ టేకప్ చేసారు. మిగిలిన 15 కూడా టేకప్ చేయవలసిన అవసరం ఉంది. పెడస్ట్రియన్ మేనేజ్‌మెంట్‌కి సంబంధించి ట్రాఫిక్ స్టడీస్ చేసాము. చాలా చోట్ల ఫుట్‌పాత్స్ ఉన్నా కూడా ఫుట్‌పాత్స్ సరిగ్గా వాడడం లేదు. రోడ్స్ క్రాస్ చెయ్యడానికి అవకాశాలు ఎక్కడా ఇవ్వకుండా ఫుట్ పాత్స్‌ని వాడుకోడానికి ఏర్పాట్లు చేయడం ఒకటి, ఫుట్‌పాత్స్‌లో ఎంక్రోచ్‌మెంట్ లేకుండా చూసుకోవడం ఇవి రెండూ చాలా ఎక్కువగా ఉన్నాయి. ఫుట్ ఓవర్ బ్రిడ్జెస్ ఓల్డ్ సిటీలో ఎక్కడ పెడుతున్నారని అక్బర్ గారు అడిగారు. ఓల్డ్ సిటీలో రెండు చోట్ల ఇప్పటికే ఫైనలైజ్ చేయడం జరిగింది. మదీన అండ్ దిల్‌సుఖ్‌నగర్ లో అనుకుంట. మోహదీపట్నం, నాంపల్లి ఓల్డ్ సిటీ కిందకి రావు. As far as Metro Trains are concerned, the interested parties have been called for and in the next 3-6 months the works would be grounded. మూడు నుండి ఆరు నెలల్లో దీనికి సంబంధించిన పనులు కూడా మొదలవుతాయి. అవుటర్ రింగ్ రోడ్‌కి సంబంధించి ప్రీ క్వాలిఫికేషన్ టెండర్స్ కూడా పిలవడం జరిగింది. దీనికి సంబంధించి మూడు నుండి ఆరు నెలల్లో అవుటర్ రింగ్ రోడ్, ఫేజ్ 1 పని మొదలవుతుంది. ఫేజ్.1 కి కావలసిన డబ్బులు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ఇవన్నీ కాకుండా 13 సెటిలైట్ టౌన్స్ అరౌండ్ అవుటర్ రింగ్ రోడ్‌లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇవ్వాళ బెంగుళూరు అనుభవిస్తున్న పరిస్థితిని అందరూ గమనించే ఉంటారు. మన పరిస్థితి కూడా బెంగుళూరు లాగ కాకుండా మరొక 25 సంవత్సరాలలో ఇక్కడున్న జనాభా డబుల్ అయినాకూడా , ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి ఏ విధమైన కొరత లేకుండా ఉండేటట్లు we are having detailed analysis. డీటెయిల్డ్ ట్రాఫిక్ స్టడీ చేయిస్తున్నాము. ఎక్కడైతే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డెవలప్‌మెంట్, ఫెసిలిటీస్ కావాలో, ప్రతి విషయంలోనూ శ్రద్ధ తీసుకుంటున్నాము. దీనికి ఆల్‌మోస్ట్ 9 వేల కోట్ల రూపాయలు అవుతాయి. హైదరాబాద్‌లో వేరియస్ డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ ఏవైతే కలగజెయ్యాలనుకుంటున్నామో దానికి కాస్ట్ తొమ్మిది వేల కోట్ల రూపాయలు అవుతాయి. I am only talking about the regular infrastructure facilities, which will decongest the traffic. దానికి సంబంధించి 9 వేల కోట్ల రూపాయలతో పెర్‌స్పెక్టీవ్ ప్లాన్స్ తయారు చేసి we are trying to mobilize the funds. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా డబ్బులు ఇచ్చే పరిస్థితిలో ఉందని వారు అంటున్నారు. We will mobilize all the possible resources from all the places and see that Hyderabad definitely become a model city in the country.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

MR. SPEAKER: Question No.4134 (64). Minister for Information & Public Relations and Energy. It is already half past nine of the clock and now onwards I will allow single supplementaries.

(INTERRUPTIONS FROM THE HON'BLE MEMBERS BELONGING TO T.D.P.)

The first Member Sri K. Subbarayudu is also well versed with the Power matters. I am sure, we can take up the question. After 9.30, I can do nothing about it.

## విద్యుచ్ఛక్తి ఒప్పందాల సమీక్ష

ప్రశ్న నెం.64(4134)

Sri K.Subbarayudu, P. Keshav, Devineni Uma Maheswara Rao, Yanamala Ramakrishnudu, V. Narender Reddy, K. Balarama Krishna Murthy - Will the Minister for Information and Public Relations, Energy and Coal be pleased to state:

a) Whether the Government has decided to review the power purchase agreements made earlier;
b) Whether the Electricity Board has made any agreeements with certain Private Organizations in the last two years, if so, the details thereof; and
c) The details of the guidelines framed in this regard?

**MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS (MOHD. SHABBIR ALI):**

a) Yes sir, the Government of Andhra Pradesh have constituted a Committee in July, 2004 to review Power Purchase Agreeements (PPAs) entered with Independent Power Producers (IPPs) i.e, M/s GVK Inudstries, M/s Spectrum Power Generation Limited and M/s Lanco Kondapalli Power Projects Ltd.
b) Yes sir, AP Transco / AP Central Power Distribution Company Ltd., entered into the following PPAs with Mini Power Plants and Non-Conventional Energy Developers during last two years:

| S.No. | Type of the Project | Name of the Developer | Capacity (MWs) | Entered by |
|---|---|---|---|---|
| | | **Mini Power Plants** | | |
| 1. | Natural Gas | M/s Srivathsa Power Project Ltd., Razole, E.G. Dist. | 17.202 | AP Transco on 21-06-2004 |
| | | **Non-Conventional Energy Projects** | | |
| 2. | Bagasse | Nizam Deccan Sugars Ltd., Shakkarnagar,Bodan Nizamabad Dist. | 20 | AP Transco on 15-03-2004 |

| | | | | |
|---|---|---|---|---|
| 3. | Blomass | Singaraya Hills Green Power Genco Ltd., Addanki Prakasham Dist. | 6 | AP Transco on 3-1-2004 |
| 4. | Wind | Maxi Vision Laser Centre Pvt. Ltd. Kadavakallu, Ananthapur Dist. | 1 | AP CPDCL on 14-10-2005 |
| 5. | Wind | Dr. Prasada Reddy, Kadavakallu Ananthapur Dist. | 1 | AP CPDCL on 14-10-2005 |
| 6. | Wind | Vimal Roller Flour Mills, Kadavakallu Ananthapur Dist. | 1 | AP CPDCL on 1-12-2005 |
| 7. | Wind | V.V. Agro Foods, Kadavakallu Ananthapur Dist | 1 | AP CPDCL on 1-12-2005 |

---

c) The above PPAs are entered into as per the guidelines fixed by Andhra Pradesh Electricity Regularity Commission.

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం): అధ్యక్షా, ఇది చాలా ప్రాధాన్యత కలిగిన ప్రశ్న. మీరు కొంత సమయం ఇవ్వాలి. ముఖ్యంగా రాజశేఖర రెడ్డి గారు అనాడు లీడర్ అఫ్ ది అపోజిషన్‌గా ఉండగా అసెంబ్లీలో కానివ్వండి,బయట కానివ్వండి, పబ్లిక్ మీటింగ్‌లో కానివ్వండి, పార్టీ మీటింగ్‌లో కానివ్వండి పవర్ సబ్జెక్ట్‌ట్ మీద కాని వేరే సబ్జెక్ట్ మీద కాని అసెంబ్లీలో చర్చించేటప్పుడు ప్రతి సమయంలో తెలుగుదేశం పార్టీ దారుణమైన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను కుదుర్చుకుంది. వీటిని సవరణ చేస్తే 350 కోట్ల రూపాయలు మిగులుతాయని పదే పదే అసెంబ్లీలో చెప్పారు. రికార్డ్స్ కూడా చూడండి. పేపర్స్‌లో కూడా ఉన్నాయి. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత 29.6.2005 న విలేఖరులు ఆయనను - ముఖ్యమంత్రి గారు! మీరు అపోజిషన్‌లో ఉండగా 350 కోట్ల రూపాయలు ఆదా అవుతుందని చెప్పారు, ఇంతవరకు అటువంటి చర్యలు తీసుకోలేదేమిటి, దానికి కారణం ఏమిటని అడిగారు. దానికి ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే, మరిచిపోలేదయ్యా! మేము అధికారంలో రాగానే పి.పి.ఎ లను కనివిన్స్ చెయ్యడానికి చాలా ప్రయత్నించాము, వారు చాలా మొండిగా ఉన్నారు.

ఉ.9.40

అని ఏమన్నారంటే, మేము చట్ట వ్యతిరేకంగా ఏమి చేయలేమని చెప్పడం జరిగింది. నేను అనేది ఏమిటంటే, వారు అపోజిషన్‌లో ఉన్నప్పుడు చట్టాలు లేవా? కేవలం రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాతనే చట్టాలు వచ్చాయా అని ప్రశ్నిస్తున్నాను. వీటి మీద ఖచ్చితంగా సమాధానం చెప్పాలి. ఎందుకంటే, ఆనాడు లేనిపోని విధంగా ప్రజల్ని మభ్యపెట్టి, మోసం చేసి, మేము కుదుర్చుకున్న పి.పి.ఏ.ల్లో ఏదో భూతం ఉందని, ప్రజాధనం దుర్వినియోగం అయిపోయిందని, ఆ ఒప్పందాల మూలంగానే ప్రజలు అనవసరంగా అధిక ఛార్జీలు చెల్లించవలసివస్తోందనే అపోహ ప్రజల్లో కల్గించే విధంగా చెప్పడం జరిగింది. మేము ఏదో తప్పు చేసినట్లుగా, ఈ ఒప్పందాల వల్ల మేము ఏదో లబ్ది పొందినట్లుగా ప్రచారం చేసిన వారు ఈనాడు ప్రభుత్వంలో ఉండి ఎందుకు పెదవి విప్పడం లేదు. అంతేకాకుండా, గౌ.ముఖ్యమంత్రిగారు చెప్పారు 2000 సంవత్సరంనాటికి ఉన్న విద్యుత్ ఛార్జీలను కూడా తగ్గిస్తామని అస్యూరెన్స్ ఇచ్చారు. దాని విషయమై ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. కనుక ఈ విషయాలన్నింటిపై గౌ.మంత్రిగారు ఖచ్చితమైన సమాధానం చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గతంలో పవర్ మినిస్టర్‌గా చేసిన సుబ్బారాయుడుగారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా పర్మిషన్లు ఇచ్చారంటూ మేము ఆరోపణలు చేశామని గుర్తు చేశారు. వాస్తవంగా అడ్డగోలుగానే

పర్మిషన్లు ఇచ్చారు. ఈ రోజున నవంబర్ వరకు 72 కోట్ల రూ.లు అదనంగా చెల్లించాము. వారు చేసిన పాపాన్ని మేము మోస్తున్నాము.........

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు)

గతంలో వారు పి.పి.ఏ.లు కుదుర్చుకున్నారు. కాని మా ప్రభుత్వం రాగానే జి.ఓ.ఎం.ఎస్. నంబరు 92, ఎనర్జీ, 20-7-2004వ ద్వారా స్పెక్ట్రమ్, ల్యాంకో, జివికె సంస్థలతో కుదుర్చుకున్న పి.పి.ఏ.లను సమీక్షించే నిమిత్తం గౌ.ఆర్థిక మంత్రి శ్రీ కె.రోశయ్య అధ్యక్షతన ఒక కమిటీని వేయడం జరిగింది. ఇందులో అప్పటి అడ్వకేటు జనరల్ డి.సుదర్శన్‌రెడ్డి, శ్రీ అబ్రహమ్, శ్రీ డి.కె.పన్వర్, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఎనర్జీలను సభ్యులుగా వేయడం జరిగింది. అయితే తరువాత అబ్రహమ్ సభ్యులుగా ఉండటానికి నిరాకరించారు. ఈ ముగ్గురు సభ్యుల కమిటీ మూడు కంపెనీలతో రెండు, మూడుసార్లు సమావేశమయింది. ధరల్ని తగ్గించవలసిందిగా ఈ సమావేశాల్లో కోరినపుడు, ఆ సంస్థల ప్రతినిధులు అందుకు ఒప్పుకోక అడ్డం తిరిగారు. గతంలో మేము కుదుర్చుకున్న అగ్రిమెంట్ల ప్రకారం, టెక్నికల్‌గా గాని, చట్ట ప్రకారం గాని మాకు అధికారాలున్నాయి, మేము ఒక్క రూపాయి కూడా తగ్గించమని మొండిగా వాదన చేశారు. గతంలో గ్యాస్ రేట్లు గాని, గ్యాస్ లభ్యత గురించి కాని పరిశీలించకుండా వారితో ఒప్పందాలు కుదుర్చుకున్నందువల్ల, వారు ఏమి చేసుకుంటారో చేసుకోండి, మేమైతే వెనక్కిపోము అని చెప్పారు. ఆ కమిటీ ప్రభుత్వానికి రిపోర్టు సబ్మిట్ చేసింది.....

(గౌ.మంత్రిగారు ఏమి చెపుతున్నారో అర్థం కావడం లేదంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు అంతరాయం కల్గించసాగారు )

వారి మీద కంప్లయింట్స్ వచ్చాయి. కంపెనీలు రేట్లు తగ్గించడానికి నిరాకరించినందు వల్ల వారి మీద ఏమేమి కేసులు పెండింగులో ఉన్నాయో పరిశీలించి, వాటిని కొనసాగించవలసిందిగా మేము ట్రాన్స్‌కోను కోరడం జరిగింది.

రెండవది, విద్యుత్ ఛార్జీలు తగ్గించమని కోరారు. రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే వాన దేవుడు కూడా మా ప్రభుత్వం మీద దయ చూపించడంతో భారీ వర్షాలు కురవడం జరిగింది. దాని వల్ల హైడ్రో జనరేషన్ పెరిగి,ఆ మేరకు రూ.250 కోట్ల మేరకు జెన్‌కోకు ఆదా అయింది. ఈ లాభం జెన్‌కోకు రాదు, మొత్తం వినియోగదార్లకే పోతుంది. ఏపిఇఆర్‌సి ప్రతి యూనిట్ విద్యుత్ ఛార్జీలను ఏ విధంగా తగ్గించాలో నిర్ణయిస్తుంది. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో వచ్చిన లాభాలను ఆధారంగా చేసుకుని రేట్లను తగ్గిస్తుంది. కాబట్టి అది ప్రభుత్వ చేతిలో లేదు. వచ్చే బిల్లుల్లో మాత్రం విద్యుత్ ఛార్జీలు తప్పనిసరిగా తగ్గుతాయని నేను సభకు తెలియచేస్తున్నా.

మిస్టర్ స్పీకర్ : ఎస్...సుబ్బారాయుడుగారు. మీరు పిపిఏల మీద అడిగారు. The Minister has replied on that and he has also expressed about the limitations. ఉన్న లిమిటేషన్స్ గురించి కూడా చెప్పారు. దాని మీదే మీరు ఫర్దర్‌గా అడగండి.

(ఈ దశలో గౌ.ముఖ్యమంత్రిగారు సభ నుండి నిష్క్రమిస్తూ ఉండగా ........)

శ్రీ ఇ.దయాకర్‌రావు (వర్ధన్నపేట) : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఉండాలి

శ్రీ కె.సుబ్బారాయుడు : గౌ.ముఖ్యమంత్రిగారు సభలో ఉంటే మంచిది సార్.

శ్రీ ఇ.దయాకర్‌రావు : ముఖ్యమంత్రి పరారవుతున్నారు. భయపడి పోతున్నారు. దమ్ము లేదు.

మిస్టర్ స్పీకర్ : దయాకర్‌రావుగారు నేను మిమ్మల్ని పిలవలేదు. సుబ్బారాయుడుగారిని మాట్లాడమని చెప్పాను.

శ్రీ కె.సుబ్బారాయుడు : అధ్యక్షా, గౌ. మంత్రిగారు చెప్పిన సమాధానం చాలా హాస్యాస్పదంగా ఉంది. ఎందుకంటే నేను చాలా రిలవెంటుగానే ప్రశ్నలు వేశాను. ఎక్కడా నేను డీవియేట్ కాలేదు. ఈ సందర్భంగా మేము గౌ.ముఖ్యమంత్రిగారిని కోరేదేమిటంటే, ఆనాడూ భారత రాజ్యాంగానికి అనుగుణంగానే వ్యవహరించిన ప్రభుత్వం ఉంది, ఈరోజూ అదే ప్రభుత్వం ఉంది. మరి ఆనాడు అవకాశాలు ఉన్నాయని కుండబద్దలు కొట్టినట్లుగా రాజశేఖర్‌రెడ్డిగారు చెప్పారు. మనమే చట్టాలు తయారుచేస్తున్నాము, అవసరమైతే వాటిని మార్చుకోవడానికి మనకు హక్కు ఉందని కూడా అసెంబ్లీలోనే చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. మరి ఆ విధంగా చెప్పి, ఈనాడు ప్రభుత్వ చేతిలో లేదు, మేము ఏమీ చేయలేము అని చేతులెత్తేయడం సరైన విధానం కాదు. సిఐడి విచారణ ఏమయింది? మేము స్పెక్ట్రమ్ కంపెనీ మీద సిఐడి ఎంక్వయిరీ వేశాము. దాని మీద కొంత వరకు యాక్షన్ తీసుకోవడం జరిగింది. మీరు వచ్చిన తరువాత జివికె, ల్యాంకోల మీద ఎంక్వయిరీ వేశారు. వాటి మీద సిఐడి ఏమి రిపోర్టు ఇచ్చిందో గౌ.మంత్రిగారు సభకు తెలియచేయాలని నేను కోరుతున్నాను. జూలై 2వ తేదీన గౌ.ఆర్థికమంత్రి రోశయ్యగారి అధ్యక్షతన నిపుణుల కమిటీ వేశారు. ఆ కమిటీ రిపోర్టును సబ్మిట్ చేసిందా? చేసినట్లయితే ఆ కమిటీ ఏమి చెప్పింది? కమిటీ ఇచ్చిన రిపోర్టు మీద ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల్లో ఈనాడు అనేక అపోహలు ఉన్నాయి. కమిటీ వేసి, ఏమి చేయలేమని చేతులెత్తేయడానికి కారణం ★★* అనే సందేహాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేస్తున్నాను....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం, అంతరాయం )

ఈనాడు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక మంత్రిగారికి ఏమైనా★★ డైరక్టుగా వారికి అందాయా? ......

MR. SPEAKER: Without giving notice, you cannot make such allegations. I am expunging it from the records. You have to give notice while making allegations.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన శ్రీ సుబ్బారాయుడుగారు ఉప ప్రశ్నలు వేస్తూ, మీరేమి చేయలేకపోయారు, అంతకు ముందు చేస్తామని చెప్పారు, ఎందుకు ఫేయిల్ అయ్యారు అని అడిగి ఉంటే చాలా గౌరవప్రదంగా ఉండేది. పాపం ఆత్ర తతో ఇదొక్కటే కాకుండా, మీరు ఏమి చేయకపోవడానికి కారణం ఏమైనా ★★ మీకు ముట్టాయా అని అడుగుతున్నారు........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: Subbarayudu garu and Dayakar Rao garu, both of you please take your seats.

శ్రీ కె. రోశయ్య : సుబ్బారాయుడుగారు మీరు కూర్చోంటే మర్యాదగా ఉంటుంది. ★★ తీసుకుంది ఎవరో దేశమంతటికి తెలుసు. కూర్చో. ....

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

* Expunged as ordered by the Chair.

MR. SPEAKER: Without giving notice, you have made allegations. And it is not proper to go into the records. మీరు అడిగిన తరువాత వారు జవాబు చెప్పాలా, వద్దా? మీరు అడిగిన తరువాత -- the Government has to reply to it. వారి రిప్లయ్ అయిన తరువాత, మీరు మాట్లాడవచ్చు.

ఉ.9.50

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నేను గౌ.సభ్యుల్ని కోరేదేమిటంటే, వారు మాట్లాడారు. దయచేసి సమాధానం కూడా వినే ఓపిక తెచ్చుకోవాలని చెపుతున్నాను. నా సమాధానం విన్న తరువాత, వారికి అసంతృప్తిగా ఉంటే, అసమగ్రంగా ఉంది అనుకంటే, స్పీకర్‌గారి అనుమతితో వారు మరల, మరల ప్రశ్నలు వేయవచ్చు. అంతేకాని, మేము మాట్లాడి కూర్చొంటాము, మీరు మాట్లాడేటప్పుడు మేము మళ్లీ మాట్లాడటం మొదలు పెడతామని చెప్పడం మర్యాద కాదు, సాంప్రదాయం కాదు, గౌరవప్రదం కాదు.....

(అంతరాయం )

అధ్యక్షా, నా పేరు మెన్షన్ చేసి, నేను ఈ కమిటీకి ఛైర్మన్‌గా ఉన్నాను అని అన్న తరువాత మంత్రిగారు జవాబు చెప్పారు. మాజీ మంత్రి సుబ్బారాయుడుగారు కూడా రోశయ్యగారు కమిటీలో ఉన్నారు, వారికి ★★ అనే సందేహం ఎత్తారా లేదా? కనుక నేను చెపుతున్నాను. దయాకర్‌రావూ, మీ గురించి కూడా ★★ అని ఎవరైనా అంటే అప్పుడు జవాబు చెపుదురు. అటువంటిది ఏమి లేకుండానే మీరు ఎందుకు భుజాలు తడుముకుంటారు? మిమ్మల్ని ఎవరూ అనలేదు.

అధ్యక్షా, ఒకటి, వారు కాని, సభ కాని అందరూ కూడా అంగీకరించేది, కుదుర్చుకున్న ఒప్పందాలు అపసవ్యంగా, చాలా లిబరల్‌గా జరిగాయనే మాట నిర్వివాదాంశం. దీంట్లో రెండు అభిప్రాయాలు లేవు. ఆ ఉద్దేశ్యంతోనే చెప్పాము ఆ రోజున. మాకు అవకాశం ఇస్తే, ప్రజలకు మాకు అధికారం ఇస్తే తప్పకుండా వీటిని రెవ్యూ చేసి, రద్దు చేస్తామని. చిత్తశుద్ధితో రెవ్యూ చేయడమే కాదు, అనేక కోణాల నుండి సలహాలు కూడా తీసుకున్నాము. అధ్యక్షా, మీకు నేను ఒకటి చదివి వినిపిస్తాను. గ్యాస్ అండ్ పవర్ కార్పొరేషన్ రెండవ దశ 172 మె.వా.ల సామర్థ్యం గలది. దీని పెట్టుబడి వ్యయం రూ. 471 కోట్లు, ఒక్కొక్క మె.వా.కి రూ.2.73 కోట్లు, జివికె ఇండస్ట్రీస్‌కు వచ్చేసరికి 216 మె.వా.లకు రూ. 1025.31 కోట్ల పెట్టుబడి, ఒక్కొక్క మె.వా.కి రూ. 4.75 కోట్లు ఖర్చు. స్పెక్ట్రమ్ 208 మె.వా.సామర్థ్యం కలది, దీని పెట్టుబడి వ్యయం రూ. 973 కోట్లు, ఒక్కొక్క మె.వా. కి రూ. 4.68 కోట్లు. పైన చెప్పిన గ్యాస్ అండ్ పవర్ కార్పొరేషన్ 2.73 కోట్లు, బి.ఎస్.ఎల్.కు రూ. 3.18 లక్షలు, ల్యాంకో రూ. 2.96 కోట్లు ఈ విధంగా ఒక్కొక్క దానికి సంబంధం లేకుండా కొన్ని కారణాల వల్ల కొంచెం వేరియేషన్ ఉంది. విపరీతమైన వేరియేషన్ ఉంది. అయితే మేము కూర్చొని పరిశీలన చేశాము. ముఖ్యమంత్రిగారు అపాయింట్ చేసిన కమిటీలో ఏ.జి.ని కూడా ఎందుకు పెట్టుకున్నామంటే, న్యాయపరమైన చిక్కులు ఉంటాయోమో అన్న ఉద్దేశ్యంతోనే. అంతకు ముందు ఎల్.వి.ఎస్. ఇండస్ట్రీస్‌తో ప్రభుత్వం గతంలో ఇలాంటి ఒప్పందమే చేసుకోవడం జరిగింది. ఈనాటి వరకు ఒక్క పవర్ యూనిట్ విద్యుత్‌ను కూడా దాని నుండి డ్రా చేయకుండానే సంవత్సరానికి, 35,36 కోట్ల రూ.లను ఒకటవ తారీఖు రాగానే, జీతాలకు, భత్యాలకు లేకున్నా, ప్రభుత్వ ఖర్చుకు ఉన్నా, లేకపోయినా, వారికి ఖచ్చితంగా ఇస్తున్నాము. అది లీగల్‌గా ఉన్న వ్యవహారము. గత ప్రభుత్వం ఆ విధంగానే ఇచ్చింది, మేము కూడా ఇస్తున్నాము. ఈ లీగల్ బ్యాటిల్‌కు మరొక మార్గం ఏమైనా ఉందా అని ఆలోచిస్తున్నాము. ఒకటవ తారీఖు వచ్చేసరికి వారు చెవులు, ముక్కులు పిండి తీసుకుంటున్నారు. అట్లాగే వీటి జోలికి వెళ్లేటప్పుడు సవ్యంగా, లీగల్‌గా చూచి రద్దు చేయకుండా, తొందరపాటుతో చేస్తే ఆ ఎల్.వి.ఎస్. ఇండస్ట్రీస్‌కు ఒకటవ తారీఖు వచ్చేసరికి ఎలా చెల్లిస్తున్నామో, ఆ విధంగానే చెల్లించే ప్రమాదం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కలగకూడదు, రాష్ట్ర ప్రజలకు ఇబ్బంది కలగకూడదు అనే ఉద్దేశ్యంతో చాలా జాగ్రత్తగా వెళ్లాము. మే నెలలో గవర్నమెంట్‌కు నివేదిక ఇచ్చాము. కంపెనీల వారిని ఎన్నోసార్లు పిలిచి మాట్లాడాను. ఎందుకు ధర తగ్గించాలో కూడా వారికి చెప్పాను. వారు ఈవేళ రెండవ పవర్ ప్రాజెక్టు పెడుతుంటే, దానికి ఎంత తక్కువగా కోట్ చేస్తున్నారో కూడా వారితోనే చెప్పాను. **Be reasonable,** మీరు దయచేసి సహకరించడానికి ముందుకు రండి అని అంటే, లీగల్‌గా వారికి

ఉన్న పట్టుతో, ఐపిపిలో వారికి ఉన్నటువంటి advantageous conditions దృష్టిలో పెట్టుకుని వారు ససేమిరా మేము తగ్గించే ప్రశ్నే లేదన్నారు. అధ్యక్షా, ఒక్కటే ఆప్షన్. వారు తగ్గించేదానికి తయారీగా లేనప్పుడు, ప్రభుత్వం తొందరపాటుగా చర్య తీసుకుంటే, ఆ ఎల్.వి.ఎస్. ఇండస్ట్రీస్‌కు పే చేస్తున్నట్లుగానే మరల పే చేసే ప్రమాదం ఉంది. అందువల్ల ప్రత్యామ్నాయ మార్గాలు ఏమైనా ఉన్నాయా, ఎట్లా ఉన్నాయి అనే విషయాన్ని చూస్తున్నాము. అది ఒకటి. రెండవది, దయచేసి వారు కూడా అర్థం చేసుకోవాలి.

GAIL వ్రాసిన లెటర్ ఆధారంగా మనం పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ చేసుకున్నాము మేము గ్యాస్ ఇస్తామని గేయిల్ లెటర్‌ద్వారా కమిట్ అయింది. కాని ఈరోజు మేము రెస్పాన్సిబుల్ కాదు, గ్యాస్ అవేలబుల్‌గా లేదు, మేము ఇవ్వం అని అంటున్నారు. లెటర్ ఇచ్చింది గేయిలే. దానిని ఆధారంగా చేసుకుని మనం పిపిఏ చేసుకున్నాము. కాని ఈ రోజున వెనక్కి వెళ్లుతుంటే, ఆంధ్ర ప్రజానీకం నెత్తిన బండరాయి పడ్డట్లుగా భారం పడబోతున్నది. మనం పెనాల్టీ చెల్లించే దుస్థితి వస్తోంది. అయితే ఆనాడు మీరు ఎందుకు తప్పు చేశారు, ఎందుకు జాగ్రత్తపడలేదు అని కాదు, మా బాధ్యతగా ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రితో, గేయిల్‌తోనూ, అదే విధంగా నేచరల్ గ్యాస్ సంస్థకు చెందిన అధికారులతో రిపీటెడ్‌గా పర్షూ చేస్తున్నారు. మీరు గ్యారంటీ ఇచ్చి, మీరు లెటర్ ఇచ్చి, మీ లెటర్ ఆధారంగానే వాళ్లు పవర్ ప్రాజెక్టు పెట్టుకునే దానికి ముందుకు వస్తేనే, ట్రాన్స్‌కో పిపిఏ చేసుకుంది, ఈరోజున మీరు వెనక్కి వెళ్లితే, పెనాల్టీ మీరే కట్టాలి అని ఈ సంవత్సరం ఆరు నెలలుగా చేసినటువంటి వాదన. పట్టుబట్టి వారితో మాట్లాడిన తీరు వల్ల ఒక రకమైన మెరుగైన పరిస్థితి వస్తోంది. ఏమని, ఉన్నటువంటి గ్యాస్‌ను ఇదివరలో అందరికీ సర్దుతామని అన్న వాళ్లు అలా కాకుండా పాత పవర్ ప్రాజెక్టులకు ఏదయితే ఉందో దానిని అట్లాగే కొనసాగించే ప్రయత్నం చివరి దశలో ఉంది. నేను ఒకటే మనవి చేస్తున్నాను, పిపిఏల విషయంలో ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని శంకించవలసిన పని లేదు. వారేదో అపోహ పడుతున్నారు ★★ ఇదివరలో ★★ నాకు తెలియదు.....

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

అధ్యక్షా, ఎవరికైనా మేలు చేస్తే ముట్టుతాయి. కాని మేలు చేయకపోగా, వారి నెత్తిన మొట్టికాయ వేసి, ముక్కు పిండి తగ్గించాలి అని అంటే ఎవరైనా ఏమైనా ఇస్తారా? వారు అట్లా వసూలు చేసేరేమో నాకు తెలియదు. అందువల్ల ప్రభుత్వ ప్రయత్నాల్ని దయచేసి అర్థం చేసుకోండి. రాష్ట్ర ప్రజలకు ఏదైనా ప్రయోజనం కల్గించే దానికి, తలకు మించిన భారం పడకుండా చేయాలనే ఉద్దేశ్యంతోనే , గతంలో ఏమి జరిగినా, సరిదిద్దే ప్రయత్నమే తప్ప, మెరుగైన పరిస్థితి కల్పించే దానికే తప్ప, మరొకటి కాదు. దీంట్లో ఇతర ఆప్షన్స్ ఏమి ఉన్నాయో సభలో చర్చించేది కాదు. కొన్ని లీగల్ కాంప్లికేషన్స్ ఉన్నాయి. అందువల్ల ఆ డిటేల్స్‌కు వెళ్లకుండా వాళ్లను ఏ విధంగా దారికి తేవాలి, ఎలా తగ్గించాలి, రాష్ట్ర ప్రజలకు ఒక్క పైసా అయినా మేలు ఎట్లా చేయాలి అనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. దయచేసి దానిని అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం): అధ్యక్షా, ఈ ఇష్యూ ఎందుకు వచ్చిందో రోశయ్యగారు, అదే మాదిరిగా ఈ సభ అంతా ఆలోచించుకోవాలి. ఇదే హౌజ్‌లో చాలాసార్లు డిస్కషన్‌కు వచ్చింది. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా పదే పదే ఈ పిపిఏల మీద పెద్దఎత్తున చర్చకు వచ్చాయి. వేరే రాష్ట్రాల్లో ఏ విధంగా పిపిఏలు చేసుకున్నారు, వాటిని సి.ఏ.ల కింద ఏ విధంగా కవర్ చేసుకున్నారు, ఏ విధంగా ఈ ప్రాజెక్టు ఎస్టిమేట్లను ఫైనలైజ్ చేశారు అన్నీ కూడా చర్చించాము. అదే విధంగా ఆ రోజున లీగల్ హర్డల్స్ కూడా డిస్కషన్ చేసుకున్నాము. ఆ రోజున స్పెక్ట్రమ్, జి.వి.కే.లతో మేము ఒప్పందాలు చేసుకోలేదు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న పిపిఏలు ఇవి. మొట్టమొదటిసారిగా ప్రయివేట్ సెక్టార్‌లో జివికే, స్పెక్ట్రమ్ పవర్ ప్రాజెక్టులు వస్తున్నాయని అప్పటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు ఎక్కడకు పోయినా చెప్పారు. ఆ విధంగా మీరు చేసుకున్న పిపిఏలు ఇవన్నీ.

ఉ.10.00

అదేమాదిరిగా ఇవన్నీ కూడా మనం చర్చకు వచ్చేటప్పుడు పదే పదే చెప్పారు. మేము తగ్గిస్తాము ఇది జరుగుతుందని చెప్పడమే కాకుండా తెలుగుదేశం ప్రభుత్వం దారుణమైన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకుంది, వాటిని సమీక్ష చేసి సవరిస్తే రు.350 కోట్లు మిగులుతాయి, ఉచిత విద్యుత్ ఇవ్వడానికి అది చాలు అని అన్నారు. వాటిని సవరిస్తే పేదలకు ఇచ్చే కరెంటు ధరలు బాగా తగ్గుతాయని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఒప్పందాలు సవరిస్తామని మీరే చెప్పారు. ఆ రోజుకు, ఈ రోజుకు రూల్సు మారలేదు, చట్టాలు మారలేదు. ఇటీవల ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ పిపిఎలు సమీక్షించడం ద్వారా ధరలు తగ్గించి ఆ ధరలతో ఉచిత విద్యుత్ ఇస్తామని మీరు ఎన్నికల ముందు చెప్పారు. అధికారంలోకి వచ్చిన తరువాత మాట మరచిపోయారని వారు రిమైండ్ చేశారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడేటప్పుడు చూస్తే , మేము మరచిపోలేదు, అధికారంలోకి రాగానే పిపిఎల సమీక్షకు చాలా ప్రయత్నించాము, వారు మొండిగా ఉన్నారు, వారి వద్ద గత ప్రభుత్వంలో కుదుర్చుకున్న కట్టుదిట్టమైన ఒప్పందాలున్నాయి, మేము తగ్గమంటున్నారు, తగ్గించవలసిన అవసరం లేదంటున్నారు, చట్ట వ్యతిరేకంగా ఏమి చేయలేము కదా, పిపిఎలను సమీక్షించి తగ్గించడం సాధ్యం కాదని స్పష్టమైంది. ఈ ఒప్పందాలు రద్దు చేయడానికి ఏమైనా మార్గాలున్నాయా అని ఆలోచిస్తున్నామని వారు మాట్లాడారు.

రోశయ్యగారూ మీరు ఇన్ని రోజులు ఆలోచించారు. మీరు మరల గెయిల్ విషయం తీసుకువస్తున్నారు. గెయిల్ ప్రయివేటు సంస్థ కాదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సంస్థ, పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ అది. ఒకవేళ ఆ విధంగా ఆ రోజు చెప్పినప్పుడు దానిపైన పిపిఎలు వస్తే కంపల్సరీగా ఆనర్ చేయవలసిన బాధ్యత గెయిల్ పైన ఉంది. మీరు ఆ విధంగా ఒత్తిడి తేవడంపోయి, తిరిగి మమ్ములను బ్లేమ్ చేయాలని చూస్తున్నారు. అది కరెక్ట్ కాదు. ఒకవేళ మీరు చేయలేకపోతే అది మీ తప్పు. ఎన్‌టిపిసి సింహాద్రి మూడు రాష్ట్రాలకు ఇవ్వవలసి వస్తే ఆరోజు ప్రధానమంత్రి దేవె గౌడ గారు, ఫైనాన్సు మినిస్టరు చిదంబరం గారు అడ్డం పడితే నేను పోరాడి 100 శాతం డెడికేషన్ ఫర్ ఆంధ్రప్రదేశ్ 1100 మెగావాట్సు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. ఈరోజు ఇక్కడ ఎమ్‌పిలున్నారు, కేంద్రంలో యుపిఎ ఉంది, మీరు ఉన్నారు. మీరు ఎందుకు ఒత్తిడి తేలేకపోతున్నారు? మమ్ములను దానికి బ్లేమ్ చేయడం కరెక్ట్ కాదు. కాబట్టి రిమైండ్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఎల్‌విఎస్ గురించి చెప్పారు. అది ఎవరు ఇచ్చారు? మీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇచ్చారు. అంతకుముందు కోర్టుకు వెళితే మీరు ఎందుకు అప్పీలుకు వెళ్లలేకపోయారు? ఆ విషయాలు మరచిపోయి దానికి కూడా తిరిగి మమ్ములను బదనాం చేసే పరిస్థితి వస్తే బాగుండదు. రోశయ్యగారు మీ వయస్సు తగ్గేది కాదు. మీరు చేసిన తప్పుకు తిరిగి మమ్ములను బ్లేమ్ చేయాలని చూస్తున్నారు. ఇది వాస్తవం కాదు, మంచిది కాదు. ఆ రోజు చట్టాలు మీకు బాగా తెలుసు. సిబిసిఐడి అన్నారు. సిబిసిఐడి ఏమి చేసింది? తగ్గిస్తామని అన్నారు. అవసరమైతే చర్యలు తీసుకుంటామన్నారు, ఎందుకు తీసుకోలేదు. ఈ రోజు వారు చెప్పారని అన్నారు. ఆ రోజు అదేరూల్సు, అవే చట్టాలున్నాయి. ఆ రోజు మీరు చెప్పింది తప్పయితే ప్రజలకు క్షమాపణ చెప్పవలసిన బాధ్యత మీపైన ఉంది. ఆ రోజు మాకు తెలియకుండా చేశాము, చట్టాలు చదువుకోలేదు. ఈ రోజు చట్టాలు చదువుకున్నాము, ఏమి చేయలేకపోతున్నామని మీరు క్షమాపణ చెప్పగలిగితే బాగుంటుంది. కాదంటే మీరు ఏ మాట అయితే చెప్పారో, ఆ మాటకు తప్పకుండా తగ్గించవలసిన అవసరం ఉంది. ఇప్పటికి 20 నెలలు అయింది. ఇప్పటికీ ఏమి చేయకుండా ఇంకా తిరిగి మమ్ములను బ్లేమ్ చేసే పరిస్థితి తేవద్దు. సిఇఎ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్. ఏ ప్రాజెక్టు ఇచ్చినా వారు స్క్రూటినీ చేశారు. ఆ రోజు ఇచ్చిన ప్రాజెక్టులలో వేరే రాష్ట్రాలు ఇచ్చిన వాటి కంటే మన పిపిఎలు తక్కువగా ఉన్నాయి. అది వాస్తవము. ఆ విషయం ఆ రోజు చెప్పాము, ఈ రోజు కూడా చెబుతున్నాము. కాని రెండుసార్లు మాట మార్చింది, మీరు కాబట్టి ఏది వాస్తవమో ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, తమని ప్రార్థిస్తున్నాను, ప్రతిపక్ష నాయకులను కూడా కోరుతున్నాను. నేను మాట్లాడిన మాటలలో ఎక్కడైనా చంద్రబాబుగారు ఈ తప్పు చేశారని, తెలుగుదేశం చేసిందని కాని ఆరోపణ చేశానా? మీరెందుకు భుజాలు తడుముకుంటున్నారు? నేను చెప్పింది గతంలో ఆలా జరిగాయి, జరిగిన వాటిని సరిదిద్దాలని అనుకుంటున్నాము అని అన్నాను.

ఎల్‌విఎస్ శాంక్షన్ అయింది as a mini power plant in 1995. ఆ సంవత్సరం 1995లో అధికారంలో ఎవరున్నారు? అయినా కూడా మిమ్ములను మీరు చేశారని అనలేదు. లీగల్‌గా కొన్ని కాంప్లికేషన్సు వచ్చి ముక్కుపిండి వసూలు చేస్తున్నారనే మాట చెప్పాను. 1995లో మీరు ఇచ్చారని అన్నారు. కాబట్టి కరెక్ట్ చేస్తున్నాను. గెయిల్ దగ్గర నుండి ఈ ఒకటిన్నర సంవత్సరాల కాలంలో మన రాష్ట్రానికే కాకుండా దేశంలో ఉన్న పిపిఎలకు ఉపయోగపడే విధంగా గట్టిగా వత్తిడి తీసుకువచ్చి ప్రధానమంత్రి లెవెల్‌లో ఒకటి, రెండు సార్లు ముఖ్యమంత్రిగారు కూర్చుని సమావేశాలు ఏర్పాటు చేసి ఒత్తిడి తీసుకురాబట్టే కొంత పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం కనపడుతుంది. నేను అడుగుతున్నాను, ఇదివరలో వారి దగ్గర నుండి ఒక కాగితం రాగానే ఆ కాగితం వచ్చినప్పుడు మీరు కాని నేను కాని ఎవరు ఉన్నప్పటికీ గెయిల్‌కు కాగితం ఇచ్చారు, దాని వెనుక గ్యారంటీ ఉందా? ఏమిటని అడిగిన పాపానపోయామా? గతంలో జరిగిపోయాయి. గతం అనగానే మీరు భుజాలు తడుముకోకండి. ఎప్పుడు జరిగాయో జరిగాయి. ఈ రాష్ట్రానికి నష్ట దాయకమని, వాటిని సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నాము. సిబిసిఐడి గురించి చెప్పారు. నేను దాని జోలికి వెళ్లడం లేదు. కొన్ని బహిరంగంగా డిస్కస్ చేయడం వల్ల ప్రయోజనం కలుగుతుంది. కొన్ని లీగల్‌గా నడువవలసిన తీరులో నడవాలి. ఈ ప్రభుత్వం పిపిఎల నుండి కొంచెం మెరుగైన రీతిలో ధర తగ్గించే ప్రయత్నాలు చేయడంలో ఆగలేదు. ఆ ప్రయత్నం కొనసాగుతుంది. ఆ ప్రయత్నం లీగల్‌గా కావలసిన జాగ్రత్తలు తీసుకుంటూ కొనసాగిస్తామని మనవి చేస్తున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: స్పీకర్ సర్, చంద్రబాబు నాయుడుగారు అన్నారు, మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పిపిఎలు రివ్యూ చేస్తామని అన్నారు. మేము అటు ప్రక్క నుండి ఇటు అధికారంలోకి వచ్చిన తరువాత పిపిఎలు రివ్యూ చేయడానికి ప్రయత్నం చేశాం కాని కట్టుదిట్టమైన అగ్రిమెంట్లు ఉన్నాయి కాబట్టి రివ్యూ చేయడానికి వాళ్లు ఒప్పుకోవడం లేదని చెప్పి **he is trying to project** చట్టానికి వ్యతిరేకంగా మేము ఏమి చేయలేమని **he is trying to project as if** తాము చేసిన అగ్రిమెంట్లు చాలా పద్ధతిగా చేశామని చెప్పే పద్ధతిలో ప్రొజెక్ట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దేర్ ఆర్ టు యాస్పెక్ట్స్. ఒకటి ఫూల్ ప్రూఫ్ అగ్రిమెంట్ రెండవది కాస్ట్ ఆఫ్ మెగావాట్ పెంచి, కాస్ట్ ఆఫ్ యూనిట్ పెంచి చేసుకున్న పరిస్థితి. జివికె స్పెక్ట్రమ్‌కు సంబంధించి అంతకుముందు కాంగ్రెసు పార్టీ ప్రభుత్వంలో శాంక్షన్ అయ్యాయని అన్నారు. ఎల్‌విఎస్ కూడా అదే చెప్పారు. ఇప్పుడు రోశయ్యగారు క్లారిఫై చేశారు. ఎల్‌విఎస్ టోటల్‌గా 1995వ సంవత్సరంలో చేశారు. జివికె స్పెక్ట్రమ్ కాంగ్రెసు ప్రభుత్వంలో మొదలు పెట్టిన విషయం వాస్తవం . అది కాదనడం లేదు. ఇదే అసెంబ్లీలో అక్కడ నుంచి గంటలు గంటలు మాట్లాడాము. నేను తయారు చేసిన నోట్సులో పాయింట్సు మటుకు నేను ఊరికే వ్రాసుకున్నాను. పాయింట్సు ఇన్ని పేజీలున్నాయి. /పేజీలు చూపించారు/ ..........

/అంతరాయం/

ఎక్కడ పడితే అక్కడ ఏదో ఒక విధంగా ప్రాజెక్ట్ కాస్ట్ పెంచి దాని వల్ల ప్రమోటర్‌కు అత్యధిక లబ్ధి చేసే లెక్కలు సర్దుబాటు చేసి ఆ సర్దుబాటు అయిన లెక్కలతో ఫూల్‌ప్రూఫ్ అగ్రిమెంట్ ఏర్పాటు చేసుకున్నారు.

ఉ.10.10

అధ్యక్షా, ఎపిసిపిడిసిఎల్‌కి సంబంధించి ప్రాజెక్టు కాస్టు పెర్ మెగావాట్ రూ. 2.73 కోట్లు అయితే, జివికెకి, స్పెక్ట్రమ్‌కి సంబంధించి ప్రాజెక్టు కాస్టు, అదే సంవత్సరంలో జరిగిన ప్రాజెక్టు ఇది, అధ్యక్షా. ఎపిసిపిడిసిఎల్ గవర్నమెంటుకి సంబంధించిన ప్రాజెక్టు. జివికె, స్పెక్ట్రమ్ ప్రైవేటు మేనేజ్‌మెంటుకు సంబంధించిన ప్రాజెక్ట్సు. మామూలుగా ఏమనుకుంటారంటే, గవర్నమెంటు

ఆర్గనైజేషన్ను అంటే వాళ్లకు ఎఫిషియెన్సీ ఉండదు, నెగోషియేట్ చేయాలంటే తెలియదు, ప్రైవేటు వాళ్లయితే చాలా జాగ్రత్తగా నెగోషియేట్ చేస్తారని, కాస్టు బాగా తగ్గించుకుంటారు, బాగా ఎఫిషియెంట్గా ఆర్గనైజ్ చేస్తారని రకరకాలుగా అనుకుంటారు కదా. కాని ఇక్కడ జివికె, స్ప్రెక్ట్రమ్ పెర్ మెగావాట్ పవర్ ఎనలైజ్ చేయడానికి వాళ్లకు పవర్ కాస్టు రూ.4.75 కోట్లు అయింది. ఇంకొకటి రూ.4.68 కోట్లు అయింది. కాని ఎపిసిపిడిసిఎల్ క్వాజీ గవర్నమెంటు సంస్థకి రూ.2.73 కోట్లు అయింది. ఆల్మోస్టు 100 శాతం వేరియేషన్. ఈ విధంగా ప్రాజెక్టు కాస్టు పెంచినపుడు ఫిక్స్డ్ కాస్టు పెరుగుతుంది. ఆ పెరిగిన ఫిక్స్డ్ కాస్టుకి వీళ్లు ఫూల్ప్రూఫ్ అగ్రిమెంటు ఏర్పాటు చేసుకుని అది ఉంది కాబట్టి మేము ఎందుకు తగ్గించాలి అంటున్నారు.

ఇదే హౌసులో ఇక్కడే స్ప్రెక్ట్రమ్ అనే కంపెనీ బ్రిటిష్ ఐలాండ్లో ఎక్కడ నుంచో ఒక సింగిల్ చెక్లో రూ.131 కోట్లు కిక్బ్యాక్సు ఇచ్చిన విషయం ఈ హౌసులో చెప్పి, ఎంక్వయిరీ వేయమని అడిగేము. సిబిసిఐడి వేయమని అడిగేము. మరో ఎంక్వయిరీ వేయమని అడిగేము. వేశారా? వేయము గాక వేయము అన్నారు. వెయ్యకపోవడానికి కారణం ఏమన్నారంటే, ఈ విధంగా ఎంక్వయిరీ వేస్తే బయటి నుంచి వచ్చే పెట్టుబడులు తగ్గిపోతాయి, ఎంక్వయిరీ వేస్తే రాష్ట్రానికి చెడ్డ పేరు వస్తుంది కాబట్టి వెయ్యము గాక వెయ్యము అని చెప్పారు. రూ.131 కోట్లకు సింగిల్ చెక్తో ★★ వచ్చిన విషయం ఈ హౌసులో సాక్ష్యాధారాలతో మేము చెప్పినప్పటికీ ఎంక్వయిరీకి సిద్ధ పడలేదు.

( సభ్యులు శ్రీ ఇ. దయాకర రావు నుంచి అంతరాయం)

అధ్యక్షా, బిపిఎల్ అనే మరొక కంపెనీ. బొగ్గు ఆధారిత థర్మల్ ప్రాజెక్టు. దానికి పెర్ మెగావాట్ కాస్టు రూ.5.28 కోట్లతో ఫైనలైజు చేసుకున్నారు. వారికి సంబంధించిన అగ్రిమెంటు ఎంటర్ అయ్యారు. రాష్ట్రం యొక్క అదృష్టం ఏ కొంచెమో బాగుంది కాబట్టి, వాళ్లు క్లోజర్ కాకుండానే మేము అధికారంలోకి వచ్చాము. ఇంత లోపు వాళ్లకు సంబంధించిన అగ్రిమెంటు టైము అయిపోతే, we have chosen not to extend the time. ఇప్పటికి అరడజను సార్లో, డజను సార్లో మా వద్దకు వచ్చి, ఈ అగ్రిమెంటును ఎక్స్టెండ్ చేయమని అడిగితే, nothing doing అని కేటగారికల్గా చెప్పి, బెంచ్మార్క్స్ ఇచ్చాము. ఎన్టిపిసి బొగ్గుతో రామగుండం పక్కనే ఎన్టిపిసి వాళ్లకు సంబంధించిన పవర్ స్టేషను ఉంది. ఎన్టిపిసి పెద్ద పవర్ స్టేషను కాబట్టి అదే రేటు మిమ్మల్ని ఇవ్వమనడం బాగా లేదు, వాళ్ల కంటే 5 పైసలో 10 పైసలో ఎక్కువ అడిగితే మర్యాదగా ఉంటుంది కనుక ఎన్టిపిసి కంటే దాదాపు 20, 30 పైసలు ఈ విధంగా పెంచుతూ పోయి, అగ్రిమెంటు ఇవ్వడం అంటే ఎట్టి పరిస్థితులలో వీలు కాదని తప్పనిసరిగా చెప్పాము. ఎక్కడైతే నియంత్రించగలమో అక్కడ చేయగలిగాము.

జివికె, స్ప్రెక్ట్రమ్, ల్యాంకో లకు సంబంధించిన అగ్రిమెంట్సు ఈ విధంగా పెరిగిన రేట్సుతో పక్కా అగ్రిమెంట్సు చేసుకున్నారు. ఫూల్ప్రూఫ్గా చేసుకున్నారు. వాళ్లతో నెగోషియేట్ చేద్దామంటే ఫూల్ప్రూఫ్ అగ్రిమెంటు ఉందంటున్నారు. దానిని పెట్టుకుని మేము చేసిన అగ్రిమెంటు కరెక్టని చెబుతున్నారు. మీది దొంగ అగ్రిమెంటు, తప్పుడు అగ్రిమెంటు. బాగా ఫూల్ప్రూఫ్గా చేశారు. ఈ రోజు చట్టబద్ధంగా వెనక్కు తీసుకోవాలన్నా కష్టంగా ఉంది. చేయాలన్నా చేయలేకుండా ఉన్నాం.

( గౌ. సభ్యులు కె. సుబ్బారాయుడు, డా.ఎన్. జనార్ధన రెడ్డి ల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : Let him complete. ఆయన పూర్తి చేశాక, I will come to you.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, జివికె, స్ప్రెక్ట్రమ్, బిపిఎల్ అగ్రిమెంట్సు గురించి చెప్పాను. ఇక కొత్తవి తర్వాతి ఫేజ్లో వచ్చినవి మళ్లీ ఇంకో 3–4 ప్రాజెక్టులు వేమగిరి, కోనసీమ, జివికె ఎక్స్పాన్షన్కు సంబంధించినవి. ఇంతకు ముందు రోశయ్య గారు చెప్పారు. గ్యాస్ లేకపోయినా వీళ్లతో అగ్రిమెంటుకి ఎంటరయ్యారు. రాష్ట్రంలో కావలసినంత బొగ్గు ఉంది. కోల్

బేస్డ్ పవర్ స్టేషన్సుకు పోవలసిన అవసరం ఉంది. టోటల్‌గా దానిని పక్కన పెట్టి, గ్యాస్ బేస్డ్ వేమగిరి, జివికె ఎక్స్‌పాన్షన్, కొనసీమ ఈ 3 ప్రాజెక్టులతో గ్యాస్ లేకపోయినా గెయిల్ మీద వత్తిడి తెచ్చి, వీరికి కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ప్రెషర్‌ను అంతా వాడి, గెయిల్‌తో గ్యాస్ సరఫరా చేస్తామని అగ్రిమెంటు ఇప్పించుకున్నారు. గ్యాస్ సరఫరా చేస్తామని అగ్రిమెంటు వారితో ఎండార్స్‌మెంటు చేసుకుని, ఆ ఎండార్సుమెంటుని బేస్ చేసుకుని ప్రైవేటు పవర్ ప్రొడ్యూసర్సుతో రాష్ట్ర ప్రభుత్వం అగ్రిమెంటు ఎంటరైంది. ఒకటే నాకు అర్థమైంది. నేను చాలా అమాయకుణ్ణి. పెద్దగా ఇంట్రికసీస్ తెలియనివాణ్ణి. ఒకచోట ఎక్కడైనా గెయిల్ ప్రైవేటు ప్రొడ్యూసరుకు గ్యాస్ ఇస్తామని అంటారు. ఆ ప్రైవేటు పవర్ ప్రొడ్యూసరుతో స్టేట్ గవర్నమెంటు ఎపి ట్రాన్స్‌కో అగ్రిమెంటు ఎంటర్ అవుతుంది. ఒకవేళ గెయిల్ ఆ ప్రైవేటు పవర్ ప్రొడ్యూసరుకు గ్యాస్ సరఫరా చేయలేకపోతే దానికి వచ్చే నష్టం గెయిల్ అయినా పెట్టుకోవాలి, లేదా ఆ ప్రైవేటు పవర్ ప్రొడ్యూసరైనా పెట్టుకోవాలి, కాని రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకోవాలని అగ్రిమెంటు రాసుకుంటారాండీ? ఇదెక్కడి న్యాయం? ఆ విధంగా ఆయన అగ్రిమెంటు రాసుకున్నాడు కాబట్టి ఎప్పుడు ఈ బరువు వచ్చి నెత్తి మీద పడుతుందో తెలియదు. వచ్చే సంవత్సరం 2006లో పడుతుంది. వాళ్లు మేము ప్రాజెక్టు కట్టేశాం, రెడీగా ఉన్నాం అంటున్నారు. గెయిల్ గ్యాస్ సరఫరా చేయడం లేదు. సరఫరా చేయనప్పటికీ ప్రతి సంవత్సరం ఈ 3 ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. వెయ్యీ 20 కోట్లు డబ్బు చెల్లించవలసివచ్చేట్లుంది. రూ.వెయ్యీ 20 కోట్లు అప్పనంగా కట్టాలి. ఒక్క యూనిట్టు పవర్ కూడా వాళ్ల దగ్గర తీసుకోకుండా రూ.వెయ్యీ 20 కోట్లు డీమ్డ్ ప్రొడక్షనుకు ఇవ్వవలసి వస్తోంది. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? ఈ విధంగా అగ్రిమెంటు చేసి, ఆర్గ్యుమెంట్సు ఫూల్‌ప్రూఫ్‌గా చేసి, మేము ఈ అగ్రిమెంట్సు తిరిగి తోడటానికి అవకాశం లేదని అంటే, వాళ్లు ఆ అగ్రిమెంట్సు కరెక్టుగా చేశామని ప్రాజెక్టు చేసే పరిస్థితి వస్తే ఇంతకన్నా దారుణం, అన్యాయం ఇంకొకటి లేదు.

ఉ.10.20

మూడు ప్రాజెక్టులు జివికె, వేమగిరి, కోనసీమ గురించి మాత్రమే మాట్లాడాను గౌతమి కూడా ఇదే లెక్కలోకి వస్తుంది. ఈ నాలుగు ప్రాజెక్టులకు సంబంధించి రు . 1200 కోట్లు వచ్చే సంవత్సరం నుండి 2008 వరకు గ్యాస్ రాదని చెబుతున్నారు . 2006-07 లో రెండు సంవత్సరాలకు, 2008 సంవత్సరంలో సగం సంవత్సరానికి రు 2500 కోట్లు పైగా ఈ రాష్ట్రప్రభుత్వం పవర్ కొనకుండా ఈ నాలుగు కంపెనీలకు చెల్లించవలసి వస్తుంది . గ్యాస్ ఉందా లేదా అని చూసుకోకుండా ఎగ్రిమెంట్‌లో పక్కాగా ఎంటర్ అయ్యారు . కనీసం ఎగ్రిమెంట్‌లో నుండి బయటకు రావడానికి ఒక్క క్లాజ్ అయినా లేదు . ప్రైవేట్ పవర్ ప్రొడ్యూసర్స్‌కు కావలసిన విధంగా అన్ని రకాలుగా వారికి అనుకూలంగా ఉండేట్లుగా ఎగ్రిమెంట్ ఎందుకు జరిగింది ? ఎవరి మేలు కోసం జరిగింది ? మేము అధికారంలోకి వచ్చాక, అంతకుముందు ఎవరూ అధికారంలో వున్నా 9 సంవత్సరాలలో జెన్‌కోను పూర్తిగా నిర్వీర్యం చేసిన ఘనత ఎవరిది ? జెన్‌కో మొత్తం భారతదేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన రాష్ట్రప్రభుత్వ సంస్థ అయితే దానిని పూర్తిగా నిర్వీర్యం చేశారు . ఒక్క యూనిట్ కూడా జనరేట్ చేయించలేదు . మేము అధికారంలోకి వచ్చిన తరువాత జెన్‌కోను గురించి పట్టించుకోవడం జరిగింది . భూపాల్‌పల్లి పవర్‌ప్రాజెక్టు జెన్‌కో అల్‌రడీ చేపట్టింది . మరొక రెండున్నర సంవత్సరాలలో భూపాల్‌పల్లి లో పవర్ జనరేట్ చేయబోతున్నాము అని చెప్పడానికి సంతోషిస్తున్నాము . ఆర్‌టిపి, ఎటిపిఎస్ ఎక్స్‌ప్యాన్షన్స్ మరొక సంవత్సరంలో పూర్తి అవుతాయి . హైదరాబాద్‌కు దగ్గరలో జెన్‌కో మరొక రెండు వేల ఎంపి గ్యాస్‌బేస్డ్ ప్రాజెక్టును తెప్పించే ప్రయత్నం చేస్తున్నాము . జెన్‌కోను అన్నిరకాలుగా వైభవోపేతం చేసే ప్రయత్నం మేము చేస్తున్నాము . ప్రైవేటు రంగ సంస్థలను వారు అధికారంలో వున్నపుడు ఏదో ఒక ప్రైవేటు వారితో ప్రైవేటు ఒప్పందం కుదుర్చుకోవాలి, అది కూడా వారికే అనుకూలంగా ఉండేట్లుగా కుదుర్చుకోవాలి . వారికి మేలు వస్తుందా, మనకు మేలు వస్తుందా అని చూసుకునే పనిలేదు . గవర్నమెంట్‌ను టోటల్‌గా సెలౌట్ చేశారు . ఇదే హౌస్‌లో బిగ్‌బాస్ వ్యవహారం బయట పెట్టారు . మీరు కూడా ఉన్నారు . బిగ్‌బాస్ వ్యవహారం ఎట్లా వచ్చింది ? ఎందుకు వచ్చింది ? ఈ రోజు వీటన్నింటికి సంబంధించిన వ్యవహారాలపై చట్టం తన పని తాను చేసుకుని పోవాలి ఈ రోజు కాకపోతే రేపు ఎవరెవరు ఏ తప్పులు చేశారనే విషయం బయటకు రానే వస్తుంది . అందులో ఏ మాత్రం తేడా లేదు . కాబట్టి విషయాలను డిస్ట్రాయ్ చేసే విధానం చేయవద్దని కోరుతున్నాను . ఒక విషయం అన్నది

మాత్రం వాస్తవం . ఫూల్ ప్రూఫ్ ఎగ్రిమెంట్ చేసుకున్నారు కాబట్టి దానిని తిరగదోడడం కష్టం అవుతుందని చెప్పిన విషయం వాస్తవం . అది చేయలేకపోతున్నాము . ఎందుకు చేయలేకపోతున్నాము అంటే వాళ్లు పి . పి . ఏను మా ముఖాన చూపించి చేతనైతే ఏమన్నా చేసుకోమని అంటున్నారు . రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన ఇంటరెస్ట్‌ను ఈ పి . పి . ఏ ద్వారా అడ్డగోలుగా అమ్మిపారేసి టోటల్‌గా సెలౌట్ చేసిన పరిస్థితిని చూడమని కోరుతున్నాను .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, ఈ విషయం ఇదే హౌస్‌లో చాలాసార్లు డిస్కషన్‌కు వచ్చింది . అదే విధంగా ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఏదైతే చెప్పారో, తప్పుడు, దొంగ ఎగ్రిమెంట్ చేసుకున్నారని చెప్పారో అది తెలుగుదేశం పార్టీ పవర్‌లో ఉన్నపుడు జరగలేదు . 1993 లో ఇదే కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నపుడు, రోశయ్యగారు మినిస్టరుగా ఉన్నారు . అప్పుడు స్పెక్ట్రం, జివికె ఎగ్రిమెంట్ జరిగింది వాస్తవమా కాదా అని రికార్డు చూసుకోవాలి . తప్పుడు దొంగ ఎగ్రిమెంట్ చేసుకుంది ఆ రోజు తప్ప తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కాదు . ధైర్యం ఉంటే సమానం చెప్పాలని నేను ముఖ్యమంత్రిగారిని డిమాడ్ చేస్తున్నాను . ఎగ్రిమెంట్ ఆ రోజు జరగకపోతే నేను రాజీనామా చేస్తాను, లేకపోతే ముఖ్యమంత్రిగారు రాజీనామా చేస్తారా ? చెప్పాలని కోరుతున్నాను .

డా వై . ఎస్ . రాజశేఖర రెడ్డి ః నేను అడిగిన వాటికి జవాబు చెప్పమనండి .

శ్రీ ఎన్ .చంద్రబాబు నాయుడు ః ఆ రోజు ఎగ్రిమెంట్ జరిగితే 23 .1 . 97న తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 144 పైసల నుండి 129 పైసలకు అంటే 15 పైసలు తగ్గించి 18 సంవత్సరాలలో రు . 444 కోట్లు కన్సెషన్ చేయగలిగాము . 93 లో జివికె రెవ్యూ చేసి, ఫిక్స్‌డ్ కాస్ట్ 136 పైసల నుండి 131 పైసలుగా చేసి 5 పైసలు తగ్గించాము . తద్వారా 18 సంవత్సరాలలో రు . 144 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా చేశాము . తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత రెవ్యూ చేసి తగ్గించారు తప్ప ఇంకొకటి కాదు . వాస్తవాలు ఈ విధంగా ఉంటే ముఖ్యమంత్రిగారు రెచ్చగొట్టే విధంగా ప్రభుత్వంలో ఉండి మాట్లాడడం చాలా దారుణం, అన్యాయం, అనాగరికం . రెండవ సారి ఎ . పి . జి . పి . సి . ఎల్ భారతప్రభుత్వ సెమి ఆర్గనైజేషన్ మేము అధికారంలో ఉన్నపుడు వచ్చింది . ఎల్ . వి . ఎస్ గురించి మాట్లాడుతున్నపు ఇటీవల కాలంలో ఏమైన సమస్యలు వస్తే కోర్టుకు వెళ్లాలి . మీరు ఏ కోర్టుకు వెళ్లారు, తీర్పు ఏమి వచ్చింది ? వాస్తవాలు చెప్పండి . ఎందుకు పోలేకపోతున్నారు, ఆ యూనిట్ ఎవరిది అనేది చెబితే ప్రజలకు తెలుస్తుంది . వాస్తవాలు బయటకు వస్తాయి . కోనసీమ, ఓక్‌వెల్, టి ఎస్ . సి . ఎల్, గౌతమి, వేమగిరి ప్రాజెక్టులకు 95 పైసల వంతున ఫ్యూయల్ గ్యాస్ భారతదేశంలోనే ఎక్కడా లేదు . అతి తక్కువ కాస్ట్‌తో వచ్చింది భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లో తప్ప మరెక్కడా కాదని తెలియజేస్తున్నాను . గెయిల్ నుండి గ్యాస్ తేలేని అసమర్థత మీది . ఆ రోజు కేంద్రంతో పోరాడి ఎన్ .డి. టి . పి . సి. సాధించుకుని తెస్తే , గెయిల్ ఎగ్రిమెంట్ చేసుకుని గ్యాస్ ఇస్తున్నారు అన్నారు . ఇప్పుడు ఏ అధికారంతో వెనక్కు పోతారు ? కేంద్రంలో మీ ప్రభుత్వం ఉంది . చేతకాకపోత చేతకాదని చెప్పవచ్చు . కానీ ఒ . ఎన్ . జి . సి ఆపరేషన్ ఆంధ్రప్రదేశ్‌లో తగ్గించారు . సకాలంలో గ్యాస్ వస్తుంది అని మనం ప్రాజెక్టులకు పోతాము . గ్యాస్ రాకపోతే తిరిగి మమ్ములను బ్లేమ్ చేస్తున్నారు తప్ప , మీ చేతకాని తనానికి మమ్ములను బ్లేమ్ చేసే పరిస్థితి వస్తున్నారు . ఇది ఆలోచించుకోవాలి . మీరు అధికారంలో ఉండి ఒ . ఎన్ . జి . సి ఆపరేషన్ చేయించి, సక్రమంగా చేయకపోతే గెయిల్ మెడలు వంచి చేయించుకోవలసింది పోయి, మేము మంచి ఉద్దేశ్యంతో చేస్తే మమ్ములను బ్లేమ్ మంచిది కాదు, ఇది గుర్తు పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను .

ఉ.10.30

ఇంకొక ప్రక్క ప్రతిసారీ జెన్‌కో గురించి మాట్లాడుతున్నారు. మీరు అధికారంలో వున్నపుడు జెన్‌కో దేశంలోనే చాలా వరకూ లోయెస్ట్‌లో వుండి, 68 శాతం పి.ఎల్.ఎఫ్. వుంటే, పి.ఎల్.ఎఫ్. ను తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 82 శాతానికి పెంచాము. దేశం మొత్తం మీద జెన్‌కోను బెస్ట్ ఆర్గనైజేషన్‌గా చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. మీరు ఏదేదో చేసేసామని చెప్పుకుంటున్నారు కాని మీరు ఏమీ చేయలేదు. అదే మాదిరిగా ఎక్స్‌పాన్షన్ గురించి మాట్లాడుతున్నాం . ఆర్.టి.పి.పి.కి నేనే ఫౌండేషన్ వేసాను. దానికి కావలసిన డబ్బులు తీసుకొచ్చి ప్రాజెక్ట్‌ను క్లియర్ చేయడం జరిగింది. దాని గురించి కూడా ఏదో గొప్పగా మేమే చేసామని చెప్పుకునే పరిస్థితికి మీరు వచ్చారు.

ఆ రోజు ఎక్స్‌పాన్షన్‌కు మేము అన్నీ రెడీ చేస్తే, 20 నెలలు గడచినా మీరు టెండర్లు కూడా ఫైనలైజ్ చేయకుండా మమ్మల్నే బ్లేమ్ చేసే పరిస్థితికి వచ్చారంటే, దీనిని బట్టే మీ దివాళాకోరుతనం అర్థమవుతోందని తెలియజేసుకుంటున్నాను. ఇక గ్యాస్‌కు ఆల్టర్‌నేటివ్ ఫ్యూయల్ గురించి అనుకున్నాము. ఆ రోజు గ్యాస్ లేదు. అందుకనే పెండింగ్ పెట్టాము. ఇప్పుడు రిలయన్స్, అవన్నీ వచ్చాయి, అది కూడా 2009లో గ్యాస్ వచ్చినపుడు ప్రాజెక్ట్ వస్తుంది తప్ప, లేకపోతే రాదు. దానిని కూడా మేమే చేసామని మీరు గొప్పలు చెప్పుకుంటున్నారు.

ఈ రోజు ఇంకొక విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. మీరు వచ్చి 20 నెలలైతే, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కు ఏమి గొప్ప పనులు చేసారని అడుగుతున్నాను. 5,250 మెగావాట్ల కరెంట్‌ను మేము అదనంగా ఉత్పత్తి చేసాము. మేము రిఫార్మ్స్ తీసుకొచ్చాము. క్రిసిల్ రేటు కనుక చూస్తే, భారత దేశంలో మీరు పరిపాలించే ఏ రాష్ట్రంలోనైనా సరే ఎలక్ట్రిసిటీ బోర్డు ఈ విధంగా వుందా అని అడుగుతున్నాను. కాని మీరు సమాధానం చెప్పే పరిస్థితులలో లేరు. మీరు ఉచిత కరెంటు ఇస్తామని అన్నారు. ఇక్కడే కాదు, మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాలలో ఉచిత విద్యుత్ ఇస్తామని అన్నారు. మీరు ఆ రెండు రాష్ట్రాలలో ఉచిత విద్యుత్‌ను ఇస్తామని ఇవ్వకుండా వెనుకకు పోయారు. ఒక్క ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ఇవ్వగలిగారు. దానికి కారణం మేము రిఫార్మ్స్ చేసాము, ఎఫిషియన్సీ పెంచాము. మేము బ్రహ్మాండంగా చేస్తే, మేము చేసిన పని మీద మీరు పెత్తనం చేస్తున్నారు తప్ప మీరు చేసింది ఏమీ లేదు. అదే విధంగా నేను అడుగుతున్నాను, ముఖ్యమంత్రి గారిని.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

మీ ముఖ్యమంత్రి గారు ఇంకా చాలా విషయాలను గురించి చెప్పారు.

( తిరిగి అంతరాయం )

పవర్ ప్రాజెక్ట్స్ మన రాష్ట్రానికి ఏ విధంగా వచ్చాయంటే, నేను ఏమి చేసినా ఈ రాష్ట్ర భవిష్యత్తు కోసం, ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసమే చేయడం జరిగింది. కేంద్రంతో, ఎన్.టి.పి.సి.తో పోరాడి, 1020 మె.వా. ప్రాజెక్ట్‌ను తెచ్చాము. ఆ రోజు కర్ణాటక రాష్ట్రానికి చెందిన దేవెగౌడ గారు ప్రధాన మంత్రిగా వుంటే, తమిళనాడుకు సంబంధించిన చిదంబరం గారు ఫైనాన్స్ మినిస్టర్‌గా వుంటే, ఆ ఇద్దరినీ కాదని, ఆంధ్ర రాష్ట్రానికి డెడికేటెడ్ యూనిట్ 1020 మె.వా. సింహాద్రి ప్రాజెక్ట్‌ను తీసుకొచ్చాము కాబట్టే మీరు కరెంటు ఇవ్వగలుగుతున్నారు. ఆ రోజు ఆ ప్రాజెక్ట్ మనకు రాకపోయి వుంటే, మీరు ఈ రోజున కరెంటు ఇవ్వలేరు. ' గెయిల్ ' నుంచి ఒక చిన్న విషయాన్ని మీరు సాధించుకోలేకపోయారు కాని, మమ్మల్ని అనవసరంగా బ్లేమ్ చేస్తున్నారు. కరెంటు విషయంలో చూస్తే, మేము రోజుకు 9 గంటలపాటు కరెంట్ రైతులకు ఇస్తుంటే, మీరు కాదు, 12 గంటలు ఇవ్వాలని చెప్పి, ఇప్పుడు 7 గంటలు కూడా ఇచ్చే పరిస్థితులలో లేరు.

మేము చేసిన అన్ని పనులూ, రాష్ట్ర ప్రయోజనాలకోసమే చేసాము. రాజోలిబండ స్కీమ్‌ను మీ స్వార్థ ప్రయోజనాల కోసం, మీ కుటుంబ ప్రయోజనాల కోసం డైవర్ట్ చేసి, కర్నాటక రాష్ట్రంతో దొంగ అగ్రిమెంట్లు చేసుకుని, ఈ రోజు ఇక్కడకు వచ్చి, దానికి కంపెన్సేషన్ ఆంధ్ర రాష్ట్రం పే చేయాలనే పరిస్థితికి వచ్చారంటే, అది ఎంత దారుణమో ఒక్కసారి ఆలోచించుకోవాలని తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా బిగ్ బాస్ విషయం గురించి మాట్లాడారు. ఒక దొంగ సంతకంతో, ఒక ఫోర్జ్డ్ పేపర్ తీసుకొచ్చి బనాయించే ప్రయత్నం చేసారు. మీరు ఎక్కడ, ఏ రకమైన ఎంక్వైరీ చేసుకుంటారో, ఆ రకమైన ఎంక్వైరీ చేసుకోమని నేను ఆ రోజే చెప్పాను. మీరేదో మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చెయ్యాలనుకుంటున్నారు.

నేను అడుగుతున్నాను ఈ సభ ద్వారా, రాష్ట్రంలో వుండే ప్రజలందరికీ తెలియాలి. 22 ప్రాజెక్ట్‌లను రెవ్యూ చేస్తామని రోశయ్య గారు అన్నారు. ఎన్ని ప్రాజెక్ట్‌లను రెవ్యూ చేసారు ? 22 ప్రాజెక్ట్‌లను రెవ్యూ చేస్తామని చెప్పి, కక్ష కోసం 1, 2 రెవ్యూ చేసి, మిగతావన్నీ సక్రమంగానే వున్నాయని అంటే ప్రజలు నమ్ముతారా అని అడుగుతున్నాను. మీకు ఏ దురుద్దేశ్యమూ లేకపోతే, మీకు ఎటువంటి లాలూచీ లేకపోతే 22 ప్రాజెక్ట్‌లలో 21 ప్రాజెక్ట్‌లను ఎందుకు క్లియర్ చేసారో, ఈ ప్రభుత్వానికి ధైర్యముంటే, ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలియపరచాలని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, మనం మామూలుగా సభలో మర్యాదగా మాట్లాడుతూ, సందర్భాన్నిబట్టి ఒక ఆరోపణ చేయడం కాని, ఒక విషయాన్ని ప్రస్తావన చేయడం కాని చేసినపుడు మేము ఎవరమైనా సమాధానం చెప్పడం సహజం. అట్లాగే మీరు కూడా ఏదైనా సందర్భంలో సముచితమైన రీతిలో సమాధానాలు చెబితే .......

శ్రీ ఇ.దయాకర రావు ః మీ ముఖ్యమంత్రి గారికి చెప్పండి.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, చూస్తున్నారు కదా ? వీరికి ఎట్లా చెప్పాలి ? ఎక్కడ తప్పు జరిగింది, ఎట్లా జరిగింది, ఏమిటనేది ఆలోచించడానికి ఆస్కారం వుంటుంది. అట్లా కాకుండా ఊరికే ఆరోపణలు, ప్రత్యారోపణలతో కాలక్షేపం చేయవద్దని నేను తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఇదివరలో పవర్ ప్రాజెక్ట్‌లు వున్నాయి. కొత్తగా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రయిన తరువాత మొదలు పెట్టారు, లేకపోతే ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రయిన తరువాత మొదలు పెట్టారని నేను అనడం లేదు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, మామూలుగా కోల్ బేస్డ్ థర్మల్ పవర్ స్టేషన్లు ఇదివరలో వుండేవి. వాటిలో చేసుకున్న అగ్రిమెంట్లు ఎట్లా వున్నాయో దయచేసి చంద్రబాబు నాయుడు గారు కాని, సుబ్బారాయుడు గారు కాని ఒక్కసారి ఆలోచించి ....

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

టేబుల్ మీద పెట్టవలసినవి పెడతాము, టేబుల్ క్రింద పెట్టేవీ పెడతాము. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ చేసుకున్నపుడు ......

( డా. నాగం జనార్ధన రెడ్డిచే అంతరాయం )

జనార్ధ నరెడ్డిగారూ, ఇందాకా కోపానికి రావద్దని మీరే చెప్పారు. మళ్లీ మీరే ఇంత కోపం తెచ్చుకుంటున్నారు. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్‌లు ఇదివరలో కూడా వున్నాయి. అందులో వున్న కండిషన్ ఏమిటి, మనం కోల్ లింకేజ్ తెచ్చుకున్న తరువాత, కోల్ సరఫరా చేయడంలో కోల్ కంపెనీ వారు ఫెయిల్ అయితే వారికి పీనల్ క్లాజ్ వుంటుంది. కోల్ లింకేజ్ ఇచ్చేటపుడు మేము ఇంత కోల్ ఇస్తామని ఒప్పుకున్న తరువాత, కోల్ సప్లయ్ చేయలేకపోతే వారు పెనాల్టీ చెల్లించాలి.

గ్యాస్ బేస్డ్ పవర్ స్టేషన్లను మనం 1997లో మన రాష్ట్రంలో మొదలు పెట్టుకున్నాము, అంతకు ముందు ఎ.పి. గ్యాస్ పవర్ కార్పొరేషన్ వున్నా కూడా. లిమిటెడ్ మేజర్ పవర్ ప్రాజక్ట్‌లు ఇటీవల రావడం మొదలు పెడుతున్నాయి. పి.పి.ఎ.లు చేసుకునేటపుడు గ్యాస్ బేస్డ్ పవర్ స్టేషన్లు ఏవైతే వున్నాయో వాటికి గ్యాస్ సరఫరా చేస్తామని ' గెయిల్ ' అండర్‌టేకింగ్ ఇచ్చింది. ఒ.ఎన్.జి.సి. డ్రిల్ చేసినా, బిజినెస్ చేసేది ' గెయిల్ ' . గెయిల్ లెటర్ ఇచ్చిందని అన్నారు.
ఉ.10.40

చంద్రబాబునాయుడు గారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. మీరు సమర్ధవంతంగా కేంద్రప్రభుత్వంపై వత్తిడి తీసుకు వచ్చి గ్యాస్ సరఫరా చేయించుకోమని అన్నారు. ఈ వివరాలు వారితో మాట్లాడినప్పుడు, వారేమన్నారో చెపితే ఇబ్బంది పడతారు. జనార్ధనరెడ్డి గార్కి చాలా కోపం వస్తుంది. ' గెయిల్ ' వారు మాకు లెటర్ ఇవ్వమన్నారు. Government of Andhra Pradesh recommend చేయలేదు. అయినా వారొచ్చి కూర్చొన్నారు. మాకు ఆ రోజు ఇబ్బందిగా ఉన్నా, గొంతుపైన కత్తిపెట్టి, లెటర్ ఇవ్వు అంటే సరే లెటరే కదా అని ఇచ్చామని తెలియజేస్తున్నాను. కోల్ సరఫరా చేయకపోతే పెనాల్టీ పీనల్ ప్రొవిజన్ ఉంది. అదే విధంగా, గ్యాస్ సరఫరా ఫెయిల్ అయితే, రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా పెనాల్టీ ప్రొవిజన్ ఉండాలా అక్కర లేదా అని అడుగుతున్నాను. మీరు పీనల్ క్లాజ్ ప్రొవిజన్ ఎందుకు పెట్టకుండా డ్రాప్ చేశారని అడుగుతున్నాను. మీరు ఆ విధంగా ఎందుకు అగ్రిమెంట్ చేసుకొన్నారని ప్రశ్నిస్తున్నాను. ఆ విధంగా మీరు చేయడం వల్ల రాష్ట్రం సర్వనాశనం ఔతోంది. అధ్యక్షా, సుబ్బరాయుడుగారు ఇంతకు ముందు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. రాజశేఖరరెడ్డి పవర్ ప్రాజెక్టులపై విచారణ ఎందుకు జరిపే ఆలోచన లేదని కొత్తపల్లి సుబ్బరాయుడు గారు అన్నారు. ఇప్పుడు మరల ఏదో అంటున్నారు. జరిగిన తప్పులు రాష్ట్రానికి భారం కాకుండా, ఎలా చేయాలా అని ప్రయత్నం చేశాము. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, 'ఈ రాష్ట్రంలోని విద్యుత్ వ్యవస్థ, దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉండడానికి మేము వేసిన పునాదులే కారణం' అన్నారు. నిజమే. కొంత వరకు మంచి పునాదులే వేశారు. సంస్కరణలు అమలు చేశారు. అయితే, సంస్కరణల అమలు తీరు ప్రధానం. మీరు పరిపాలన చేసిన కాలంలో ప్రారంభించిన సంస్కరణలు, ఆనాడు సమగ్రంగా అమలు చేసి ఉంటే రాష్ట్రానికి మేలు జరిగేది. రాజశేఖరరెడ్డి గార్కి ప్రజలు అధికారం ఇస్తే , ఫ్రీ పవర్ లేనప్పుడు రూ.1820 కోట్ల సబ్సిడీ ఇవ్వాల్సి వచ్చింది. 24 లక్షల పంపుసెట్ హోల్డర్స్‌కి ఫ్రీ పవర్ ఇస్తూ, అదనంగా ఒక్క పైసా సర్‌ఛార్జీ పెంచకుండా రూ.200 కోట్ల సర్‌ఛార్జీని తగ్గించి ఇచ్చే వాతావరణం వచ్చిందంటే, సామర్ధ్యాన్ని మెరుగుపరిచి విద్యుత్ రంగాన్ని నిర్వహిస్తున్నట్లే కదా. ఇది ఒకటిన్నర సంవత్సరాల కాలంలో జరిగిన పరిణామం. అంతేకాదు, మొన్నీ మధ్య పత్రికల్లో చూశాను. తెలుగుదేశం పార్టీ మిత్రులు ఒకమాట అన్నారు. వర్షాలు బాగా పడి రిజర్వాయర్లు నిండాయంటే దీనికి కారణం ఎవరనుకొంటున్నారు, తెలుగుదేశం పార్టీ ఇంకుడు గుంటలు త్రవ్వడం వల్లే వర్షాలు వచ్చాయని అన్నారు. వర్షానికి దీనికి సంబంధమేమిటి అధ్యక్షా.

పవర్‌సెక్టర్ బాగుపడిందంటే, పవర్ సెక్టర్ నిర్వహణ బాగుపడిందంటే, ఫ్రీ పవర్ ఇచ్చి కూడా, సబ్సిడీ పెంచకుండా, సబ్సిడీ రెండు వందల కోట్ల రూపాయలకు తగ్గించామంటే కూడా, ట్యారిఫ్ పెంచకుండా ట్యారిఫ్‌ని ఫ్యూయల్ సర్‌ఛార్జీ అడ్జస్ట్‌మెంట్‌లో తగ్గించే అవకాశం ఉందంటే, మా గొప్పతనమని వారంటే ఎట్లా. మీరు కొంత వరకు కావచ్చు. జనార్ధనరెడ్డి గారు క్రెడిట్ మీరు తీసుకోడానికి, డిస్ క్రెడిట్ ఎవరికో ఇవ్వడానికి ప్రయత్నం చేయకండి. డిస్‌ప్యాషనేట్ గా ఆలోచించండి. కావాలంటే మీరు అసెంబ్లీలో జరిగిన రికార్డులను తిరగవేయండి. రోజుకి 7 గంటల పాటు విద్యుత్ సరఫరా మీరు (తెలుగుదేశం) చేశారా? ఏడు

గంటలపాటు సరఫరా చేయలేమని మీరు బల్లగుద్ది మరీ చెప్పారు. ఒకటికి నాలుగు సార్లు బల్లగుద్ది మరీ చెప్పారు. ఈ రోజు 9 గంటల పాటు విద్యుత్ సరఫరా చేశామని అంటున్నారు. ఇది సరైన మాట కాదు. రాష్ట్రానికి నష్టదాయకం కాకుండా, రాష్ట్రం నెత్తిన బరువు పడకుండా ఏవిధంగా చేయాలనే విషయంలో మేము చేసే ప్రయత్నం మేము చేస్తున్నాము. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకొని మీరు ఇచ్చే మంచి సలహాలు ఇవ్వండి. వాటిని ఉపయోగించుకొని మెరుగైన పరిస్థితి కల్పించుకొందామని కోరుతున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, One or two small additions చేస్తాను. అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు గారు చాలా ఆవేశంగా అడిగారు. మీరు అధికారంలోకి వచ్చి ఏమి చేశారని అడిగారు. ఉచిత విద్యుత్‌ని ఇస్తున్నారంటే, పంజాబ్, మహారాష్ట్రల్లో ఇవ్వలేకుండా పోయి ఇప్పుడు ఫ్రీ పవర్ ఇస్తున్నాము అంటే దానికి కారణం చంద్రబాబునాయుడు అన్నారు. ఒప్పుకోవాల్సిందే. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ ఇవ్వడానికి కారణం చంద్రబాబునాయుడు గారే. మేము ఆనాడుప్రతిపక్షంలో ఉండి, అధికారంలోకి వచ్చిన వెంటనే ఫ్రీ పవర్ ఇస్తామంటే మీరు కామెంట్ చేశారు. 'ఫ్రీ పవర్ ఇస్తే ఈ రాష్ట్రంలోని కరెంట్ తీగల్లో కరెంటు ఉండదు, కేవలం బట్టలు ఆరేసుకోడానికి మాత్రమే అవి పనికి వస్తాయి' అన్న మాట అవాస్తవమా చంద్రబాబునాయుడు గారు? మేము రైతాంగానికి ఇచ్చిన కమిట్‌మెంట్ మేరకు ఫ్రీ పవర్ ఇస్తే, ఫ్రీ పవరే కాదు, ఫ్రీ పవర్‌తోబాటు కంటిన్యువస్‌గా పవర్ ఇస్తున్నాము. కాబట్టి, క్రిసిల్ రేటింగ్ చేసినప్పుడు I am sure everyone knows what CRISIL rating is...... చంద్రబాబునాయుడు గార్కి బాగా తెలుసు. ఇది ఒక ప్రామాణిక సంస్థ. దేశానికి సంబంధించి చాలా సంస్థలను ఇది అసెస్ చేసి వాటికి సంబంధించిన రేటింగ్ ఇస్తుంది. ఆ క్రిసిల్ రేటింగ్‌లో మన రాష్ట్రంలో ఫ్రీ పవర్ ఇస్తున్నాము కాబట్టి మూడు మార్కులు తగ్గించారు. వారందరు జనరల్‌గా ఈ రిఫాం ల గురించి ఎక్కువ మాట్లాడే వారు మేము రిఫామ్స్ కావలనే అంటున్నాము. But reforms should have a human face అంటున్నాము. వారు టోటల్‌గా వంద శాతం రిఫామ్స్ మాట్లాడుతుంటారు. కాబట్టి, ఈ క్రిసిల్ రేటింగ్ ఈ రాష్ట్రంలో మా ప్రభుత్వం ఇస్తున్న ఫ్రీ పవర్ గురించి మూడు మార్కులు తగ్గించినా 2004-05వ సంవత్సరంలో కూడా నెం.1 పొజిషన్ వచ్చింది. అంతకు ముందు 2003-04వ సంవత్సరంలో చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్న చివరి సంవత్సరంలో, క్రిసిల్‌రేటింగ్ ఫ్రీ పవర్ ఇవ్వకపోయినా , ఎవరైనా ఫ్రీ పవర్ ఇస్తే, కరంటు తీగల్లో కరంటు ఉండదని పెద్దపెద్దగా, గట్టిగా మాట్లాడినప్పుడు కూడా.... అనాడు క్రిసిల్ రేటింగ్ లో నెం. 2 ఉన్నాము. మేము ఫ్రీ పవర్ ఇచ్చినప్పుడు కూడా 2003-04లో నెంబర్ వన్‌గా ఉంది. ఇది మేము చేసిందే. ట్రాన్స్ మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ 2003-04 సంవత్సరంలో 22.3 శాతం అయితే, 2004-05 సంవత్సరంలో 21.42 శాతం, 2005-06వ సంవత్సరంలో ఇప్పటి వరకు 19.88శాతం Less than 20 percent కి వచ్చాము. ఇంతకు ముందు చంద్రబాబునాయుడు గారు అన్ని రంగాల్లో వైఫల్యం చెందారని అనడం లేదు. కొన్ని కొన్ని చోట్ల బాగానే చేశారు. ఉదాహరణకు ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్‌లో అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చాలా బాగా ఉండేది. 1993-94 వరకు బాగానే ఉండేది. ఆ సమయంలో 'APSEB' was even running in profits. వారు (తెలుగుదేశం) అధికారంలోకి వచ్చిన నాల్గైదు సంవత్సరాల్లో పూర్తిగా నాశనమైపోయింది. మళ్లీ 1999-2000 సంవత్సరం నుండి రిఫామ్స్ పేరుతో కొంత మేలు చేశారు.

ఉ.10.50

మళ్లీ 1999-2000 వ సంవత్సరం లెక్కల ప్రకారం ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ 37.9 శాతం ఉన్నా చివరి సంవత్సరం వచ్చేసరికి వారు 22.30 శాతం వచ్చిందని లెక్కలు చెప్పారు. అంతకు ముందు పూర్తిగా బాగున్నదానిని నూటికి నూరు పాళ్లు చెడగొట్టి ఆ చెడగొట్టిన దానిలో మళ్లీ కొంత మేలు చేశారు. ఒక అత్త కోడలిని అడిగిందిట. ' ఏమి చేస్తున్నావు కోడలా' అని , ఆమె అలా అంటే ఆ కోడలు ' ఒలకబోసిన దానిని ఎత్తుతున్నా ' నని చెప్పిందిట . అంటే కింద పోయడం ఎత్తడమనే కార్యక్రమం వారు చేయడం జరిగింది.

అధ్యక్షా, చంద్ర బాబు నాయుడు గారు సెలవిచ్చారు. ఇంత తప్పుడు అగ్రిమెంటు తీసుకుని, అగ్రిమెంటు చేసింది 1993 వ సంవత్సరంలో అన్నారు. అప్పుడు అధికారంలో ఎవరున్నారు? అధికారంలో ఎవరున్నారని వారు చాలా తీవ్రంగా, అంత ఆవేశంగా అడిగారు? అప్పుడు అధికారంలో వారే ఉన్నారు. These projects were conceived in 1993. అని అనడం లేదు. కానీ అప్పటికి సంబంధించిన కెపాసిటీ అనే అంశం 1993 సంవత్సరంలో వచ్చినా, అప్పుడు వారు ఆ కెపాసిటీని వారి ఇష్టం వచ్చినట్లు ఎలా పడితే అలా పెంచారు. అగ్రిమెంటుకన్నా బాగా ఎక్కువగా కాపిటల్ కాస్ట్ పెంచారు. ఇలా రకరకాలుగా ఆల్టర్ చేసి కాపిటల్ కాస్ట్ కెపాసిటీని పెంచి ఫైనల్ అగ్రిమెంట్ చేశారు. దాని ..... Final agreement date; of signing of PPA with GVK - the capital cost was Rs. 816 crores. The date of signing was 19.4.1996. కాపిటల్ కాస్ట్ రూ. 816 కోట్లు ఆ రోజు, 216 మెగా వాట్స్ తో డేట్ 1994-96. అప్పుడు అధికారంలో ఉన్నది ఎవరండీ? స్పెక్ట్రమ్ లో 208 కెపాసిటీ ఉన్న పవర్ ప్రాజెక్ట్ పవర్‌కు సంబంధించి పవర్ ప్రాజెక్టు రూ. 748 కోట్లతో దీనికి సంబంధించిన the date of signing PPA was 23.1.97. అప్పుడు ఎవరండీ అధికారంలో ఉంది? ల్యాంకో 351 మెగావాట్స్‌తో రూ. 1240 కోట్లు కాపిటల్ కాస్ట్ అని మీరు ఒప్పుకున్నారు. కానీ సి.ఇ 1027 అన్నారు. మీరు దానిని బ్రాకెట్సులో రూ. 1240 కోట్లతో అగ్రిమెంటు ఎంటర్ అయ్యారు. దీనికి సంబంధించిన పిపిఎ సంతకం ఎప్పుడయింది? 31-3-1997 న అయింది. అప్పుడు ఎవరండీ అధికారంలో ఉంది?

అధ్యక్షా, ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ, ఏదో ఒక విధంగా 9 సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఉండి వారు సభను తప్పుదారి పట్టించారు తప్ప వారు ఏమి చేశారండీ? ఇప్పుడు ప్రతి పక్షంలోకి వచ్చి కూడా అలాగే అదే విధంగా చేస్తున్నారాయన.

అధ్యక్షా, ఈ అగ్రిమెంట్సు వల్ల సంవత్సరానికి , ఈ చేస్తున్న, తయారు చేసిన పిపిఎల వల్ల కనీసం రూ. 200 కోట్లు నష్టం ప్రభుత్వానికి వస్తున్నది అని చెప్పింది నేను కాదు అధ్యక్షా, ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా సుప్రీం కోర్టు జడ్జికి సమానమైన హోదా కలిగిన ఆడిటర్ జనరల్ చెప్పిన మాట వాస్తవమా కాదా? ఆయన ఇచ్చిన రిపోర్టుకు సంబంధించి నేను అసెంబ్లీలో ఆ ప్రక్కన ఉన్నప్పుడు ఒక సంవత్సరం కాదు, రెండు సంవత్సరాలు వరుసగా అసెంబ్లీలో రిపోర్టు ఇచ్చి, దానిని తిరిగతోడండని చెప్పడం జరిగింది. చాలా గట్టిగా చెప్పడం జరిగింది కూడా. దానికి వారు ఒప్పుకోకపోవడం అవాస్తవమా? అంతే కాకుండా దొంగకు తేలు కుట్టినట్లు, దొంగ తేలు కుట్టినా పట్టించుకోకుండా అరవకుండా ఉన్నారు. ఆ ఉన్న అగ్రిమెంటును తిరగతోడండి అని చెబితే చేయకపోవడం వాస్తవమా కాదా?

ఇవన్నీ ప్రక్కన పెట్టండి . బిగ్ బాస్ అన్నారు. బిగ్ బాస్‌కు సంబంధించి కాగితాలు బయట పెట్టింది ఎవరు? ఆ పెద్ద మనిషి ఇప్పుడు ఎక్కడ ఉన్నారు? ఏదో ఒకటి కరెక్ట్ అయి ఉండాలి. వారు బయట పెట్టిన కాగితం అయినా నిజం అయి ఉండాలి, లేదా మనిషి అయినా నిజం అయి ఉండాలి, మనిషి చెప్పిన మాట నిజం అయి ఉండాలి, మాట నిజమా? మనిషి నిజమా? కాగితం నిజమా అన్నదానిని వారూ ఆయన కలిసి తెలుసుకోవాలని చెబుతున్నాను. మా వరకు దీనికి సంబంధించినది ఏదైతే జరగాలో అవే జరుగుతాయి తప్ప , చట్టం తనపని తాను చేసుకుని పెళుతుంది తప్ప ఇంకోటి కాదు.

మేమల్లా కోరుతున్నది ఒకటే. జరిగినవేవో జరిగాయి. వాటిని ఏ విధంగా ఎంక్వయిరీ చేయాలో మనం చేద్దాం . ఆ ప్రయత్నం మనం చేద్దాము. వచ్చే సంవత్సరం 2006 సంవత్సరంలో 4 పెద్ద పవర్ ప్రాజెక్టులు జనరేషన్‌లోకి వస్తున్నాయి. వాటికి సంబంధించిన పవర్ ప్రాజెక్టుల పర్చేజ్ అగ్రిమెంట్ కూడా మీరే పుచ్చుకున్నారు. దానిలో గెయిల్ , గ్యాస్ సరఫరా చేయకపోయినా, రిలీజ్ లేనప్పుడు కూడా , పాపం వారికి పరిహారం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని ఏర్పాటు చేసుకున్నారు.

రూ. 1000 కోట్లు , వచ్చే సంవత్సరం, మళ్లీ సంవత్సరం, తర్వాత అర్ధ సంవత్సరం మొత్తం కలిపి రూ. 2500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం వచ్చే అవకాశం ఉంది. దానిని ఎవరు భరించాలో ప్రతిపక్ష నాయకులు చెప్పాలని కోరుతున్నాను.

( సిపిఐ (ఎమ్) పక్షానికి చెందిన గౌరవ సభ్యులందరూ తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతూ స్పీకరు పోడియంలోకి వచ్చి నిలబడ్డారు. అంతరాయం )

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ (కర్నూలు): అధ్యక్షా, క్వశ్చన్ అవర్ అన్నారు. అందులో మాకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. ఇది చాలా అన్యాయం .

MR. SPEAKER: After this I am closing it. Please take your seats.

శ్రీ నాయని నరసింహా రెడ్డి (ముషీరాబాద్): అధ్యక్షా, ఒక ప్రశ్న మీద రెండు గంటల సేపు ఆ ఇద్దరే చర్చ జరుపుతున్నారు. మీరు వారికే మాట్లాడేందుకు అవకాశం ఇస్తున్నారు.

MR. SPEAKER: Please take your seats. We will close it now.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ : అధ్యక్షా, మీరు మళ్లీ చంద్ర బాబు నాయుడు గారికే మైకు ఇస్తున్నారు.

MR. SPEAKER: I am closing the matter after this. I will close the issue.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): స్పీకరు గారూ, మీరు ఈ విధంగా చేస్తే ఎలాగండీ? తల్లి విషం పెడితే ఎలాగండీ? మీ యాటిట్యూడ్ ఛేంజ్ కావాలి. వారిద్దరే మాట్లాడుతున్నారు. వారికే అవకాశం ఇస్తున్నారు. మీ ఇష్టం వచ్చినట్లు చేస్తే ఎలాగండీ? మేము ఎందుకు ఇక్కడ?
ఉ.11.00

మిస్టర్ స్పీకర్: క్వొశ్చన్ అవర్ ఇది, మీరు మాట్లాడతారు, వారు మాట్లాడారు అంటే ఎట్లా? దయచేసి కూర్చోండి ఇంత టైమ్ అయిపోయింది. వారికి అవకాశం వుంటే , వాళ్ల క్వొశ్చన్ మీరుపోస్టుపోన్ చేయమంటే ఏమిటండి ఇదీ . నేను ఇస్తున్నాను. టైమ్ రెగ్యులేషన్ కూడా చెప్పండి. వారు అయినాక అండీ, ప్రొద్దుటనుంచీ ఇది జరుగుతున్నది. మీరు కూర్చోండి, టైమ్ రెగ్యులేషన్ ఇప్పుడు బాగా అర్ధం అవుతుందా మీకు? What is that you want to add to this? This is question-hour. I have to close the issue now. Please resume your seats.

(Interruptions)

I called Chandrababu Naidu garu. Do you want discussion on this? What is that you want? Please resume your seats.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇప్పుడు నేను చాలా స్పష్టంగా చెప్పాను. 1993లోనే స్పెక్ట్రమ్ కానీ జివికె ఫేజ్ వన్ ఇవి రెండు కూడా అగ్రిమెంటు అయినవి. దానిపైన మళ్లీ మేము అధికారంలోకి వచ్చి రెవ్యూ చేసి గవర్నమెంటుకి ఆదాయం వచ్చే విధంగా నెగోషియేట్ చేశాము ఉదారహణకు 414కోట్ల రూపాయలు స్పెక్ట్రమ్‌లో, 144 కోట్ల రూపాయలు జివికెలో ఆదాయం వచ్చేటట్లు చేశామని చెప్పి చాలా స్పష్టంగా చెప్పాను. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఆ రోజు అగ్రిమెంట్సు అన్నీ అయినాయి. వారు చెప్పినదంతా రిపిటీషన్‌గా చెప్పారు. పవర్‌లో 5250 మెగావాట్లు అదనంగా కరెంటు

ఉత్పత్తి చేశాము. మీ దగ్గర లెక్కలు ఉన్నాయి. 19 వేల కోట్ల రూపాయలు, అగ్రికల్చర్‌కి సబ్సిడీ ఇచ్చాము. 12 వేల కోట్ల రూపాయలు ఆరోజు డిస్ట్రిబ్యూషన్‌కి, ట్రాన్సుమిషన్‌కి ఖర్చు పెట్టాము. రిఫార్మ్సు తీసుకొనివస్తే, ముఖ్యమంత్రిగారు అంటున్నారు మీరు చేసింది వాస్తవం . మేము చెడగొట్టాము, మళ్లీ మేము చేశామని మాట్లాడుతున్నారు. మాట్లాడడానికి ఏదైనా మట్లాడవచ్చు కాని దేశంలో ఎవరు చెడగొట్టారు, అది ఎందుకు రిపేరు చేయలేకపోయారు, అక్కడ లేనిది, ఇది ఎందుకు జరిగిందని అడుగుతున్నాను. 1995-99 లో 35 శాతం అని వారు చెప్పారు. అలాంటిది 22.5 శాతానికి ట్రాన్స్‌మిషన్ లాస్ తగ్గింది. ఈ 1 1/2సంవత్సరంలో మీరు కూడా 2,3 శాతానికి తగ్గించారు. ఎనర్జీ ఆడిటంగ్ పెట్టింది మేము జన్‌కో కాని డిస్ట్రిబ్యూషన్ కంపెనీస్, ట్రాన్స్‌మిషన్ కంపెనీస్ కానీ సపరేట్ చేసింది మేము. ఆ రోజు సింగల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్స్ తేవడం, ఎనర్జి ఆడిట్ పెట్టడం, ఎకౌంటిబులిటీ తేవడం చేశాము కాబట్టి అక్కడ నుంచి కంటిన్యూ చేయగల్గారు, కాని మీ ఇన్‌వేషన్ ఏమి లేదు. క్రిస్టల్ రేటింగ్ గురించి మాట్లాడారు. క్రిస్టల్ రేటింగ్ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి బోర్డు కూడా రిఫార్మ్సు స్టార్టు చేసినప్పటి నుంచి మొదటి స్థానంలోనే ఉన్నాము. ఆల్ ఇండియా లెవెల్లో బాగుపడి ఆ విధంగా జెన్‌కో కూడా భారతదేశంలోనే మొదటిస్థానంలో ఉంది మనం ఉన్నాము. ఆవిధంగా బిఎల్ఎఫ్, ఎఫిషియన్సీ ఇవి అన్ని చేశాము. క్రెడిట్ మీరు తీసుకోండి. కాని గవర్నమెంటు కంటిన్యూస్ ప్రాసెస్ నాకు ఏమీ అబ్జక్షన్ లేదు. ఏదో కావాలని అపవాదువేసే ప్రయత్నం మాత్రం చేయవద్దు అని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ రోజు చేశాము కాబట్టి, ఈ రోజు వర్షాలు పడ్డాయి వర్షాలు పడిన దానివల్ల అదనంగా కరెంటు వచ్చింది. మీరు 9 గంటలు కాదు 12 గంటలు కరెంటు ఇస్తామని అన్నారు. 9 గంటల నుంచి 7 గంటలు అని చెప్పారు. 7 గంటల నుంచి 5 గంటలు కూడా సరిగా ఇవ్వడం లేదు. రాష్ట్ర రైతాంగం బాధపడుతున్నారు. వర్షాలు లేనప్పుడు, నీరు లేనప్పుడు 9 గంటల నుంచి11 గంటలు కరెంటు ఇచ్చి పంటలు కాపాడాము. ఈ రోజు వర్షాలు పడితే కరెంటు కూడా సక్రమంగా ఇవ్వలేకుండా ఏ విధంగా ఆదాచేసుకోవాలో మీరు ఆదా చేసుకొనే పరిస్థితికి వస్తున్నారు. ఇది చాలా దారుణం, బాధకరం, గుర్తు పెట్టుకోండి 9 గంటల నుంచి 7 గంటలు కరెంటు ఇస్తే ప్రభుత్వానికి 500 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది. అదే మీరు చేసిన పని . మీరు ఏదో ఉచిత కరెంటు చెప్పారు రెండు గంటలు తగ్గించారు దానికి, దానికి సరిపోయింది. మీరు గొప్పగా ఇచ్చింది ఏమి లేదు. దానివల్ల పంటలు వచ్చే పరిస్థితి కూడా లేదు, చాలా ఇబ్బంది వచ్చే పరిస్థితి వచ్చింది. ఈ రోజు ముఖ్యమంత్రిగారు మాట్లాడినప్పుడు ఎ.జి. విషయం మాట్లాడినారు. ఆ రోజు,ఈ రోజు ఉన్నాయి, మేము అందుకే అడుగుతున్నాను. 22 ప్రాజెక్ట్సు మీరు రెవ్యూ చేశారు. నేను రోశయ్యగారిని అడుగుతున్నాను. అన్నీ రిపోర్ట్సు హౌస్ ముందు పెట్టండి. ఏ ప్రాజెక్టు ఎందుకు వచ్చింది. మీరు ఏమి రెవ్యూ చేశారు. రెవ్యూ చేస్తే మీకు ఏమి అనిపించింది, ఏది సబబుగా వుంది, అదనంగా కొన్ని ఇన్‌సెంటీవిస్ ఇచ్చారు. కొన్నింటికి ఎందుకు ఇచ్చారు, ఆ ప్రాజెక్ట్సు వల్ల ఈ రాష్ట్రానికి వచ్చేది ఏమిటి, లేకుంటే మీకు వచ్చేది ఏమిటి అన్నది రాష్ట్ర ప్రజానీకానికి తెలియాలని కాబట్టి అవి కూడా పెట్టండి, మనం మాట్లాడుదాము. బిగ్‌బాస్ విషయం మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఆనందంగా మాట్లాడుతున్నారు. ఆ రోజు ఈ హౌస్‌లో చెప్పాను ఫోటోస్టాట్ కాపీ తెచ్చారు సంతకం ఎవరన్నా చేసుకోవచ్చు అని ఆరోజు చెప్పాను ఈ రోజు చెబుతున్నాను. మీరు ఏదో లీగల్ యాక్షన్ అంటున్నారు. మీరు అందరిని బెదిరిస్తారు, బ్లాక్ మెయిల్ చేస్తారు. ఇంకా అవసరం అయితే కక్ష సాధిస్తారు. ఎవరు భయపడేవారు లేరు. మీరు యాక్షన్ తీసుకొంటే మీ వల్ల అయినది చేయమన్నాము. ఈ హౌస్‌లో మీరు ఉండి, మేము ప్రభుత్వంలో ఉన్నప్పుడు దిక్కు వున్న దగ్గర చెప్పుకోమన్నారు. నేను ఆ మాట కూడా అనలేదు. న్యాయంగా ఏమి చేయాలో చేసుకోమంటున్నాను. నేను ఏమి బాధపడడం లేదు. మీరు ఇదే కాదు చాలా విషయల్లో ఇదే మాదిరిగా వస్తున్నారు. నేను ఆ విషయాల్లో ముందుకు పోవడం లేదు. ఇకపోతే ఇన్ని మాట్లాడారు కాని రాజోల్‌బండ విషయం మాత్రం ఏమి మాట్లాడడం లేదు. అది స్వార్థం , సొంత విషయం కాబట్టి ఆ విషయం మాత్రం మాట్లాడలేదు. తక్కినవి అన్నీ మాట్లాడారు. ఇంకో ప్రక్క రోశయ్య గారికి ఈ మధ్య విపరీతంగా అయిపోయింది. ఏదో ఇంకుడు గుంతలు త్రవ్వితే వర్షాలు పడ్డాయి అని చెప్పాముఅని అన్నారు. నాకు అర్థం కావడం లేదు, ఈ రోజు రాష్ట్రంలో మీరు ప్రభుత్వంలో ఉన్నారు. ఇంకొడు గుంతలవల్ల భూగర్భ జలాలు పెరిగాయా లేదా? సింపుల్ పాల్టిక్స్, మీరు వెకిలి చేయవచ్చు, మీరు అనుకున్నారు. మెట్ట ప్రాంతాలలో కాని రాష్ట్రంలో కాని ప్రపంచం అంతటా టెస్టడ్ మెథడ్ వచ్చి ఈ యొక్క వాటర్ కన్జర్‌వేషన్ కోసం వాటర్‌షెడ్ డెవలప్‌మెంటు కాని వన సంరక్షణ సమితులు పెట్టి ఇంకుడుగుంతలు, నీరు-మీరు అన్ని చేశాము. దానివల్ల

భూగర్భజలాలు పెరిగాయి. మీ మాదిరిగా ఇరిగేషన్ ప్రాజెక్ట్సు పేరుతోటి కోట్ల రూపాయలు కాంట్రాక్టర్సుకు వదిలిపెట్టే పరిస్థితికి మేము రాలేదు. ఇది వాస్తవం . కాని మీరు మాట్లాడింది ఇంకుడుగుంతలు త్రవ్వితే వర్షాలు పడ్డాయి అని చెప్పి మేము క్లైమ్ చేసుకున్నామని అన్నారు. మీరు రికార్డు చూసుకోండి. మీరుఅన్నారు మేము 9 గంటలు కరెంటు ఇస్తామని 7 గంటలు కూడా ఇవ్వలేదని మీరు మాట్లాడుతున్నారు. రోశయ్యగారు , మీరుపెద్ద వారు నేను మాట్లాడనక్కరలేదు. నిన్న కూడా విశాఖపట్టణంలో మాట్లాడుతూ మీ అల్లుడికి ఏదో జరిగితే అది నావల్ల జరిగిందని అన్నారు. ఇలాంటి తప్పుడు విధానాలు వద్దు ఒక పద్దతి ప్రకారం పోదాము. వ్యక్తిగత విషయాలు కూడా వేరే వాళ్లపైన నెపం వేయడం ఇది మంచిది కాదని చెప్పి ఈ హౌస్‌కి తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.10

విద్యుచ్ఛక్తి అనేది ప్రాణప్రదమైన అంశం. దీనిపై గంటన్నరపైగా చర్చ జరుగుతోన్నది. మమ్మల్ని మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలంటూ మా సభ్యులు ముందుకురావటం, నేను గొంతంతాపోయేట్లు అరిస్తేగాని మాకు అవకాశం రావటం అనేది అత్యంత విచారించదగ్గ విషయం. ఇది గమనించాలి. విద్యుత్‌కు సంబంధించిన ఒప్పందాల సమీక్షపై చర్చ జరుగుతోన్నది. గత ప్రభుత్వ హయాంలో వీటికి సంబంధించిన రికార్డ్‌లను స్పీకర్ ముందు పెట్టమన్నాము, పెట్టకపోయినందునే వారు అక్కడ ఉన్నారు. అప్పుడు మేము పోరాటాలు చేశాము. ఇప్పటివరకు సమీక్షించిన అంశాలకు సంబంధించి ఏమేరకు లీగల్ హర్డిల్స్ మీకు వచ్చాయి? సిమిలర్ కేసెస్ ఉన్నాయి. మహారాష్ట్రలో దభోల్‌కు సంబంధించి మొత్తం మహారాష్ట్ర ప్రభుత్వాన్నే మింగేసే పరిస్థితి వచ్చినప్పుడు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్‌కు సంబంధించి వారు లీగల్ హర్డిల్స్ ఫేస్ చేశారు. They overcame. ఇప్పుడు మంత్రిగారు చెప్పినదే పేపర్లలో కూడా వచ్చింది. రూ.75 కోట్ల పైన విద్యుత్ వాడకుండా మనం స్పెక్ట్రమ్, జి.వి.కె.వంటి పెద్దలకు పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ ప్రకారం బిల్లులు చెల్లించాము. సమాచారహక్కు కూడా వచ్చింది కాబట్టి ప్రభుత్వం ఇప్పటిదాకా తీసుకున్న మొత్తం చర్యలను మీ ముందు ఉంచమనండి. సభముందు ఉంచితే సరిపోతుంది. మీకు వచ్చిన హర్డిల్స్ ఏమిటో మేము కూడా చూస్తాము. ఎన్నికలముందు చెప్పారు. అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం వాటిగురించి పట్టించుకోవటంలేదని ప్రజలంతా అనుకుంటున్నారు. మీ ముందు పెట్టమనండి. ఒక్కటి మాత్రం నిజం. పి.వి. నరసింహారావుగారు ప్రవేశపెట్టిన సంస్కరణలను చంద్రబాబునాయుడు వేగవంతం చేశారు. వేగవంతం చేసినందుకు వారికి ఏమైనదో, ప్రవేశపెట్టినందుకు వారికి ఏమైనదో మనం కళ్లతో చూశాము. మీరు కూడా అదే రకమైన పద్ధతిలో ఉంటే ఎట్లా కరెక్ట్ అవుతుంది? పేద దళితులు బిల్లు కట్టకపోతే దళిత కాలనీల మీదపడి కనెక్షన్లు పీకిపడేస్తున్నారు. కాని వీరికి మాత్రం కరెంట్ వాడుకోకుండానే డబ్బులు కడుతున్నాము. ఏమిటిది? ఇందుకోసం మీరేమి చేస్తారు? ఇప్పటికే దగ్గర దగ్గర 20 నెలలు అయినది. మనం అనాల్సింది పి.వి. నరసింహారావునో, చంద్రబాబునాయుడుగారినో కాదు. మనం ఏమి చేద్దాం? ఏరకంగా మనం హర్డిల్స్ ఫేస్ చేద్దామనేది దయచేసి ఆలోచించండి. ఆల్‌పార్టీస్ మీటింగ్ పిలిచి చర్చించమనండి. ఈ దుర్మార్గమైన పి.పి.ఎ.లను ప్రక్కనపెట్టండి. గెయిల్‌కు సంబంధించినంతవరకు మన గ్యాస్ అంతా తీసుకెళుతున్నారు. మనకు లేదు. ఈ గ్యాస్‌తో గుజరాత్‌లో లక్షలాది ఉద్యోగాలు ఇస్తున్నారు. గ్యాస్ బేస్డ్ విద్యుదుత్పాదన మనవద్ద జరగటంలేదు. దీనికి ఎవరము అవమానపడాల్సిన పనిలేదు, పోరాటం చేద్దాం. విశాఖ ఉక్కుతో సహా అన్నీ పోరాటం చేస్తేనే వచ్చాయి. కేంద్రప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చి మన ఆంధ్రప్రదేశ్‌కు గ్యాస్ ఎందుకు ఇవ్వరు అని అడుగుదాము. ఒప్పందాలు ఉన్నా, లెటర్ రూపంలో ఉన్నా, అప్పుడు ఉన్న ముఖ్యమంత్రి అగ్రిమెంట్ చేసుకోకపోయినా ఊరుకోవద్దు. అటువైపునుండి తప్పు జరిగిపోయింది. ఈనాడు వ్యవసాయానికి 7 గంటలు మాత్రమే విద్యుత్ ఇవ్వటంవలన రైతులు అల్లాడుతున్నారు. ప్రాజెక్ట్‌లలో నీరు ఉన్నప్పటికీ విద్యుత్ తయారుచేయటంలేదు. అందుకు ఈ దుర్మార్గమైన పి.పి.ఎ.లే కారణం తప్ప మరొకటి కాదు. దయచేసి వాటిని బయటపెట్టవలసిన అవసరం ఉన్నదని మా సి.పి.ఐ. (ఎమ్) పార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): ప్రశ్నావళి సమయం దాదాపు గంట ముప్పై నిమిషాల సమయం ఒక్క ప్రశ్నమీదే గడచిపోయింది. చాలా బాధాకరంగా ఉన్నది. ఇటువైపునుండి, అటువైపునుండి వాదనలు, ప్రతివాదనలతో సభా సమయం అంతా వృథాగాపోతోంది. మేము ప్రేక్షకపాత్ర వహించవలసి వస్తోంది. ఇది చాలా ఆవేదనాకరంగా, బాధాకరంగా ఉంటున్నది. విద్యుచ్ఛక్తి అనేది ఈనాడు నిత్యావసర వస్తువుకంటే అత్యంత ప్రాముఖ్యమైనది. కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో గతంలో ప్రభుత్వం పెంచిన కరెంట్ ఛార్జీలు తగ్గిస్తామంటూ అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసిన పరిస్థితి ఉన్నది. పి.పి.ఎ.లను సమీక్షిస్తామని చెప్పారు. అంతేకాకుండా మొదటి బడ్జెట్ సెషన్ సందర్భంగా మేము అడిగినప్పుడు ముఖ్యమంత్రిగారు స్వయంగా సమాధానమిస్తూ ఏదిఏమైనప్పటికీ తమ ప్రభుత్వం పి.పి.ఎ.లను సమీక్షిస్తుందని చెప్పారు. ఈనాడు చూస్తే చట్టంపరంగా చూసినప్పుడు సమీక్షకు పోలేని పరిస్థితుల్లో ఉన్నామని చెబుతున్నారు. చట్ట ప్రకారం సమీక్షించటానికికూడా అవకాశంలేని విధంగా అగ్రిమెంట్‌లు జరిగాయని చెబుతున్నారు. ఆ అగ్రిమెంట్‌లను ప్రస్తుత చట్టంలో సమీక్షించటానికి వీలులేకపోతే చట్టాన్ని సవరించే అవకాశం ఉందేమో ఆలోచించండి. మీరు ఏమాత్రం సమీక్షించగలిగారు, నిజాయితీగా ఏ పద్ధతులలో ప్రయత్నం చేశారనేది కూడా సభముందు పెట్టమని అడుగుతున్నాము. తెలుగుదేశం గవర్నమెంట్ హయాంలో జరిగిన అగ్రిమెంట్స్ పరిస్థితి ఏమిటి, 2004 సమయంలో చేసుకున్న అగ్రిమెంట్స్ పూర్వాపరాలు ఏమిటి, 2005లో కుదుర్చుకున్న ఒప్పందాలకు సంబంధించిన అంశాలేమిటి వంటివి అన్నీ సభముందు ఉంచటంద్వారా ఈ ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరుతున్నాము. ఈనాడు భేషజాలకుపోకుండా ఆంధ్రరాష్ట్రంలో ఉన్న ప్రజలకు వాస్తవాలు తెలియచేయాలి. మీకు ఉన్న ఇబ్బందులు, కష్టాలు, కడగండ్లు తెలియచేయాలి. ఒకవైపు ఎస్.సి., ఎస్.టి. కాలనీలపై దాడులుచేసి కేసులుపెట్టి ఇబ్బందిపెడుతున్నారు, మరొకవైపు పి.పి.ఎ.లు చేసుకున్నవారికి కూర్చుండబెట్టి డబ్బులు ఇస్తున్నారు. ఇది దారుణంగా, ఇబ్బందికరంగా ఉన్నది. దీనిపై సత్వరమే సరైన సమాచారం అందించాలని, ప్రభుత్వం శాసనసభలో ఆ సమాచారాన్ని పెట్టాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. జి. విజయరామారావు: అధ్యక్షా, ఇది విద్యుచ్ఛక్తి ఒప్పందాలకు సంబంధించిన ప్రశ్న. గత ప్రభుత్వం చేసిన పి.పి.ఎ.లు ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు తక్కువకు చేశామని చెబుతున్నారు. మేము చేసినవన్నీ న్యాయబద్ధంగా, జెన్యూన్‌గా, చాలా బ్రహ్మాండంగా చేసినట్లు ఇటువైపునుండి చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం తరపున మాట్లాడుతూ తమకు చట్టాలు అడ్డంకులు అయ్యాయని, నిజంగా సమీక్ష చేయాలని ఉన్నప్పటికీ సమీక్ష చేయలేకపోతున్నామని ఇటువైపునుండి చెబుతున్నారు. ఇరుపక్షాల వాదనలు చూస్తే అందరికీ వారిద్దరి మీద అనుమానాలు వస్తున్నాయి. ఇద్దరినీ అనుమానాస్పదంగా చూడవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇద్దరినీ దొంగలుగా చూసే సమాధానాలు వస్తున్నాయి.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకరరావు: మీరే దొంగలు.

డా. జి. విజయరామారావు: సర్, నన్ను చెప్పనీయండి. సమీక్షిస్తామన్న మాట వాస్తవమా, కాదా? ఈనాడు మీకు బ్రహ్మాండమైన బలం ఉంది, అధికారం ఉంది. సమీక్ష చేయటానికి ఏ చట్టం అడ్డం వచ్చింది? ఎందుకు చేయలేకపోతున్నారు? అడ్డంకులను తొలగించండి, సమీక్షించండి. చట్టాన్ని సవరించి పి.పి.ఎ.లను సమీక్షించటంద్వారా వ్యవసాయేతర రంగంలో ఉన్న విద్యుచ్ఛక్తి వినియోగదారులందరికీ ఊరట కల్గించవచ్చు. ఈనాడు దళితవాడలలో కేసులుపెట్టి వారిని జైళ్లలో వేస్తున్నారు. ఒకప్రక్కన మీరు సమీక్షించి ఖచ్చితంగా ధర చౌకగా ఇచ్చే అవకాశాలు ఉంటే చట్టం పేరు చెప్పి, సమీక్షలకు అడ్డం ఉందని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మహారాష్ట్రలో ఏమి జరిగిందో మనందరకూ తెలుసు. అక్కడ జరిగిన ఒప్పందాలన్నీ సక్రమంగా లేవని నిర్ధారణ జరిగింది. ఇరుపక్షాలవారు కావాలని కాలయాపన చేయటం, నిజంగా మరియు న్యాయబద్దంగా

వ్యవహరించకపోవటం తప్ప మరొకటి కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి అడ్డం వస్తోన్న చట్టాలను సమీక్షించి న్యాయంచేయాలి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నాకు కొన్ని సులువుగా అర్థంకావు. చంద్రబాబునాయుడు ఏదైనా మాట్లాడితే నాకు అంత సులువుగా అర్థంకాదు. వారు మాట్లాడుతూ తాము ఎంతో చేయటంవలన వర్షాలు పడ్డాయని అన్నారు. ఏమి చేశారో తెలియక నేను తలకొట్టుకుంటున్నాను. ఏమి చేశారో, ఎందుకు వర్షాలుపడ్డాయన్నది వారు చెప్పిన తరువాత మిగిలిన విషయాలు మాట్లాడతాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: వారికి బాగా జలుబు చేసినట్లు ఉన్నది. మైక్రోఫోన్ పెట్టుకుని బాగా జలుబు చేసినట్లు ఉంది. మేము చేసినా, మీరు చేసినా వర్షాలు పడలేదు. మేము వచ్చాము కాబట్టి వర్షాలు బాగాపడ్డాయని మీరు చెప్పుకుంటున్నారు. వర్షాలు ప్రపంచం అంతా పడ్డాయి, దేశం అంతటా పడ్డాయి. భారతదేశంలో 5, 6 సంవత్సరాలు కరువు తాండవించింది. ఎకలాజికల్ బ్యాలెన్స్ దెబ్బతిని ఎన్విరాన్‌మెంటల్ మార్పులు వచ్చాయి. అందువలననే దేశం అంతటా వర్షాలు పడ్డాయి. మహారాష్ట్రలో వర్షాలుపడి బోంబే కొట్టుకుపోయే పరిస్థితి ఏర్పడితే అక్కడనుండి నీరంతా మనకు వచ్చింది. అదేమాదిరిగా మన రాష్ట్రంలో, తమిళనాడులో పడ్డాయి. అదేవిధంగా ట్రెడిషనల్‌గా గుజరాత్‌లో, రాజస్థాన్‌లో వర్షాలు పడ్డాయి. దేశం అంతటా వర్షాలుపడ్డాయి తప్ప ఏదో మీరు రావటంవలన గొప్పగా వర్షాలు పడిపోలేదు. మావల్ల వర్షాలు పడ్డాయని నేనెక్కడా రికార్డ్‌లో చెప్పలేదు. అది మీరు ఊహించుకుంటున్నారు కాబట్టే మీ మైండ్ ఎప్పుడూ ఆ ఊహల్లోనే పనిచేస్తుంది. మైండ్ ఆవిధంగా పనిచేస్తుంది కాబట్టే ఆ ఆలోచన వస్తుంది తప్ప ఇంకొకటి కాదు.

మిస్టర్ స్పీకర్: వర్షాలు పడ్డాయి సంతోషం. ఇక వర్షాల విషయం ప్రక్కన పెడదాం.

ఉ.11.20

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డిః అందుకనే అధ్యక్షా, నేను ప్రత్యేకంగా ఒక రైడర్‌ను పెట్టి కూడా అడిగాను. మీరు కావాలంటే రికార్డులు పరిశీలన చేయండి. నాకు అనుమానం వచ్చి రోశయ్య గారిని అడిగా...... కన్నా గారిని అడిగా...... ఆ మాట అన్నారా లేదా అని. మేం చేశాం కాబట్టే వర్షాలు వచ్చాయన్నారు. మీరు కావాలంటే రికార్డులు చెక్ చేయండి. ఇప్పుడు మళ్లీ ఒప్పుకున్నారు మేం చేసిన దానివల్ల కాదు వర్షాలు వచ్చింది మొత్తం దేశమంతా వచ్చాయి కాబట్టి మీకూ వచ్చాయన్నారు. ఒ కె

అధ్యక్షా ఇంకొకటి కూడా అన్నారు. ఏడుగంటల పాటు కరెంట్ మేము ఇస్తున్నామంటే అంతకుముందు వారు అధికారంలో వున్నప్పుడు తొమ్మిది గంటల పాటు ఇచ్చారట.

(తెలుగుదే శం సభ్యుల నుంచి అంతరాయం )

దయాకర్ అట్లా మాట్లాడితే ఎట్లా? పోయిన హౌస్‌లో మీరు ఇక్కడున్నారు. మేం అక్కడున్నాము. మీరు అధికారంలో వున్న చివరి రెండు సంవత్సరాలు ఏడు గంటలే కరెంట్ ఇచ్చారని చెప్పి ఇదే హౌస్‌లో ఎన్నిసార్లు డిస్కషన్‌కు వచ్చింది? ఆ విధంగా మాట్లాడితే ఎట్లా? మీరు అధికారంలో వున్నప్పుడు చివరి రెండు సంవత్సరాలూ ఏడు గంటలే కరెంట్ ఇచ్చిన విషయమే కాకుండా ఏడు గంటల కరెంట్‌కు డబ్బులు కూడా తీసుకున్నారు ఒక్కొక్క హార్స్‌పవర్‌కు రెండు వందల యాభై నుంచి మూడు వందల యాభై వరకు వసూలు చేశారు. కట్టకపోతే జైళ్లలో వేశారు. ఏడు గంటలు కరెంట్ అనేది పూర్తిగా అలవాటు చేసిన విషయం మీ ప్రభుత్వంలోనే వుంటే ఒకటికి పది సార్లో, పదిహేను సార్లో మేము అక్కడి నుంచి అడిగాము. రికార్డులు చూడండి అధ్యక్షా.

ఇప్పుడు ఈ విధంగా మాట్లాడితే ఎట్లా? ఏడు గంటలు కరెంట్ ఇచ్చే విషయాన్ని అలవాటు చేసింది మీరు, మీ ప్రభుత్వం. మీరు అధికారంలో వున్నప్పుడు చివరి రెండు సంవత్సరాలు నూటికి నూరుపాళ్లు ఏడు గంటలే కరెంట్ ఇచ్చారు. మీరేమో అప్పుడు ఏడుగంటలే కరెంట్ ఇచ్చి ఈ రోజు మేము ఐదు గంటలే కరెంటు ఇస్తున్నామని చంద్రబాబు గారు అంటున్నారండీ. మేము ఏడు గంటలకు ఎక్కడ కూడా తక్కువ ఇవ్వడం లేదు. ఎక్కడైనా స్థానికంగా కోటాలు వుంటే, ఎక్కడ అవసరాలు వుంటే, ఆ స్థానిక ఫీడర్స్‌లో కోటాలుంటే, అక్కడ అవసరాలను బట్టి, లోకల్ కండిషన్స్ సరిపోతే ఎక్కువ ఇవ్వమని చెప్పడం జరిగింది. ఈ మేరకు మౌఖిక ఆదేశాలివ్వడం జరిగింది. We cannot make it a policy అనుకున్నాము. ఎందుకంటే ఈ రోజు నీళ్లున్నాయి కాబట్టి ఏడు గంటల కంటే ఎక్కువ ఇస్తే మళ్లీ రేపు లేనప్పుడు ఇబ్బంది పడతామనే వుద్దేశంతో ఎక్కడైతే స్థానిక కోటాలు వుంటే, అవసరాలు వుంటే ఇవ్వమని చెప్పడం జరిగింది. కాని ఏడు గంటలు కచ్చితంగా ఇస్తున్నాము. నాణ్యమైన కరెంట్ ఇస్తున్నాము.ఆ ఏడు గంటలు ఉచితంగా కూడా ఇస్తున్నాము. కనీసం ఇప్పటికైనా ఫ్రీ పవర్ ఇవ్వడం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వీలవుతుందని ఒప్పుకున్నారు. ఆ రోజున కూడా ఆయనకు ఈ విషయం తెలుసు. ఆరోజే ఆయనకు తెలిసీ కేవలం ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేశారు. ఫ్రీపవర్ ఇవ్వడానికి అవకాశం వుందనే విషయం ఈ రోజు అంటున్నారంటే...... ఆయన వల్లే ఇది జరిగిందని చెబుతున్నారంటే..... అది తన గొప్పదనం వల్లే వచ్చిందనే మాట అంటున్నారంటే....... ఆ విధంగా ఫ్రీ పవర్ ఇవ్వడానికి అవకాశముందని తెలిసి కూడా రాష్ట్ర రైతాంగాన్ని మభ్యపెట్టారు. ఫ్రీ పవర్ అంటూ ఇస్తే తీగల్లో కరెంట్ వుండదు. కేవలం బట్టలు ఆరేసుకోవటానికి మటుకే పనికొస్తాయని చెప్పి ప్రజల్ని మోసం చేయడం తప్పండీ. ఈ విధంగా మోసాలు చేయకూడదండీ. చేయగలిగితే చేస్తామని చెప్పాలి. చేయలేకపోతేనే చేయలేమని చెప్పాలి. కాని ఈ విషయం తెలిసి కూడా ప్రజల్ని మోసం చేసేది మంచి పద్ధతి కాదు.

అధ్యక్షా, అగ్రిమెంట్లు 1993వ సంవత్సరంలోనే ఎంటర్ అయ్యారు. జీవీకే, స్పెక్ట్రం, ల్యాంకో........ ఇప్పుడే నాకంటే ముందు అన్నారు........ మళ్లీ నేను డేట్స్ అన్నీ ఇచ్చేసరికి 1993వ సంవత్సరంలో ప్రాజక్టు కన్సీవ్ అయిన విషయం వాస్తవమే... అగ్రిమెంట్ ఎంటర్ అయిన విషయం వాస్తవమే తరువాత కేపిటల్ స్ట్రక్చర్‌లో మార్పులు జరిగాయి. కెపాసిటీలో మార్పులు జరిగాయి. అల్టిమేట్‌గా అగ్రిమెంటులు 1996వ సంవత్సరంలో, 1997వ సంవత్సరంలో ఎంటర్ అయ్యారు. ఆరోజు అధికారంలో వుంది మీరు అంటే, అంతకుముందు ఏదో మాట అన్నప్పుడు రాజీనామా చేయడానికి సిద్ధమన్నారు. మరి ఇప్పుడు రాజీనామా చేయమని నేను అనడం బాగుండదు.

అధ్యక్షా, నా బంధువులకు సంబంధించినరాజోలిబండ ప్రాజెక్టు వల్ల రైతాంగానికి నష్టం వచ్చే దాని గురించి నేను మాట్లాడలేదన్నారు. అధ్యక్షా, ఏ ఒక్క రోజు, ఏ ఒక్క సమస్య గురించి మాట్లాడకుండా పోయే సమస్య రానే రాదు. నాకున్న సమస్యే అది. నాకున్న డ్రా బ్యాకే అది. నాకున్న ప్రాబ్లమే అది. ఒకవేళ ఏదైనా సమస్య గురించి మాట్లాడితే నాకు నష్టం వస్తుందని తెలిసి కూడా మాట్లాడతాను. వున్నది వున్నట్లు మాట్లాడే స్వభావం నాది. రాజోలిబండ ప్రాజెక్టు గురించి ఆ రోజు అదే మాట్లాడాను. ఈ రోజు అదే మాట్లాడుతున్నాను. ఇందులో ఏ ఒక్కరికైనా ఏ మాత్రం నష్టం జరిగినా ఆ నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఇంటరెస్ట్‌కు కాని, రాష్ట్ర రైతాంగానికి సంబంధించిన ఇంటరెస్ట్‌కు కాని ఏ మాత్రం నష్టం జరగకుండా , ఏమాత్రం అఫెక్ట్ కాకుండా ఆ నష్టాన్ని భర్తీ చేయవలసిన అవసరం కూడారాష్ట్ర ప్రభుత్వానికి వుందని ఇదే హౌస్‌లో చెప్పాను. ఐ స్టాండ్ బై ఇట్. ఇంతలో ఎవరో సుప్రీం కోర్టుకు వెళ్లారు కాబట్టి సుప్రీం కోర్టులో ఏమి జరుగుతుందనేది చూస్తున్నాము. I stand by what I say Sir.

అధ్యక్షా, రోశయ్య గారి గురించి మాట్లాడారు. ఆయన అల్లుడి గురించి మాట్లాడారు. ఆ అబ్బాయికి సంబంధించి విశాఖపట్నంలో జరిగిన ఒక ఇన్సిడెంట్ గురించి మాట్లాడారు. అధ్యక్షా, ఆ ఇన్సిడెంట్‌కు సంబంధించి అక్కడ జరిగిందేమిటి అధ్యక్షా? అశ్లీల నృత్య ప్రదర్శన జరిగిందన్నారు. అశ్లీల నృత్యప్రదర్శన జరుగుతున్న ఒక పర్టికులర్ ఆ హోటల్‌కు బార్ లైసెన్స్ వుంది. ఆ హోటల్‌కు బార్ లైసెన్స్ వున్నప్పుడు ఎక్కడైతే ఈ డిన్నర్ ఇవ్వడం జరిగిందో ఆ ప్రెమిసెస్‌కు ప్రత్యేకమైన బార్ పర్మిట్

లేదన్నారు. అధ్యక్షా, నేనడుగుతున్నాను. ఇక్కడ ఇంతమంది సభ్యులమున్నాము. ఏ ఒక్కరైనా ఒక పర్టికులర్ డిన్నర్‌కు ఎవరైనా పిలిచినప్పుడు, ఒక డిన్నర్‌కు అతిథిగా పోతే అక్కడ ఎప్పుడేమి జరుగుతుందో ఎట్లా జరుగుతుందనే విషయం ఎవరికైనా తెలుసా? అసలు ఈ అబ్బాయి అక్కడికి పోయినప్పుడు . పోవడం కూడా ఆలస్యంగానే పోయారు. అంతకుముందే రోటరీ క్లబ్ మీటింగ్ వుంటే ఆ మీటింగ్ అయిన తరువాత అక్కడికి పోయారు. వాళ్లకు అల్టిమేట్‌గా వాల్తేర్ క్లబ్‌కు సంబంధించిన ఎలక్షన్లలో పేచీల వల్ల .......... ఆ ఎలక్షన్లలో కంటెస్ట్ చేయాలనే పరిస్థితిలో........ ప్రస్తుతమున్న ఇన్‌కంబెంట్ ప్రెసిడెంట్ తన బర్త్‌డే అనే సాకుతో, కారణంతో పదిమందిని పిలిచి డిన్నర్ ఇచ్చే కార్యక్రమం చేశారు. ఆ డిన్నర్ ఇచ్చే కార్యక్రమంలో అశ్లీల నృత్య ప్రదర్శన జరిగిందన్నారు. ఎక్కడైతే ఈ అశ్లీల నృత్య ప్రదర్శన జరిగిందంటున్నారో అక్కడ దానిని ఆర్గనైజ్ చేసినతనిది తప్పు. కాబట్టి ఆ ప్రెమిసెస్‌కు సంబంధించి బార్ లైసెన్స్ లేదని అంటే ఆ హోటల్ మేనేజ్‌మెంటుది తప్పు.

ఉ.11.30

అక్కడికి పోయిన అతిథిది ఏమేరకు తప్పు అధ్యక్షా? ఎక్కడైనా ఈ రాష్ట్రంలో ఎవరు తప్పు చేసినా, వారు ఎంత పెద్ద వాళ్లయినా చర్యలు తీసుకునే పద్ధతి ఉంది కాబట్టే రోశయ్యగారి అల్లుడైనా అతని మీద ఒక చిన్న న్యూసెన్స్ కేసు పెట్టడం జరిగింది. యస్, ఇది మామూలే. టోనీబ్లెయిర్‌గారి కొడుకు ఏదో తప్పు చేస్తే, **he was reprimanded.** అక్కడ ఉన్న చట్టం ప్రకారం **Tony Blair,as Prime Minister and his wife were called to Police Station.** అక్కడ ఉన్న స్టేషన్ ఆఫీసర్ దగ్గరకు పిలిపించి కొడుకు చేసిన తప్పు విషయంలో తల్లిదండ్రులను **reprimand** చేసే పరిస్థితి జరిగింది . దాని గురించి గొప్పగా చెప్పుకుంది అక్కడ ఉన్న ప్రజాస్వామ్యం. మాదేశంలో ఎంత పెద్ద వాడైనా సరే తప్పు చేస్తే పెద్ద, చిన్న అనే తేడా లేకుండా ఉంటుందని అక్కడి ప్రజాస్వామ్యం గొప్పగా చెప్పుకుంది అమెరికన్ ప్రెసిడెంట్ బుష్ గారి కూతురు అక్కడక్కడ చిన్నచిన్న కేసుల్లో ఇన్వాల్వ్ అయితే ఆ అమ్మాయి మీద కూడా కేసులు పెట్టామని అక్కడి ప్రజాస్వామ్యం గొప్పగా చెప్పుకోవడం జరిగింది, మాది గొప్ప పరిపాలన అని చెప్పడం జరిగింది. ఇక్కడ కూడా తనకు నేరుగా సంబంధం లేకున్నా, ఆర్గనైజేషన్‌తో సంబంధం లేకపోయినా, దాని విషయంలో హోటల్ మేనేజ్‌మెంటు, ఆర్గనైజర్ లకు సంబంధం ఉన్నా కూడా ఆ వ్యక్తి రోశయ్య గారి అల్లుడని అక్కడ వున్న పోలీసులు అతన్ని వదలలేదు, చిన్న న్యూసెన్స్ కేసు పెట్టడం జరిగింది. ఇది ఇంత పెద్దగా న్యూస్ పేపర్లలో రావడానికి కారణమేమంటే, అతను రోశయ్యగారి అల్లుడు కావడం వల్లే . దాంట్లో రోశయ్యగారికి ఏమి సంబంధం అధ్యక్షా? ఏవిధమైన సంబంధమూ లేదు. దాని గురించే రోశయ్యగారు ఇంట్లోనే కూర్చోలేదే. అంతకు ముందు అసెంబ్లీ సమావేశం జరిగింది, విశాఖపట్నంలో గవర్నమెంటు ఫంక్షన్, అలాగే గోదావరి జిల్లాలో మరో ఫంక్షన్ కూడా ఉంది . ఆ రెండు ఫంక్షన్లకు అటెండ్ కావడానికి రోశయ్యగారు అక్కడికి వెళితే, అక్కడ పేపర్ల వారు ఈ విషయం గురించి అడినపుడు – చట్టం తన పని తాను చేసుకుని పోతుంది, ఇందులో నేను మాట్లాడడానికి ఏమీ లేదన్నారు. అప్పుడు ఆయన అన్న చిన్న మాటేమిటంటే సమకాలీన పరిస్థితుల్లో ఇటువంటి జరిగాయి, గడచిన పది సంవత్సరాల కాలంలో ఇటువంటి పద్ధతులు చాలా చోట్ల జరిగాయని మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో ఇటువంటివి చాలా జరిగాయనే ఒక మాట కూడా అన్నారు. అధ్యక్షా, ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను, ప్రభుత్వ విందులో నగ్న నృత్యాలని, ఆ విందులో అశ్లీల సంబరమని, ఆస్వాదించిన ప్రేక్షకుల్లో విదేశీ పెద్దలు, ఐఏఎస్‌లు, మహిళా ఐపిఎస్‌లని అనేకమైన వార్తలు వచ్చింది మీ పరిపాలనలో కాదా? ప్రభుత్వ విందులు, ఆఫ్రో–ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి .......... ఇవన్నీ చెప్పాలంటే కష్టంగా ఉంది అధ్యక్షా . ఇవన్నీ కూడా ఆవిధంగా జరిగాయి ఆరోజుల్లో . ఏ ఒక్కరినో తప్పు పట్టాలనే ఉద్దేశ్యం కాదు, ఎక్కడైనా, ఏదైనా కూడా మేము నేరుగా మాట్లాడుతాం, నేరుగా విషయాన్ని చెబుతాం, ఏదైనా ఉంటే ఒప్పుకుంటాం, తప్పులు చేస్తే ఏ ఒక్కరినీ కూడా షీల్డ్ చేయడానికి ప్రయత్నం చేయనే చేయం . ఏ ఒక్కరి మీద అలిగేషన్ వచ్చినా వదలం . అధ్యక్షా, నా కొడుకు మీద అలిగేషన్ చేశారు వాళ్లు . పరిటాల రవి హత్య కేసులో నా కొడుకుకు, జె.సి. దివాకర్ రెడ్డికి సంబంధం ఉందన్నారు. ప్రతిప

క్షనాయకులుగా ఆయనగారు గవర్నర్‌గారి దగ్గరకు పోయి ఒక ఆరోపణ చేస్తే కనీసం పన్నెండు గంటలు కూడా కాకుండానే ఆ విషయం మీద సిబిఐ ఎంక్వైరీ వేసిన ఘనత మాది అధ్యక్షా. దేనికీ ఎప్పుడు కూడా వెనకడుగు వేసే సమస్యే లేదు. ఈ పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్‌కు సంబంధించి మేము చట్టబద్ధంగా వాటిని రెవ్యూ చేసే విషయంలో ఏమేరకు చేయగలుగుతామో అవన్నీ కూడా చేస్తామని, ఆ విషయంలో ఏ ఒక్కరికి కూడా అనుమానాలు పెట్టుకోనవసరం లేదు. విజయరామారావు గార్కి ఎవరు దొంగలున్నారో నాకైతే తెలియదు గాని మేము చిత్తశుద్ధితో పని చేస్తాం, చిత్తశుద్ధితో వ్యవహరిస్తాం. ప్రభుత్వానికి సంబంధించిన ఏ ఒక్క పైసా కూడా దుర్వినియోగం కావడానికి వీలైనంతవరకు ఒప్పుకునే సమస్యే లేదని మరొక్కసారి మనవి చేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దీంట్లో నేను వివరాల్లోకి వెళ్లడం లేదు. పత్రికలలో వచ్చిన వెర్షన్‌ను ఆధారంగా చేసుకుని వారి గురించి నేనేదో మాట్లాడాననే భావనతో చంద్రబాబు గారు మాట్లాడారు. కాబట్టి నేను ఒక విషయాన్ని స్పష్టం చేయదలుచుకున్నాను. నేను చెప్పేదేమంటే, నేను ఎయిడ్స్‌కు సంబంధించిన అవగాహన సదస్సులో మాట్లాడి బయటకు వస్తే, పత్రికా విలేఖర్లు వచ్చి ఏమిటండీ, మీ అల్లుణ్ణి అరెస్ట్ చేశారు కదా, మీ కామెంట్ ఏమిటని అడిగారు. నేను ఒకటే చెప్పాను, పోలీసులు వారి విధి వారు నిర్వహించారు, వాళ్లను అభినందిస్తున్నాను ,రోశయ్యగారి అల్లుడైనా, కొడుకైనా, రోశయ్య అయినా చట్టానికి అతీతులు కాదని రెండు మెట్లు దిగాను. అప్పుడు ఒక కరస్పాండెంట్ – అది కాదండీ, నర్సీపట్నంలో తెలుగుదేశం వాళ్లు ఈరోజు ఉదయం ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి మీ అల్లుడైనందుకు అతని మీద చిన్న కేసు పెట్టారని అన్నారు, దీనికి ఏమంటారంటే – నేను నవ్వి ఊరుకున్నాను. మళ్లీ అడ్డం వచ్చి నేను అడిగిన ప్రశ్నకు మీరు జవాబు లేదండీ అన్నారు. అప్పుడు నేను ఒక మాట అన్నాను. ఇలాంటి అశ్లీలమైన కార్యక్రమాలు జరగకుండా గతంలోనే చర్యలు తీసుకుని ఉంటే, చంద్రబాబు గారి పేరునుగాని, మరొక పేరును గాని ప్రస్తావించలేదు, ఇలాంటి అవకాశం ఉండేది కాదు, చిన్న కేసు పెద్ద కేసు పెట్టి ఉండేవారు కాదు కదా అని అన్నాను. దయచేసి మీరు అర్థం చేసుకోవాలి ఆ పత్రికలలో ఎలా వస్తున్నాయో. నా అల్లుడికి తండ్రి ఉన్నాడు. ఎక్కడైనా కేసు పెడితే ఎవరి పేరు పెడుతారు, ఎవరి కొడుకని పెడతారా లేక ఎవరి అల్లుడని పెడతారా? దయచేసి చెప్పండి. మీరందరూ కూడా బాధ్యత గల స్నేహితులుగా చెప్పండి, ఇది సబబేనా? అదొక్కటే అయితే ఫర్వాలేదు, మొదటి రోజు ఆ స్టోరీ. రెండవ రోజు – రోశయ్యగారు తన మనవడి పెళ్లి నిశ్చితార్థానికి వెళ్లాడు, ఖిన్నుడై తిరిగొచ్చాడన్నారు. అధ్యక్షా, నాకు మనవడు ఉన్నాడు గాని అతని పెళ్లి ఊసే లేదు, ఆ ఆలోచనే లేదు, ఆ పత్రిక ఏదైనా అమ్మాయిని చూసి పెళ్లి చేద్దామనుకున్నదో ఏమో నాకు తెలియదు. ఇది పత్రికా స్వేచ్ఛ పేరుతో క్యారెక్టర్ అస్సాసినేషన్ చేయడం తప్ప మరొకటి కాదు. నేను ఒక్కటే కోరుతున్నాను, ఆ పత్రిక తరపున ఎవరైతే బ్యూరో చీఫ్ ఉన్నారో వారు వెళ్లి , లేదా ప్రెస్ కౌన్సిల్ తరపున పంపండి, నిజమే పెళ్లి నిశ్చితార్థం జరిగిందని రూఢి చేయమనండి. అసలు లగ్నమేమిటో నాకు తెలియదు, నేనసలు మా అమ్మాయి ఇంటికే వెళ్లలేదు. నేను చంద్రబాబు గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను, డిమాండ్ చేయడం కాదు. మీకు నమ్మకం ఉన్న శాసనసభ్యులెవరైనా సరే, నాగం జనార్ధన్ రెడ్డి గారిని లేదా మీకు ఇష్టం ఉన్న వాళ్లను పంపి, దీంట్లో ఏదైనా వాస్తవం ఏమైనా ఉంటే , తన మనవడి పెళ్లి నిశ్చితార్థానికి రోశయ్యగారు వెళ్లారా, లేదా అని తెలుసుకోండి. నా పట్ల గౌరవ భావం గల వారిగా మిమ్ములను భావిస్తాను. నిజం ఏమిటో తెలుస్తుంది. స్వేచ్ఛ పేరుతో ఈవిధంగా చేస్తారా?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

చంద్రబాబుగారూ, మీకు బహుశా ఆ భావన కలిగి ఉంటుంది. నేను అలాగా కూడా అనలేదు. పర్సనల్‌గా ఈ సభలో చెప్పుకోవలసి రావడం నాకు అవమానకరమే, నాకు సంతోషం కాదు. పిల్లలను కంటాము గాని వారి అదృష్టాలను కనలేము గదా! నాకు ఇంతవరకు జీవితంలో ఏ క్లబ్బుకు వెళ్లడం చేత కాలేదు, అసలు వాటి అడ్రసే నాకు తెలియదు. ఈరోజు యువతరం స్నేహితులతో ప్రేక్షకులుగా వెళితే దాన్ని కూడా నేరమంటున్నారు. మా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న పోలీసులే కేసు పెట్టారు, నేను తప్పు పట్టడం లేదు, you have done your duty అన్నాను, I complimented them.

మిస్టర్ స్పీకర్ ః ఈ ప్రశ్న సమయంలో చాలా డీవియేషన్స్ వచ్చాయి. ఇటు వైపు నుంచి, అటువైపు నుంచి డీవియేషన్స్ వచ్చాయి. The issue is closed, అపోజిషన్ నుంచి మాట్లాడిన తర్వాత the matter will be closed.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్ ఇస్తూ ప్రొటెస్ట్ చేస్తున్నాం . నేను ఎప్పుడూ కూడా వ్యక్తిగత విమర్శలకు దిగడం లేదు. పేపర్లో వచ్చిన తర్వాత మీరు ఆ విషయాన్ని వాచ్ చేసి ఉంటారు. రోశయ్యగారు మీ గురించి ఇలా అన్నారు గదా, మీరేమంటారని అడిగితే – అది వ్యక్తిగత విషయం , అది కూడా రాయవద్దు, నేను ఇంటరాక్ట్ కావడం లేదని చెప్పాను, నేను ఆ స్టాండ్ పైనే ఉన్నాను ఇప్పుడు కూడా ఏమీ మాట్లాడడం లేదు. ఎందుకంటే అది సభకు మంచిది కాదని నా ఉద్దేశ్యం . ఎవరు ఆవిధంగా మాట్లాడినా తప్పే, కరెక్ట్ కాదు. అయితే మీరు ఒక మాటన్నారు, హాస్యాస్పదంగా చెప్పుకోవాలన్నా, exaggeration తో చెప్పుకోవాలన్నా కొంత లిమిటేషన్ పెట్టుకుంటే బాగుంటుంది. మీరేమన్నారంటే, ఇంకుడు గుంతలు తవ్వారు, దాని వల్ల వర్షాలు పడతాయని తెలుగుదేశం వారు క్లెయిమ్ చేస్తున్నారని అన్నారు. ఇంకుడు గుంతులు త్రవ్వితే వర్షాలు పడతాయా లేక భూగర్భ జలాలు పెరుగుతాయా? భూగర్భ జలాలు పెరుగుతాయని ఇప్పుడూ కూడా క్లెయిమ్ చేస్తున్నాం .
ఉ.11.40

శ్రీ కె. రోశయ్య ః మీ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఇంకుడు గుంతలు త్రవ్వినందువల్లే వర్షాల పడ్డాయన్న మాటను నేను రుజువు చేస్తాను. మీరన్నారని నేను అనడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ః మీరొక మాట అన్నారు, కాని దాన్ని పత్రికలలో మరొక మాటగా వ్రాశారు. ఇది కూడా అలా వ్రాసి ఉంటారు కదా . ఇంకుడు గుంతలు త్రవ్వడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయనంటే, వర్షాలు బాగా పడతాయని డిస్ట్రాక్ట్ చేసి వాసి ఉండవచ్చు . దాని గురించి ఆలోచించకుండా ఇమ్మీడియేట్‌గా మమ్ములను కోట్ చేసి మాట్లాడితే మేము ఏమి సమాధానం చెప్పాలి? మీకు ఏది వర్తిస్తుందో మాకు కూడా అదే వర్తిస్తుంది కదా . మేము ఢిల్లీకి వెళ్లాం, అక్కడ గవర్నమెంటులో ఉండే మంత్రిగారు – వాళ్లంతా పోయారు, ఆఫీసర్స్ మాత్రమే ఉన్నారు –మేము వెళ్లి, గెయిల్‌కు సంబంధించి మాకు ఏదో ఒక సర్టిఫికేట్ ఇవ్వండి సరిపోతుందని మేము అడిగినట్లు చెప్పారు. అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండర్‌టేకింగ్ అది, గెయిల్ బాధ్యత గల సంస్థ, ఆవిధంగా అడిగిన వ్యక్తిని sack చేయాలి, ఎందుకు క్షమించాలండీ. ఎప్పుడైనా ఆశామాషీగా వ్యవహరిస్తూ, ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వాళ్ల మీద చర్యలు తీసుకోవాలి. యాక్షన్ తీసుకోవాలే తప్ప అవన్నీ తీసుకొచ్చి ఇక్కడ చెబితే ఎలా? అవన్నీ చెబితే మీరు బాధపడతారనే మాట కూడా అన్నారు. అలాంటి వ్యక్తిని నిలదీయవలసిన అవసరం వుంది. గెయిల్ ఆషామాషీ వ్యవస్థ కాదు కదా. ఒఎన్‌జిసి కూడా గ్యాస్ ఎక్స్‌ప్లోరేషన్ చేయాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నష్టం వస్తోంది. అనుకున్న విధంగా ఇన్వెస్ట్ చేయడం లేదు. ఇంతకు ముందు నర్సింహయ్యగారు కూడా చెప్పారు. అందరం కలిసి ఒత్తిడి తీసుకొచ్చి మనకు కావలసిన గ్యాస్ వచ్చేలా చూడాలి. అక్కడ గ్యాస్ విస్తృతంగా వుందని చెబుతున్నారు. రిలయన్స్ కూడా ఉంది, 2008-09 కు ఎంత గ్యాస్ కావాలంటే అంత గ్యాస్ వస్తుందని అందరూ ఒప్పుకుంటున్నారు. మన రాష్ట్రానికి కాదు వేరే రాష్ట్రానికి తీసుకుని పోయే పరిస్థితి వచ్చింది. మన రాష్ట్ర హక్కులు కాపాడుకోవాలి. పనికి రాని విషయాలను వదలిపెట్టి అలాంటి విషయాలపై దృష్టి పెడితే మీకు హుందాగా వుంటుంది. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఇంకొక మాటన్నారు. ఏడు గంటల పాటు కరెంటు ఆరోజు ఇచ్చామన్నారు. ఈరోజు అంతకంటె ఎక్కువే ఇస్తున్నామన్నారు. అప్పుడు వర్షాలు కూడా సరిగా పడలేదు. మన దగ్గర కరెంటు తక్కువగా వుంది, వేరే రాష్ట్రాల నుంచి కరెంటును కొన్నాం . వ్యవసాయానికి ఏడు నుంచి పన్నెండు గంటల వరకు కరెంటును ఇచ్చి పంటలను కాపాడాము. ఈవిషయాన్ని నేను చెప్పనక్కర్లేదు, ప్రతి సబ్‌స్టేషన్‌లో రికార్డు వుంది. నేను వచ్చిన తర్వాత ఎనర్జీ ఆడిటింగ్ కూడా పెట్టాం . ఏఏ సబ్‌స్టేషన్లో ఎంత పవర్ ఇచ్చారో మీద దగ్గర కూడా డీటెయిల్స్ ఉన్నాయి. ఈరోజు మీరు కొత్తగా పెట్టింది కాదు. ఖరీఫ్‌లో తొమ్మిది గంటలపాటు కరెంటు ఇచ్చి రైతులు నష్ట పోకుండా పంట

లను కాపాడాం .  ఈరోజు వర్షాలు బాగా పడడం వల్ల  మనకు కరెంటు అదనంగా ఉత్పత్తి అయి సర్‌ప్లస్‌గా ఉంది.  ఇటువంటి పరిస్థితుల్లో మీరు పూర్తిగా  తొమ్మిది గంటల పాటు  కరెంటునిచ్చి రైతులకు పంటలు  వేసుకునే అవకాశాన్ని ఎందుకు కల్పించలేక పోతున్నారు,  ఆ విషయం తప్ప మరేదీ అడగడం లేదని మనవి చేస్తున్నాను.  ఫైనల్‌గా ఒక విషయాన్ని అడుగుతున్నాను. మీరు రెవ్యూ చేశారు, మంత్రిగారిని రెవ్యూ చేయమన్నారు.  ఆ రోజు చట్టాలున్నాయి, ఈరోజు కూడా చట్టాలున్నాయి.  ప్రిలిమినరీ అగ్రిమెంటు, ఫైనల్ అగ్రిమెంటని మాట్లాడుతున్నారు.  అగ్రిమెంట్స్ రకరకాలుగా ఉండవు.  అగ్రిమెంటు చేసుకున్న తర్వాత రెవ్యూ చేస్తే చేయవచ్చు గాని, వారు ఒప్పుకోకుంటే కన్‌విన్స్ చేయడమో, కోర్టుకు వెళడమో తప్ప, నిముష నిముషానికి  ఒక  అగ్రమెంటు రాదు.  మీరు రెవ్యూ చేశారు, ప్రాజెక్టుల వారీగా ఏవిధంగా రెవ్యూ చేశారు, అది ఎంతవరకు వచ్చింది తదితర విషయాలకు సంబంధించిన ఫైళ్లను హౌస్‌లో పెట్టమనండి, లేదా మీదగ్గర పెట్టమనండి, మేము కూడా చూస్తాం .  సమాచారా హక్కు కూడా ఉంది, మీరు రెవ్యూ చేసిన దానిపై మేము  కూడా సజెషన్స్ ఇస్తాం .  పిపిఏ లు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు.  ఆరోజే స్పష్టంగా చెప్పాం, వేరే రాష్ట్రాల కంటే మనది తక్కువ ఉందని, రేట్లన్నీ కోట్ చేసి చెప్పాం .  కాదు, మనం రెవ్యూ చేసుకోవచ్చని మీరన్నారు.  ఆరోజు మేము కూడా ఆలోచించాం, ఇవి రెవ్యూ చేయడానికి వీలు కాదన్నా.  ఫ్రీ కరెంటు గురించి మాట్లాడారు. ఆరోజు రాష్ట్ర ప్రభుత్వం  కొన్ని  విషయాలు ఆలోచించి  బలవంతపు వసూళ్లు చేయలేదు కాబట్టే రూ. 1250 కోట్ల బకాయిలున్నాయి, అవన్నీ మీరు మాఫీ చేయగలిగారు.  అదే విధంగా కేంద్రంలో ఎన్నికల సమయంలో సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చిన ఇన్సెంటివ్స్ గాని, డిఎఫ్ఐడి ఇన్సెంటివ్స్ రూ. 1400 కోట్లు ఇవ్వడం జరిగింది.  రోశయ్యగారి దగ్గర ఆ వివరాలన్నీ ఉన్నాయి.  వాస్తవాలు ఈవిధంగా ఉంటే, వాటన్నింటినీ డిస్ట్రాక్ట్ చేసి మాట్లాడడం కరెక్ట్ కాదు.  ఈహౌస్‌ను, ప్రజలను మీరు  తప్పుదారి  పట్టించే పరిస్థితి వచ్చింది.  మీరు ఏవిధంగా రెవ్యూ చేశారు, ఆ ఫైల్స్ అన్నీ కూడా మీ సమక్షంలో పెట్టమనండి అధ్యక్షా,  మేము కూడా చూస్తాం, మేము కూడా సజెషన్స్ చేస్తాం . ప్రభుత్వం  ఇలాంటి తప్పుడు సమాచారం హౌస్‌లో ఇచ్చినందుకు తెలుగుదేశం పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ కె. రోశయ్య :  అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు  ఒక మాటన్నారు, మేము ఏడు గంటల పాటు ఇస్తున్నది కరెక్ట్ కాదని . దయచేసి ఆ స్టేటుమెంటును వారు కరెక్ట్ చేసుకోవలసిందిగా కోరుతున్నాను.  2003 రబీ నుంచి మీరు ఏడు గంటల సప్లై మాత్రమే ఇచ్చారు with charges. తొమ్మిది గంటల పాటు ఇచ్చామనే మాట సరైనది కాదు.  చాలా కాలంగా ఉన్న పాత బకాయిలని అన్నారు.  అవును, చాలా కాలం  నుంచి వున్న బకాయిలే, కాని మీరు లిబరల్‌గా ఉన్నందు వల్ల ఏర్పడినవి మాత్రం కాదు. మీరు లిబరల్‌గా ఉంటే వాల్‌పోస్టర్స్ ఎందుకు వేస్తారు? Theft of the energy is an offence  అని చెబుతూ చేతులకు బేడీలు వేసిన బొమ్మలతో మీరు వాల్‌పోస్టర్స్ వేశారా లేదా?  వసూలు చేశారా లేదా?  మేము  లిబరల్‌గా వదలేశామని చెప్పడం కరెక్ట్ కాదు.

అధ్యక్షా, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు చాలా డిఫంక్ట్ అయిపోయాయి,  వాటిని పట్టించుకోలేదు, మేము వచ్చిన తర్వాత వాటికి లైఫ్ ఇచ్చి, రిపేర్లు చేయించి అవి బాగా పని చేసేలా చేశాం .  మాకు నీరున్నపుడు ఖరీఫ్‌కు మాత్రమే ఉచిత విద్యుత్ ఇస్తామని పదే పదే చెబుతూ, రబీలో ఇవ్వమని , రబీలో వరి వేయవద్దని చెబుతున్నప్పటికీ కూడా  రబీలో వేసుకున్న వరికి నష్టం రాకూడదని కేర్‌ఫుల్‌గా beyond seven hours కూడా వారికి ఇవ్వడం జరిగింది.  వ్యవసాయదారులకు అన్యాయం చేయడం గాని, వారిని ఇబ్బంది పెట్టడం గాని గవర్నమెంటుకు సంబంధించినంత వరకు జరగదు.  వారికి సపోర్టు ఇవ్వాలన్నదే గవర్నమెంటు ఉద్దేశ్యం .  దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :  అధ్యక్షా,  నేను ముఖ్యమంత్రిగారిని కేటగారికల్‌గా అడిగాను.  మీకు వచ్చిన హర్డిల్స్ ఏమిటి?  మీరు రెవ్యూ చేసిన తర్వాత, మహారాష్ట్రలోని దభోల్ ప్రాజెక్టు వాళ్లు ఓవర్‌కమ్ అయ్యారు గదా అంటే ఆ విషయం కూడా చెప్పలేదు.  పిపిఏలకు సంబంధించి ,  గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి  గెయిల్‌తో మనం తీసుకరావలసిన విషయం అడి

గాము, అది కూడా చెప్పలేదు. మనం కరెంటు వాడుకోకుండానే రూ. 75 కోట్లు పోయాయి. ఖాయా నహీ, పీయా నహీ, గిలాస్ ఫేక్ దేల్ అనే ఉర్దూ సామెత మీకు బాగా తెలుసు . రూ. 75 కోట్లు వాళ్లకు పోయాయి, పేదలు కరెంటు బిల్లు కట్టకుంటే మెమోలు ఇస్తున్నారు ఒకవైపు . ట్రాన్స్‌కో లో క్రింది స్థాయి ఉద్యోగులను సస్పెండ్ చేస్తున్నారు. ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వ మంటే ఫైళ్లు తీసికొడుతున్నారు. రూ. 75 కోట్ల విషయం, పిపిఏల విషయం బయట పెట్టండి. కరెంటు కోసం ప్రాణాలు ఇచ్చిన పార్టీ సార్ మాది. ఇప్పుడున్న పద్ధతుల్లో పిపిఏ లను బయట పెట్టడానికి ప్రభుత్వం ఇంకా కూడా ముందుకు రానందున సిపిఎం పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తూ మేము సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం .

(ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సభ్యులు సభ నుంచి నిష్క్రమించారు.)

ఉ.11.40

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, పి.పి.ఎల మీద సమీక్ష చేయమని ప్రభుత్వానికి మేము చాలా స్పష్టంగా చెప్పాము. 2000 సంవత్సరంలో విద్యుచ్ఛక్తి ఆందోళనలో మా పార్టీ తరపున ముగ్గురు బలి అయ్యారు. పి.పి.ఎకి సంబంధించి ముఖ్యమంత్రి గారు ఇచ్చినటువంటి హామిని అమలు చేయమని చాలా సార్లు చెప్పాము. అదే విధంగా పి.పి.ఎలకి సంబంధించిన అగ్రిమెంట్‌ను సభ ముందు ఉంచడానికి ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం ముందుకు రావడం లేదు. అగ్రిమెంట్ విషయంలో గత ప్రభుత్వంలో ఏమి జరిగింది, ఈ ప్రభుత్వంలో ఏమి జరిగిందో అవన్నీ సభ ముందు ఉంచితే వాస్తవాలు తెలుస్తాయి. ప్రభుత్వం అందుకు ముందుకు రావడం లేదు, దానికి నిరసనగా మా పార్టీ సభ్యులంవాక్ అవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సి.పి.ఐ పార్టీ సభ్యులు వాక్ అవుట్ చేసారు)

శ్రీ నాయని నరసింహారెడ్డి : అధ్యక్షా, టి.ఆర్.ఎస్ పార్టీ కూడా చాలా స్పష్టంగా ప్రొటెస్ట్ చేస్తుంది. ఎందుకంటే 75 కోట్ల రూపాయలు పి.పి.ఎ అగ్రిమెంట్ ద్వారా డబ్బులు కడుతున్నారు. ఇక్కడ దళిత వాడల పైన దాడులు చేసి ఇబ్బంది పెడుతున్నారు. ఈ ప్రభుత్వం 12 గంటలు కరెంట్ రైతులకు ఇవ్వమంటే ఇవ్వడం లేదు. ఫ్రీ కరెంట్ ఇస్తామని చెప్పి గట్టిగా భుజాలు ఎగరేసుకుంటున్నారు కాంగ్రెస్ పార్టీ వాళ్లు. రైతులకు కనీసం తొమ్మిది, పది గంటలైనా కరెంట్ ఇవ్వాలని, ఈ యొక్క ఒప్పందాలను బయట పెట్టి ఈ అసెంబ్లీలో చర్చ చేయాలని అంటే అందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదు కాబట్టి మా పార్టీ వాక్ అవుట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులు వాక్ అవుట్ చేసారు)

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, విద్యుత్ ఒప్పందం పైన జరిగిన చర్య అంతా వట్టి గ్యాస్. ఈ చర్చలో ఏ రకమైన వాస్తవ విషయాలు ప్రభుత్వం చర్చించలేదు. ఈ విద్యుత్ ఒప్పందం పైన జరిగిన చర్చ అంతా అశ్లీల విషయాల మీద జరిగింది. రాజకీయమైన ఆరోపణలకు ప్రాధాన్యత ఇచ్చారు కాని వాస్తవాలు ఎవరూ మాట్లాడలేదు. అన్నీ అబద్ధాలు. అటు కాంగ్రెస్ వాళ్లు ఇటు తెలుగుదేశం వాళ్లు ఎవరూ వాస్తవాలు మాట్లాడకుండా రాజకీయమైనటువంటి, అసందర్భమైనటువంటి, అశ్లీలమైనటువంటి విషయాల మీద మాట్లాడినందుకు మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

MR. SPEAKER: The rest of the questions are deemed to have been answered.(అనుబంధము-1)Both the Short Notice Questions are postponed. Now, tea break for ten minutes.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము -2)

{Then the House was adjourned at 11.54 a.m., for ten minutes tea break}

(The House re-assembled with the Hon'ble Speaker in the Chair at 12.14 Noon)

డా.జి. విజయ రామా రావు:– స్పీకర్ సర్ –––

MR. SPEAKER: First let the Bill be introduced.

## ప్రభుత్వ బిల్లు

## 2005, ఆంధ్రప్రదేశ్ పాఠశాలవిద్యా ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగుల (ప్రస్తుతమున్న కేడర్ల రద్దు, నియామకం, సర్వీసు నిబంధనల క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SMT. N. RAJYALAKSHMI (MINISTER FOR SCHOOL EDUCATION): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh School Education Teachers and other employees (Abolition of existing Service Cadres and Regulation of Recruitment and Conditions of Service) (Amendment) Bill 2005."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh School Education Teachers and other employees (Abolition of existing Service Cadres and Regulation of Recruitment and Conditions of Service) (Amendment) Bill 2005."

(PAUSE)

The motion was adopted and the Bill was introduced.

## సభా కార్యక్రమము

(టి.ఆర్.ఎస్ శాసన సభ్యులు 610 జి.ఓ అమలుకు మోకాలడ్డొదు, తెలంగాణా యువత పొట్ట కొట్టొద్దు, రాష్ట్రపతి ఉత్తర్వులను బే ఖాతరు, తీవ్ర రాజ్యాంగ ఉల్లంఘన, గిర్‌గిలాని నివేదిక చెత్త బుట్టకు, తెలంగాణా యువత చెట్టుపుట్టకు, 137 జీఓను రద్దు చేయాలి , మొదలైన ప్లకార్డ్స్‌ను ప్రదర్శించ సాగారు)

(అంతరాయం)

డా.జి. విజయ రామా రావు:– స్పీకర్ సర్, ఉదయం మీ ఆదేశాను సారం మీరు హౌస్‌ను టీ బ్రేక్ కొరకు అడ్జర్న్ అయిన తరువాత టీ బ్రేక్‌లో మీ అందరితో మాట్లాడతాను తరువాత ఈ అంశాన్ని తీసుకుందాము అని మీ ఛాంబర్‌కు రమ్మని అడిగారు. మేము మీ ఛాంబర్‌కు వచ్చాము. మీరు ఇది వేరే నిబంధన క్రింద ప్రొద్దున ఏ అంశాన్ని అయితే ఇక్కడ చెప్పడం జరిగిందో మీరు ప్రొద్దునఏ తరహాలోనే మమ్ములను కన్విన్స్ చేసే ప్రయత్నం చేశారో అదే విధంగా మీ ఛాంబర్‌లో కూడా అదే లైన్‌లో మమ్ములను కన్విన్స్ చేసే ప్రయత్నం చేశారు. ప్రొద్దున మీరు ఇచ్చిన ఆదేశాన్ని, మీరు ఇచ్చిన సలహాలను పాటించాము. కానీ ప్రభుత్వం తరఫున గతంలో రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘన చేసిన సందర్భంగా అనేక సార్లు చర్చకు వచ్చింది. ప్రభుత్వం మాత్రం నిరంతరంగా, నిర్విరామంగా నిర్బంధంగా రాష్ట్రపతి ఉత్తర్వులను ఉల్లంఘన చేస్తు పోతున్న సమయంలో ఇది చాలా ప్రాముఖ్యం గల అంశం. ఈ అంశాన్ని మీరు తక్షణమే చర్చకు తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ చర్చను ఏ మాత్రం పోస్ట్‌పోన్ చేయవద్దు.

మిస్టర్ స్పీకర్:– విజయరామారావు గారూ, ఇప్పుడు వినండి మీరు. మీరు ఏదైతే ఇస్యూ టేకప్ చేశారో ఈ ఇస్యూను, మీకు లోపల కూడా అడ్వయిజ్ చేశాను. ఇమీడియట్‌లో మీరు నెక్ట్స 304 లో టేకప్ చేయండి. ఇప్పుడు ఒక 304 అయిపోవాలి. నెక్ట్స 304 లో తీసుకుందాము.

శ్రీ ఇ. దయాకరరావు:– క్లారిఫికేషన్ సర్.

MR. SPEAKER; What clarification you want.

శ్రీ ఇ. దయాకరరావు:– సభను తప్పుదోవ పట్టించారు.

శ్రీ జి. విజయరామా రావు:– చాలా సీరియస్ మ్యాటర్ సర్.

మిస్టర్ స్పీకర్:– మీరు మార్నింగ్ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. That Adjournment Motion will be taken up either under Rule 304 or under Short Discussion. ఇదే నేను చెప్పాను. ఈ రెండు ప్రావిజన్స్‌లో అతి తొందరలో అంటే ఈ అజెండా కంప్లీట్ కాగానే నెక్ట్స 304 లో I will take up.

(INTERRUPTIONS)

MR. SPEAKER: I have already made it clear Vijayarama Rao garu. Whichever comes forward first, I will take it up under that.

DR. G. VIJAYARAMA RAO: You must assure us.

MR. SPEAKER: It will come up as early as possible. I can't say it will be taken up at this hour or at that hour. Please take your seat. ఈరోజు ఎజండా కంప్లీట్ చేయనీయండి. We will take up as early as possible. మీరందరూ సహకరిస్తేనే హౌస్ నడుస్తుంది. ఈ విధంగా గంటల తరబడి యింటరప్ట్ చేసుకుంటూ ఇప్పుడివ్వాలి, అప్పుడివ్వాలి అంటే ఎలా? I have made ఇప్పుడు బిసి వెల్‌ఫేర్ గురించి చర్చ మొదలుపెడదాము. Please take your seats.

డాక్టర్ జి. విజయరామారావు: అధ్యక్షా రేపు టేకప్ చేయండి. రేపు యిస్తామంటే we will yield.

Mr. Speaker : It is not proper. You cannot dictate to the Chair. The Chair has been very kind enough. I said 'at the earliest possible'. ఇచ్చిన అవకాశానికి సంతోషపడకుండా యిప్పుడే చేయాలంటే ఎలా? Business was decided not by the Speaker. It is the BAC which decided.

( టి.ఆర్.యస్. సభ్యులు ప్లకార్డ్స్ పట్టుకొని పోడియం ముందుకు వచ్చి నిలబడి నినాదాలు యివ్వసాగారు )
( 610 జీవోను అమలు చేయాలి అంటూ నినాదాలు )

MR. SPEAKER: I request Vijayarama Rao garu. నేను చాలా స్పష్టంగా చెప్పాను. మీరు లేవనెత్తిన అంశాన్ని అతి త్వరలో చేద్దాము. ఈ 304 కంప్లీట్ కాగానే మీదే వుంటుంది, or if possible under different rule I will permit.

శ్రీ నాయని నర్సింహారెడ్డి: తెలంగాణాకు అన్యాయం జరుగుతోంది.

MR. SPEAKER: It will be taken up as a first available option. I can't assure you anything more than this. I have been very categorical and telling you. You can't continue like this. మీరు లేవనెత్తిన అంశం చర్చ ద్వారా పరిష్కారం అవుతుంది తప్ప ఈ విధంగా పరిష్కారం కాదు. Please take your seats. అల్లరి చేస్తే చర్చకు వస్తుందా? ఇది చర్చా?

( '610 జీవోను అమలు చేయాలి' ' 137 జీవోను రద్దు చేయాలి 'అంటూ నినాదాలు )

అతి త్వరలో టేకప్ చేయడానికి మార్గాలు నేను చూపించాను.

( '610 జీవోను అమలు చేయాలి' ' 137 జీవోను రద్దు చేయాలి 'అంటూ నినాదాలు )
Kindly take your seats. I have already assured you. This is not proper.

( టిఆర్‌యస్ సభ్యుల నుండి యింటరప్షన్స్ )
ఔనండీ. చర్చ వద్దనుకుంటే ఈ విధంగా చేయండి.

( '610 జీవోను అమలు చేయాలి' ' 137 జీవోను రద్దు చేయాలి 'అంటూ నినాదాలు )
మీకు చర్చ కావాలి. I have already advised you. I will take up in the available option. If you don't realise it, I am sorry. Please take your seats.

డాక్టర్ జి. విజయరామారావు: మీరు ఖచ్చితమైన హామీ యివ్వడం లేదు. ఈ అంశం చేపట్టబడుతుందని అనడం లేదు.

మిస్టర్ స్పీకర్: ఇక్కడ పది రాజకీయ పార్టీలు వున్నాయి. రోజూ ఎనిమిది అంశాలు అడ్జర్న్‌మెంట్ మోషన్ క్రింద యిస్తున్నారు. Most of the issues which have been raised are being permitted for discussion. Unless you co-operate I cannot take up. ఈ బిజినెస్ కంప్లీట్ చేస్తే కొత్త బిజినెస్ టేకప్ చేయడానికి అవకాశం వుంటుంది. మీరు ఈ విధంగా చేస్తే నేను టేకప్ చేయలేను కదా.

( '610 జీవోను అమలు చేయాలి' ' 137 జీవోను రద్దు చేయాలి 'అంటూ నినాదాలు )

The House should be allowed to take up the listed Agenda.

( తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలి అంటూ నినాదాలు )

డాక్టర్ జి. విజయరామారావు: అధ్యక్షా, ఇది చాలా ప్రధానాంశం .

MR. SPEAKER: I am not disputing the seriousness of the matter. Unless you co-operate with the Chair - మనం ఒక అంశాన్ని పూర్తి చేయకుండా మరొక అంశానికి పోవడం జరగదు. మీరు లేవనెత్తడానికి మార్గాలు వున్నాయి. కాదంటే అది వేరే విషయం .

( టిఆర్‌యస్ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

MR. SPEAKER: I can't allow the House to be in a state of pandemonium. ఈ రకంగా అల్లర్లతో సభ కొనసాగడానికి వీలులేదు. You advise your Members. I request the Members to go back. It is not possible like this.

( రాష్ట్రపతి ఉత్తర్వులు అమలుజరగాలి, తెలంగాణాకు జరిగే అన్యాయాన్ని అరికట్టాలి అంటూ నినాదాలు )

ఈ విధంగా అల్లరి చేస్తూ మీరు మాట్లాడే అవకాశాన్ని కోల్పోతున్నారు. మీ సబ్జెక్ట్ పై చర్చ అనుమతిస్తానని చెప్పాను. This is not the way.

డాక్టర్ జి. విజయరామారావు: ఈ క్షణం, ఈరోజు సెక్రటేరియట్‌లో రాష్ట్రపతి ఉత్తర్వుల ఉల్లంఘన జరుగుతూ వుంది.

MR. SPEAKER: I will find a way-out. నేను ఆల్‌రెడీ చెప్పాను. ఈ రోజు బిసి వెల్‌ఫేర్ సబ్జెక్ట్ టేకప్ చేయాలి.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, తమ ద్వారా గౌరవ సభ్యులకు నా అప్పీలు ఏమంటే బిసిలకు సంబంధించిన చర్చ చేయాలని అనుకుంటున్నాము. నాలుగు రోజులుగా యిది పోస్ట్‌పోన్ అవుతూ వస్తూ వుంది. ఇది చాలా ముఖ్యమైన యిస్యూ. టిఆర్‌యస్ వారికి బిసిల సంక్షేమం గురించి చర్చించాలనే ఆసక్తి వుంటుందని నేను అనుకుంటున్నాను. ఈ విధంగా ఆపడం ద్వారా వారి భావం మరొక విధంగా వచ్చే అవకాశం వుంటుంది. బిసిల సంక్షేమం ప్రధానాంశం అయినందున సభ్యుల అభిప్రాయం తెలుసుకోవాలి. ప్రభుత్వం చేస్తున్నది, చేయబోతున్నది చెప్పాలి. బిసిలకు సంబంధించిన అంశం చర్చకు రాకుండా అడ్డుపడడం టిఆర్‌యస్ వారికి మంచిది కాదు. బిసిలకు సంబంధించిన అంశం చర్చకు రావడానికి దయచేసి వారు

సహకరించాలి. సభలో కొన్ని సాంప్రదాయాలు, నిబంధనలు వున్నాయి. చర్చ జరగనీయండి. ' గతంలో చర్చ జరిగింది. అందువల్ల ఏమి జరిగింది? చర్చ వేస్ట్ ' అని వారు అంటున్నారు. చర్చ కావాలంటే ప్రభుత్వం రెడీగా వుంది. మీరు అనుమతి యిచ్చినప్పుడు చర్చించడానికి రెడీగా వున్నాము. దాన్ని విచారించి అమలు చేయడానికి ప్రభుత్వం తయారుగా వుంది. ఇందులో అనుమానాలకు తావులేదు. ఈ అంశం చర్చకు వచ్చే విధంగా వారు సహకరించాలి. ఈ విధంగా సభను స్తంభింపజేయడం, వారు పది మంది ప్లకార్డ్స్ పట్టుకొని తమ దగ్గర పోడియం ముందు కూర్చొని ఈ రకంగా చేయడం బాగా లేదు.

మ.12.30

ఉదయం వాయిదా తీర్మానం ఇచ్చారు. మీరు దానిని రిజక్టు చేశారు. అంతటితో అయిపోయింది. దాని తరువాత, What is this?

(టిఆర్ఎస్ పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం )

దయచేసి అందరూ సహకరించాలి. 610 జి.ఓ. మీద మాట్లాడేందుకు తప్పకుండా అవకాశం ఇవ్వాలి. మీరు ఎప్పుడు ఇస్తారో ఇవ్వండి. మీరు అనుమతించండి. ప్రభుత్వం కూడా తయారుగా ఉంది. ప్రజాస్వామ్య పద్ధతుల్లో చర్చించుకోవాలి తప్ప ఇలా రచ్చ చేయడం భావ్యం కాదు. రచ్చ చేసి సాధించేది ఏమీ ఉండదు అని గుర్తు పెట్టుకోవాలి. .....

(అంతరాయం )

శ్రీ నాయని నర్సింహారెడ్డి : అనంతపురానికి జరిగితే తెలుస్తుంది.

డా.జి. విజయరామారావు : అధ్యక్షా, బి.సి.ల సంక్షేమానికి సంబంధించిన చర్చకు మేము వ్యతిరేకం కాదు. బి.సి.ల పట్ల మాకు వ్యతిరేక భావన లేదు. రాష్ట్రపతి ఉత్తర్వుల ఉల్లంఘన సందర్భంగా తెలంగాణ ప్రాంతంలో ఉన్న అన్ని బి.సి. వర్గాలకు కూడా తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. ఇది చాలా చింతించవలసిన విషయము. ఈ రోజుకీ కూడా సెక్రటేరియట్‌లో రాష్ట్రపతి ఉత్తర్వుల ఉల్లంఘన జరుగుతోంది......

MR.SPEAKER: Let me please go through the agenda first and then I will decide. But, it will be taken up for discussion at the earliest. I request the Members to kindly resume their respective seats . Please co-operate with the Chair. ఇప్పుడు బి.సి.ల సంక్షేమం గురించి చర్చ స్టార్ట్ చేద్దాము.

డా.జి. విజయరామారావు : అధ్యక్షా, మాకు చిట్టచివరి రోజున అవకాశం ఇస్తే, మా అంశం చర్చకు రాదు.

మిస్టర్ స్పీకర్ : At the earliest అని చెప్పాను కదా !

డా.జి. విజయరామారావు : మా అంశాన్ని చివరకు పెట్టేస్తే .......

MR.SPEAKER: It will not be done like that. I am reiterating that your subject will be take-up for discussion at the earliest.

(రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయాలంటూ పోడియం దగ్గర నిలబడి ఉన్న టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు )

(జి.ఓ. నంబరు 137 రద్దు చేయాలంటూ టిఆర్ఎస్ పార్టీ సభ్యులు నినాదాలివ్వసాగారు)

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): లేకపోతే ఎల్లుండి ఇస్తామని చెప్పండి

మిస్టర్ స్పీకర్ : మీకు సమయం ఇస్తాను అని చెప్పాను. At the earliest అంటే ఈ సెషన్‌లోనే కదా ! సెషన్ అయిన తరువాత కాదు కదా ! ఈ సెషన్ లోపలనే ఇస్తాను.

(తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలి అని అంటూ టిఆర్ఎస్ సభ్యులు నినాదాలివ్వసాగారు)

శ్రీ డి. శ్రీనివాస్ : గౌ.సభాపతి నుండి ఇంత పాజిటివ్‌గా అస్యూరెన్స్ వచ్చిన తరువాత, at the earliest అని చెప్పిన తరువాత.....

(అంతరాయం )

దయచేసి వినండి. నాకు హౌజ్‌లో ఉన్న అనుభవంతో చెపుతున్నాను, ఎప్పుడూ గాని స్పీకర్ నుండి ఇంత పాజిటివ్‌గా అస్యూరెన్స్ రాలేదు.....

శ్రీ నాయని నర్సింహారెడ్డి: స్పీకర్‌గారు పాజిటివ్‌గానే ఉన్నారు, ప్రభుత్వమే లేదు...

(అంతరాయం )

శ్రీ డి. శ్రీనివాస్ : At the earliest అని చెప్పిన తరువాత....స్పీకర్‌గారికి కూడా కొన్ని పరిధులుంటాయి. బిఏసిలో నిర్ణయం తీసుకోవాలి. ఇప్పటికిప్పుడు చెప్పలేరు. తప్పకుండా టైమ్ ఇస్తామని చెప్పిన తరువాత I appeal to the Members of the TRS to kindly co-operate with the Chair and resume your seats. ఒక ప్రధానమైన అంశం మీద చర్చ జరగబోతున్నది. కాబట్టి దానికి టిఆర్ఎస్ వాళ్లు వ్యతిరేకం అనే భావన ప్రజల్లో రాకుండా ఉండాలంటే దయచేసి స్పీకర్‌గారికి అవకాశం ఇవ్వండి ....

(అంతరాయం )

శ్రీ నాయని నర్సింహారెడ్డి : నువ్వు తెలంగాణకు వ్యతిరేకివా?

MR.SPEAKER: I am making it amply and abundantly clear that the matter raised by you is also a very serious and important one and your sentiments will be respected. In view of this, I am re-assuring that the subject matter raised by you will be taken-up for discussion at the earliest. అంటే ఈ రోజా, రేపా అంటే ఎట్లా? దయచేసి మీరు అర్థం చేసుకోవాలి. మనం రోజూ ఒక ఎజెండాను ఫిక్స్ చేసుకుంటాము. ఈరోజు కూడా అట్లాగే ఫిక్స్ అప్ చేసుకున్నాము. కాని ఉదయం నుండి చూస్తే, ఎజెండా ప్రకారం మనం వెళ్లడం లేదు. దానికి అనేక కారణాలున్నాయి. I am not blaming anybody, but the compulsions are driving us to that situation. In spite of the limitations, I am still reiterating that the subject matter will be take-up for discussion at the earliest.

(డేట్ ఇవ్వండి అని అంటూ టిఆర్ఎస్ సభ్యులు అన్నారు)

I cannot run the house in such a manner. చాలా సబ్జెక్టులున్నాయి. We have to take up the discussion on the Welfare of Backward Classes.

(మీ చేతిలో పనే కదా టైమ్ ఇవ్వండి అని టిఆర్ఎస్ సభ్యులు పోడియం దగ్గరే నిలబడి అన్నారు)

శ్రీ ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్): డేట్, టైమ్ ఇవ్వండి సార్.

MR.SPEAKER: If the entire House co-operate with the Chair, I don't mind in giving time and date for your subject matter. I request you to kindly advise your Members to resume their seats.

(టిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు )

డా.జి. విజయరామారావు : సార్, మా ఆవేదన ఏమిటంటే .....

(అంతరాయం )

MR.SPEAKER: It is very sorry state of affairs. The House is adjourned for ten minutes.

(The House then adjourned at 12.36 p.m. for ten minutes)

**( మధ్యాహ్నం 12.43 గంటలకు సభ తిరిగి సమావేశమైనది)**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)**

## లఘుచర్చ

## వెనుకబడిన తరగతులు, గ్రామీణ చేతివృత్తుల వారి సంక్షేమం గురించి

MR.SPEAKER: Now the discussion on the subject of Welfare of Backward Classes and Rural Artisans. I request Sri Y. Ramakrishnudu garu to kindly initiate the debate.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, చాలా సంతోషం. ఎట్టకేలకు వెనకబడి, వెనకబడి, వెనకబడి మొత్తానికి వెనుకబడిన వర్గాల సంక్షేమం డిస్కషనుకు రావడం చాలా సంతోషం. ఇప్పటికైనా వెనకబడి, వెనకబడి, వెనకబడి డిస్కషనుకు రావడం చాలా సంతోషం.

మిస్టర్ స్పీకర్ : దీని మీద మీకు ఎంత సమయం ఇవ్వాలంటారు?

శ్రీ వై. రామకృష్ణుడు : గవర్నమెంటు సమస్యలు పరిష్కారం చేస్తే, తక్కువ సమయం ఇచ్చినా ఫరవాలేదు అధ్యక్షా. సమయం మీ ఇష్టం.

మిస్టర్ స్పీకర్ : మీ ఒపీనియన్ తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. కిరణకుమార్ రెడ్డి (వాయల్పాడు): రూల్సు ప్రకారం ఇవ్వండి అధ్యక్షా.

శ్రీ వై. రామకృష్ణుడు : రూల్సు బుక్ వారి వద్దనే ఉంటుంది అధ్యక్షా. గవర్నమెంటుని వారే నడుపుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : రూల్సు బుక్ వారి వద్ద ఉన్నా అనుభవం మీ వద్ద ఉంది. Total time allotted is 2 hours for discussion.

శ్రీ వై. రామకృష్ణుడు : ఎప్పుడు కూర్చోమంటే అప్పుడు కూర్చుంటాను అధ్యక్షా.

MR.SPEAKER: You can take twenty minutes.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మొన్న మైనారిటీ వెల్ఫేర్ మీద చర్చ గాని, అదే విధంగా అనేక సందర్భాలలో వివిధ ఇష్యూస్ మీద చర్చ వచ్చినపుడు గాని చాలా విచిత్రమైన వాదన జరుగుతోంది కాంగ్రెసు పార్టీ తరపున. కాంగ్రెసు పార్టీ ఏదో రాజశేఖర రెడ్డి గారితోనే పుట్టినట్టు, రాజశేఖర రెడ్డి గారే స్థాపించినట్టు, ఆయనే ఆ పార్టీని గవర్నమెంటులోకి తీసుకువచ్చినట్లు గాను ఉంది.

మ. 12 50

అధ్యక్షా, ఈ విధంగా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది అనే వాదన జరుగుతోంది. నేను ఒకటే అడుగుతున్నాను . స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కాంగ్రెస్ కేంద్రంలో ఎన్ని సంవత్సరాలు, రాష్ట్రంలో ఎన్ని సంవత్సరాలు పరిపాలించింది ? మీరు ఎన్ని సంవత్సరాలు అధికారంలో వున్నారు, మేము ఎన్ని సంవత్సరాలు ఉన్నాము . మీకంటే ముందు 9 సంవత్సరాలు మేము అధికారంలో ఉన్నాము, దానికంటె ముందు 5 సంవత్సరాలు మీరు అధికారంలో వున్నారు . దానికంటే ముందు టిడిపి 7 సంవత్సరాలు అధికారంలో ఉంది . అంతకు ముందు అధికారంలో మీరే ఉన్నారు . స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 1982 వరకు కేంద్రంలో గాని, రాష్ట్రంలో గానీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశాన్ని ఏ దిశలో తీసుకుని వెళ్లిందో చూస్తే రాష్ట్రాలు అభివృద్ధి చెందకపోవడానికి, బలహీన వర్గాలకు సంబంధించిన వారు పేదరికం నుండి బయటకు రాకపోవడానికి ప్రధానకారణం కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాలు అనేదాంట్లో ఎంటువంటి సందేహం లేదు . దానిని ఒప్పుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది . మేము వచ్చిన తరువాత అన్నీ చేస్తున్నాము, గత 9 సంవత్సరాలలో అన్నీ పాడుచేశారు, సంక్షేమం లేదు, అభివృద్ధి లేదు ఏమీ లేదు అంటే అంతకు ముందు ఉన్న పనులు ఏమిటో అర్థం అవుతుంది

. మీరు వెల్ఫేర్ పట్ల, డెవలప్‌మెంట్ పట్ల వేసిన ఫౌండేషన్, బిసిల సంక్షేమం కోసం చాలా బలహీనమైన ఫౌండేషన్ వేశారనే విషయం మర్చిపోవద్దని మనవిచేస్తున్నాను . మీరు వేసిన వీక్ ఫౌండేషన్ , 1947 లో స్వాతంత్ర్యం వచ్చినా 1950 లో రాజ్యాంగం అమలులోకి వస్తే 1950 లో రాజ్యాంగంలో క్యాటగరికల్‌గా బిసిలకు సంబంధించినంతవరకు చాలా నిర్దుష్టంగా చెప్పారు . రాజ్యాంగంలో చెప్పకపోవడం అనే వర్డ్ ఉపయోగించారు . అది తప్పు . రాజ్యాంగం డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా బిసిల సంక్షేమం గురించి ఆర్టికల్ 16, 46, 340 ఈ మూడు కలిపి చదితే బిసిలకు సరైన సోషల్ జస్టిస్ చేయలేదనేది, ఈ రోజు వరకు రాజ్యంగంలో ఉంది . 1950 లో ఇటువంటి విధానాలు ఉంటే 1982 వరకు రాష్ట్రాన్ని పరిపాలించిన వాళ్లు ఇంచుమించు 1990 వరకు విపి సింగ్ గారు మండల్ కమీషన్ అమలుచేసే వరకు ఏమి అమలుచేశారనేది గుర్తు చేసుకోవాలి. సెంట్రల్ సర్వీసెస్‌లో మండల్ కమీషన్ వచ్చే వరకు కమీషన్లు వేసి కాలక్షేపం చేశారు తప్ప ఏ విధమైన నిర్ణయం తీసుకోలేదు . 1953 లో కమీషన్ వస్తే 1955 లో రిపోర్టు వచ్చింది . 1965 లోస్టేట్ గవర్నమెంట్స్ క్రిటరియా ఫిక్స్ చేసుకోవచ్చని రాశారు . మళ్లీ 1982 లో మండల్ కమీషన్ వేశారు . కేవలం కమీషన్లు వేసుకుంటూ కాలక్షేపం చేశారు తప్ప కమీషన్ ఇచ్చిన రికమండేషన్స్ మీద ఏ విధంగా బిసిలకు న్యాయం చేయాలనే దృక్పథం లేకపోవడం వలన ఏ విధమైన చర్యలు తీసుకోలేదని స్పష్టంగా కనిపిస్తుంది . రాజ్యాంగంలో బిసిలకు సర్వీసులో రిజర్వేషన్లు, రాజకీయ రిజర్వేషన్లు వంటి వాటిపై ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ప్రశ్నిస్తున్నాను . దాదాపు 45 సంవత్సరాల పాటు కేంద్ర ప్రభుత్వంలోను, 32 సంవత్సరాలు రాష్ట్రప్రభుత్వంలోను పరిపాలించి తెలుగుదేశం ప్రభుత్వం 1982 లో వస్తే 16 సంవత్సరాలు మొత్తం పరిపాలించి బిసిలకు సంక్షేమం చేశాము . ఇన్ని సంవత్సరాలు పరిపాలించి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను మీ గుప్పిట్లో పెట్టుకుని వెనుకబడిన తరగతులను ఎందుకు నిర్లక్ష్యం చేశారు ? సమాధానం చెప్పవలసిన బాధ్యత మీమీద ఉందని గుర్తు చేస్తున్నాను . మండల కమిషన్ వచ్చే వరకు సెంట్రల్ సర్వీసెస్ రిజర్వేషన్ చేయలేదు . కమీషన్లు వేసుకుంటూ కాలక్షేపం చేయడమే కాకుండా మండల్ కమీషన్ నేషనల్ ఫ్రంట్‌లో టిడిపి భాగంగా ఉండి, విపి సింగ్‌గారు ప్రధానమంత్రిగా వున్నపుడు నిర్ణయం తీసుకుంటే యాజిటేషన్ వెనుకాల ఉండి ప్రోద్బలం చేసిన సందర్భం బిసిలు మర్చిపోరని మనిచేస్తున్నాను . సెంట్రల్ సర్వీసులలో రిజరేషన్ పెట్టకపోగా, కనీసం ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇస్తే ఎవరు కాదని అన్నారు ? 45 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇన్ని కోట్ల మంది బిసిలకు ఆర్థిక సహకారం చేయలేకపోయి, గొప్పగా చేశామని చెప్పుకుంటే నమ్మేవారు లేరు . బిసిలు ఎవరూ నమ్మరు . కమీషన్లతో కాలక్షేపం చేసి, మండల కమీషన్ పెడితే రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుచేస్తే యాజిటేషన్ చేయడానికి ప్రోత్సహించారు . ప్రలోభ పెట్టారు . యాజిటేషన్‌కు సపోర్ట్ చేసిన సందర్భం బిసిలు ఎప్పుడూ మర్చిపోరు . మన స్టేట్ గురించి ఏ విధానం గానీ చేశారా ? 1961 లో కేంద్రప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే బిసిల క్రిటరియా డిసైడ్ చేయాలని అని అనుకుంటే 1969 వరకు ఒక్క బిసి కమీషన్ కూడా వేయలేదు . 7 సంవత్సరాలు ఎందుకు డిలే చేశారు ? 1969 లో కమిటీ వేశారు . తరువాత మరొక రెండు మొత్తం 3 కమీషన్లు వేశారు . 1970 సంవత్సరంలో అనుకుంటాను ఆంధ్రప్రదేశ్‌లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ సర్వేసెస్‌లో పెట్టడం జరిగింది . 1950 లో రాజ్యాంగం వస్తే 1970 వరకు సర్వీసెస్‌లో రూల్ ఆఫ్ రిజరేషన్ పెట్టలేదంటే దానికి కారణం ఎవరు అనేది ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది . You are the prime accused so far as the welfare of the B.Cs. is concerned. You are the prime accused so far as the rule of reservation to B.Cs. is concerned. Merit cannot be a casuality for the sake of reservation.Yes. This is our policy. 1989-90 లో మా హయాంలో రిజర్వేషన్ పైన డిస్కషన్ వస్తే కాంగ్రెస్‌పార్టీ పాలసీ మెరిట్ మాత్రమే అని ఒక కాంగ్రెస్ మంత్రిగారు అన్నారు . బలహీన వర్గాలను పైకితేవడానికి సోషల్, ఎకనామిక్, పొలిటికల్ జస్టిస్ జరగాలని రాజ్యాంగంలో చెబితే ఎందుకు పట్టించుకోలేదు ? రూల్ ఆఫ్ రిజర్వేషన్ గురించి మాట్లాడిన వారిలో ఈ రోజు ఇక్కడ వున్న మంత్రులు ఉన్నారు, ఎం . ఎల్ . ఏలు ఉన్నారు . మేము నిలదీస్తే అది పాలసీ అని మంత్రిగారు చెప్పారనే విషయం గుర్తు చేసుకోవాలి. మీరు మెరిట్స్, డీ మెరిట్స్ విభజించే విధానం అట్లా ఉంది . వెనుకబడిన తరగతుల సంక్షేమం అవసరం లేదు . మెరిట్ లిస్ట్ విధానంతో ఆ రోజు నుండి ఇప్పటివరకు మాట్లాడే తత్వం మీకుందనే విషయం తెలుసుకోవలసిన అవసరం ఉంది . ఫైనాన్షియల్ అసిస్టెన్స్ విషయానికి వస్తే తెలుగుదేశం ప్రభుత్వం మురళీధర్ కమీషన్ పెట్టి నపుడు అపుడు ఉన్న 25 శాతాన్ని 44 శాతానికి పెంచాలని రికమండ్ చేస్తే దానిని ఆ రోజు ఉన్న టిడిపి అంగీకరిస్తే

దానిపై యాజిటేషన్‌కు వెనుక ఉండి సపోర్ట్ చేసిన ఘనత మీకు దక్కుతుంది కనుక తెలుగుదేశం ప్రభుత్వం బిసిలపై పాజిటివ్‌గా డెసిషన్ తీసుకున్నారు . మురళీధర్ కమీషన్ 82 లో రికమండ్ చేస్తే రెండు సంవత్సరాలు దానిని కోల్డ్ స్టోరేజ్‌లో పెట్టారు . 80 లో కమీషన్ వేశారు, 82 లో రిపోర్టు ఇచ్చారు . 84 లో నిర్ణయం తీసుకున్నారు . 44 శాతం వరకు రిజర్వేషన్ పెంచితే దానిపై యాజిటేషన్ జరిగితే దాని వెనుక మీరు ఎందుకు సపోర్ట్ చేయవలసిన అవసరం వచ్చింది ? రికార్డులలో ఇది కనిపిస్తుంది, ప్రెస్‌లో కనిపిస్తుంది . ఆ ఘనత ఒకసారి మీరు గుర్తు చేసుకోవలసిన అవసరం ఉంది .
మ.1.00

ఆ విధంగా రిజర్వేషన్లు బి.సి.లకు అక్కరలేదనే పద్ధతిలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ కాలయాపన చేస్తూ వచ్చింది కాంగ్రెస్ పార్టీ. కాని ఏనాడూ చిత్తశుద్ధితో బి.సి.ల పట్ల కాంగ్రెస్ పార్టీ వ్యవహరించలేదనే విషయాన్ని అందరూ గమనించవలసిన అవసరం వుంది. ఇది నేను చెబుతున్నది కాదు, చరిత్ర చెబుతోంది. ఈవాళ వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత మేము అన్నీ చేసేస్తున్నామని వారు చెప్పుకుంటున్నారు. ఆ విషయాలను కూడా చెబుతాను.

మీరు సర్వీసెస్‌లో 25 శాతం రిజర్వేషన్ పెట్టారు. మేము వచ్చిన తరువాత ఇంకొక 2 శాతం పెంచి దానిని 27 శాతం చేసాము. ఆ తరువాత దానిని 44 శాతం చేస్తే, దానిని అమలు జరపకుండా చూసిన సంఘటనలు వున్నాయి. ఇంచుమించు 45 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో వుండి, 32 సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో వుండి, బి.సి.లు అందరూ పట్టు పట్టినా దానిని ఎందుకు ఆమోదించలేదు ? ఎందుకు చిత్తశుద్ధితో ఆ విషయాన్ని గురించి పట్టించుకోలేదో తెలియజేయాల్సిన అవసరం వుంది.

ఆ తరువాత వి.పి. సింగ్ గారి ప్రభుత్వం వచ్చేవరకూ, నేషనల్ ఫ్రంట్ వచ్చే వరకూ కాని, ఎన్.టి.రామారావు గారు వచ్చేవరకూ కాని బి.సి.లకు ఏ విధమైన రిజర్వేషన్‌నూ కల్పించలేదు. అదే విధంగా రాజకీయ రిజర్వేషన్ విషయానికి వస్తే, చట్ట సభలలో బి.సి.లకు రిజర్వేషన్ వుండాలని నేను స్పీకర్‌గా వున్నపుడు, కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో వున్నపుడు, తెలుగుదేశం అధికారంలో వున్నపుడు తీర్మానం చేసాము. దానిని ఎందుకు పర్స్యూ చేయలేకపోయారని అడుగుతున్నాను. ఈనాడు మీ ప్రభుత్వం వుంది. బలహీన వర్గాల వారిని, అట్టడుగు వర్గాల వారిని పైకి తీసుకురావాలంటే, వారికి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం బి.సి.లకు ఎందుకు సరియైన ఫైనాన్షియల్ అసిస్టెన్స్ ఇవ్వడం లేదో చెప్పవలసిన అవసరం వుంది. ' ఎకనామిక్ సర్వే ' చూసినట్లయితే, అందులో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు సంబంధించింది, కేవలం రు.47 కోట్లు భారత దేశం మొత్తం మీద బి.సి.లకు స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నామని ఒక్కటే ఒక మాట వుంది తప్ప, అంతకు మించి ఏమీ కనిపించడం లేదు. బి.సి.లను ఎందుకు ఈ విధంగా అన్యాయం చేస్తున్నారు ? కేంద్ర ప్రభుత్వం వారు ఎస్.సి.లకు, ఎస్.టి.లకు నిధులు కేటాయిస్తున్నారు, బి.సి.లకు ఎందుకు కేటాయించడం లేదో స్పష్టంగా చెప్పాల్సిన అవసరం వుంది.

వి.పి. సింగ్ గారు ప్రధాన మంత్రిగా వున్నపుడు బి.సి.లకు రు.500 కోట్ల నుంచి రు.1000 కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. కొంతవరకూ చేయడం జరిగింది. ఆ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మళ్లీ దానిని నిలిపివేయడం జరిగింది. ఇది మంచి పద్ధతి కాదు. నిజంగా కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి వున్నట్లయితే బి.సి.లకు సహాయం చేయాలనుకుంటే, కేంద్ర ప్రభుత్వం నుంచి బి.సి.లకు బడ్జెట్‌ను పెంచవలసిన అవసరం వుంది. చట్ట సభలలో బి.సి.లకు రిజర్వేషన్ ఇవ్వవలసిన అవసరం వుందనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం కాని, రాష్ట్ర ప్రభుత్వం కాని గమనించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అదే విధంగా మండల విధానం వచ్చిన తరువాత చూసినట్లయితే, మన రాష్ట్రానికి సంబంధించి పొలిటికల్ రిజర్వేషన్లు లేవు. పొలిటికల్ రిజర్వేషన్లు అక్కడా లేవు, ఇక్కడా లేవు. పొలిటికల్ రిజర్వేషన్లు అక్కడ కావాలని అంటున్నాము.

మొట్టమొదటగా మన రాష్ట్రంలో బి.సి.లకు పొలిటికల్ రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో ప్రవేశపెట్టింది తెలుగుదేశం పార్టీయే. That is the commitment of Telugu Desam Party towards the welfare of the B.Cs. That is the Commitment of the Telugu Desam Party towards the development of B.Cs. అందుచేత ఆ రోజున మండల విధానం ప్రవేశపెట్టినపుడు 1987లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పెట్టడానికి కారణం, బి.సి.లకు పాలసీ విధానాలు తయారు చేయడంలో ప్రాముఖ్యత వున్నట్లయితే, వారి కులాల వారికి ఉపయోగపడతారన్న ఉద్దేశ్యంతో గ్రామ స్థాయి నుంచి పైకి తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో, మునిసిపాలిటీలలో, కార్పొరేషన్లలో, జిల్లా పరిషత్తులో ఈ రిజర్వేషన్లను 1987వ సంవత్సరంలో పెట్టడం జరిగింది. ఇదే పనిని అంతకు ముందే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చేయలేకపోయింది ? ఎందుకు ఆలోచించలేకపోయింది ? అప్పటికే వారు అధికారంలో వున్నారు. చిత్తశుద్ధితో బి.సి.లకు రాజకీయ రిజర్వేషన్లను ఏర్పాటు చేసే విషయంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందనే విషయాన్ని చెప్పడంలో ఏ మాత్రమూ సంశయం లేదు.

ఇక పాపులేషన్ చూస్తే, బ్రిటిష్ టైమ్‌లో 1931 సంవత్సరంలో క్యాస్ట్‌వైజ్ సెన్సస్ తీసుకున్నపుడు బి.సి.లకు సంబంధించిన సెన్సస్‌ను కూడా తీసుకున్న సందర్భం వుంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, రాజ్యాంగపరంగా ఎన్నికలు జరిగిన తరువాత మనం ఎందుకు బి.సి.ల సెన్సస్ తీసుకోలేకపోయాం, ఎందుకు బి.సి.లను మీరు నిర్లక్ష్యం చేసారో చెప్పవలసిన అవసరం వుంది. ఇది చాలా ప్రధానమైన అంశం . 1953 నుంచీ మన రాష్ట్రంలో 3 కమీషన్లను వేసారు. మురళీధర్ కమీషన్, అనంతరాములు కమీషన్, దానికంటే ముందు మోహన్ ప్రసాద్ కమీషన్. ఆ కమీషన్ల రిపోర్టులలో బి.సి.ల పాపులేషన్ 52 శాతం వుందని స్పష్టంగా చెప్పారు. ఈ కమీషన్లు చెప్పడమే కాదు, నిన్న కాక మొన్న బి.సి. సంక్షేమ శాఖా మంత్రి గారు ఇక్కడ ఒక స్టేట్‌మెంట్‌ను వుంచారు. అందులో బి.సి. జనాభా మొత్తం 3 కోట్లకు పై చిలుకు వున్నారని పేర్కొన్నారు. అంటే ప్రభుత్వ లెక్కల ప్రకారమే, బి.సి. జనాభా 40.6 శాతం వుందని మంత్రిగారు చెప్పడం జరిగింది. మురళీధర్ కమీషన్, అనంతరాములు కమీషన్, మోహన్ ప్రసాద్ కమీషన్‌లు బి.సి.ల జనాభా ఇంచుమించుగా 52 శాతం వుందని చెబితే, ఇప్పుడు గవర్నమెంట్ ఇచ్చిన రిపోర్ట్‌లో దానిని 40.6 శాతానికి తగ్గించడం జరిగింది. కాని మునిసిపల్ ఎన్నికల కొరకు బిల్ కలెక్టర్ నిర్వహించిన సర్వేలో బి.సి.ల జనాభా 30 నుంచి 35 కంటే ఎక్కువ లేరని చెప్పడం జరిగింది. దీని గురించి ఆలోచించినట్లయితే రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం ఎంత దుర్నీతితో వ్యవహరిస్తోందో ఆలోచించవలసిన అవసరం వుంది. ఒక బిల్ కలెక్టర్ ఇచ్చిన సర్వేను మీరు నమ్ముతున్నారంటే, is it an authorised survey? ముఖ్యమంత్రి గారు చెబుతారు, జనాభాతో రిజర్వేషన్‌కు సంబంధం లేదు, మేము 33 శాతం బి.సి.లకు ఇస్తామని.

బి.సి.లకు 33 శాతం మీరు ఇచ్చేదేమిటి ? ఆ రోజున తెలుగుదేశం ప్రభుత్వమే 33 శాతం ఇచ్చింది. మీరు ఈ విధంగా బి.సి.లను సప్రెస్ చేయడం వల్ల ఈ ఎన్నికలలో నష్టం జరగడం మాత్రమే కాక, వార్డులు కూడా తారుమారయ్యాయి. ఎస్.సి.లు వున్న వార్డులు బి.సి.లకు, బి.సి.లు వున్న వార్డులు ఎస్.సి.లకు, – ఈ విధంగా వచ్చాయి. ఆ విధంగా తారుమారు చేస్తూ చేసిన సర్వేను ఎందుకు యాక్సెప్ట్ చేయవలసి వచ్చింది ? ఎక్కువ మునిసిపాలిటీలలో బిల్ కలెక్టరు నిర్వహించిన సర్వేలను లెక్కలోకి తీసుకోవడం జరిగింది.

( శ్రీ యు.పురుషోత్తమ రెడ్డి అధ్యక్ష స్థానం వహించారు )

పాపులేషన్‌కు వచ్చేసరికి ఈ విధమైన పరిస్థితి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ చాలా బాగా చేస్తోందని మీరు చెప్పుకుంటున్నపుడు ఇటువంటి సంఘటనలకు ఎందుకు పాల్పడుతోందని నేను ప్రశ్నిస్తున్నాను. ఇక్కడ ఒకటే అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. కమీషన్ స్టాట్యుటరీ కమీషన్. అంతకు ముందు మల్టీ పర్పస్ సర్వే చేసాము. అది కూడా వుంది. ఒక స్టాట్యుటరీ కమీషన్ తన రిపోర్టులో బి.సి.ల జనాభా 52 శాతం వుందని చెబితే, బిల్ కలెక్టర్లు నిర్వహించిన సర్వేలో 30 నుంచి 35 శాతం వుందని చెబితే, నాన్ స్టాట్యుటరీ బాడీ అయిన బిల్ కలెక్టర్లు నిర్వహించిన సర్వే వివరాలనే ప్రభుత్వం అంగీకరించింది.

52 శాతాన్ని ప్రభుత్వం అంగీకరించడం లేదు. మునిసిపల్ ఎన్నికలలో కూడా బి.సి.లకు అన్యాయం జరిగింది. అంతే కాకుండా రాబోయే రోజులలో కూడా బి.సి.లను సప్రెస్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. భవిష్యత్తులో బి.సి.లకు ఏ విధమైన ఎకనామిక్ డవలప్‌మెంట్ జరుగకుండా వుండాలనే దుర్బుద్ధితో ప్రభుత్వం వున్నట్లుగా కనపడుతోంది తప్ప మరొకటి కాదనే విషయాన్ని మనవి చేయదలచుకున్నాను.

మ.1.10

ఎందుచేత అంటే, ఈ రోజు జనాభా ఎంత ఉందంటే, దాని ప్రకారంగా ఎస్టిమేషన్స్ వేసి ఫైనాన్షియల్ అలకేషన్స్ చేసే అవకాశం ఉంటుంది. జనాభా లెఖ్ఖను తగ్గించి, జనాభానే లేదని, నిధులు కేటాయించకుండా చేశారు. ఈ విధంగా చేస్తుంటే బి.సి.లు ఏ విధంగా లబ్ది పొందుతారని అడుగుతున్నాను. జనాభాను సర్‌పాస్‌చేసి, పొలిటికల్ రిజర్వేషన్స్ లేండా చేసి, ఫైనాన్షియల్ అసిస్టెన్స్ రాకుండా చేశారు. ఇటువంటి దారుణమైన పరిస్థితుల్లో జనాభా లెక్కలు తీశారు. ఈ రోజున 15 శాతం జనాభాను సపరేట్ చేశారంటే It is only the Congress Party which has suppressed the B,C population. చెప్పాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఒకసారి ఫైనాన్షియల్ అలకేషన్స్ విషయం చూడండి. మీరు బి.సి.లకు సంబంధించిన అన్ని స్కీమ్స్‌ని ఈ ప్రభుత్వం వచ్చాక తీసివేయడం జరిగింది. 'ఆదరణ పథకం' లేదు. దీనికి అనుగుణంగా వేరే స్కీమ్ పెట్టారా?

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, 2000 సంవత్సరంలో మేము ప్రతిపక్షంలో ఉన్నాము. 2001లో జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు, ఆనాడు ప్రతిపక్ష నాయకులు గా ఉన్న రాజశేఖరరెడ్డి గారు మేము కలిసి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు దగ్గరకు వెళ్లి, ఎస్.సి. ఎస్.టి. జనాభాను ప్రత్యేకంగా తీస్తామన్నారు. బి.సి. జనాభా లెక్కల సేకరణకు ఇది మంచి సమయం అని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించమని, లేక ప్రత్యేకమైన పర్మిషన్ పొందండని చెపితే మీరు ఎందుకు పెడ చెవిన పెట్టారు. కనీస ప్రయత్నం కూడా ఎందుకు చేయలేక పోయారు. 1995వ సంవత్సరంలో లోకల్ బాడీస్ ఎన్నికలు జరిగినప్పుడు వీరు హైకోర్టుకి కమిట్‌మెంట్ కూడా ఇచ్చారు. లాటరీ పద్ధతికి ఇదే ఫైనల్ అని చెప్పారు. తరువాత బి.సి. జనాభా లెక్కల సేకరణ చేస్తామని వారు చెప్పారు. కానీ వారు అసలు ఆ ప్రయత్నమే చేయలేదు. ఆదరణ పథకం గురించి దీని గురించి ఎక్కువగా మాట్లాడకండి, అప్పుడు మీరు చేసిన సంగతులు చెపితే మీరు నవ్వులపాలు ఔతారు. 1995 వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో ఏదో చేశారు. అయిపోయింది. 1999-2004 మధ్యలో మీరు ఆదరణ పథకాన్ని కొనసాగించారా, కొనసాగించలేదు కదా. గొర్రెల కాపరులకు రూ.86 కోట్లు ఇస్తామని అని కేవలం రెండు కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారు. అది కూడా 1989వ సంవత్సరంలో జరుగబోయే ఎన్నికలప్పుడు. ఇప్పుడు మునిసిపల్ ఎన్నికలో వీరు జనాభా గురించి అడుగుతున్నారు. మొన్న జనాభా తీర్పు ఇచ్చారు. తీర్పు ఇచ్చిన తరువాత కూడా ఈ వితండ వాదం ఎందుకు.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, నేను ప్రారంభంలోనే చెప్పాను. కాంగ్రెస్ పార్టీకి, 110 సంవత్సరాల చరిత్ర ఉందని వీరు చెప్పుకొంటారు. మరి ఇన్ని సంవత్సరాలుగా సెన్సెస్ ఎం దుకు చేయలేదు. కేంద్రంలో45 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆరోజు బ్రిటీష్ ప్రభుత్వం 1931లో కాస్ట్ సెన్సస్ తీసినప్పుడు తరువాత మీరు అధికారంలో వచ్చినప్పుడు దాన్ని తీయాలనే ఆలోచన మీకు ఎందుకు వచ్చింది. చెప్పండి. ఏదో 16 సంవత్సరాలు ఉన్న మా ప్రభుత్వాన్ని అడగడం కాదని తెలియజేస్తున్నాను. మీకు ఆ ఆలోచన ఎందుకు రాలేదని అడుగుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, అనేక కార్యక్రమాలు చేస్తున్నారని, బి.సి.ల్లో ఆదరణ పెరుగుతోందని, ఎదో రాయి వేయాలని మీరు ఆలోచన చేస్తున్నారే తప్ప మరొకటి కాదు. గొర్రెల గురించి మంత్రి గారు చెప్పారు. ఆయన పశుసంవర్ధక శాఖ మంత్రిగా 1989-94 వరకు ఉన్నప్పుడు సంఘాలను ఏర్పాటు చేశారు. విజయభాస్కరరెడ్డి గార్ని తీసుకు వచ్చి సన్మానము కూడా చేశారు. 1993 ఎన్నికలకు వెళ్లే ముందు మీరు సంఘాలను చేశారు తప్ప మరొకటి కాదు. మీరు ఒక్క సంఘానికైనా ఒక్క రూపాయైనా లోన్ ఇచ్చారా

చెప్పండి. నా నియోజక వర్గంలో కుడా చేశారు. సంఘాలను ఏర్పాటు చేసుకొని, యూనిటీగా చేసి వారిని కాంగ్రేస్ పార్టీ వైపు మళ్లించుకొవాలని ప్రయత్నం చేశారు. 1994వ సంవత్సరం జరిగిన ఎన్నికల్లో వారు కూడా కాంగ్రేస్ వారికి బుద్ధి చెప్పారు.

(అంతరాయం)

ఇలా నా ప్రసంగాన్ని ఆటంకపరుస్తుంటే ఎట్లా? నేను చెప్పాల్సింది చాలా ఉంది.

ఆదరణ పథకం గురించి చెప్పారు. ప్రతిసంవత్సరం 40, 50 కోట్ల రూపాయలు ఇచ్చాము. వెలుగు కార్యక్రమం వచ్చిన తరువాత వీటిని మెర్జ్ చేశాము. 2004-05వ సంవత్సరంలోఅప్రాప్రియేషన్ అకౌంట్స్ ఎ.జి. వారు పెట్టిన రిపోర్టు గురించి చెపుతాను. పేజీ నెం.205 చూడండి. ఎకనామిక్ డెవలప్మెంట్ గురించి దాదాపు వెలుగు క్రింద assistance to artisans for up gradation of skills and supply of school kits క్రింద రూ. 40 కోట్లు కేటాయించారు. కానీ ఒక పైసా కూడా వెలుగు క్రింద బి.సి.లకు ఇవ్వలేదు. సేవింగ్స్ చూపించారు. ఒక్క పైసా కూడా ప్రభుత్వం ఖర్చు చేయలేదు. ఎందుకు ఖర్చు చేయలేదని అడుగుతున్నాను. బ్యాక్వర్డ్ క్లాసెస్కి ఫైనాన్షియల్ అసిస్టెన్స్కి వచ్చినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్ ఎ బ్రీఫ్ 2005-06 రోశయ్య గారు పెట్టింది. పేజీ నెం.40 ప్రకరారం బి.సి.ల వెల్ఫేర్కి సంబంధించిన అలకేషన్ చూడండి.2001-02 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.220.62 లక్షలు ఖర్చు చేస్తే ఈ సంవత్సరం 2004-05 కి ఈ స్కాలర్ షిప్స్ విషయం, మరొకటిగాని చూస్తే రూ.226 కోట్లు ఖర్చు చేశారు. 2002 సంవత్సరంలో ఆ రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం రూ. 226 కోట్లుపైన ఖర్చు చేస్తే ఈ రోజుకి ఆ డబ్బు ఖర్చు చేస్తున్నట్లుగా ఎ.జి. అకౌంట్స్లో రికార్డుల్లో చూపిస్తున్నారు. బి.సి.లకు ఏ విధమైన అలకేషన్ చేస్తున్నారో అర్థమౌతుంది. ఇన్ఫ్లేషన్ని దృష్టిలో పెట్టుకోకుండా, కొత్తగా ఇవ్వాల్సిన స్కాలర్ షిప్స్ని దృష్టిలో పెట్టుకోకుండా , వెల్ఫేర్ స్కీమ్స్ని పరిగణలోకి తీసుకోకుండా తెలుగుదేశం ప్రభుత్వంలో ఖర్చు చేసినంతే వీరూ ఖర్చు చేయడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. 2003-04వ సంవత్సరంలో 346.64 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. 2002-03 సంవత్సరంలో రూ. 248. 98 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

బెల్.....బెల్.....

అధ్యక్షా, మీరు బెల్ కొడితే ఎట్లా. ఇంకా జి.ఓ.23 గురించి మాట్లాడాల్సి ఉంది. 2003-04వ సంవత్సరంలో 347కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు అకౌంట్స్ ఉంటే, ఈ రోజు కేవలం 226 కోట్ల రూపాయలు డబ్బు అంటే మీరు బి.సి.లకు కేటాయింపులు పెంచారా, తగ్గించారా అని అడుగుతున్నాను. రూ. 120 కోట్లు తగ్గించడం వల్ల ఈనాడు 7 లక్షలమంది బి.సి.లకు స్కాలర్షిప్స్ లేవు. కొత్తగా స్కాలర్షిప్స్ లేవు. వెల్ఫేర్ స్కీమ్స్ రావు. ఈ విధంగా బడ్జెటు తగ్గించుకొంటూ పోతే బి.సి. సంక్షేమం గురించి పాటు పడుతున్నామని చెపితే ఎట్లా.

అధ్యక్షా, జి.ఓ. నెం. 23కి వచ్చేసరికి, జి.ఓ. 23 Act 20/1993 చట్టం తీసుకు వచ్చారు. బి.సి. వెల్ఫేర్ గురించి చట్టాన్ని మీరే తీసుకు వచ్చారు. మీరే అధికారంలో ఉన్నారు. ఒక మంత్రి గారు స్టేట్మెంట్ ఇచ్చారు. చట్టాన్ని వారు తీసుకు వచ్చారు కదా. చట్టానికి అనుకూలంగా మేము జి.ఓ. తీసుకు వచ్చామని అన్నారు. కానీ వాస్తవానికి అలా కాదు. 1993లో Act 20 వచ్చింది. దీనిని మీరు తీసుకు వచ్చారు. ఈ క్లాజ్ మీరు పెట్టారు. ఈ క్లాజ్ సుప్రీం కోర్టు జడ్జిమెంట్కి వ్యతిరేకంగా పెట్టారు. సుప్రీమ్ కోర్టు తీర్పు చాలా క్యాటగారికల్గా చెప్పింది. భవిష్యత్తులోఎక్స్క్లూజన్స్ ఏవైనా ఉన్నట్లైతే అది క్రిమిలేయర్ డిసైడ్ చేస్తున్నాము కాబట్టి ఆ క్రిమిలేయర్ ప్రకారంగా ఎవరైతే ఎలిమినేట్ అవుతారో ఆ వ్యక్తుల్ని, సెక్షన్స్ని ఎలిమినేట్ చేయాలి తప్ప entire B.C. caste ని ఎలిమినేట్ చేయాలని సుప్రీం కోర్టు చెప్పలేదు.

మ.1.20

అధ్యక్షా, మేజర్ పాయింట్. నాకొక ఐదు నిమిషాల టైము ఇవ్వండి. I would like to quote the Supreme Court citings also. ఆ రోజు మండల కమిషను రిపోర్టు మీద సుప్రీం కోర్టు ఇచ్చిన అబ్జర్వేషన్సు క్రీమీలేయరును ఫిక్సు చేస్తూ వాళ్లు చెప్పింది, This direction shall not however apply to the State where the reservation is in favour of B.Cs are already in operation. They can continue to operate. Such States shall however evolve the State criteria within six months from today and apply the same to exclude socially advanced persons or sections from the designated other B.Cs.

వాళ్లు సుప్రీం కోర్టు ఇచ్చిన అబ్జర్వేషన్సు గాని, డైరెక్షన్సు గాని చాలా సుస్పష్టంగా చెప్పారు. ఏదైతే క్రీమీలేయరు ఉందో దాని కింద వచ్చే వాళ్లను దాని ప్రకారం చేస్తామని అన్నారు. వీరు జీవో ఏం ఇష్యూ చేశారో చూడండి. యాక్టు 20 లో ఏం చెప్పారు? Section 11 of act 20 of 1993 - sub-section (1): The Government may at any time and shall at expiration of ten years from coming into force of this act and succeeding period of ten years thereafter undertake revision of the lists with a view to excluding from such lists those classes. అలా చేసినట్లు సుస్పష్టంగా కనిపిస్తున్నది. వీరు చేసేదానిలో మొత్తం బి.సి. క్లాసెస్ వారిని బయటకు పంపించేటటువంటిది. ఈనాడు న్యూస్‌పేపర్లలో వచ్చింది. బయట ఉన్నవారికి తెలిసిందే. నాలుగు ప్రధానమైన క్లాసులు యాదవ, సెట్టిబలిజ, వీవర్సు, తూర్పు కాపులు మొత్తం వీరందరినీ బయటకు పంపించేందుకు, తీసివేయాలనే దుర్బుద్ధితో ఈ ప్రభుత్వం ఉంది. భవిష్యత్తులో అలా చేయాలని ఉంది కాబట్టి అటువంటి దానిని తీసుకురావడం జరిగింది. this is quite contrary to the direction given by the Supreme Court. ఎందుకు తెచ్చారు? అసలు దీనిని ఎందుకు తీసుకురావలసి వచ్చిందో ఒకసారి ఆలోచించమని చెబుతున్నాను. ఎందుకు తెచ్చారని అడిగితే, చట్ట ప్రకారం తెచ్చామని అన్నారు. అదే విధంగా జీవోలో చూడండి ఏ విధంగా కోట్ చేశారో. చదవడానికి టైము లేదు. జీవో 23లో to undertake the revision of lists with a view to excluding from such lists those classes. సుప్రీం కోర్టు జడ్జిమెంటు పర్వ్యూలో సెక్షను చెబితే అంటే మొత్తం క్లాసెస్ తీసివేయాలని చూస్తున్నారు. క్రీమీ లేయరు ప్రకారం కొంతమంది ఎలిమినేట్ అవుతారు. కాబట్టి ఆ విధంగా చేయాలి తప్ప, మొత్తం బి.సి. కులానికి కులాన్నే తీసివేయాలని చెప్పడం ఎక్కడా చెప్పలేదు. వీరిచ్చిన జీవో కాంట్రరీగా ఉంది. అలాంటి జీవోను ఇష్యూ చేశారు. దానిని అమలు చేయడానికి చూస్తున్నారని మనవి చేస్తున్నాను. వీరు అటువంటి దురుద్దేశంతో చేస్తున్నారు.

అదే విధంగా, ఇప్పుడు చేసిన భారతీయ విద్యార్థి ఫెడరేషను ఎస్ఎఫ్ఐ ఒక రిప్రజెంటేషను ఇచ్చారు. దానిని మీ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తాను. ఎందుచేతనంటే వారు చెప్పింది, రాష్ట్రంలో బి.సి. విద్యార్థులకు స్కాలరుషిప్పు రీయింబర్సుమెంటు అందక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ శాసన సభలో ప్రస్తావించమని కోరుతున్నారు. బిసి విద్యార్థులకు పెండింగులో ఉన్న స్కాలరుషిప్పు రాకపోవడం వల్ల చదువులకు దూరంగా ఉండవలసి వస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు ఫీజులు చెల్లించలేకపోతున్నారు. రూము రెంట్ కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారు. చదువులు మధ్యలోనే ఆపివేయవలసి వస్తోంది. అదే విధంగా 3,34,627 మంది దరఖాస్తులు చేసుకోగా 1,83,000 విద్యార్థులకు మాత్రమే స్కాలరుషిప్పు మంజూరు చేశారు. అర్హులకు మంజూరు చెయ్యలేదు. అంటే, 78 కోట్ల రూపాయలు అవసరమైతే రూ. 44 కోట్ల 27 లక్షలు మాత్రమే కేటాయించారు. ఇంకా ఒక కోటీ 52 లక్షల 537 మందికి అంటే 32.15 కోట్ల రూపాయలు అవసరం. ఫీజు రీయింబర్సు చెయ్యమని కోరితే 3,19,705 మంది దరఖాస్తులు చేసుకోగా 24,321 మంది విద్యార్థులకు మాత్రమే ఇచ్చారు. రూ. 34 కోట్ల 20 లక్షల బడ్జెటు కేటాయింపు అవసరమైతే, రూ.6 కోట్ల 20 లక్షలు మాత్రమే కేటాయించారు.

ఇది మేము చెప్పింది కాదు. స్టూడెంట్సు అందరూ చెబుతున్నారు. ఎందుకంటే హాస్టల్సులో తిండి లేదు, బట్ట లేదు. వస్తువులు కొనుక్కోవడానికి డబ్బు లేదు. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వం ఏం చేస్తున్నదని అడుగుతున్నాను. ఇది మేము చెప్పేది కాదు. మేము చెబితే పొలిటికల్‌గా చెప్పేమంటారు.

శ్రీ డి. శ్రీనివాస్ :   అధ్యక్షా, రామకృష్ణుడు గారు ఎస్ఎఫ్ఐ  రిప్రజెంటేషను వచ్చిందన్నారు.  బాగానే ఉంది.  దానిని పూర్తిగా చదవమనండి.  అందులో ఏమైనా తెలుగుదేశం పార్టీ హయాములో 100 శాతం స్కాలరుషిప్పు ఇచ్చారు, 100 శాతం రీయింబర్సుమెంటు జరిగింది, మీరేమీ చేయడం లేదు అంటే మిమ్మల్ని అభినందిస్తాను.  కాంగ్రెసు పార్టీ వారికి బుద్ధి చెప్పమని ఏమైనా ఉందా?  ఆ విధంగా ఉంటే చదవమనండి, వింటాం.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్):  అధ్యక్షా, మంత్రి గారు ఒకసారి వారి రికార్డులను వెరిఫై చేసుకోమని చెబుతున్నాను. తెలుగుదేశం పార్టీ గతంలో గవర్నమెంటులో ఉన్నపుడు రీయింబర్సుమెంటు మేము రూ.18 కోట్లకు పైగా ఇచ్చాము.  మీరు దానిని రూ.6 కోట్లకు తగ్గించారు.  అది కూడా సరిగా రిలీజు చేయడం లేదు.  మీరు అవన్నీ కంప్లీట్ చేస్తే,  ఆ కథలన్నీ రాసి ఇవ్వమంటే, మీరు సమయం ఇస్తే, మీరు ఏ విధంగా ఎన్ని విధాలుగా వారిని అణగద్రొక్కాలని చూస్తున్నారో, పన్నాగాలు ఎలా పన్నుతున్నారో   we can give the records.

శ్రీ డి. శ్రీనివాస్ :  అధ్యక్షా, నేను జవాబు ఇచ్చే సమయంలో వివరాలు ఇస్తాను.   కాని వారు రూ.18 కోట్లు ఇచ్చిన మాట వాస్తవమే.  వారెప్పుడు ఇచ్చారు?  ఎలక్షన్సుకు పోయే ముందు ఇచ్చారు.  అంతకంటె ముందు ఏమిచ్చారు?  అవన్నీ నేను జవాబు ఇచ్చేటప్పుడు  చెబుతాను.   వారు ఎలక్షన్సు టైములో కోటి వరాలకు రూ.18 కోట్లు ఇచ్చిందని చెప్పడం కాదు.  నేను రిప్లయి చెప్పేటప్పుడు అన్ని విషయాలూ వివరంగా చెబుతాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :  అధ్యక్షా ..

ఛైర్మన్ : ఆయన చెబుతున్నారు.  మీరు షార్టు డిస్కషను తీసుకుని దానిని లాంగ్ డిస్కషనుగా చేయడం మంచిది కాదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :  అధ్యక్షా,  ఈ ప్రభుత్వం వచ్చేక చదువుకోవలసిన పిల్లలు  36 సార్లు  ధర్నాలు చేస్తే  ఒక్కసారైనా ముఖ్యమంత్రి గారు గాని, మంత్రి గారు గాని వాళ్లతో మాట్లాడేరా?  ఇంకా స్టాటిస్టిక్సు చెప్పాలంటున్నారు.  డాటా ఉండి దానిని పెట్టుకుని మాట్లాడతాము అంటే, ఇక్కడ ఉన్నవారం అంతా సిగ్గుతో తల వంచుకోవాలి.  వాళ్లు ఎంత బాధ పడుతున్నారో ఒకసారి ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి :   అధ్యక్షా, ఒక చిన్న ఇంటరప్షను.   మంత్రి గారు రేపు రిప్లయి ఇచ్చేటప్పుడు చెబుతామన్నారు.  అంతకంటే ముందు ఒకటి రెండు చిన్న క్లారిఫికేషన్సు ఇవ్వాలి.  తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండగా నిజంగానే, 2003-04 సంవత్సరంలో బి.సి. వెల్ఫేర్ నిమిత్తం బడ్జెట్ ఎలాట్మెంటు రూ.310 కోట్లు చేశారు. 2004-05లో అంటే, పోయిన సంవత్సరం కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం రూ. 265 కోట్లు చేశాం.  అంటే, రూ.310 కోట్ల నుంచి రూ.265 కోట్లకు తగ్గిపోయింది.  అంతకు ముందు  కూడా అలాగే జరిగింది.  మళ్లీ ఈ సంవత్సరం అయితే రూ.300 కోట్లు వచ్చింది.  వాళ్లు  2003-04వ సంవత్సరంలో చేసింది, రూ.310 కోట్లు అయితే ఈ సంవత్సరం మేము రూ.310 కోట్లు కూడా చేయలేకపోతున్నాము.  దానికి నిజంగా వారు అభినందనీయులే.  కాని ఒకటి మరచిపోకుండా దయచేసి వారు చూడాలి.  ఎప్పుడైనా ఎలక్షన్సు వచ్చినపుడు కోటి వరాలు, ఎలక్షన్సు వచ్చినపుడు ఏదో ఒకటి ప్రజలను మోసం చేసే కార్యక్రమాలు వస్తాయి.  ఎలక్షన్సు వచ్చినపుడే ఆదరణ వస్తుంది.

అధ్యక్షా, బ డ్జెటులో ఎలా ఉందో దయచేసి చూడండి. 1999లో ఎలక్షన్సు వచ్చాయి. అంతకంటే ముందు సంవత్సరం అంటే 1998-99 వ సంవత్సరంలో బడ్జెట్ రూ.160 కోట్లు. కాని 1999వ సంవత్సరం ఎలక్షన్సు వచ్చేసరికి ఆ రూ.160 కోట్లు కాస్తా రూ. 290 కోట్లుగా అయింది. అంటే అంతకు ముందు ఏమైంది? మళ్లీ 2000వ సంవత్సరం వచ్చే సరికి రూ.211 కోట్లు వారిచ్చారు. అంటే రూ.290 కోట్ల నుంచి రూ.211 కోట్లకు తగ్గింది. ఆల్‌మోస్ట్ 40 శాతం తగ్గింది. 2002-03వ సంవత్సరంలో అది రూ.236 కోట్లు అయింది. 2002-03వ సంవత్సరంలో రూ.178 కోట్లకు వచ్చింది. 2001-02లో రూ.236 కోట్లు అయితే, 2002-03లో రూ.178 కోట్లు వచ్చింది.
మ.1.30

2003-04 వచ్చే సరికి 310 కోట్ల రూపాయలు, 178 కోట్ల రూపాయలు నుంచి 310 కోట్ల రూపాయలు ఎన్నికల కంటే ముందు సంవత్సరానికి ఎన్నికల సంవత్సరానికి ఎంత తేడా వున్నది. అంటే ఆల్‌మోస్టు డబుల్ చేస్తున్నారు. అట్లాగే 2003-04 సంవత్సరంలో 310 కోట్ల రూపాయలు పార్ట్ ఆఫ్ కోటి వరాలు. అంతకుముందు ఎన్నికలప్పుడు కూడా చూడండి. 1999 సంవత్సరంలో ఎన్నికలు వచ్చినప్పుడు 142 కోట్లరూపాయలు కేవలం ఆదరణకు ఖర్చు పెట్టారు. తరువాత సంవత్సరం నిల్ ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు. ఒక్క ఎర్ర ఏగాని ఖర్చు పెట్టలేదు, ఎన్నికలు అయిపోయినాయి కదా? ఎన్నికలు అయిపోయినాయి ఇక అనవసరం అనుకున్నారు. 2001-02 సంవత్సరంలో కూడా ఖర్చు పెట్టలేదు. మళ్లీ మేము అసెంబ్లీలో ఊరికే మాట్లాడుతూవుంటే తరువాత రెండు సంవత్సరాలు కలిపి 2002-03, 2003-04, సంవత్సరాలలో ఆదరణకు కేవలం 42 కోట్ల 75 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. ఇది బిసిలు అంటే ఉన్న ప్రేమ, చాలా ప్రత్యేకమైన ప్రేమ ఉంటుంది. ఎన్నికలు వచ్చినప్పుడు విపరీతంగా ప్రేమ చూపిస్తారు ఎన్నికలు అయిన తరువాత టోటల్‌గా మర్చిపోతారు. అట్లాగే బిసిల ప్రేమ గురించి రామకృష్ణుడుగారు చాలా చాలా చెప్పారు. పుట్టస్వామి కమీ,షన్ కాంగ్రేస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేస్తే, ఏమి చేశారు. 9 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీఅధికారంలో వుండి పుట్టస్వామి కమీషన్ కు సంబంధించిన రిపోర్టు ఏమైనా చేయించారా? మొత్తం భారత దేశంలోనే బిసిల రిజర్వేషన్ కాసు బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు 1969లోనే 25 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత ఆంధ్రప్రదేశ్‌దే. మేము 25 శాతం ఇస్తే ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా వచ్చినప్పుడు 44 శాతానికి పెంచాము అన్నారు. రిజర్వేషన్సుకు సంబంధించిన జిఓఇష్యూ చేశారు. ఆ జి.ఓను హైకోర్టు కొట్టివేస్తే కనీసం అపీలుకు అయినా పోయినారా? బిసిలు అంటే ఉన్న ప్రేమ ఇది. మేము ఏదన్నా చెబితే చేస్తాము. మాట చెబితే మాట మీద ఉంటాము. కాని ఎన్నికలు వచ్చినప్పుడు మటుకు ఆదరణలు, కోటి వరాలు చెప్పి, ఎన్నికలు అయిపోతూనే మర్చిపోయే కార్యక్రమం మటుకు మేము చేయము. నిజాన్ని నిర్భయంగా చెబుతాము. చెప్పింది తప్పకుండా అమలు చేస్తాము.

చైర్మన్: ఈ హౌస్ కార్యక్రమాలను వాయిదా వేస్తున్నాను. మళ్లీ 4.30 నిముషములకు కలుద్దాము.

( సభ మధ్యాహ్నం 1.33 నిముషాలకు వాయిదా పడ్డది)

(శాసనసభ తిరిగి సాయంత్రం 4.30 నిమిషములకు సమావేశమైనది. శ్రీ ఎన్. మనోహర్, ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

CHAIRMAN: Now, we are going to take up the bills.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2005, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు

(2005/ ఎల్.ఎ.బిల్లు నెం.42 )(ఆమోదించబడినది)

SRI PINNAMANENI VENKATESWARA RAO : Sir, with your permission, I beg to move :

" That Sri Padmavathi Mahila Viswa Vidyalayam (Amendment) Bill, 2005, be taken into Consideration."

CHAIRMAN : Motion moved. Now, discussion and consideration of the bill.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం): అధ్యక్షా, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పేరు మార్చాలంటూ ఈ బిల్లు తీసుకురావటం చాలా బాధాకరమైన విషయం. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఉమెన్ యూనివర్సిటీగా మార్చటం చాలా బాధాకరమైన విషయం. ఆంధ్రరాష్ట్రంలో మొట్టమొదటిసారిగా మహిళలకోసం స్వర్గీయ అన్న ఎన్.టి. రామారావుగారు పద్మావతి విశ్వవిద్యాలయం అనే ఒక మంచి విశ్వవిద్యాలయాన్ని స్థాపించి ఆంధ్రరాష్ట్ర మహిళలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించటం జరిగింది. పరభాషీయులు, ప్రపంచ దేశాలలో ఉండేవారు సరిగా పలకటంలేదు కాబట్టి దీనిని ఉమెన్ యూనివర్సిటీగా మారుస్తూ మంత్రిగారు బిల్లు తీసుకురావటం అసమంజసం. తెలుగు భాషను మనం గౌరవించుకుంటున్నాము. ఆంధ్రరాష్ట్రం ఏర్పడి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో తెలుగు పదాలను తీసివేసి ఇంగ్లీష్ పదాలను పెడుతున్నారు. ఈ మహిళా విశ్వవిద్యాలయం ఏర్పడి 22 సంవత్సరాలు దాటింది. పలకటం రావటంలేదని ఈ విశ్వవిద్యాలయం పేరును మార్చటాన్ని మా పార్టీ తరపున వ్యతిరేకిస్తున్నాము. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పేరు అదేవిధంగా కంటిన్యూచేయాలని కోరుతున్నాను. తెలుగు భాషను మనం మాట్లాడుతున్నాము. ఈవిధంగా పేరు మార్చటం చాలా అసమంజసం. మీరు మార్చాలనుకుంటున్న పేరును కాక ఉన్నటువంటి పేరునే as it isగా కొనసాగించాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: సోదరీమణి అరుణగారు మహిళల ప్రాధాన్యం తగ్గుతుందనే అపోహలో ఉన్నారు. అది కరెక్ట్ కాదు. ఆమెగారి ఆలోచన కోసమని మనవిచేస్తున్నాను. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అని ఉన్నది. అక్కడ చదివి డిగ్రీ తీసుకుని ఫర్‌దర్‌గా పెద్ద చదువులు కొనసాగించటానికి ఇతర దేశాలకు మన పిల్లలు వెళ్లినప్పుడు అక్కడివారికి మహిళా విశ్వవిద్యాలయం అంటే అర్థంకావటంలేదు. మహిళా విశ్వవిద్యాలయం అంటే ఏమిటని వారు ఒప్పుకోవటంలేదు. ఏ ఆడపిల్ల అయినా చదువుకుని పైస్థాయికి వెళ్లాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. Padmavathi is the name of the Goddess. పద్మావతి అమ్మవారి పేరు అట్లానేపెట్టి ఉమెన్ యూనివర్సిటి అనేది కూడా వచ్చేట్లుగా "శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఉమెన్ యూనివర్సిటి)" అని ఎమండ్‌చేయటంలోని ఉద్దేశ్యాన్ని ఎవరూ అపోహపడవలసిన అవసరం లేదు. పిల్లలు ఇబ్బందులుపడకూడదనే దీనిని తీసుకువస్తున్నాము.

శ్రీమతి పి. అరుణ: అధ్యక్షా, 22 సంవత్సరాలుగా లేని అబ్జక్షన్ ఇప్పుడు క్రొత్తగా వచ్చిందా? ఫారిన్ కంట్రీస్‌లో కూడా యూనివర్సిటీలు ఉన్నాయి. వారు మనకు అనుకూలంగా పేర్లు మార్చటంలేదే. నేను అనేది ఒక్కటే. 22 సంవత్సరాలనుండి లేని సమస్య ఈరోజు క్రొత్తగా వచ్చిందా? ప్రపంచవ్యాప్తంగా అనేక యూనివర్సిటీలు ఉన్నాయి. వాటి పేర్లు సరిగా పలకటం లేదని పేర్లు మార్చుకోవటంలేదు. పద్మావతి విశ్వవిద్యాలయం అనేది విద్యను సముపార్జించే యూనివర్సిటి. ఎన్.టి. రామారావుగారు మంచి ఆశయంతో దీనిని నెలకొల్పారు. దానిగురించి మంత్రిగారు ఈనాడు ఇట్లా మాట్లాడటం సమంజసం కాదు. ఆ ఒక్క పదం వాడకుండా చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, అరుణగారు ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి తప్పనిసరిగా వ్యతిరేకించాలంటే నేనేమీ చెప్పలేను. ఉన్నతవిద్యలకు వెళుతున్న అనేకమంది పిల్లలు ఇబ్బందులుపడుతున్నారు. వారు వచ్చి ఈవిధంగా ఇబ్బందులుపడుతున్నామని చెప్పిన తరువాతే ఈవిధంగా చేశాము. ఇక్కడ డిగ్రీ చదువుకుని ఫర్‌దర్‌గా ఉన్నత విద్య కోసం వెళ్లినప్పుడు మహిళా విశ్వవిద్యాలయం అంటే అర్థంకాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టే ఇట్లా చేశాము. ఎన్.టి.ఆర్. హెల్త్ యూనివర్సిటి ఉన్నది. డాక్టర్ ఎన్.టి.ఆర్. హెల్త్ యూనివర్సిటి అని వారి పట్ల గౌరవంతో మార్చాము. ఏమైనా మాకు ఇబ్బందులు వచ్చి చేశామా? ఆనాడు ఎందుకు చేశామని అడగలేదే. ఇప్పుడు ఎందుకు చేస్తున్నారని అడుగుతున్నారు. ఇది న్యాయం కాదు. చదువుకుంటున్న అనేకమంది విద్యార్థులు ఇబ్బందులుపడుతుంటే, వారు ఈవిధంగా ఇబ్బందులుపడుతున్నామని చెబితే వారి సౌకర్యం, సౌలభ్యం కోసం చేస్తున్న మార్పు మాత్రమే ఇది.

శ్రీమతి పి. అరుణ: మంత్రిగారు చెప్పింది కాదని అనటంలేదు. 22 సంవత్సరాలుగా నడుస్తోంది. ఏదో ప్రాబ్లమ్ వచ్చిందని అంటున్నారు, అలాగే. అయితే బ్రాకెట్‌లో విశ్వవిద్యాలయం అనే పదం తీయవద్దని మంత్రిగారిని కోరుతున్నాను. మొదటినుండి ఆ పేరు ఉంది కాబట్టి అది ఉంచేట్లు చూడాలి.

శ్రీ పి. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, చిన్న మనవి. ఇది ఎమండ్‌మెంట్ బిల్లు. మొట్టమొదట ఉమెన్ యూనివర్సిటి అని పెట్టాము. మరలా దానిని "శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం (ఉమెన్ యూనివర్సిటి)" అని పెట్టాము. మొదట పెట్టిన పేరు తీయలేదు. దాని తరువాత బ్రాకెట్స్‌లో ఉమెన్ యూనివర్సిటి అని పెట్టాము. ఫర్‌దర్‌గా ఎమండ్‌మెంట్ తీసుకువచ్చామని చెబుతున్నాను. అదే రోశయ్యగారు కూడా చెప్పారు. నేను మూవ్ చేసింది కూడా ఎమండ్‌మెంట్ బిల్లు మాత్రమే, వేరేది కాదు. వారు ఈ మాట విన్నట్లయితే మాట్లాడవలసిన అవసరం వచ్చేది కాదు. ఉమెన్ యూనివర్సిటి అని ఎక్స్‌ట్రా చేర్చాము తప్ప ఉన్న పేరును ఎక్కడా తీసివేయలేదు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, గత శాసనసభ సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పుడే మీ అనుమతితో దీనిని వ్యతిరేకించిన విషయం జ్ఞాపకం చేస్తున్నాను. నేను ఒక ఎమండ్‌మెంట్ కూడా ఇచ్చాను. "ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని" అన్నారు. స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు 1983లో ఈ యూనివర్సిటీని ప్రారంభించటం జరిగింది. 20 సంవత్సరాలు దాటిపోయింది. 20 సంవత్సరాల తరువాత మీకు ఈ ఆలోచన ఎందుకు వచ్చిందనేది ఆలోచించాలి. ఏ రోజు ఆ వి.సి. వచ్చారో ఆరోజే వారి బుర్రలో వచ్చిన ఈ ఆలోచనను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని ఈ ఎమండ్‌మెంట్ అడగటం చాలా బాధాకరం. ముందుగా ఇటువంటి బిల్లును ఎందుకు ప్రవేశపెట్టవలసి వచ్చిందని అడుగుతున్నాను. రాజశేఖరరెడ్డి అనే పదానికి మీనింగ్ చూస్తారా? రాజు అంటే ఏమిటో, శేఖర్ అంటే ఏమిటో అందరికీ తెలియదు. యూనివర్సిటి పేరు మార్చాలనే ఉద్దేశ్యంతో మొదట ఎమండ్‌మెంట్ పెట్టారు. దానికి ఈరోజు మరొక ఎమండ్‌మెంట్ పెట్టారు.

సా.4.40

ఎప్పుడో 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయానికి సంబంధించిన పేరును శ్రీ పద్మావతి వుమెన్స్ యూనివర్సిటీగా పేరు మారుస్తూ ఇప్పుడు అమెండ్‌మెంట్ తీసుకురావడం చాలా బాధాకరం. ఎందుకంటే భాషా ప్రాతిపదికన భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన మన రాష్ట్రంలో, స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న ఈ తరుణంలో తెలుగులో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంగా వున్న పేరును వుమెన్స్ యూనివర్సిటీగా పేరును మారుస్తూ అమెండ్ చేయడానికి వుద్దేశించిన ఈ బిల్లును తీసుకురావడం వల్ల తెలుగు భాషకు ఏ రకమైన గౌరవాన్ని ఇస్తున్నామో ఆలోచించుకోవాలి. ఇది మన యొక్క దాస్య బుద్ధికి నిదర్శనం. ఇన్నాళ్లుగా ప్రభుత్వం ఈ పొరపాటును గుర్తించకుండా ఇప్పుడు వైస్ ఛాన్సిలర్ ఈ విధంగా మార్పు చెయ్యాలని కోరడం వల్ల ఈ బిల్లుని తీసుకురావడం జరిగింది. ఈ విశ్వవిద్యాలయం పేరు మార్పు వలన విద్యార్థులకు ఉపయోగం కలుగుతుందంటే అది మంచిదే. కాని, ఈ బిల్లు పవిత్రమైన ఈ అసెంబ్లీ వరకు రాకూడదని నా ఉద్దేశ్యం. ఒకవైపు తెలుగు భాషకు ప్రాధాన్యమిస్తామని చెబుతూ, మరో వైపు మన రాష్ట్ర అసెంబ్లీ స్వర్ణోత్సవాలను జరుపుకుంటున్న సందర్భంలో ప్రభుత్వం అనాలోచితంగా ఈ బిల్లును ఈ రకంగా ప్రవేశపెట్టడం జరిగింది. ఇది తెలుగు భాషను కించపరచే విధంగా వుందని తెలియజేస్తూ భవిష్యత్తులో ప్రభుత్వ పరంగా ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని కోరుతూ విదేశాలలోనూ, ఇతర రాష్ట్రాలలోనూ చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వుండడం కోసం వారి కోరికపై ఈ అమెండ్‌మెంటును తీసుకురావడం సమర్థనీయమే అయినా తెలుగు భాషకున్న ప్రాధాన్యతను కోల్పోయే విధంగా ఈ బిల్లును అమెండ్‌మెంట్‌ను తీసుకురావడం జరిగింది. అయినప్పటికీ విద్యార్థులు సౌకర్యం కోసం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్): అధ్యక్షా, మంత్రి గారు అమెండ్‌మెంట్ పెట్టారు కాబట్టి నేను చచ్చిన పామును చంపను. అది నా వల్ల కాదు. నేను అనేది ఏమింటంటే, ఉస్మానియా యూనివర్శిటీకి సంబంధించిన పాలక వర్గం తీర్మానం చేసినట్లు ఉంది. పాపం ఆ వైస్ ఛాన్సలర్ బుర్రలో మంచో, చెడో ఒక ఆలోచన వచ్చింది. కాని, ఈ పాలకవర్గానికి బుర్ర ఉండాలి కదా. మేధావులను తయారుచేసే పాలకవర్గం సార్ అది. వాళ్లు తీర్మానం చేస్తే మాత్రం లా డిపార్ట్‌మెంట్ ఏమి చేస్తుంది? కళ్లు మూసుకొని ఉందా? ఉమెన్ యూనివర్సిటీ పేరు ఏదైతే ఇప్పుడు తీసుకొచ్చారో అది తీసుకొస్తే బాగానే ఉంటుంది. ఇది ముందే చేసివుంంటేసరి పోయేది కదా! ఇది ఎలా ఉందంటే, దున్నపోతు ఈనిందంటే దొడ్లో కట్టేయమన్నట్లు ఉంది. ఈ వైస్ ఛాన్సలర్స్ ఎవరూ కూడా సరైన పద్ధతులలో వ్యవహరించడం లేదు. గౌరవ మంత్రివర్యులు ఇప్పుడు స్వచ్ఛమైన వ్రతంలో ఉన్నారు. కాబట్టి వారిని ఏమి అనదలచుకోలేదు. కాని, వైస్ ఛాన్సలర్స్ అవగానే వాళ్లకు అసలు కళ్లు కనబడడం లేదు సార్. వారి కళ్లు ముందుకు కాకుండా వెనక్కి తిరిగి ఉంటున్నాయి. గతంలో ఆంధ్ర యూనివర్శిటీకి వైస్ ఛాన్సిలర్‌గా పని చేసిన ఒకాయన కళ్లు మొత్తం హైటెక్‌లో తిరిగాయి. విజన్ 2020లోకి పోయి 420 అయ్యింది ఆయన పరిస్థితి. ఆయన మొన్ననే వెళ్లిపోయారు. ఈ

బాపతువాళ్లను  వైస్ ఛాన్సిలర్‌గా పెట్టడం వల్ల యూనివర్శిటీల పరువు పోతుంది. మిత్రులు శశిధర్ రెడ్డి గారు ఇప్పుడు లేరు. ఉస్మానియా యూనివర్శిటీకి  ఒక మైనారిటీని వైస్ ఛాన్సలర్‌గా  పెట్టడం వల్ల  అబ్బా ఎన్నాళ్లకి తెచ్చారు సార్ మైనారిటీలను అంటున్నారు. ఆ మైనారిటీ వైస్ ఛాన్సిలర్ అటు మైనారిటీలకి పనికిరాడు. ఇటు మెజారిటీలకి పనికిరాడు. అటువంటి వర్స్ట్ ఫెలో.

ఛైర్మన్: నర్సింహయ్య గారూ, ఈ బిల్లు గురించి మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్ నేను ఎందుకంటున్నానంటే ఐ స్టాండ్ బై టు మై వర్డ్స్.      నేను బిల్లు గురించేమాట్లాడుతున్నాను. బిల్లుకు సంబంధించి గౌరవ సభ్యుల ఆలోచన ఏ రకంగా వుందో చెబుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: సార్, నరసింహయ్య గారి యందు గౌరవం ఉంది. కాని, ఇక్కడ సభలోలేని వారి గురించి కించపరిచేవిధంగా మాట్లాడడం సబబు కాదు. కాబట్టి, వారు ఆ వర్డ్స్‌ని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు): సార్, ఎవరైతే డిఫెండ్ చేసుకోలేరో వారి గురించి వారి గురించి మాట్లాడడం మంచి సాంప్రదాయం కాదు. పర్సనల్ క్యారెక్టర్ గురించి రిమార్క్స్ చేయడం సాంప్రదాయం కాదు. I request him not to pass personal remarks . పర్సనల్ క్యారక్టర్‌పైన రిమార్క్స్ పాస్ చేయడం మంచిది కాదు. So, I request Mr. Narasimhayya garu to withdraw his words. He is a vice chancellor. ఒక వైస్ ఛాన్సిలర్‌గురించి మనం ఎట్లా పడితే అట్లా మాట్లాడడం మంచి పద్ధతి కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య: సార్, నేను అనేది ఒక్కటే. నాకు వైస్ ఛాన్సిలర్ గారి సీటు మీద గౌరవం ఉంది. కాని, ఆ వ్యక్తి మంచి వ్యక్తి కాదని అంటున్నాను. డిఫెండ్ చేసుకోలేని వారందరి గురించి మనం ఇక్కడ మాట్లాడుతున్నామా? మీరు అర్థం చేసుకోండి. నేను యూనివర్సిటీకి సంబంధించిన విషయాల గురించే మాట్లాడుతున్నాను. It is related to this Bill. సార్, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం బిల్లు గురించి సీనియర్ సభ్యులు దేవేందర్ గౌడ్ గారో లేక మరొక సీనియర్ లెజిస్లేటరో మాట్లాడినా బిల్లు గురించే మాట్లాడుతారు. మేము కూడా బిల్లు గురించే మాట్లాడుతాము. ఆయన గొప్పవాడు కావొచ్చు. కాని, జీరో అటెండెన్స్ ఉన్న వాళ్లని ఎగ్జామ్స్‌కి ఎలవ్ చేసారు. 70,69 పర్సెంట్ ఉన్న వారిని అరె, వైసా కరూంగా? కైసా కరూంగా? అని మాట్లాడతారు. మరి ఏమిటి సార్ ఇది? వారు చేసేవి ఏమైనా ఉంటే యూనిఫార్మిటీ ఉండాలి. యూనిఫార్మిటీ లేకుండా వారి ఇష్టం వచ్చినట్లు చేస్తే ఎట్లా? ఆయన గురించి సి.యం ఆఫీసుకు ఫోన్ చేస్తే పాపం వారు కూడా నిస్సహాయత వ్యక్తం చేసారు. మేము కూడా ఆయనకు చెప్పే పరిస్థితిలో లేమన్నారంటే ఇక ఆయన గురించి ఏమి చెప్పాలండి? ఎక్కడ చెప్పాలండి? ఇక్కడ కాకపోతే ఇక ఎక్కడ చెప్పాలండీ? నేను మినిస్టర్ గారిని కోరేదేమిటంటే, వైస్ ఛాన్సలర్స్ అంటే మాకు గౌరవం ఉంది. కాని, వారు చేస్తున్న చర్యల వల్ల అమాయకులైన విద్యార్థులను హాస్టల్స్ నుండి వెళ్లగొడుతున్నారు. వారిని చదువు నుండి దూరం చేస్తున్నారు. ఏ వర్గమైతే ఏమిటి, ఏ కులమైతే ఏమిటి? ఏ మతమైతే ఏమిటి? మానవత్వం కావాలండీ. మానవత్వం తప్ప మరొకటి అవసరం లేదు. మానవత్వం కావాలంటున్నాము. ఆ రకంగా వ్యవహరించలేని వారి విషయాలను  ఇక్కడ మనమే చూడాలి. మనం ఈ హౌస్‌లో చూడకపోతే ఎవరు చూస్తారు? హౌస్ ఈజ్ ద సుపీరియర్. అందుకోసం ఆ రకమైన ఆలోచన చేయాలని నేను తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ): అధ్యక్షా, ఈ బిల్లును మా పార్టీ తరపున పూర్తిగా సపోర్ట్ చేస్తున్నాను. వాస్తవానికి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అనే పేరును పద్మావతి ఉమెన్స్ యూనివర్సిటీగా మార్పు చేయడం పెద్దగా అభ్యంతరం కాదు. వాస్తవానికి అక్కడ చదువుకున్న విద్యార్థులు పట్టా పొందిన తరువాత ఇతర రాష్ట్రాలలో బయటకి వెళ్లి

చదువుకున్న సందర్భంలో మహిళా విశ్వవిద్యాలయం అనేది పూర్తిగా తెలుగులో ఉంది కాబట్టి అనేక సందర్భాలలో వారు ఇబ్బందులు పడుతున్న సందర్భాలను దృష్టిలో ఉంచుకొని ఈ అమెండ్‌మెంట్ తేవడం మంచిదే అయినా ఇందులో తెలుగు భాషతో తెలుగు జాతికి సంబంధించిన పదాలను తొలగించడం అనే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని అందులో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అని వున్న దానికిఇప్పుడు (ఉమెన్స్) అని బ్రాకెట్‌లో చేర్చడం జరిగింది. ఈ బిల్లును తీసుకురావడం చాలా మంచిదే. ఇది విద్యార్థుల అభ్యర్థనకు అనుకూలంగా ఉంది కాబట్టి దీనిని మా పార్టీ తరపున పూర్తిగా సపోర్ట్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నాయిని నరసింహారెడ్డి (ముషీరాబాద్): అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వం ఏదైతే ప్రతిపాదించారో అది మంచిదని దానిని సమర్థిస్తున్నాను. విద్యార్థులు విదేశాలకు వెళ్లినప్పుడు దీని మీద కొంత అయోమయం ఉందని, కొంత అర్థం కావడం లేదని దీనిని (ఉమెన్స్ యూనివర్సిటీ) అని కూడా పెడుతున్నందుకు అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేస్తూ నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ బిల్లు యొక్క పేరును మాత్రమే పద్మావతీ విశ్వవిద్యాలయంగా మార్చడం వల్ల ఏమాత్రం ఇబ్బంది లేదని దీనిని మేము సమర్థిస్తున్నాము.

శ్రీ యం. వెంకటరమణ (తిరుపతి): అధ్యక్షా, ఈ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పేరు మార్చడానికి కారణం ముఖ్యంగా అక్కడ చదువుకుంటున్న విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు పోయినప్పుడు ఈ విశ్వవిద్యాలయం అనే పేరు అర్థం కాక ఇబ్బంది పడుతున్న తరుణంలో వారి అభ్యర్థన పైన మనం ఈరోజు మహిళా ఉమెన్స్ యూనివర్సిటీగా పెట్టి తీసుకురావడం జరిగింది. అదే విధంగా మన దేశంలో 5 యూనివర్సిటీలున్నాయి.

సా.4.50

అక్కడ కూడా ఎస్ఎన్‌టి ఉమెన్స్ యూనివర్శిటీ ఉంది. మదర్ థెరిస్సా ఉమెన్స్ యూనివర్శిటి కలకత్తాలో ఉంది, బీజాపూర్ ఉమెన్స్ యూనివర్శిటీ బీజాపూర్‌లో ఉంది. అలాగే దుర్గాభాయి ఉమెన్స్ యూనివర్శిటీ మహారాష్ట్రలో ఉంది. మన రాష్ట్రంలో చదివి సర్టిఫికేట్స్ తీసుకుని విద్యార్థులు బయటకు వెళ్లినపుడు, అక్కడి వాళ్లకు విశ్వవిద్యాలయం అంటే అర్థం కాక రిటర్న్ చేయడం, ఉద్యోగాలకు సంబంధించి కొంతమందికి ఇంటర్వ్యూలు రాకపోవడం తదితర ఇబ్బందులు విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. మేము తిరుపతిలో ఉన్నాం గనుక అక్కడ వున్న సమస్య మాకు బాగా తెలుసు కాబట్టి ఈ సమస్యలను ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాం . తప్పకుండా ఈ బిల్లును అందరూ ఆమోదించి పాస్ చేయలని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)ః స్పీకర్ సార్, మంత్రిగారు ఏదైతే అమెండ్‌మెంటు ప్రపోజ్ చేశారో దాన్ని నేను సంపూర్ణంగా సమర్థిస్తున్నాను. ఈ పేరు సబ్‌స్టిట్యూట్ కాకపోతే బయటి దేశాల వారికి అర్థం గాక, ఇక్కడ ఇచ్చిన డిగ్రీలను వ్యాల్యూ చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతారు. తప్పని సరిగా దీన్ని సబ్‌స్టిట్యూట్ చేయాలని కోరుతున్నాను. Let me go on record. The Vice Chancellor is a most respectable seat, more so the universities are autonomous and we must respect them.

శ్రీ కె. మురళీ మోహన్ (ఎచ్చెర్ల)ః సార్, ఈరోజు పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయానికి సంబంధించిన బిల్లులో బ్రాకెట్లో ఉమెన్స్ యూనివర్శిటీ అనే పదాలను చేర్చినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. దీన్ని 1983లో స్థాపించడం జరిగింది. దీంట్లో 22 డిపార్టుమెంట్లు కూడా పని చేస్తూ ఈ యూనివర్శిటీ మంచి పేరు సంపాదించడం జరిగింది. ఈ యూనివర్శిటీకి పెద్దగా సమస్యలేమీ లేవు. వాళ్లకున్న మెయిన్ సమస్య ఏమంటే, ఇక్కడ వున్నది ఏకైన మహిళా యూనివర్శిటీ కాబట్టి దీంట్లో ప్రొఫెషనల్ కోర్సులను స్టార్ట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంజినీరింగ్, మెడికల్, ప్యారా మెడికల్ కోర్సులను

ఈ యూనివర్శిటీలో ప్రారంభించాలని కోరుతున్నాను. దీంట్లో పెద్ద కంట్రోవర్సీ లేదు, మరి అరుణగారు మాట్లాడుతూ పెద్ద కంట్రోవర్సీగా మాట్లాడారు. ఇక్కడ చదివిన విద్యార్థులు పై చదువులకు వెళ్లినపుడు అక్కడ పెద్ద కన్ఫ్యూజన్ ఎదురవుతోంది. మన దేశంలో చాలా ఉమెన్స్ యూనివర్శిటీలున్నాయి . ఈరోజు బ్రాకెట్లో ఉమెన్స్ యూనివర్శిటీ అని పెట్టకపోయినట్లయితే, మహిళా విశ్వ విద్యాలయం అని వుంటే, ఇంటర్‌నెట్ చెక్ చేసేటపుడు దాని గురించి అందరికీ తెలియడం లేదు. శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం(ఉమెన్స్ యూనివర్శిటీ) అని పెట్టడం వల్ల చాలా ఉపయోగకరంగా ఉంటుంది, ఈవిధంగా ఉంటే ఇంటర్‌నెట్ చెక్ చేసేటపుడు కూడా అందరికీ తెలియవస్తుంది. ఈవిధంగా పెట్టినంత మాత్రాన భాషను కించపరచినట్లు కాదు. దీని వల్ల శ్రీ పద్మావతీ మహిళా యూనివర్శిటీ కూడా ఉందని తెలుస్తుంది.

మా ఎచ్చర్ల నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పి .జి. సెంటర్ ఉంది. 1985లో దీన్ని ప్రారంభించడం జరిగింది. దాన్ని స్థాపించి ఈరోజుకు 20 ఏళ్లు పూర్తయింది. రాష్ట్రంలో చాలా యూనివర్శిటీలను ప్రారంభించాలని మన ప్రభుత్వం అనుకుంటోంది కాబట్టి ఈ పి.జి. సెంటరును కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. దీన్ని రూరల్ యూనివర్శిటీ క్రింద చేయడానికి సంబంధించి 1993లో వైస్ ఛాన్సలర్ కోసేరు రామకృష్ణ గారి ఆధ్వర్యంలో ఒక హై పవర్ కమిటీని వేయడం జరిగింది. దాని మీద చాలా కన్ఫ్యూజన్స్ కూడా వచ్చాయి. ఎచ్చర్లలోని పి.జి. సెంటరును అంబేద్కర్ యూనివర్శిటీగా మార్చాలని ఈ సందర్భంగా కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యురాలు శ్రీమతి పి. అరుణ తనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు.)

ఛైర్మన్ : అరుణగారూ, nothing wrong was said against you. మీరు రెఫర్ చేశారన్నారు, మీ గురించి ఏమీ తప్పు చెప్పలేదు.

శ్రీమతి పి. అరుణ : సార్, నేను దీన్ని కంట్రోవర్సీ చేయలేదు. శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయంకు సంబంధించి ఉమెన్స్ యూనివర్శిటి అని పేరు పెట్టారు, తెలుగు భాషకు సంబంధించి 50 సంవత్సరాల స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నాం కాబట్టి పేరు మార్చవలసిన అవసరం ఏమొచ్చిందని అడిగితే, అమెండ్‌మెంటు చూడలేదా అని రోశయ్యగారు అన్నారు. మాకు అమెండ్‌మెంటు ఇప్పుడే ఇచ్చారని నేను చెప్పానే తప్ప కంట్రోవర్సీ చేయలేదు. కాని మురళీగారు మాట్లాడుతూ నేనేదో కంట్రోవర్సీ చేశానని చెబుతున్నారు. తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి దానికి ఆయన ఒత్తాసు పలుకుతున్నారు. .....

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : అధ్యక్షా, ఈ బిల్లు మీద ఎటువంటి చర్చ లేకుండానే పాస్ అవుతుందని అనుకున్నాను. కాని ఎనిమిది మంది సభ్యులు మాట్లాడారు. వాళ్లందరూ బిల్లును సమర్థిస్తూ మాట్లాడినా, అమెండ్‌మెంటు తెలియక అరుణగారు మరొక రకంగా మాట్లాడారు. శ్రీ పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయాన్ని శ్రీ పద్మావతీ ఉమెన్ యూనివర్శిటీగా మారుస్తున్నారని అనుకుని ఆవిధంగా మాట్లాడారే తప్ప అమెండ్‌మెంటు తెలిసిన తర్వాత ఆమె కూడా ఒప్పుకుంటూ ప్రతిపాదించిన విధంగానే పెట్టమన్నారు. బిల్లును సమర్థిస్తూ మాట్లాడిన ఎనిమిది మంది సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ విశ్వవిద్యాలయంలో చదువుకుని పై చదువులకోసం ఇతర దేశాలకు , రాష్ట్రాలకు వెళ్లినపుడు అక్కడి వారికి విశ్వవిద్యాలయం అంటే అర్థం కాకపోవడం వల్ల మన విద్యార్థులు అనేక ఇబ్బందుకు గురవుతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని బ్రాకెట్లో ఉమెన్స్ యూనివర్శిటీ అని పెట్టడం వల్ల ఇటు తెలుగు భాషకు, అటు విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ అమెండుమెంటును తీసుకొచ్చింది. వాస్తవానికి పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్శిటీని పెట్టి 20 సంవత్సరాలైనా, దాన్ని 1985లో స్థాపించినపుడు కూడా తెలుగు యూనివర్శిటీ అనే స్థాపించారు గాని తెలుగు విశ్వవిద్యాలయమని పేరు పెట్టలేదని మనవి చేస్తున్నాను. కారణమేమంటే విద్యార్థులు బయటకు వెళ్లినపుడు యూనివర్శిటీ పేరు తెలియాలని, విద్యా

ర్థులకు ఇబ్బందులు లేకుండా వుండాలనే ఉద్దేశ్యంతో ఆ విధంగా పెట్టారు. విశ్వవిద్యాలయం అన్నది సంస్కృత పదం . దాన్ని తెలుగులో పిలిచినపుడు అనుమానం వచ్చి, అది అర్థం గాని పరిస్థితి ఉంది కాబట్టి యూనివర్శిటీ అని పెట్టడంలో తప్పు లేదని ఈ మార్పు చేయడం జరిగింది. నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ గురించి చెప్పారు. యూనివర్శిటీలు గాని, వైస్ ఛాన్సలర్స్ ల మీద గాని మీకు ఏమైనా ఫిర్యాదులుంటే మాకివ్వండి, వాటిపై తప్పకుండా స్పందించి తగు చర్యలు తీసుకుంటాం . మీరు ముందే నాకు చెప్పడం జరిగింది, రూల్స్‌కు విరుద్ధంగా చేసే అవకాశమే లేదని ఆరోజే మీకు చెప్పడం జరిగింది. నేను కూడా వైస్ ఛాన్సలర్‌తో మాట్లాడడం జరిగింది. ప్రభుత్వం యూనివర్శిటీలకు వీలైనంత వరకు అటానమస్ స్టేటస్ కల్పించింది. అయితే ఏదైనా అన్యాయం జరిగే పద్ధతుల్లో వాళ్లు వ్యవహరిస్తే తప్పకుండా గవర్నమెంటు జోక్యం చేసుకుంటుంది. ఏవైనా ఫిర్యాదులుంటే ఎంక్వైరీ చేయించి యాక్షన్ తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియ జేస్తూ, ఈ బిల్లును పాస్ చేయాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

CHAIRMAN: The question is :

" That Sri Padmavathi Mahila Viswa Vidyalayam (Amentdment) Bill, 2005 be taken into consideration. "

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**OFFICIAL AMENDMENT FOR CLAUSE - 2:**

SRI PINNAMANENI VENKATESWARA RAO: Sir, I beg to move :

" That for Clause 2 the words "Women's University" **substitute** "Mahila Viswa Vidyalayam (Women's University) "

CHAIRMAN: Amendment moved. The question is :

" That for Clause 2 the words "Women's University" **substitute** "Mahila Viswa Vidyalayam (Women's University) "

(PAUSE)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN: The question is :

" That Clause 2 as amended do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and Clause 2 as amended was added to the Bill.

**CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE:**

CHAIRMAN: The question is :

" That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill "

(PAUSE)

The motion was carried and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI PINNAMANENI VENKATESWARA RAO: Sir, I beg to move :

" That Sri Padmavathi Mahila Viswa Vidyalayam (Amendment) Bill, 2005 be passed. "

CHAIRMAN: Motion moved. The question is :

" That Sri Padmavathi Mahila Viswa Vidyalayam (Amendment) Bill, 2005 be passed. "

(PAUSE)

The motion was carried and the Bill was passed.

## 2. 2005, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు, ఉద్యోగములపై పన్ను, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోకి మోటారు వాహనముల ప్రవేశము పై పన్ను, ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి, ఆంధ్రప్రదేశ్ స్థానిక ప్రాంతములలోకి సరకుల ప్రవేశముపై పన్ను విధింపు చట్టముల (సవరణ) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.37)(ఆమోదించబడినది)

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move :

" That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments, the Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas, the Andhra Pradesh Rural Development, and the Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas Acts (Amendment) Bill, 2005 be taken into consideration. "

CHAIRMAN: Motion moved. The Minister may explain the salient features of the Bill.

సా.5.00

ఈ అమెండ్‌మెంట్‌లో కొత్తగా చర్చించవలసిన అంశాలున్నాయని అనుకోవడం లేదు. ఆంధ్ర ప్రదేశ్ జనరల్ సేల్స్ టాక్సు యాక్టు 1957, ప్రొఫెషనల్ టాక్సు యాక్టు1987, మోటార్ వెహికిల్స్ యాక్ట్ 1996, రూరల్ డెవలప్‌మెంట్ టాక్సు యాక్టు 1996, ఎంట్రీ టాక్సు 2001 ఈ యాక్ట్సులో ఎపిజిఎస్‌టి యాక్టులో లోబడి ఉన్న వాటికి రీప్లేస్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వాల్యూయాడెడ్ టాక్సు అని మార్చవలసిన అవసరం ఉంది. ఆ మార్పు తీసుకువస్తూ ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. ఎపి ప్రొఫెషనల్ టాక్సెస్‌లో గతంలో అమ్మకపు పన్నులో టర్నోవరుకు రు.1 లక్ష మినహాయింపు ఉండేది. ఈ రోజు వ్యాట్ యాక్టులో రు.5 లక్షలకు

మినహాయింపు ఇచ్చాము. కాబట్టి ప్రొఫెషనల్ టాక్సులో అదే రు.5 లక్షలు మినహాయింపు ఇవ్వడం వల్ల చిన్న చిన్న వర్తకులకు వెసులుబాటు ఉంటుందని తెలియచేస్తున్నాను. దీనిని చర్చ లేకుండా దీనిని పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు): మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును సమర్థిస్తున్నాము. దీనిద్వారా వ్యాట్‌ను అమలులోకి తెచ్చాము. సౌలభ్యం కోసం ఒకే దాని కింద తీసుకురావడం ఈ ట్రేడర్సు గురించి డిఫరెంటు స్లాబ్స్ ఉన్నాయో, దాదాపు రు.5 లక్షల వరకు ఏమి లేకుండా మిగతా వాటికి శ్లాబ్స్ ఫిక్స్ చేయడం జరిగింది. ఇది ప్రతి ఒక్కరూ అందరూ ఈ రాష్ట్రంలో వ్యాట్ అమలును సమర్థిస్తున్నాము. ఈ బెనిఫిట్సు కన్స్యూమర్స్‌కు చెందే విధంగా చేయవలసిన బాధ్యత ఉంది. ఈ వ్యాట్ చట్టం వచ్చిన తరువాత ఈ యొక్క ధరలు కాని ధరలలో ఏదైతే బెనిఫిట్సు రాయితీలు పొందుతున్నారో, ట్యాకేషన్ లిబరలైజ్ చేశారో అది లబ్ధిదారులకు చెందకుండా మనం చూస్తున్నాము. గతంలో దీని గురించి చర్చ జరిగింది. వ్యాట్ తెచ్చిన తరువాత ప్రధాన ఉద్దేశ్యం ప్రతి ఒక్క ట్యాక్సేషన్ ఒకటే స్ట్రీమ్‌లైన్ చేయాలని చూస్తున్నాము. దేశం అంతా ఒకే రకమైన ట్యాక్సేషన్ తీసుకురావాలని ఈ చట్టాలు చేశాము. కాని వినియోగదారుల వద్దకు వచ్చేసరికి ఇప్పటికి ఈ వ్యాట్ వల్ల ఈ ట్యాక్సేషన్ సరిగా అమలు చేయని పరిస్థితి ఉంది. మంత్రిగారు చాలా మీటింగ్సు పెట్టారు. వారికి అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. షాప్సు వారు ఇంకా కొన్ని చోట్ల అమలు చేయని పరిస్థితులున్నాయి. దీనిని అమలుచేసే విధంగా దీనిని సమర్థ వంతంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ఎ.గపూర్ (కర్నూలు)ః అధ్యక్షా, మంత్రిగారు ఇందులో పర్ యానమ్ ట్యాక్స్ రు.800 నుండి రు.2500 వరకు పెట్టారు. గతంలో ఉన్న షెడ్యూల్ ప్రకారం ఇంత రేటు లేదు. తక్కువ రేటు ఉంది. ఆ రకంగా పెట్టి కొంత బర్డెన్ పెంచారేమో ఆలోచించాలి. ఈ వ్యాట్ చట్టం పెట్టినప్పుడు కొన్ని రెజల్యూషన్స్‌కు లోబడి బలపరిచాము. మాకు ఉన్న రెజల్యూషన్సుకు లోబడి ప్రజల మీద భారంపడుతుందని చెప్పాము. రెండు సంవత్సరాల తరువాత రెవ్యూ చేయవచ్చనే కండిషన్‌తో మేము బలపరిచాము. వ్యాట్ పెట్టిన తరువాత మన ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గిందని వినపడుతుంది. దాని గురించి మంత్రిగారు చెప్పాలి. ఇతర రాష్ట్రాల అనుభవం ఏమిటి? గతంలో ఉన్న చట్టాలలో టాక్సు ఎవేజన్ ఉంది. దానిని ఫూల్ ప్రూఫ్ చేయాలని దేశ వ్యాప్తంగా ఒకే విధానం ప్రవేశపెడితే అన్ని రాష్ట్రాలలో పన్నుకు ఎవేజన్ లేకుండా ఉంటుంది. ఎక్కడైతే ఉత్పత్తి చేస్తారో అక్కడ పన్ను కట్టే పద్ధతి వస్తుందని చెప్పారు. కొన్ని రంగాలలో టాక్సు ఎవేజన్ ఉంది. టాక్సు ఎవేజన్‌లో లోటుపాట్లు ఏమున్నాయో మంత్రిగారు చెప్పాలి . వ్యాట్ ప్రవేశపెట్టినప్పుడు సెంట్రల్ గవర్నమెంట్ ఒక ప్రామిస్ చేసింది. ఈ కొత్త విధానం వల్ల ఏమైనా కొన్ని రాష్ట్రాలు నష్టపోతే ఆ నష్టాన్ని భర్తీ చేస్తామని చెప్పింది. ఈ వ్యాట్ వల్ల ఎంత నష్టపోయింది? మనం క్లెయిమ్ చెస్తున్నామా? టాక్సు ఎవేజన్‌ను ఫుల్ ప్రూఫ్ చేయడానికి ఏమి చేస్తున్నారు? దాని గురించి సభ దృష్టికి తెస్తే బాగుంటుంది. పర్ యానమ్ ఛార్జెస్ పెట్టారో కొంచెం హైగా ఉన్నాయి. పాత చట్టంలో అలా లేవు. తొమ్మిదవ పాయింటులో ఆ రేటు కంటే ఇప్పుడు పెట్టిన రేటు చాలా ఎక్కువగా ఉందనే దానిని పరిశీలించాలని కోరుతున్నాను. మిగతా జనరల్ సేల్స్ టాక్సు యాక్టులో వాల్యూ యాడెడ్ టాక్సు పేర్లు మార్చడం కాబట్టి మాకు అభ్యంతరం లేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)ః వ్యాట్‌కు సంబంధించి మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును సమర్థిస్తున్నాము. ఈ రోజు మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన తరువాత ప్రజలకు మేలు జరిగిందా? వ్యాపారస్తులకు మేలు జరిగిందా? ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందా? అనే విషయాన్ని ఎప్పటికప్పుడు ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. వ్యాట్ ప్రవేశపెట్టిన తరువాత మన రాష్ట్రంలో ప్రజలకు మిడిల్‌క్లాస్‌కు నష్టం జరుగుతుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అనేక రకాల వస్తువుల మీద ట్యాక్సు విపరీతంగా పెరిగింది. నిత్యావసర వస్తువుల మీద గతంలో కంటే పోల్చి చూస్తే అనేక రెట్లు పెరిగాయి. ఇంకా హోటల్సుకు సంబంధించి రెస్టారెంట్సుకు సంబంధించిన బిల్లు కూడా చర్చకు రాబోతుంది. కాబట్టి నిత్యావసర వస్తువుల మీద ధరలు బాగా పెరిగాయి. అధికారులు ఈ వ్యాట్‌కు సంబంధించి ట్యాక్సు విధించే తరుణంలో అనేక రకాల పొరపాట్లు జరిగే అవకాశం ఉంది.

దానిని సరిదిద్దవలసిన అవసరం ఉంది . ఈనాడు మన రాష్ట్రంలో అమ్మకం పన్నుకు సంబంధించి గాని, లేదా వ్యాట్‌కు సంబంధించి గాని అధికారులు అనేక వేధింపు చర్యలు చేపట్టడం జరుగుతోంది. ఈనాడు మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున పన్నుల బకాయిలు వున్న కంపెనీలు వున్నాయి. ఈ బకాయిలకు సంబంధించి కోర్టులలో అనేక కేసులు వున్నాయి. కోర్టు కేసుల కారణంగా ఎంత బకాయిలు ప్రభుత్వానికి చెల్లించవలసినవి వున్నాయి? కోర్టులో కేసులు వున్న వారికి సంబంధించి ఎంతమంది మీద పోలీసు కేసులు పెట్టి సిబిసిఐడి ద్వారా దర్యాప్తు చేయిస్తున్నారు? వీటన్నింటికి ప్రభుత్వం జవాబు చెప్పవలసిన అవసరం వుంది. వ్యాట్‌ను ధరలు పెంచే విషయంలో కాకుండా నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో వుండే విధంగా చేయాలని, తదనుగుణంగా వ్యా ట్‌లో మార్పులు తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి): అధ్యక్షా, ఈ చట్టం ప్రకారం రు. 5 లక్షల టర్నోవర్ దాకా వ్యాపారానికి ఎటువంటి రిజిస్ట్రేషన్ అవసరం లేదు. ఏవిధమైన పన్ను కట్టనక్కరలేదు. హోటల్స్ విషయంలో యిది వర్తిస్తుందా? వార్షిక టర్నోవర్ రు. లక్ష వుండడం అనేది చాలా సాధారణ విషయం . పెరుగుతున్న ధరల కారణంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవనం దుర్భరం అవుతోంది. వ్యాట్ పరిధిలోకి వచ్చేవారు చాలామంది చిన్న వారే ఎక్కువ వుంటారు. వీరిని వ్యాట్ ట్యాక్స్ నుండి మినహాయించడం మంచిది అధ్యక్షా. అంతే కాకుండా వార్షిక టర్నోవర్ రు. 10 లక్షలు వున్న హోటల్స్‌కు వ్యాట్ ప్రతిపాదన పెడితే మంచిది. చాలామంది పేదవారు, మధ్య తరగతి వారు, నిరుద్యోగులు, చిరుద్యోగులు, ఇటువంటి వారు హోటల్స్ నడుపుతున్నారు. వీరి హోటల్స్ వల్ల ఆకలిదప్పులు తీరడం తప్ప ఫ్యాషన్ కోసం పెట్టడం లేదు. ఫ్యాషన్ కేటగిరీలో పిజ్జాలు, బర్గర్‌లు మొదలైన వంటకాలు హోటల్స్‌లో వుంటాయి. సామాన్య ప్రజలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది. వార్షిక టర్నోవర్ రు. 5 లక్షలు దాటిన హోటల్స్‌కు పన్ను విధించగలుగుతున్నారు. టర్నోవర్‌లో 60 శాతానికి 12.5 శాతం పన్ను వసూలు చేయడం జరుగుతుంది.

శ్రీ కె. రామకృష్ణ: దేముడు గారు వేరే బిల్‌పై మాట్లాడుతున్నారు. అది ఎల్లుండి వస్తుంది అధ్యక్షా.

చైర్మన్: ఇది ఎమెండ్‌మెంట్ బిల్. మీరు వేరే బిల్‌పై మాట్లాడుతున్నారు దేముడు గారూ.

శ్రీ జి. దేముడు: అధ్యక్షా, వాణిజ్య పన్నుల శాఖలో గజిటెడ్ ఆఫీసర్స్ సంఖ్య చాలా తక్కువగా వుంది. వారికి తగిన వాహనాలు లేవు. రాష్ట్రంలోని 200 పైగా సర్కిల్స్‌లో దాదాపు 600 మంది గజిటెడ్ అధికారులు పనిచేస్తున్నారు. వారికి సరిపడిన వాహనాలు వున్నాయా? ఒక్క కేసులో వేల రూపాయలు వసూలు చేయవలసి వస్తుంది. ఈ అధికారులు వ్యాపారస్థుల దగ్గరకు వెళ్లడానికి వాహనాలు లేవు. అందువల్ల యిన్ టైమ్ ఆయా ప్రాంతాలకు వెళ్లి సకాలంలో డబ్బు వసూలుచేయలేక పోతున్నారు. వాహనాలకయ్యే ఖర్చు తక్కువగా, వసూలు చేసే డబ్బు ఎక్కువగా వుంటుంది. అటెండర్స్ లేరు. జూనియర్ అసిస్టెంట్స్ లేరు. సిబ్బంది చాలా తక్కువగా వున్నారు. ఈ సిబ్బందిని సమకూర్చినట్లయితే ప్రభుత్వానికి ఎక్కువగా ఆదాయం వచ్చే అవకాశం వుంది.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు శ్రీ కె. రామకృష్ణ వ్యాట్‌కు సంబంధించి ప్రవేశపెట్టిన బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. అందరూ దాదాపు సమర్థించారు, ఎవరూ వ్యతిరేకించలేదు. దీన్ని పాస్ చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ యస్. ఉదయభాను (జగ్గయ్యపేట): అధ్యక్షా, ఈనాడు గౌరవ కమర్షియల్ శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన త ఈ బిల్లును స్వాగతిస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో ఎపి సేల్స్ ట్యాక్స్ బదులు ఎపి వ్యాట్ చట్టంగా మార్పు చేస్తున్నాము. వ్యాట్ చట్టం

చాలా లాభదాయకంగా వుంటుంది. ఈ చట్టం వ్యాపారస్థులకు అనుకూలంగా వుంటుంది. మన రాష్ట్రంలోని వ్యాపారస్థులంతా దీన్ని గ్రహించి సానుకూలంగా స్పందించాలి. వ్యాట్ చట్టంలోని మార్పులను వ్యాపారస్థులు ఎప్పటికప్పుడు గ్రహించాలి. ఈ మార్పును ప్రతివారు ఆమోదిస్తారు. ఎపి ప్రొఫెషనల్ ట్యాక్స్‌కు సంబంధించి రు. 1 లక్ష వరకు మినహాయింపు వుంది. ఎపి సేల్స్ ట్యాక్స్ బదులు ఎపి వ్యాట్ ట్యాక్స్ పెట్టడం వల్ల సంవత్సరానికి రు. 5 లక్షల టర్నోవర్ వరకు ప్రభుత్వానికి ట్యాక్స్ కట్టనక్కరలేదు. రు. 5 లక్షల నుండి రు. 10 లక్షల వరకు కేవలం రు. 800 కడితే సరిపోతుంది. రు. 10 లక్షల నుండి రు. 25 లక్షల వరకు రు. 1200 ట్యాక్స్ విధించారు. రు. 25 లక్షల క1 రూపాయి నుండి రు. 50 లక్షల వరకు రు. 1500, రు. 50 లక్షలు పైబడితే సంవత్సరానికి రు. 2500 రూపాయలు ట్యాక్స్ విధించే విధంగా చట్టం తీసుకువచ్చారు. రాబోయే రోజుల్లో వ్యాట్ చట్టం ద్వారా ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం వుంది. వ్యాపారస్థులు చేసే మోసాలను అరికట్టడానికి, వినియోగదారులకు నష్టం లేకుండా వుండడం కోసం యితర రాష్ట్రాల్లో ఈ వ్యాట్ చట్టం అమలుజరుగుతోంది. మన రాష్ట్రంలోని వ్యాపారస్థులు, సంఘాల వారు, జిల్లాల నుండి వచ్చిన వారు కూడా దీన్ని సమర్థిస్తున్నారు. ఈ చట్టం మూలంగా చిన్న చిన్న రెస్టారెంట్స్, కాఫీ హోటల్స్, పెట్టీ షాప్స్, వీరందరికీ ఉపయోగంగా వుంటుంది. అందువల్ల దీన్ని మధ్య తరగతి కుటుంబాల వారు కూడా సమర్థిస్తున్నారు. ఈ చట్టాన్ని మనమందరం ఏకగ్రీవంగా స్వాగతించాలి. ఈ బిల్‌ను పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ: అధ్యక్షా, ఈ బిల్ నేను ముందు చెప్పిన విధంగా కేవలం ఏవయితే నాలుగు యాక్ట్స్ వున్నాయో, ఆ చట్టాల్లో అమ్మకం పన్నుకు బదులు, వేల్యూ యాడెడ్ ట్యాక్స్ అని పెట్టడం జరిగింది. దానితోబాటు ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో రు. 1 లక్ష వరకు వున్న టర్నోవర్‌కు మినహాయింపు వుంది. ఆ పైన ప్రొఫెషనల్ ట్యాక్స్ కట్టవలసి వుంటుంది. గతంలో లక్ష రూపాయల నుండి రు. 2 లక్షల వరకు రు. 300, రు. 2 లక్షల నుండి రు. 5 లక్షల వరకు రు. 550, రు. 5 లక్షల నుండి రు. 10 లక్షల వరకు రు. 800 వుండేది. రు. 10 లక్షల నుండి రు. 25 లక్షల వరకు రు. 1200, రు. 25 లక్షల నుండి రు. 50 లక్షల వరకు రు.1500, రు. 50 లక్షల పైబడి రు. 2000 వుండేది. అందులో ఎటువంటి మార్పులు తీసుకురాలేదు. గతంలో వున్నవే వుంచడం జరిగింది. సభ్యులు మార్పులు చేశారని అన్నారు. ఎటువంటి మార్పు ఇందులో జరగలేదు. కేవలం 5 లక్షల టర్నోవర్‌కు మినహాయింపు యివ్వడం జరిగింది. అందువల్ల రు. 5 లక్షల వరకు టర్నోవర్ వున్న వారు ప్రొఫెషనల్ ట్యాక్స్ కట్టనక్కరలేదు. రు. 5 లక్షల నుండి రు. 10 లక్షల వరకు వున్న వారు రు. 800 కట్టాలి. గతంలో వున్న రేటు పెంచలేదు. ఈ బిల్లు ఇతర చట్టాల్లో మార్పులు తప్ప , వ్యాట్‌కు సంబంధించిన బిల్ కాకపోయినా , గత ఏడాది నుండి యిప్పటివరకు రు.650 కోట్లు అదనంగా ట్యాక్స్ కలెక్ట్ అయింది. ఈ ఏడాది రు. 7490 కోట్లు కలెక్ట్ అయింది. కేంద్రం నుండి కాంపెన్‌జేషన్ రు.193 కో ట్లు ఫస్ట్ క్వార్టర్‌లో వచ్చింది. సెకండ్ క్వార్టర్‌లో రు. 124 కోట్లు క్లెయిమ్ పెట్టాము, ప్రాసెస్‌లో వుంది. త్వరలో ఆ క్లెయిమ్ వస్తుంది. గత 45 సంవత్సరాలుగా వున్న చట్టం బదులు కొత్త చట్టం వచ్చినప్పుడు మొదట చిన్న చిన్న సమస్యలు వుంటాయి. ఇప్పుడిప్పుడే స్టెబిలైజ్ అవుతుంది. వచ్చే సంవత్సరానికి మంచి రిజల్ట్స్ వస్తాయని ఆశిస్తున్నాము. ఇతర రాష్ట్రాల వారు వచ్చే ఫైనాన్షియల్ యియర్ నుండి వ్యాట్ పరిధిలోకి రావడానికి నిర్ణయం తీసుకున్న విషయం కూడా వారికి తెలిసిందే. దేవుడు గారు రిఫర్ చేసినట్లు యిది హోటల్స్‌కు సంబంధించిన బిల్ కాదు. వారు హోటల్స్ గురించి చర్చించారు. ఈ రోజు ఆ బిల్ కూడా మీరు ప్రవేశపెట్టి అనుమతిస్తే అది కూడా ఆమోదిస్తాము. అజెండాలో లేకపోయినా సభ్యులు కోరితే , తాము అనుమతిస్తే , వారు మొదలుపెట్టి మాట్లాడారు కనుక, కామ్రేడ్ సోదరులకు గౌరవం యిచ్చినట్లు వుంటుంది. వారు ఆమోదిస్తామని చెప్పారు. అది కూడా ఆమోదిస్తే సభ టైమ్ ఆదా అవుతుంది అధ్యక్షా. ఈ మార్పులను ఆమోదించవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను.

సా.5.20

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఈరోజు గాంధీ వారసులుగా చెప్పుకుంటున్న మీరు ఉప్పు మీద ఆంధ్ర ప్రదేశ్‌లో 4 శాతం ట్యాక్స్ వేశారు. కేంద్రం తలపెట్టిన దండి యాత్రకు మన ముఖ్యమంత్రి పోయినారు. గుజరాత్‌లోని దండికి వెళ్లి ఉప్పు

సత్యాగ్రహం చేశారు మీరు. కనీసం ఈరోజు tax should be waived on salt. దానికి సంబంధించి మన పోరాటం కొనసాగించాలి అని కేంద్ర ప్రభుత్వం వారు పోస్టర్ కూడా వేశారు. స్వాతంత్ర్య సమర పోరాటంలో బ్రిటిష్ వారు ఉప్పుపై పన్ను విధించినందుకు నిరసనగా గాంధీగారు పోరాటం చేశారు. గాంధీ వారసులుగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వారు ఆంధ్రప్రదేశ్‌లో ఉప్పు పైన నాలుగు శాతం వ్యాట్ ఆధారిత పన్ను వేశారు. ఇది ప్రాధాన్యత గల అంశం .

CHAIRMAN: We are not discussing about VAT.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, 26.04.05 తేదీ నాడు ఎంపవర్‌మెంట్ కమిటీ చైర్మన్‌తో అన్ని రాష్ట్రాల కమర్షియల్ ట్యాక్స్ మంత్రుల సమావేశం జరిగింది. ఆరోజు బ్రాండెడ్ మరియు అన్ బ్రాండెడ్ ఉప్పు మీద పన్ను తొలగిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. మన రాష్ట్రంలో ఉప్పు పైన నాలుగు శాతం పన్ను విధించడం సమంజసం కాదు.

CHAIRMAN: You made your point. Please sit down.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఒక్క నిముషం .

శ్రీ కె. రామకృష్ణ: అధ్యక్షా, కిషన్ రెడ్డిగారు ఉప్పుకు సంబంధించి వేసిన ప్రశ్న కూడా వస్తుంది. వారికి మహాత్మా గాంధీ గారి మీద వున్న విపరీతమైన ప్రేమను చూపించారు. నాకు చాలా సంతోషంగా వుంది అధ్యక్షా. చరిత్ర మనకు తెలుసు. దాని గురించి నేను చెప్పదలచుకోలేదు. గాడ్సే లాంటి ప్రముఖులు వున్న పార్టీ వారిది. ఇప్పుడైనా పంథా మార్చుకున్నందుకు సంతోషంగా వుంది. ఉప్పు మీద యిప్పుడు డిస్కస్ చేయడానికి సిద్ధంగా వున్నాము. ఎంపవర్ కమిటీలో సాల్ట్ మీద ట్యాక్స్ వేయలేదు. ఇప్పుడు కూడా కేవలం బ్రాండెడ్ సాల్ట్ మీద , రిఫైన్డ్ ఫ్రీ ఫ్లో సాల్ట్ మీద ట్యాక్స్ వేయడం జరిగింది. కామన్ సాల్ట్ మీద ట్యాక్స్ వేయలేదు. కొంతమంది దీనికి సంబంధించి రిప్రజెంట్ చేస్తూ నెల్లూరులో ముఖ్యమంత్రిగారిని కూడా కలవడం జరిగింది. ఇది రెవ్యూ చేసేటప్పుడు మిగతాయాస్పెక్ట్స్ కూడా పరిశీలిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. హెరాస్‌మెంట్స్ జరుగుతున్నాయని చెప్పారు. అటువంటివి స్పెసిఫిక్‌గా వుంటే ,మెన్షన్‌చేస్తే పక్షపాతం లేకుండా చేస్తాము. మాదగ్గరఅటువంటి హెరాస్‌మెంట్స్‌కు ఆస్కారం లేదు. కేవలం మెరిట్ ప్రకారం , చట్ట ప్రకారం పోతున్నాము.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments, The Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas, The Andhra Pradesh Rural Development and The Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas Acts (Amendment) Bill, 2005 (L.A.Bill No.37 of 2005) be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

CHAIRMAN: Now I shall put the clauses to vote. There are no amendments to clauses 2 to 5, Clause 1 - Enacting Formula and long Title and they are before the House.

The question is:

"That clauses 2 to 5, Clause 1 - Enacting Formula and long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and clauses 2 to 5, Clause 1 - Enacting Formula and long Title were added to the Bill.

SRI K. RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments, The Andhra Pradesh Tax on Entry of Motor Vehicles into Local Areas, The Andhra Pradesh Rural Development and The Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas Acts (Amendment) Bill, 2005 (L.A.Bill No.37 of 2005) be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

## 3. 2005, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు, ఉద్యోగులపైపన్ను ( సవరణ) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.38 )(ఆమెదించబడినది)

SRI K. RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments, (Amendment) Bill, 2005 (L.A.Bill No.38 of 2005) be taken into consideration."

CHAIRMAN: Motion moved.

Now discussion on the Bill.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో చిన్న మార్పు చేశాము. ఇది వరకు నాలుగు లెవెల్స్‌లో ట్యాక్సెస్ వున్నాయి. స్టేట్ లెవెల్‌లోని కోఆపరేటివ్ షుగర్స్, స్పిన్నింగ్ మిల్స్, డిస్ట్రిక్ట్ లెవెల్ కోఆపరేటివ్ బ్యాంక్స్, మండల్ లెవెల్ కోఆపరేటివ్ బ్యాంక్స్ వున్నాయి. ఇప్పుడున్న యాక్ట్‌లో క్రింది స్థాయి కోఆపరేటివ్స్‌కు సంబంధించి ఏవిధమైన మెన్షన్ లేదు. యాక్ట్‌లో ప్రతిపాదించనివన్నీ రు. 750 ప్రొఫెషనల్ ట్యాక్స్ కట్టవలసిన అవసరం వుంది. అందువల్ల కొత్త ఎంట్రీ పెట్టి విలేజ్ లెవెల్ సహకార సంఘాలకు రు. 150 కట్టాలని యాక్ట్ చేయడం జరిగింది. దీనివల్ల రు. 750 కట్టకుండా రు. 150 కట్టడానికి అవకాశం కలిగే విధంగా ఈబిల్ ద్వారా మార్పులు తేవడం జరిగింది. దీన్ని గౌరవసభ్యులంతా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, మంత్రిగారిని ఈ బిల్ గురించి పునరాలోచించవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు ప్రొఫెషనల్ ట్యాక్స్ అనేది మండల స్థాయి వరకే వుంది. దానిని గ్రామస్థాయిలోని చిరుద్యోగుల దాకా తీసుకువెళ్లాలనే ప్రయత్నం ఈ బిల్ ద్వారా చేస్తున్నారు.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, ఇది ఉద్యోగస్థులకు కాదు, సొసైటీస్‌కు మాత్రమే.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, ఎక్స్‌ప్లనేటరీ నోట్‌లో రిఫర్ చేస్తూ "The Director General of Vigilance and Enforcement in his report No. 114 dated 28.9.2001 have stated that the staff working in the primary agricultural Co-operative Societies, Milk Producers and Co-operative Societies are not covered under

the purview of profession tax ......" అని చెప్పారు అధ్యక్షా. మీరు డైరెక్టర్ జనరల్ యొక్క రిపోర్టును ఆధారంగా చేసుకొని ఈ బిల్ తెచ్చారు. స్టాఫ్ ఈ బిల్ పరిధిలోకి రావడం లేదు కాబట్టి ప్రైమరీ అగ్రికల్చరల్ సొసైటీస్‌లోని స్టాఫ్, మిల్క్ ప్రొడ్యూసర్స్, కోఆపరేటివ్ సొసైటీస్‌లోని స్టాఫ్‌ను ప్రొఫెషనల్ ట్యాక్స్ పరిధిలోకి తేవడానికి మీరు చేస్తున్నారు తప్ప సొసైటీస్‌కు కాదని అర్థం అవుతోంది. మంత్రిగారు సొసైటీస్‌కు వర్తిస్తాయని చెబుతున్నారు.

శ్రీ కొణతాల రామకృష్ణ: గ్రామస్థాయిలో వున్న సొసైటీస్ గురించి మెన్షన్ లేదు కాబట్టి అందులో పనిచేసే వారికి మెన్షన్ లేదు కాబట్టి రు. 750 కట్టవలసి వుంటుంది. మండల్ స్థాయిలోని వారికి రు. 220 పెట్టి గ్రామస్థాయిలో రు. 750 పెట్టడం ఆబ్జెక్షనబుల్ కాబట్టి ప్రాక్టికల్‌గా వుండడం కోసం రు. 150 గా మార్పు చేయడం జరిగింది అధ్యక్షా.

శ్రీ డి. నరేంద్రకుమార్: అధ్యక్షా, మంత్రిగారు ప్రొఫెషనల్ ట్యాక్స్ పరిధిని గ్రామస్థాయికి తీసుకువెడుతున్నారు. ఇదివరకు రు. 750 వున్న దాన్ని రు. 150 చేశారనేది సమస్య కాదు. ప్రైమరీ అగ్రికల్చరల్ సొసైటీస్‌లో పనిచేసేది గ్రామాల్లోని రైతులు, వారికి సంబంధించిన వారు. వారికి యిచ్చే శాలరీస్ రు. 700 నుండి రు. 1200 వరకు వుంటాయి. అంతకుమించి శాలరీస్ వుండవు అధ్యక్షా. అటువంటి వారిమీద ప్రొఫెషనల్ ట్యాక్స్ విధించడం ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను. ఇది న్యాయమైంది కాదు అధ్యక్షా. గ్రామస్థాయిలో రోజువారీగా పనిచేసుకునే వారు, పార్ట్‌టైమ్ వర్కర్స్ వుంటున్నారు. వారు పాలు పట్టే టైమ్ ఉదయం 5 గంటల నుండి తొమ్మిది గంటల వరకు, సాయంత్రం నాలుగు గంటల నుండి తొమ్మిది గంటల వరకు వుంటుంది. ఇటువంటి చిరుద్యోగుల పైన ప్రొఫెషనల్ ట్యాక్స్ తెచ్చే ప్రయత్నం చేయడం న్యాయమైనదేనా?
సా.5.30

కాబట్టి నేను మంత్రి గారిని కోరుతున్నాను. మీరు ఇక్కడ ఏమి చెబుతున్నారంటే విలేజ్ లెవల్లో తీసుకు వచ్చినప్పుడు మిల్క్ ప్రొడ్యూసర్స్ అండ్ కోఆపరేటివ్ సొసైటీస్ అన్నారు. మీరు ఇప్పుడు సొసైటీస్ యాక్ట్ క్రింద రిజిస్టర్ చేసుకున్న వాటికి ఈ ప్రొఫెషనల్ టాక్సేషన్ అన్నది ఏదైతే మీరు తీసుకురాబోతున్నారో అది పరిమితం అవుతుందా, లేదా అన్నది మీరు స్పష్టం చేయాలి.. మంత్రి గారు ఈ బిల్లు తెచ్చారంటే నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఎంతమంది ఉద్యోగుల పైన రు.50, 100, 150 లు విధించారా అన్నది సమస్య కాదు. ఎంతమంది ఉద్యోగులు ఈ యొక్క చట్టంలో సవరణ తీసుకురావడం వల్ల మీ టాక్సేషన్ పరిదిలోకి వస్తున్నారు? దాని ద్వారా మీకు వచ్చే అదాయం ఎంత? ఈ ప్రైమరీ అగ్రికల్చర్ సొసైటీస్ సంగతి మన అందరికీ తెలుసు. ఇవ్వాళ గ్రామాల్లో చాలావరకు సొసైటీలు లాస్‌లో ఉన్నాయి అని మంత్రి గారు చెబుతున్నారు. లాభాలలో ఉన్న సొసైటీలు చాలా తక్కువగా ఉన్నాయి. కొన్ని సొసైటీలు మూత పడే పరిస్థితి ఉంది. ఈ నాడు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. అటువంటి ప్రైమరీ అగ్రికల్చర్ సొసైటీస్ మీద రైతాంగానికి సంబంధించి ప్రైమరీ అగ్రికల్చర్ సొసైటీస్ మిల్క్ ప్రొడ్యూసర్స్ అండ్ కోఆపరేటివ్ సొసైటీస్ పైన ప్రొఫెషనల్ ట్యాక్స్ తీసుకు రావడం సరైనది కాదు. కాబట్టి మంత్రి గారిని కోరుతున్నాను. ఆయన మనిషి అయితే మంచివాడే కానీ ఇటువంటి నిర్ణయాలు ఎందుకు చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. కాబట్టి చిన్న వారి మీద అంత కోపం అవసరం లేదు. ఇప్పుడు మంత్రి గారు చెప్పిన సొసైటీలను రు.100, 50 లు కట్టమంటే అర్థం ఉంది కానీ అక్కడ రు.500 లకు, 600 లకు పని చేసే ఎంప్లాయీస్ మీద ప్రొఫెషనల్ టాక్స్ పరిధి విస్తరింప చేయడం ఎంతవరకు సబబు? వారికి వచ్చే జీతాలు ఎంత? వచ్చే రు.500, 600 లు తీసుకునే మిల్క్ ప్రొడ్యూసర్స్ సొసైటీలలో మీకు తెలియనది కాదు. మీరు గ్రామాల పరిస్థితి చూస్తుంటారు. ఇటువంటి మిల్క్ ప్రొడ్యూసర్స్ సొసైటీలలో పని చేసే ఉద్యోగస్తులను ఈ పరిధిలోకి తీసుకు రావడం సరైనది కాదు. మంత్రి గారు ఇచ్చిన ఎక్స్‌ప్లనేటరీ నోట్‌లోనే ఉంది. ఈ యాక్ట్ ఎట్లా వచ్చిందీ అంటే రూపు ఎట్లా పొందిందీ అంటే డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్టు ఆధారంగా, డేటెడ్ 28.9.2001 న అంటే దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం ఇచ్చిన దానిని ఆధారంగా చేసుకుని ఈ బిల్లు సభ ముందు తీసుకురావలసిన అవసరం ఏమి వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. కాబట్టి మంత్రి గారిని కోరేది దయచేసి ఈ బిల్లును విత్‌డ్రా చేయండి. గ్రామ స్థాయిలో రైతాంగానికి సంబంధించి ఈ యొక్క

సొసైటీలో పని చేసే ఎంప్లాయీస్ మీద ప్రొఫెషనల్ టాక్స్ వచ్చే విధంగా చేయడం సరైనది కాదు. కాట్టి ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ:- అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్ ఇవ్వాలి. క్లారిఫికేషన్ ఇవ్వకుండా ఉంటే హౌస్ అంతా మిస్‌లెడ్ అవుతుంది. చెప్పకపోతే అందరూ అదే ఐడియాతో ఉంటారు. ఇది కేవలం గ్రామ స్థాయిలో ఉన్నటువంటి సొసైటీలకు మాత్రమే రు.150 లు మాత్రమే. అందులో ఉన్న ఎంప్లాయీస్‌కు గతంలో ఏ రకంగా ఉందో అదే రకంగా ఉంటుంది. షెడ్యూల్ 1 లో ఉంది. అందులో మార్పు లేదు. అది యాక్ట్‌లో మెన్షన్ లేదు కాబట్టి ఇది రెసిడ్యుయల్ లిస్ట్‌లో వాళ్లు రు.750 లు కట్టాలన్న డిమాండ్ వారి మీదకు వెళుతుంది. స్పెసిఫిక్‌గా మెన్షన్ చేయడం వల్ల రు.150 లు కట్టవలసి వస్తుంది. ఇంకా వారికి వెసులుబాటు కలుగజేస్తున్నాము. అందులో ఉన్న ఎంప్లాయీస్‌కు విధించలేదు. ఎంప్లాయీస్ షెడ్యూల్‌లో ఉన్న రేట్లు చదువుతాను. రు.1500 ల వరకు ఉంటే ఏమీ కట్టక్కర్లేదు. రు.1500 లనుంచి 2000 ల వరకు రు.16 లు, రు.2000 ల నుంచి 3000 ల వరకు రు.20 లు నెలకు కట్టాలి. ఇది నెంబర్ 1 షెడ్యూల్‌లో ఆల్‌రెడీ యాక్ట్‌లో ఉంది. అందులో ఎటువంటి మార్పు తీసుకురాలేదు. ఈ ఎమెండ్‌మెంట్ ఎంప్లాయీస్‌కు సంబంధం లేదు. ఇది కేవలం విలేజ్‌లో ఉన్న సొసైటీలు మాత్రమే రు.150 లు కట్టవలసి వస్తుంది.

శ్రీ డి. నరేంద్ర కుమార్:- నేను అడిగేది ఒక్కటే. ఇప్పుడు ఇక్కడ నేను చెప్పిందీ కరక్టే. మంత్రి గారు చెప్పింది కరక్టే. ఎందుకంటే స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో కాంట్రాడిక్టరీగా ఉంది. ఇంత కాంట్రాడిక్టరీ బిల్ మంత్రి గారు ఎలా పెడతారు? బిల్ ఆరిజన్ లో ఏమి చెప్పారంటే 87 యాక్ట్ క్రింద ... it says that " every person engaged in any profession, trade and employment serve the liability for tax. " Sir, the State level co-operative societies, spinning mills, district level and mandal level societies, have been covered under Section-17 of the First Schedule of the said act. అన్నీ కవర్ అయ్యాయి. Again, it was stated that the Director General, Vigilance and Enforcement, in his report had stated that the staff working in primary agricultural societies, milk producers co-operative societies are not covered under the purview of the Professional Tax. Sir, మంత్రి గారు ఏమి చెబుతున్నారు – ఇక్కడ ఉన్న స్టాఫ్ ఆల్‌రెడీ షెడ్యూల్‌లో కవర్ అయ్యారు క్రింది సొసైటీస్‌ను తీసుకు వస్తున్నాము అన్నప్పుడు మీరు ఇచ్చిన స్టేట్‌మెంట్ అండ్ ఆబ్జెక్ట్స్‌లో ఇంత కాంట్రాడిక్టరీగా ఎట్లా పెడతారు?

(అంతరాయం)

అధికారులు ఇంత కాంట్రాడిక్టరీగా ఎట్లా పెడతారు? విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ రిపోర్టు ప్రకారం స్టాఫ్ రారు అంటే మంత్రి గారు స్టేట్‌మెంట్‌లో ఎంప్లాయీస్ ఆల్‌రెడీ కవర్ ఇందులో కవర్ అయ్యారని సొసైటీలను మాత్రమే తీసుకు వస్తున్నాము అంటే ఇందులో పరమార్థం ఏమిటో చెప్పాలి.

శ్రీ కొణతాల రామకృష్ణ:- షెడ్యూల్ 1 లో ఉన్న ప్రకారం నేను ఇక్కడ చదివాను. ఎవరికి ఎంత జీతాలు వస్తే ఎంత ప్రొఫెషనల్ ట్యాక్స్ కట్టాలి అన్నది స్పష్టంగా ఉంది. అందులో ఏ మాత్రం డీవియేషన్ లేదు. డైరెక్టర్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్ట్‌లో ఏమి చెప్పారంటే విలేజ్ లెవల్లో ఉన్న కో ఆపరేటివ్ సొసైటీస్ మీద స్పెసిఫిక్‌గా మెన్షన్ లేదు. అదర్ రెసిడ్యుయల్ ఐటెమ్స్ ఉంటే రు.750 లు కట్టాలి. అందువల్ల స్పెసిఫిక్‌గా మన్షెన్ చేయాలని ఈ పరిధిలోకి తీసుకురావాలని స్పెసిఫిక్‌గా రు.750 లు అన్నారు. వారు ఇచ్చిన సజెషన్స్ ప్రకారం ఇది స్పెషల్ మెన్షన్ తీసుకురావడం కొత్త ఎంట్రీ ఈ బిల్లు ద్వారా ప్రవేశ పెట్టారు. మన రాష్ట్రంలో ఎక్కడైనా సరే ఈ సాలరీస్ ఏవైతే ఉన్నాయో షెడ్యూల్ 1 ప్రకారం ఈ సాలరీస్ ఉన్న వారికి అంతకు మించి వర్తించదు. కాబట్టి కొత్తగా మెన్షన్ చేయలేదు.

శ్రీ డి. నరేంద్ర కుమార్:- సర్,

మిస్టర్ స్పీకర్:– మినిస్టర్ గారు ఆల్‌రెడీ క్లారిఫై చేశారు.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– అధ్యక్షా, ఈ బిల్లు రాసే అధికారులైనా గందరగోళానికి గురయ్యి రాసి ఉండాలి. మంత్రి గారు చూసుకోకుండా అయినా ప్రవేశపెట్టి ఉండాలి. లేదా ఉద్దేశ్యపూర్వకంగా సభను గందరగోళం చేసే ఉద్దేశ్యం అయినా ఉండి ఉండాలి. ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్ట్స్ మీరు ఒకసారి చూడండి. ఇంగ్లీషు కాకపోతే తెలుగు ఒకసారిచూడండి. స్టాఫ్ కవర్ కావడం లేదు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు రాశారు కాబట్టి బిల్లు ప్రవేశపెడుతున్నాము అన్నారు. కానీ మంత్రి గారు స్టాఫ్‌కి సంబంధం లేదు ఆల్‌రెడీ కవర్డ్ అన్నారు. ఆల్‌రెడీ కవర్డ్ అంటే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు ఆ విషయాలను ఎందుకు పెట్టారు? ఇచ్చిన బిల్లు నాలుగు పేజీలే ఉంది. పెద్ద బిల్లు కాదు. ఈ నాలుగు పేజీల బిల్లులో ఎందుకు ఇంత గందరగోళం ఉంది? బిల్లు ఇప్పుడు మంత్రి గారు చెప్పిన ప్రకారంగా అయినా స్టాఫ్ అండ్ సొసైటీస్ అని అనుకున్నా స్టాఫ్ కాదుసొసైటీస్ మీద వేస్తున్నారు. ఆల్‌రెడీ మీరు ఉన్నటువంటి సొసైటీలలో 17 లో 1, 2, 3, 4 ఆల్‌రెడీ కవర్డ్. 5 వది ఇన్‌క్లూడ్ చేస్తున్నాము అంటున్నారు. ఫస్ట్ లెవల్ సొసైటీస్ అయిపోయాయి. రెండు – కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్, రైస్ మిల్స్, బ్యాంక్స్ , సూపర్ బజార్స్ అయ్యాయి. మూడు – డిస్ట్రిక్ట్ లెవల్ సొసైటీ, నాలుగు– ఎనీ అదర్ సొసైటీస్ ఉన్నాయి. అయిదు – ప్రైమరీ అగ్రికల్చర్ సొసైటీస్ అంటూ ప్రైమరీ అగ్రికల్చర్ సొసైటీస్‌ను చేస్తున్నారు. ఇవి గ్రామీణ ప్రాంతాలలో ఉంటుంది. మిల్క్ సొసైటీస్ కావచ్చు. అగ్రికల్చర్ సొసైటీస్ కావచ్చు. గ్రామీణ ప్రాంతాలలో మనం అసలు పన్నులు ఎ.పి.జి.ఎస్.టి కానీ, రైతుల మీద పన్నులు కానీ వద్దు అని చెప్పుకుంటున్నాము. ప్రైమరీ అగ్రికల్చర్ సొసైటీస్ గ్రామీణ ప్రాంతాలలో రైతాంగానికి ఉపయోగపడే ఏజెన్సీస్.
సా.5.40

ఈ పి.ఏ.సి.ఎస్.ల మీద మీరు పన్ను వేయడం అంటే పరోక్షంగా రైతుల మీద పన్ను వేయడమే. మరి రైతుబంధు అని, రైతుల గురించే ఈ ప్రభుత్వం ఉందని చెప్పుకుంటున్న మీరు ఈ విధంగా పన్ను పరిధిలోకి గ్రామస్థాయి సొసైటీలను తీసుకునిరావడం భావ్యం కాదు. కాబట్టి గ్రామ స్థాయి సొసైటీలకు మీరు ఎంగ్జంప్షన్ ఇవ్వండి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు మిమ్మల్ని కేవలం క్లారిఫికేషనే అడిగారు. దానికి మీరు Villages are exempted from the Tax అని క్లారిఫికేషన్ ఇచ్చేయండి. దానికి ఈ బిల్లును తీసుకుని రావడం ఎందుకు? కాబట్టి ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవడం మంచిది. ఈ బిల్లు ద్వారా సంవత్సరానికి రూ.150 లు వసూలు చేస్తామంటున్నారు. వాస్తవానికి మీరు అందులో ఎంత వసూలు చేయగల్గుతారు? అనవసరంగా గవర్నమెంట్ బదనామ్ అవుతుంది తప్ప పెద్దగా ఒరిగేదేమి ఉండదు. కాబట్టి ఈ అమెండ్‌మెంట్ బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా కోరుతూ, ఈ బిల్లును వ్యతిరేకిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, ఈ ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తున్నదని, రైతుల సంక్షేమం కొరకే పనిచేస్తున్నామని రోశయ్యగారు ఎన్నికలకు ముందు, ఎన్నికల తరువాత కూడా చెపుతూ వస్తున్నారు. వ్యాట్ పరిధి నుండి 47 అంశాల వరకు మీరు మినహాయింపు ఇచ్చారు. దానికి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అయితే జి.సి.సి. ఉత్పత్తులకు కూడా మినహాయింపు ఇవ్వాలని కూడా మేము కోరాము. అది ఒక పక్క పెండింగులో ఉండగానే, వ్యవసాయ సహకార పరపతి సంఘాలను మరోపక్క ప్రొఫెషనల్ ట్యాక్స్ పరిధిలోకి తీసుకొని రావడం బాగోలేదు. ఇవన్నీ కూడా వ్యవసాయంతో ముడివేసుకుని ఉన్నవే. రైతాంగానికి సంబంధించినవే. వారిని కూడా ఇప్పుడు ప్రొఫెషనల్ ట్యాక్స్ పరిధిలోకి తీసుకుని రావడం వల్ల ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వస్తుందని నేను అనుకోవడం లేదు. కాబట్టి ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటూ, ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట): అధ్యక్షా, గౌరవ వాణిజ్యపన్నుల శాఖ మంత్రి రామకృష్ణగారిని నేను ప్రత్యేకంగా అభిమానించే వ్యక్తిని. అలాంటి వ్యక్తి ఈ రోజు గ్రామీణ స్థాయిలో ఇప్పటికే బలహీనపడి, దివాళా తీసే పరిస్థితిలో ఉన్న

పాలఉత్పత్తిదార్ల సహకార సంఘాల్ని, వ్యవసాయ పరపతి సంఘాల్ని ప్రొఫెషనల్ ట్యాక్స్ పరిధిలోకి తీసుకుని వచ్చి, వాటి మీద మరింత భారం మోపడం సరైంది కాదు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ కింద రూ.1200 కోట్లు మాఫీ చేసిన తరుణంలో గ్రామ స్థాయి సహకార సంఘాల మీద భారం మోపడం సరైంది కాదు. మంత్రిగారికి చెడ్డపేరు వస్తుంది. దయచేసి ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని రిక్వెస్టు చేస్తూ, టిఆర్ఎస్ పార్టీయొక్క వైఖరిని స్పష్టం చేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే ఈ బిల్లు వల్ల ప్రభుత్వానికి ఎంత లాభం వస్తుంది? ఏమి ఆశించారు ఈ బిల్లు వల్ల? గ్రామ స్థాయిలో ఇప్పటికే బక్కచిక్కిన సహకార సంఘాల మీద మీ అజమాయిషీ ఎందుకు? ఎందుకు వాటిని వేధిస్తారు? ఈరోజున మహిళా పొదుపు సంఘాలు ఉన్నాయి. వాటిని కూడా ఈ బిల్లు పరిధిలోకి తీసుకుని వస్తారా? మీ వేధింపుల్ని పట్టణాలకే పరిమితం చేయండి. గ్రామ స్థాయిలో బ్యూరోక్రసీ వేధింపులు లేకుండా చేయండి. ఇప్పటికే నష్టాలతో నడుస్తున్న పాల ఉత్పత్తిదార్ల సంఘాలకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేసి, ప్రోత్సహించవలసింది పోయి, వాటిని ఈ బిల్లు ద్వారా మరింత నష్టాల్లోకి తోసేస్తున్నారు. అంతేకాకుండా చేనేత సహకార సంఘాలు కూడా ఉన్నాయి. మన ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే కోఆపరేటివ్ సెక్టార్ దెబ్బతింది. అసలు మన రాష్ట్రంలో కోఆపరేటివ్ మూవ్‌మెంట్ ఉందా? దానిని ప్రభుత్వం ఏమైనా ప్రోత్సహిస్తున్నదా? ప్రక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ చూడండి. అక్కడ ఏ రకంగా కోఆపరేటివ్ సెక్టార్ పనిచేస్తున్నదో చూడండి. 2001 సం.లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు చెప్పిన దాని మీద ఈ బిల్లును ఇక్కడ పెట్టవలసిన అవసరం ఏముంది? ఇప్పుడు లేటెస్టుగా ఆ డిపార్టుమెంట్ చెప్పలేదు. నాలుగు సంవత్సరాల కిందటి రిపోర్టు దుమ్ము దులిపి ఇప్పుడు ప్రవేశపెట్టవలసిన అవసరం ఏముంది? ఈ బిల్లు ద్వారా ప్రభుత్వానికి పెద్దగా లాభం రాదు. ఈ బిల్లు ద్వారా ప్రజలు వేధింపులకు గురి కావడం తప్ప వేరే లాభం లేదు. కాబట్టి ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్.సూర్యప్రకాష్‌రావు (రాజమండ్రి): అధ్యక్షా, బిల్లు నంబరు 38, The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill కు సవరణ తీసుకు వచ్చారు. 1987 లో అప్పుడు ఉన్నటువంటి రాష్ట్ర మండలస్థాయి సహకార సంఘాలు మాత్రమే ప్రొఫెషనల్ ట్యాక్స్ పరిధిలో ఉండేవి. స్టేట్ లెవల్‌ఫ్యాక్టరీలు అయితే రూ.2500, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు అయితే రూ. 2500, జిల్లా, మండల స్థాయిలో అయితే రూ.330, రూ.250 లు వరుసగా కడుతుండేవారు. అయితే గ్రామీణ స్థాయి సహకార సంఘాలు అయితే సంవత్సరానికి రూ. 750 లు కట్టవలసి ఉండేది 1987 సం.లో తీసుకుని వచ్చిన బిల్లు ద్వారా. అయితే ఇది మండల స్థాయి, జిల్లా స్థాయి సహకార సంఘాలు కట్టే దాని కన్నా ఎక్కువగా ఉంది. కాబట్టి దానిని రూ.150 లకు తగ్గిస్తూ, ఈ అమెండ్‌మెంట్ తీసుకుని రావడం జరిగింది. అందుకుగాను మంత్రిగారిని అభినందిస్తున్నాను. పన్ను తగ్గిస్తూ తీసుకుని వచ్చిన ఈ బిల్లును అభినందించవలసింది పోయి, విమర్శించడం సమంజసం కాదు. నరేంద్రకుమార్‌గారికి కూడా తెలుసు వారికి సంగం జాగర్లమూడిలో పాల ఫ్యాక్టరీ ఉంది. వారి ప్రభుత్వ హయాంలోనే 1987లోనే ప్రవేశపెట్టిన ఈ బిల్లును అప్పుడు ఎందుకు వీరు అడ్డుకోలేదు? ఈనాడు గ్రామ స్థాయి రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో గౌ.ముఖ్యమంత్రిగారు 750 రు.ల నుండి 150 రూ.లకు తగ్గించాలని నిర్ణయం తీసుకున్న మేరకు బిల్లును తీసుకుని రావడం జరిగింది. అందుకు సభాముఖంగా వారిని అభినందిస్తున్నాను. ఈ బిల్లును పరిశీలిస్తే వాస్తవానికి సహకార సంఘాలకు ఉపకారమే జరుగుతుంది. కాబట్టి ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, 1987 సంవత్సరంలోనే ప్రొఫెషనల్ ట్యాక్స్ చట్టాన్ని తీసుకుని వస్తూ, దాని పరిధిలోకి వచ్చే కొన్ని క్యాటగిరిలను స్పష్టంగా నిర్దేశించడమయింది. ఆ క్యాటగిరిల్లో లేనటువంటి అంశాలు ఏవైనా ఉంటే, వారు సంవత్సరానికి రూ.750 లు కట్టాలి. Residual list లోకి వచ్చే విలేజ్ లెవల్‌లో ఉన్న సొసైటీలు ప్రొఫెషనల్ ట్యాక్స్ కింద రూ.750 లు కట్టవలసి వస్తుంది. అయితే ఇప్పటి వరకు ఆ సంఘాలు ట్యాక్స్ కట్టడం లేదు. డిమాండ్ అయితే ఇస్తున్నారు కాని వారు

కట్టడం లేదు. ఎందుకంటే మండల స్థాయి , జిల్లా స్థాయి సంఘాలు కట్టే ట్యాక్స్ కంటే గ్రామ స్థాయి సహకార సంఘాలు కట్టే ట్యాక్స్ ఎక్కువగా ఉన్నందు వల్ల వారు కట్టడం లేదు. అది పెండింగులో ఉంది. అయితే డైరక్టర్ జనరల్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారి అబ్జర్వేషన్ ప్రకారం గ్రామీణ స్థాయి సహకార సంఘాలను కూడా దీని పరిధిలోకి తీసుకుని రావాలని చెప్పడం జరిగింది. అయితే మండల స్థాయి సంఘాల కంటే గ్రామ స్థాయి సహకార సంఘాల్ని ఎక్కువ పన్ను కట్టమని అడగడం ప్రాక్టికల్‌గా అసమంజసమని ప్రభుత్వం భావించి దానిని తగ్గిస్తూ ఈ అమెండ్‌మెంట్ బిల్లు తీసుకుని రావడం జరిగింది. అది కూడా సంవత్సరానికి కేవలం రూ.150 లు మాత్రమే. అంటే నెలకు సుమారు 12 రు.లు ఎంతో అవుతుంది. ఇది కేవలం సొసైటీలకు సంబంధించినదే. ఈ రకమైన అమెండ్‌మెంట్ తీసుకుని రాకపోతే పాత చట్ట ప్రకారం వారి దగ్గర నుండి రూ.750 వసూలు చేయాలి. అయితే సభ్యులు మాట్లాడిన దానిని బట్టి చూస్తే, రూ.750 లు తప్పనిసరిగా వసూలు చేయాలనే ఆలోచనతో ఉన్నారేమో నాకు తెలియదు. అది మాత్రం సమంజసం కాదు.

సా.5.50

రూ.150 చేయాల్సిన అవసరం ఉంది. తప్పనిసరిగా కన్‌ఫ్యూజన్‌ను క్లియర్ చేసుకోవలసిందిగా, ఎమెండుమెంటును ఆమోదించవలసిందిగా సభ్యులను కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, మేము ఒకటే స్పష్టం చేస్తున్నాము. అసలు Statement of Objects and Reasons లోనే కాంట్రడిక్షన్ ఉంది. బిల్లులో ఉన్న మాటలలో, మంత్రి గారి మాటలలో కాంట్రడిక్షను ఉంది. వాళ్లు చెప్పేది, ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీస్, మిల్క్ ప్రొడ్యూసర్స్ కోఆపరేటివ్ సొసైటీస్ మేము డిమాండు ఇస్తే రూ.750 కట్టాలి, ఇంతకాలం కట్టలేదు అన్నారు. ఇన్నాళ్లూ కట్టలేదు. మమ్మల్ని కట్టించుకోమంటున్నారు అంటున్నారు. ఇన్నేళ్ల నించి కట్టించుకోనిది, ఈవేళ మినిస్టరు గారికి ఎందుకు వచ్చింది ఆలోచన? ఎందుకు ఆయన మనసులో వచ్చిందో చెప్పాలి. ఈవేళ మంత్రి గారు చెబుతున్నారు, రూ.150 ఎక్కువ కాదు, నెలకి రూ.12 మాత్రమే వస్తుంది అని. అధ్యక్షా, ప్రైమరీ అగ్రికల్చర్ సొసైటీలు, కోఆపరేటివ్ సొసైటీస్ నుంచి నెలకి రూ.12 వస్తున్నపుడు ఆ రూ.12 కోసం గవర్నమెంటు ఎందుకు ఆరాటపడుతోంది? రూ.12 నెలకి అంటే సంవత్సరానికి రూ.150 అని మంత్రి గారు చెబుతున్నారు. ఆ రూ.150 కోసం ఈ సొసైటీలను ఈ పరిధిలోనికి తెచ్చి ఇబ్బంది పెట్టాలా? దానికోసం ఈ యంత్రాంగాన్ని ఇబ్బంది పెట్టడమే తప్ప, మంత్రి గారు ఏం చెబుతున్నారు? ఇంతకు ముందు మేము వసూలు చేస్తే రూ.750 అంటున్నారు. అసలు ఎందుకు వసూలు చేయాలి? ఇన్నేళ్లూ వసూలు చేయంది ఇప్పుడు ఎందుకు? ఈ రూ.150 కోసం గొప్పగా చెబుతున్నారు. ఇంత కాంట్రడిక్టరీగా ఉంది కాబట్టి మంత్రి గారు ఇది చిన్న మొత్తం అని చెప్పారు. ఇందాకా బిల్లులో చెబుతూ రూ.7,800, లేక రూ. 7,900 కోట్లు గవర్నమెంటుకి వస్తుందని చెప్పారు. అగ్రికల్చర్ సొసైటీల నుంచి వచ్చేది నామమాత్రమే. దీని కోసం ప్రభుత్వానికి ఎందుకింత ఆరాటం? కాబట్టి దయచేసి, ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ (మేడ్చల్): స్పీకర్ సర్, ఈ బిల్లును ఒకసారి చూస్తే, మంత్రి గారు ఇక్కడ చెబుతున్నది ఒక పద్ధతిలో ఉంది. బిల్లు ఉద్దేశ్యం ఇంకోలా ఉంది. వారైనా కన్‌ఫ్యూజ్ అయి ఉండాలి, లేకపోతే మమ్మల్ని అయినా కన్‌ఫ్యూజన్‌లో పెట్టి ఉండాలి. క్లియర్‌గా చెబుతున్నాను.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

చదువుకోవయ్యా బిల్లును. నాకు ఎక్స్‌ప్లెయిన్ చేస్తే కూర్చుంటాను. మీరు ప్రాపర్‌గా హోం వర్కు చెయ్యరు. చదవరు. ఏం బిల్లు పెడుతున్నారో మీకు తెలియదు. I am telling it very seriously. ఇంగ్లీషులో పొరబాటు ఉంటే ఉండవచ్చునని తెలుగులో కూడా చూశాను. క్లియర్‌గా తెలుగులో ఉంది. నిఘా మరియు అమలు శాఖ డైరెక్టరు జనరల్ తేది 29-9-2001న తన నివేదిక

114లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, పాల ఉత్పత్తిదారులు మరియు సహకార సంఘాలలో పని చేయిస్తున్న సిబ్బంది వృత్తి పన్ను పరిధిలోకి రావడం లేదని పేర్కొంటూ వృత్తి సంఘాల పరిధిలోనికి పై సంఘాలను తేవడానికి ఇది ప్రపోజ్ చేస్తున్నామని బిల్లులో స్పష్టంగా ఇంగ్లీషులో, తెలుగులో చెప్పారు. ఇక్కడ వీరు చెప్పేది కోఆపరేటివ్ సొసైటీస్ గతంలో మండల లెవెల్‌లో, గ్రామ స్థాయిలో ఉన్నటువంటి డిస్పారిటీని తగ్గించడానికి చేస్తున్నామని మంత్రి గారు చెబుతున్నారు. మంత్రి గారు చెప్పింది రికార్డు వెర్షన్‌కి వెడుతోంది. కనుక అంత స్పష్టంగా డిస్‌పారిటీని తగ్గించడానికి రూ.750 కాదు రూ.150 మాత్రమే కలెక్టు చేయాలనే ఉద్దేశ్యం చెబుతున్నారు, let him bring an Official Amendment for that.

రెం డవది, సొసైటీస్ అంటూ స్పెసిఫిక్‌గా అక్కడ ఏం చెబుతున్నారంటే, పాల ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సంఘాలు కాకుండా సహకార సంఘాలు అన్నింటినీ గ్రామ స్థాయిలో ఉన్న సహకార సంఘాలన్నింటినీ క్లియర్‌కట్‌గా ఎమెండుమెంటులో తెస్తున్నారు. క్లాజ్ 5 ఇంట్రడ్యూస్ చేస్తున్నారు. గ్రామ స్థాయి సొసైటీస్ అన్నారు. విలేజ్ లెవెల్ సొసైటీలు అంటే వీవర్సు సొసైటీలు, టేపర్సు సొసైటీలు, పరపతి సంఘాలు, మహిళా సంఘాలు అన్నీ ఉంటాయి. These are all covered under Village Societies. కాదంటారా మంత్రి గారిని చెప్పమనండి. లేదంటే తొలగించమనండి. దయచేసి, వారు కన్‌ఫ్యూజ్ కాకుండా, హౌసును కన్‌ఫ్యూజ్ చేయకుండా చేయమనండి. ఒకవేళ మీ ఇంటెన్షన్ ప్రొఫెషనల్ టాక్సు మీరు అన్నింటిలో తగ్గించి ఉంటే ఫైనాన్స్ స్టేట్‌మెంట్ ఇవ్వండి. అది కూడా పెట్టలేదు. రూ.150 నేను తగ్గించాలనుకుంటున్నాను అంటే ప్రొఫెషనల్ టాక్సులో డిస్పారిటీలను తగ్గించడానికి చట్టం అంటే, let him bring an amendment.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశపెట్టిన బిల్లుకు సంబంధించి కన్‌ఫ్యూజన్ ఇందులో పేర్కొన బడింది. 38వ బిల్లుకు సంబంధించి 5వ పేజీలో గ్రామస్థాయి సంఘాలు సంవత్సరానికి రూ.150 అన్నారు. 6వ పేజీలో నిఘా మరియు అమలు శాఖ డైరెక్టర్ జనరల్ 29-9-2001 నాడు తన నివేదికను అనుసరించి ప్రాథమిక సహకార సంఘాలకు సంబంధించి మిల్క్ సొసైటీలు, ఇంకా గ్రామీణ సంఘాలకు సంబంధించి వర్తించడానికి అవకాశం ఉంది. సంఘానికి కేవలం ఈ రూ.150 మాత్రమే కలెక్టు చేస్తారా? లేకపోతే ప్రొఫెషనల్ టాక్సును సిబ్బంది పైన సహకార సంఘాలను వృత్తిపన్ను పరిధిలోకి తేవాలని పేర్కొంటూ, వృత్తి పన్ను పరిధిలోకి పై సంఘాలను కూడా అభ్యర్థించారంటే సంఘానికి రూ.150 అని కాదు. మొత్తం గ్రామంలో ఉన్న అందరి మీద ఈ వృత్తి పన్ను విధించే అవకాశం కనిపిస్తోంది. అందువల్ల ఇది ఎట్లా ఉందంటే, ఒక్కొక్క మిల్క్ సొసైటీలో టెస్టింగ్ చేసే వ్యక్తి, లెక్కలు వేసే వ్యక్తి రైతులే ఉంటారు. వారు రూ.800, రూ.1500 తెచ్చుకునే రైతులే. ఈ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వం అన్నపుడు ఇలాంటి పద్ధతులలో టాక్సులు వేసే పద్ధతి మానుకుంటే బాగుంటుందని, ఈ బిల్లును వాపసు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : అధ్యక్షా, ఇది మరింత కన్‌ఫ్యూజన్‌గా ఉంది. క్లారిటీ లేదని అడుగుతున్నాము. రూ.750 నుంచి రూ.150కి తగ్గిస్తున్నామని ఘనకార్యంగా మంత్రి గారు చెబుతున్నారు. మాకు ఇది భూతద్దంలో పెట్టి చూసినా కనబడటం లేదు. 5వ అంశం ఇన్‌క్లూడ్ చేశామంటున్నారు. రెండవ అంశంలో చెబుతున్నారు. In the First Schedule of the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments Act, 1987, in item 17, after sub-item (iv) and the entries relating thereto shall be added namely, -- Village Level Societies Rs.150/- per annum". అసలింతవరకూ షెడ్యూలు లేనే లేదు. రూ.750 కలెక్టు చేసేది రూ.150 అంటున్నారు. ఇంతకు ముందు మీరిచ్చిన 1,2,3,4 చదివేను. దానిలో విలేజ్ లెవెల్ సొసైటీలు ఎక్కడా లేవు. ఇప్పుడు కొత్తగా టాక్సు పరిధిలోకి విలేజ్ లెవెల్ సొసైటీలను తెస్తున్నారు. ఇది అన్యాయమని చెబుతున్నాను. సొసైటీ వారికి పన్నా లేక సొసైటీలో సిబ్బందికి పన్నా? కన్‌ఫ్యూజన్ ఎందుకంటే, డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు వాళ్లు స్టాఫ్ అంటున్నారు. మరి సొసైటీకి పన్ను ఉంటుందా? వారికి కూడా పడుతుందా? క్లారిఫై చెయ్యాలి. రూ.750 నుంచి రూ.150 లకు తగ్గిస్తున్నామని చెప్పడం అవాస్తవం. కొత్తగా గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక సంఘాల మీద పన్ను వేస్తున్నారు. సొసైటీల మాట మీరు చెప్పేక ఇది కేవలం అగ్రికల్చర్ వరకే ఉండదు.

మిల్క్ వరకే ఉండదు. రేపు సెల్ఫ్‌హెల్ప్ గ్రూపుల మీద కూడా పెడతారు. దయచేసి, ఫార్ రీచింగ్ సెక్షన్సు ఉన్నాయి, ఎమౌంటు చిన్నది అనవచ్చు. మీ ఉద్దేశ్యాలు మాత్రం జనంలో అపార్థాలకు దారి తీస్తాయి. కాబట్టి దీనిని ఉపసంహరించుకోండి.

శ్రీ కె. లింగయ్య (నేరెళ్ల) : అధ్యక్షా, బిల్లు పెట్టడంలో ప్రభుత్వ ఉద్దేశ్యం సహకార సంఘాలను దృష్టిలో పెట్టుకున్నారా లేదా? ఒకసారి మంత్రి గారు ఆలోచించాలి. ఎందుకంటే క్లియర్‌గా ఇందులో సహకార సంఘాలలో పని చేస్తున్న సిబ్బందిని వృత్తిపన్ను పరిధిలోనికి అని పేర్కొంటూ వృత్తి పన్ను పరిధిలోకి పై సంఘాలను కూడా తీసుకురావాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అంటే ఈ సంఘాలలో ఒక్క మిల్క్ కాకుండా మ్యూచువల్ ఎయిడెడ్ సొసైటీలు మాత్రమే కాదు, బట్టలు ఉతికే చాకలి వారికి సంఘం ఉంటుంది, గొల్లవారికి గొర్రెల కాపర్ల సంఘం ఉంటుంది. గౌడ్లకు టాడీ టాపర్సు సంఘం ఉంటుంది.

సా.6.00

వడ్డెర లేబర్ కంట్రాక్టర్లు, ఎస్‌సి, ఎస్‌టిలకు సంఘాలు ఉన్నాయి . ఇటువంటి సంఘాలు పన్ను కట్టే పరిస్థితి లో ఆ సహకార సంఘాలు లేవని మీద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను . దీనిని విరమించుకోవాలని కోరుతున్నాను .

శ్రీ జి . కిషన్ రెడ్డిః అధ్యక్షా, ఇది చాలా చిన్న ఎమెండ్‌మెంట్ .కానీ కన్‌ఫ్యూజన్ ఉండవద్దు . ఇంతకుముందే చెప్పాను . అధికారులు మీకు చెప్పిన ఆలోచనపై దానిని అధ్యయనం చేసి మీరు బ్రీఫింగ్ తీసుకున రావాలి . అలాగే ట్యాపర్స్ సంఘాలు, పాల ఉత్పత్తి సంఘాలు, ప్రాథమిక చేనేత సఘాలు , సహకార సంఘాలు వీరిని ఈ పరిధిలోకి తీసుకునిపోయి ఎందుకు వేధిస్తున్నారు ? ప్రభుత్వం దీనిని ఉపసంహరించుకోవాలి . అక్కడ రు 750 లు వేసేదానిని రు.. 150 కు తగ్గిస్తున్నాము అంటే ఆ విధంగా ఎమెండ్‌మెంట్ పెట్టండి . మీరు ఇచ్చిన ఎమెండ్‌మెంట్‌లో అది లేదు . లేకపోతే మీరు చెప్పే బిల్ పేరు, మాకు సర్క్యులేట్ చేసిన కాపీ పేరు అయినా ఉండి ఉండాలి .

శ్రీ సిహెచ్ . రాజేశ్వరరావు (సిరిసిల్ల) ః స్పీకర్ సర్, పాయింటాఫ్ ఆర్డర్ . మన నిబంధన పరంగా, రాజ్యాంగ పరంగా కూడా ఏ శాసనాన్ని చేయబోతున్నాము, లేక సవరించబోతున్నాము అనేదానిపై స్పష్టమైన ఉద్దేశ్యాలను మీరు ఇక్కడ పొందుపరచి మాకు అందించవలసి ఉంది . ఇందులో స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్‌జెక్ట్స్ అండ్ రీజన్స్ అని క్లియర్‌గా ఇచ్చారు . ఈ బిల్ ఉద్దేశ్యం ఒరిజినల్ బిల్ మంత్రిగారు సర్క్యులేట్ చేసినా బాగుండేది . మొదటి పేరాలో The State Level Cooperative Sector in terms of the provisions of sub-section (2) of Section 4 of the A.P.Tax on Professions, Trades, Callings and Employments Act, 1987, "every person engaged in any profession, trade, calling or employment in the State shall be liable to pay a tax,". The State Level Co-operative Societies, Co-operative Sugar Factories, Spinning Mills, Banks, District Level Co-operative Societies and Mandal Level Co-operative Societies are liable to pay tax under item 17 of the first Schedule appended to the said Act.

అంటే ఈ సొసైటీలలో పనిచేస్తే పర్సన్స్, ఎంప్లాయీస్ జీతభత్యాలు గ్రేడేషన్ బట్టి వారికి ట్యాక్సెస్ పెట్టాలని ఆ వివరాలు ఉన్నాయి . అలాగే రెండవ పేరాలో The Director General, Vigilance and Enforcement in his report No.114, dated 28-9-2001 have stated that the staff working in the Primary Agricultural Co-operative Societies, Milk producers and Co-operative Societies are not covered under the purview of profession tax, and requested the Government to bring the above societies under the purview of the profession tax. ప్రొఫెషల్ ట్యాక్సెస్ పరిధిలోకి గ్రామస్థాయిలో ఉండే కోపరేటివ్ సొసైటీలు పనిచేస్తున్నవి స్పెసిఫిక్‌గా కవర్ కావడంలేదు . కవర్ కావాలంటే సొసైటీ పెట్టాలని ఎయిమ్స్ అండ్ ఆబ్జక్ట్స్‌తో ఉంది . ఇది పరస్పర విరుద్ధంగా ఉంది . వారి ఉద్దేశ్యానికి, ఎయమ్స్ అండ్ ఆబ్‌జెక్ట్స్‌కు పొంతన కనిపించడంలేదు మేం శాసనసభ్యులం అంతా కూడా దీనిని పాయింట్‌గా లేవదీసి సరిచేయండి , ఎయిమ్స్ అండ్ ఆబ్‌జెక్ట్స్ మార్చండి అని కోరుతున్నాము . లేకపోతే పొరబాటు అవుతుంది .

శ్రీ కొణతాల రామకృష్ణ: అధ్యక్షా, రాజేశ్వర రావుగారు పెద్దలు, వారి సర్వీస్ అంత వయసు మాకు లేదు. వారు కూడా ఇందులో సహచర లెజిస్లేటర్స్ వలన మిస్‌లీడ్ కాబడ్డారు. స్పష్టంగా ఇది 1987 లో వచ్చిన చట్టం. వరికి సొసైటీల మీద విపరీతమైన ప్రేమ, అభిమానం ఉంటే. మండల్ లెవెల్ సొసైటీలకు ఎందుకు ట్యాక్స్ వేశారు? జిల్లా లెవెల్లో ఎందుకు వేశారు అన్నారు. వాస్తవానికి చట్టంలో ఉంది చదివి వినిపిస్తాను. షెడ్యూల్ 1 లో ఏ క్యాటగిరికి ఎంత ట్యాక్స్ వేయాలి అనేది తెలియజేస్తూ, ప్రొఫెషనల్ ట్యాక్స్ చట్టంలో షెడ్యూలు 1 క్లాజ్ 21 లో ఎమెండ్‌మెంట్ చూస్తే ఏ కన్‌ఫ్యూజన్ వచ్చి ఉండేది కాదు. చూడకుండా, హోం వర్క్ చేయకుండా మాట్లాడడం వలన ఈ ఇబ్బంది వచ్చింది. షెడ్యూలు 1, క్లాజ్ 21 లో ఈ విధంగా ఇందులో కవర్ కాని ఫైండింగ్స్ ఉంది. అది చదవి వినిపిస్తాను. ప్రొఫెషనల్ ట్యాక్సెస్ యాక్ట్‌లో ఉంది. Persons other than those mentioned in any of the preceding entries who are engaged in any profession, trade, callings or employment, they will be liable to pay Rs.750/- per annum. I will also read the definition of a 'person'. 'Person' means any person who is engaged in any profession, trade, callings or employment in the State of Andhra Pradesh and includes a Hindu undivided family, firm, company, corporation or other than the Corporate Body, any society. I repeat .... any society, club or association so engaged but does not include any person who earns wages on a casual basis. ఎక్స్‌ప్లనేషన్ కూడా చదువుతాను . Every branch of a firm, company, corporation or other than the corporate body, any society, I repeat ... any society, club or association shall be deemed to be a person. This is what the Act says. ఇక్కడ కూడా రెండవ పేరా చదివారు . These are the findings of the Director General, Vigilance and Enforcement, not the findings of the Government, nor the Bill's findings. The Director General, Vigilance and Enforcement in his report No. 114, dated 28-9-2001 have stated that the staff working in the primary agricultural Co-operative Societies, Milk producers and Co-operative Societies are not covered under the purview of profession tax, and requested the Government to bring the above societies under the purview of the profession Tax. మేము కోపరేటివ్‌గా తేవాలని, స్పెసిఫిక్‌గా కోపరేటివ్స్ in విలేజ్ లెవెల్ అని చెప్పాము తప్ప వేరే ఏమీ చెప్పలేదు. ఇందులో కన్‌ఫ్యూజన్‌కు ఏ మాత్రం అవకాశం లేదు. 87లో చేసిన చట్టం. ఈ చట్టం ద్వారా వారికి న్యాయం జరుగుతుందో లేక అన్యాయం జరుగుతుందో మీరే చెప్పాలి.

సా.6.10

ఇంకొక విషయం ఏమిటంటే, ఈ ప్రొఫెషనల్ టాక్స్ గవర్నమెంట్‌కు వచ్చే ఆదాయం కాదు. ఇది స్థానిక సంస్థలకు వెళ్లే ఆదాయం తప్ప గవర్నమెంట్ ఎక్స్‌చెకర్‌కు కలిసేది కాదు. దీసీజ్ ఫర్ యువర్ ఇన్‌ఫర్మేషన్. I request the Members to pass the Bill.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: స్టిల్ ఐ యాం రిపీటింగ్ టోటల్‌గా దీనిని కన్‌ఫ్యూజ్‌గా తయారు చేసారు. ఒకవేళ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఫైండింగ్స్‌కూ ఈ బిల్లుకూ సంబంధం లేదనుకుంటే, మినిస్టర్ గారు ఆ రిపోర్ట్‌ను గురించి ఇందులో మెన్షన్ చేయవలసిన అవసరం ఏముంది ? ఆబ్జెక్టివ్స్‌లో క్లియర్‌కట్‌గా వ్రాసారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఫైండింగ్స్ తరువాత, కోపరేటివ్ సొసైటీలలో పని చేస్తున్న సిబ్బందిని దీని పరిధిలోకి తీసుకురావలసిన అవసరం వుందని చెప్పారు, కనుక ఈ బిల్లు తెస్తున్నామని స్పష్టంగా చెప్పి, మంత్రిగారు ఆ విధంగా మాట్లాడడం ఎంతవరకూ సమంజసం ? ఎందుకు ఆబ్జెక్టివ్స్‌లో మీరు ఆ విషయాన్ని మెన్షన్ చేసారు ? విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఇచ్చే రిపోర్ట్‌ను మీరు ప్రతి బిల్లులోనూ మెన్షన్ చేస్తున్నారా ? మరి ఈ ఫైండింగ్స్ ఇక్కడ మెన్షన్ చేయవలసిన అవసరం ఏమొచ్చింది ?

మీ ఇంటెన్షన్ ఇందులో క్లియర్‌కట్‌గా చెప్పారు. విలేజ్‌లో వుండే అన్ని సొసైటీలనూ దీని పరిధిలోకి తీసుకురావాలని మీరు స్పష్టంగా మెన్షన్ చేసి, ఇక్కడకు వచ్చేసరికి ఆ రిపోర్టుకూ ఈ బిల్లుకూ సంబంధం లేదంటే మీరు ఎందుకు తెచ్చారు ? దీనిని తొలగించి ఆ తరువాత ఈ బిల్లును ప్రవేశపెట్టండి. మీరు ఎందుకు తొందర పడుతున్నారు ? మీరు పెట్టిన బిల్స్ అన్నిటినీ పాస్ చేస్తూనే వున్నాము కదా. ఎందుకు ఈ కన్‌ఫ్యూజ్డ్ బిల్‌ను తేవడానికి మంత్రిగారు ప్రయత్నిస్తున్నారో చెప్పాలి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, తమరి ద్వారా మంత్రి గారిని కోరేది, ఒకసారి బిల్ నెం.37ను చూడమనండి. రు.5 లక్షల టర్నోవర్ వరకూ ఎగ్జెంప్షన్ ఇచ్చాము. ఇక్కడ మేము కన్‌ఫ్యూజ్ కాలేదు. మంత్రి గారు ఇచ్చిన బిల్లులో, తెలుగు వెర్షన్‌లో కన్‌ఫ్యూజన్ వుందో, తెలుగు మాకు రాకో నాకు అర్థం కావడం లేదు. ఒక్క హాఫ్ మినిట్ మీ దృష్టికి తీసుకువస్తాను.

" 17వ అంశం క్రింద జాతీయ స్థాయి సహకార సంఘాలు, సహకార, చక్కెర ఫాక్టరీలు, నూలు మిల్లులు, జిల్లా స్థాయి సహకార సంఘాలు మరియు మండల స్థాయి సహకార సంఘాలు పన్ను చెల్లించాల్సి వుంది. " దాని క్రిందనే " నిఘా మరియు అమలు శాఖ డైరక్టర్ జనరల్ తన నివేదిక నెం .114 లో ప్రాధమిక సహకార సంఘాలు, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలలో పని చేస్తున్న సిబ్బంది వృత్తి పన్ను పరిధిలోకి రావడం లేదని పేర్కొంటూ, వృత్తి పన్ను పరిధిలోకి పై సంఘాలను తీసుకురావాలని ప్రభుత్వాన్ని అర్థించారు " .

ఎక్కడో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ అనే సమస్య మనకు అక్కర లేదు. వుయ్ ఆర్ ది పబ్లిక్ రిప్రజెంటేటివ్స్. We are public representatives. నాయీ బ్రాహ్మణ సంఘాలు, రజక సంఘాలు, గొర్రెల పెంపకం దారుల సంఘాలు – ఇంకా మనం ఈ మధ్యనే పెట్టిన అనేక సంఘాలు వునాయి. వారికి రు.5 లక్షల టర్నోవర్ పైన అయితే వుండదు. మేమేదో మీరు చెప్పేది వ్యతిరేకించాలని కాదు. ఎక్కడా పని దొరకకపోతే కోపరేటివ్ సొసైటీలకు సంబంధించిన అధికారి డబ్బులు వసూలు చేసుకోడానికి పోయి కూర్చుంటాడు. మనకుండే చట్టం ఆ రకంగా ఇబ్బందులు పెట్టడానికి వీలు లేదు. వున్న ఇబ్బందులను తొలగించడానికి మన చట్టాలు ప్రయత్నించాలి. దయచేసి అర్థం చేసుకోమని కోరుతున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, వీటినన్నిటినీ రూల్స్‌లో డిటెయిల్డ్‌గా క్లాసిఫై చేయడం జరుగుతుంది. కాని ఎందువల్ల సభ్యులు అబ్జెక్ట్ చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఇది కొత్తగా తీసుకొస్తున్నది కాదు. ప్రొఫెషనల్ టాక్స్ చట్టం ప్రకారం రు.750 తీసుకోవడానికి అర్హులు. వారు డైరక్టర్ జనరల్ ఇచ్చిన రిపోర్ట్‌ను బేస్ చేసుకుని మాట్లాడుతున్నారు కాని దురదృష్టవశాత్తు, బిల్లును చూసి మాట్లాడడం లేదు. బిల్లును చూసి మాట్లాడితే నేను చాలా సంతోషించే వాడిని దీని వల్ల లోకల్ బాడీస్‌కు బెనిఫిట్ అవుతుంది. రు.150/- అంటే ఎక్కువేమీ కాదు. దయచేసి ఈ బిల్లును ఆమోదించాలని సభ్యులందరినీ తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : సర్, ఒక్క నిమిషం నేను చెప్పేది వినండి.

ఛైర్మన్ : ఐ హావ్ గివెన్ యు యాన్ ఆపర్ట్యునిటీ. మీరు ఇంతకు ముందు అడిగారు కదా, మీకు అవకాశం ఇచ్చాను, మాట్లాడారు. The Minister has answered. What is there?

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : సర్, మంత్రిగారు శాటిస్‌ఫాక్టరీ రిప్లయ్ ఇవ్వలేదు. మరి మీరు బిల్లు పాస్ చేసేస్తే ఎట్లా ? వుయ్ వాంట్ టు ప్రొటెస్ట్.

CHAIRMAN: The confusion is about para (2) only. Para (2) is only mentioned here. The Minister clarified it already thrice. What is the protest you tell me.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ ః సర్, మినిస్టర్‌గారు ఇప్పటికీ కూడా వారు చెప్పేదానికీ, ఈ బిల్లుకూ సంబంధం లేదని, ఆబ్జెక్టివ్స్ తప్పని వారు చెబుతున్నారు. ఆబ్జెక్టివ్స్ కరెక్టని చెప్పమనండి. వారిని సింగిల్ క్వశ్చన్ అడుగుతున్నాను, I do not want to go into further debate. వారు ఆబ్జెక్టివ్స్‌లో క్లియర్‌కట్‌గా ఏమి చెబుతున్నారంటే, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్టు ఇచ్చింది. ఆ రిపోర్టు ప్రకారం విలేజెస్‌లో, సొసైటీలలో పని చేసే సిబ్బంది ఈ యాక్ట్ పర్‌వ్యూలోకి రావడం లేదు కాబట్టి వారిని కూడా ఈ యాక్ట్ పర్‌వ్యూలోకి తీసుకురావాలని ఈ బిల్లును తెస్తున్నామని చెబుతున్నారు. కాని వారు ఇక్కడ చెబుతున్నది, రిపోర్టుతో సంబంధం లేదు, ఆ రిపోర్టు అనవసరం, మేము యాజ్ పర్ యాక్ట్ వెళుతున్నామని చెబుతున్నారు. అందులో ఏది కరెక్టో చెప్పమనండి. ఆబ్జెక్టివ్స్ తప్పనుకుంటే ఆ మాటే చెప్పమనండి. మీరు అనుకున్న యాక్ట్ కరెక్ట్ అనుకుంటే, దాని గురించే చెప్పమనండి.

ఛైర్మన్: యు రిజిస్టర్ యువర్ ప్రొటెస్. Minister garu, do you want to give any clarification?

SRI K. RAMAKRISHNA: There is no need for any clarification. I have nothing to add to what I have already said.

CHAIRMAN: The question is:

> "That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

<u>CLAUSE 2</u>

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

> "That in Clause 2 (v) for "Rs. 150/- per annum" substitute Rs. 50/- per annum"

CHAIRMAN: Motion moved. The question is:

"That in Clause 2 (v) for "Rs. 150/- per annum" substitute Rs. 50/- per annum"

(Pause)

The motion was lost and the amendment was negatived.

CHAIRMAN: The question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

<u>CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE</u>

CHAIRMAN: The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2005 be passed."

(Interruptions)

CHAIRMAN: You have already said your protest Devender Goud garu.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు మూడోసారో, నాల్గవ సారో అసెంబ్లీకి వచ్చారు. He is senior member. బిల్ మీద ప్రొటెస్ట్ తెలుపుతారా ? ఒకవేళ అటువంటి ప్రొవిజన్ వుందేమో దానిని వెరిఫై చేసుకోండి. లేని కొత్త సాంప్రదాయాలు ఎందుకు తెస్తారు ? మీరు బిల్‌ను అపోజ్ చేయవచ్చు. వారు వ్యతిరేకిస్తున్నట్లుగా చెప్పవచ్చు. కాని ప్రొటెస్ట్ చేస్తామని, వాకౌట్ చేస్తామని అంటే ఎట్లా సర్ ?

సా.6.20

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, రోశయ్య గార్ని చెప్పమనండి. బిల్‌ని కంప్లీట్‌గా పాస్ చేసేప్పుడు ఎన్ని సార్లు ప్రొటెస్ట్ తెలియజేయలేదు, ఎన్ని సార్లు వాకౌట్ చేయలేదు. We do not want a party to this Bill. It is totally badly drafted bill. ఈ శాసనసభలో పాస్ చేస్తున్న బిల్లు మంత్రి గారు చెప్పేది ఒక పద్ధతిలో ఉన్నాయి, ఇంట్రొడక్షన్ మరో పద్ధతిలో ఉంది, ఉద్ధేశాలు ఒకటి చెపుతున్నారు. ఉద్ధేశాలన్ని తప్పని మంత్రిగారు చెపుతున్నారు.

SRI KONATALA RAMAKRISHNA: I want to reiterate once again. He is misleading the House. He has to correct himself. మేము ఎప్పుడు కూడా తప్పుగా చెప్పామని చెప్పలేదు.

CHAIRMAN : Let the Minister give clarification.

SRI KONATALA RAMAKRISHNA: Our objectives are correct. They want to make an issue out of no issue. It is very clear. Statement of objectives లో స్పష్టంగా ఉంది. స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జక్టీవ్స్ అంటే ఏమిటి అధ్యక్షా, ఏమి జరిగిందో వివరంగా తెలియజేయడం, డైరెక్టర్ జనరల్ రిపోర్టులో ఆయన ఫైండింగ్స్ ఒక పేరా పెట్టడం జరిగింది. గవర్నమెంట్ ఏమి చేయదలచుకొందో ఒక పేరాలో పెట్టడం జరిగింది. డైరెక్టర్ జనరల్ వ్యూస్ మా వ్యూస్ అన్నది కావు. It is the views of Director General.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, మేము ఈ బిల్ లో చెప్పిన ఉద్ధేశాలు, మినిస్టర్ గారు చెప్పిన వాటికి టోటల్‌గా పొరపాటులో ఇది డ్రాఫ్ట్ చేసినట్లు చెపుతున్నారు. అయినా మొండిగా ఈ బిల్‌ని పాస్ చేయాలని చూస్తున్నారు. స్వీపింగ్‌గా ఒక సబ్ సెక్షన్‌లో పెడుతున్నారు. విలేజ్ లెవల్ సొసైటీలు అన్నారు. మీరు ఒకటో, రెండో సొసైటీలని మెన్షన్ చేయలేదు. అన్ని

వృత్తుల వారు దీంట్లో వస్తారు. వాటర్‌మెన్ సొసైటీలు, గీత కార్మిక సొసైటీలు, గొర్రె కాపరుల సొసైటీలు మహిళా సంఘ సొసైటీలు డ్వాక్రా సొసైటీలు ఉన్నాయి. ప్రతి ఒక్క సొసైటీని ఈ యాక్టు పరిధిలోకి తెస్తున్నారు. ఈ విధంగా తప్పుదారి పట్టించే యాక్టు మెన్షన్ చేసుకొంటూ అసలు విషయం ప్రక్కదారి పట్టిస్తున్నారు. ఎంత చెప్పినా కూడా ప్రభుత్వం బిల్‌ని పాస్ చేసుకోడానికి ప్రయత్నిస్తున్నది. కనీసం మీరు రీ కన్సిడర్ చేసిన తరువాతైనా ప్రవేశపెట్టండని మేము చెపుతున్నా ప్రభుత్వం వినిపించుకోవడం లేదు. దీనికి నిరసన తెలియజేస్తూ కూర్చొంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఈ శాసనము అన్నది ఉపయోగపడాలి. మీరు చేస్తున్న శాసనం గ్రామ స్థాయి సంఘాలు అంటున్నారు. గ్రామ స్థాయిలో బట్టలు ఉతికే వారి సంఘం, గీత కార్మిక సంఘం, గొర్రెలు కాసే వారి సంఘం వంటి పలు రకాలైన సంఘాలు ఉంటాయి. గ్రామ సంఘాల్లో ఉండే సొసైటీలు అంటే అవేమైనా చంద్రమండలంలో ఉంటాయా ఏమి? అధికారులు అందించిన సమాచారంతో మిస్ లీడ్ చేస్తున్నారు. దీని వల్ల ఆ సొసైటీలకు ఖచ్చితంగా ఎఫెక్ట్ అవుతుంది. ఈ శాసనంలో మేము భాగస్వాములం కాదలచుకోలేదు. మా నిరసనను తెలియజేస్తున్నాము. ప్రభుత్వం గ్రామ స్థాయి సంఘాలు అంటే ఇబ్బందులు ఉంటాయి, హెరాస్‌మెంట్ ఉంటుందని చెపితేప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదు. అందుకని మేము నిరసన వ్యక్తం చేస్తున్నాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, ఈ బిల్‌కి సంబంధించి నేను స్పష్టంగా క్లారిఫికేషన్స్ అడిగాను. గ్రామ స్థాయి సంఘాలు సంవత్సరానికి రూ.150 లుచెల్లించాల్సి ఉంది. లక్ష్యాలు, ఉద్దేశ్యాల్లో మొత్తం ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, పాల ఉత్పత్తిదారుల సంఘాలు వంటివి ఈ పరిధిలోకి వస్తున్నాయి. ఇంకా ఎన్నో వృత్తుల సంఘాలు ఇందులో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి ట్యాక్సులంటే తెలియదు. కొత్తగా ఈ బిల్లు ద్వారా ట్యాక్స్ ప్రవేశపెట్టే పరిస్థితి ఉంది. వారు కొంచం గందరగోళం అయ్యే పరిస్థితి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ ట్యాక్స్ అధికారులు వెళ్లి వారి మెడలపై కూర్చొనే పరిస్థితి ఉంది. అనేక పద్ధతుల్లో అవినీతి పడే అవకాశం ఉంటుంది. అందువల్ల గుడ్డిగా ఈ బిల్‌ని ప్రవేశపెట్టడం బాగాలేదు. అందుకని మా సి.పి.ఐ. పార్టీ తరపున మేము నిరసన తెలియజేస్తున్నాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి :- అధ్యక్షా, ఈ బిల్లు ప్రజలను అయోమయంలోపడేసే విధంగా ఉంది. గ్రామ స్థాయి సహకార సంఘాలంటే ఈ రోజు చేపలు పట్టే సంఘాలు, వాటర్ సొసైటీలు, రైతు మిత్ర, గొర్రెల పెంపకం దార్ల సంఘాలు, పాల ఉత్పత్తి సంఘాలు, ఇటువంటి సంఘాలను ఈ చట్ట పరిధిలోకి తీసుకు వస్తున్నారు. దీని ద్వారా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ వారికి దాడులు చేసే అధికారం ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇది చాలా చెడ్డ బిల్లు. ఈ చట్టాన్ని చేస్తున్నందుకు దాంట్లో భాగస్వాములం కాదలచుకోలేదు. ప్రభుత్వం ఉపసంహరించుకోమన్నా ఉపసంహరించుకోకుండా వెళుతున్నందుకు, ఈ చట్టం ద్వారా ప్రజలపై రుద్దడానికి ప్రయత్నిస్తున్నందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

( భారతీయ జనతాపార్టీ శాసన సభ్యులు శ్రీ జి. కిషన్‌రెడ్డి సభ నుండి వాకౌట్ చేశారు.)

డా. జి. విజయరామారావు (స్టేషన్‌ఘన్‌పూర్):- అధ్యక్షా, గ్రామ స్థాయిలోఏ సహకార సంఘం చూసినా పరపతి సంఘం చూసినా ఆరోగ్య వంతంగా పరిపుష్టిగా నడవడం లేదు. అన్ని ఖాయిలా పడి ఉన్నాయి. వారిపైన ట్యాక్స్ వేసేందుకు స్కోప్ ఇస్తున్నారు. కాబట్టి మేము ఈ బిల్‌ని వ్యతిరేకిస్తున్నాము.

శ్రీ కొణతాల రామకృష్ణ :-అధ్యక్షా, బిల్ మూవ్ చేసే ముందు, వారు వ్యతిరేకించిన అంశాలపై మరోమారు క్లారిఫై చేయదలచుకొన్నాను. ఈ ప్రొఫెషనల్ ట్యాక్స్ అనేది 1987లో వచ్చింది. 1987లో ఇప్పుడు ఏ సభ్యులైతే అబ్జక్షన్ పెడుతున్నారో

వారి ప్రభుత్వ హయాంలోనే ఇది వచ్చింది. వారు పెట్టిన క్లాజ్ ద్వారా రూ.750 లు మండల, జిల్లా స్థాయిలోని సొసైటీలు అన్ని సొసైటీలు వారు పెట్టిన చట్టంలో ఉన్నవే. నేను కొత్తగా తీసుకువచ్చినవి కావు. దానిని మార్పు చేసి రూ.150లకు తీసుకు వచ్చాము. ఇది నోటిఫై చేసేప్పుడు విచక్షణతో ఏ ఏ సొసైటీలు తీసుకోవాలి, ఏ ఏ సొసైటీలు తీసుకోకూడదు వృత్తి పరమైన సొసైటీల గురించి త ప్పనిసరిగా కూడా ప్రభుత్వం పరిశీలించి, అటువంటి సొసైటీలను పరిశీలించే నోటిఫికేషన్ తీసుకు వస్తాము, అటువంటి వారు ఎఫెక్ట్ కాకుండా కావాల్సిన తగు చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

(Interruptions)

SRI KONATALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2005 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 4. 2005, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.39 )(ఆమోదించబడినది)

SRI KONATALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2005 be taken into consideration."

CHAIRMAN: Motion moved.

శ్రీ కొణతాల రామకృష్ణ :- అధ్యక్షా, ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్ అడ్వకేట్ వెల్ఫేర్‌ఫండ్ అమెండ్‌మెంట్ బిల్ 2005, బిల్ నెం. 35. ఈ బిల్ తీసుకురావడంలో ముఖ్యోద్దేశం 1987లో లెజిస్లేషన్ అయి, 1989లో ఎన్‌ఫోర్స్‌మెంట్‌లోకి వచ్చింది. దీని ముఖ్యోద్దేశం అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ అని చెప్పి, స్టాంపు డ్యూటీ ద్వారా సబ్‌స్క్రిప్షన్ ద్వారా కొంత అమౌంట్ తీసుకు వచ్చి వాటి ద్వారా రిటైర్‌మెంట్ బెనిఫిట్, ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే వారికి కొంత అమౌంట్ ఇచ్చే ఉద్దేశ్యంతో, మెడికల్ ఎయిడ్ ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో, లైబ్రరీకి కొంత గ్రాంటు ఇవ్వాలన్న ఉదేశ్యంతో అప్పుడు ఈ ఫండ్‌ని క్రియేట్ చేశారు. 1987వ సంవత్సరంలో తెచ్చిన యాక్టులో కొన్ని అమెండ్‌మెంట్స్ తీసుకు వస్తూ ఈ రోజు ఈ బిల్ ప్రవేశపెట్టడం జరిగింది.

సా.6.30

ఇందులో ముఖ్యమైన అమెండ్‌మెంట్ అధ్యక్షా, ఈ ఫండు ఏదైతే క్రియేట్ చేశారో దానికి గతంలో రూ. 20 స్టాఫ్‌కి ఇచ్చే వారు. ఇప్పుడు అది రూ. 30 చేయడం జరిగింది. అంతేకాకుండ చనిపోయినటువంటి వ్యక్తులకు రూ. 1 లక్షా 50 వేలు ఇచ్చే

వారు. ఇప్పుడు దానిని రూ. 2 లక్షలు ఇవ్వాలని ఒక మార్పు తీసుకు రావడం జరిగింది గతంలో కార్పొరేషన్స్‌లో, కమర్షియల్ బ్యాంక్సులో, షెడ్యూల్ బ్యాంక్సులో డిపాజిట్ చేయాల్సి ఉండేది. ఇప్పుడు కేవలం నేషనలైజ్డ్ బ్యాంకులలో మాత్రమే డిపాజిట్ చేయడానికి నిర్ణయించి ఈ ప్రతిపాదన తీసుకు రావడం జరిగింది. అడ్వకేట్స్ సబ్‌స్క్రిప్షన్ కూడా గతంలో రూ. 1000 ఉండేది. ఇప్పుడు దానిని రూ. 2 వేలు చేయడం జరిగింది. రిటైర్ మెంట్ లో వారికి సంవత్సరానికి వారు చేసిన సర్వీసును బట్టి రూ. 2 వేలకు బదులు రూ. 3 వేలుగా పెట్టి, 30 సంవత్సరాల సర్వీసు చేసిన వారికి ఆ బెనిఫిట్ ఇవ్వడానికి ఉద్దేశించి పాలసీ చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల మంది అడ్వకేట్స్ ఇందులో సభ్యత్వం నమోదు చేసుకున్నారు. వారితో బాటు, వారి వద్ద పనిచేసే గుమాస్తాలు 5 వేల మంది ఇందులో సభ్యులుగా ఉన్నారు. వీరి వెల్ఫేరును, బెనిఫిట్స్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ చట్టంలో మార్పులు చేయడం జరిగింది. కార్యదర్శి బార్ అసోసియేషన్ వారు చెప్పిన ప్రకారం ఈ నాడు ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది.

శ్రీ జి. శ్రీనివాసరావు (చోడవరం) :_ అధ్యక్షా ముందుగా ఈ బిల్లు మీద మాట్లాడే ముందు నా పేరు శ్రీనివాస రెడ్డి కాదండి, మీరు అలవాట్లో పొరబాటుగా రెడ్డి అన్నారు. నా పేరు శ్రీనివాసరావు. ముఖ్యంగా ఈ బిల్లు 1987లో ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న స్వర్గీయ ఎన్‌టి రామారావు గారు ప్రవేశ పెట్టిన విషయం అందరికీ తెలుసు. అడ్వకేట్స్ ప్రొఫెషన్ ఒకప్పుడు చాలా ఉన్నతంగా అందరూ గొప్పగా చెప్పుకునేవారు. ఫ్రీడమ్ ఫైటింగ్‌లో అడ్వకేట్ వృత్తి పట్ల చాలా గౌరవం ఉంది. అయితే కాలక్రమేణా అన్ని వృత్తులలో పోటీ పెరిగినట్లుగా ఈ ప్రొఫెషన్ లాయర్సు వృత్తి పట్ల పోటీ పెరగడం జరిగింది. ఈ విషయం మనం చూస్తున్నాము. అయితే ఇందాకా పెద్దలు రాజేశ్వర రావు గారు చెప్పినట్లు, ఈ బిల్లు ప్రవేశ పెట్టినపుడు దాని సవరణ చేసినపుడు దాని ఉద్దేశ్యం స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా ఇది ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండుకు సంబంధించింది కాబట్టి, అడ్వకేట్స్ వెల్ఫేర్‌ను ఏ విధంగా కవర్ చేస్తారో స్పష్టంగా చెప్పాలి. అయితే మంత్రి గారు దానిని గురించి అమెండుమెంటు చేస్తున్నామని చెప్పారు. ఏమేమి ఎమెండు చేస్తున్నారో చెప్పారు. అవన్నీ బాగానే ఉన్నాయి. అయితే ఈ అడ్వకేట్సు ఎన్రోల్‌మెంటు ఫీజు రూ.1000 నుంచి రూ.2000లకు పెంచుతున్నట్లు సవరణ చేశారు. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 60 వేల మంది అడ్వకేట్సు దాదాపు బార్ కౌన్సిల్‌లో రిజిస్టరు చేసుకున్నారు. ఈ అసోసియేషనులో కేవలం 22 వేల మంది మాత్రమే ఎన్‌రోల్ అయ్యారు. అంటే చాలమంది జూనియర్ లాయర్సు కనీసం వాళ్లు కోర్టుకు వెళ్లడానికి కావలసిన ఖర్చు, మినిమం బుక్సు గాని లేని పరిస్థితిలో ఉన్నారు. మిగతా ప్రొఫెషన్సు కంటే ఈ ప్రొఫెషను భిన్నంగా ఉంటుంది. కొత్తగా జూనియరు డాక్టర్సు, ఇంజనీర్సు, ఛార్టెర్డ్ ఎకౌంటెంట్సుకు కొంత రెమ్యూనరేషను ఇస్తారు. కాని ఈ జూనియర్ అడ్వకేట్సుకు మాత్రం పెక్యూలియర్‌గా ఇవ్వరు. కాబట్టి వీరు చాలా స్ట్రగుల్ అవుతారు. కాబట్టి ఈ పెంచిన రూ. 2 వేలును జూనియర్ లాయర్సుకు కనీసం 5 సంవత్సరాలకు రూ.1000 గానే ఉంచాలని మా ప్రతిపాదన. దానితో బాటు వాళ్ల వెల్ఫేర్ కోసం కొత్త లాయర్సు ఎన్‌రోల్ చేసిన వెంటనే లీగల్ జనరల్స్ కాస్టు ఎక్కువ ఉంటాయి. వాటిని వీరు సంపాదించలేరు కాబట్టి, వీరికి ఇది వరకు రూ.5 వేలు ఉండేది. దానిని బుక్సు కోసం రూ.10 వేలుగా ఇవ్వాలని మేము ప్రతిపాదిస్తున్నాము. వీటితో బాటు చిల్డ్రన్స్ ఎడ్యుకేషను, ఫ్యామిలీ మెడికల్ ఎయిడ్ ఇస్తే నిజంగా బిల్లు ప్రవేశపెట్టిన పర్పస్ బాగుంటుందని మరి ఈ ఎమెండుమెంటు తీసుకురావాలని మా తరపున ఈ బిల్లును సపోర్టు చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ బిల్లును ఎక్కువ శాతం నేను వెల్‌కం చేస్తున్నాను, కానీ రాజేశ్వర రావు గారు వారికి ఉన్న జీవితానుభవంతో చెప్పారు. నేను మంత్రి గారిని కోరేది, మీరు లా మినిస్టరుగా ఎఫెక్టివ్‌గా ఆలోచించేవారు. కాబట్టి ఈ వెల్ఫేర్ అసోసియేషను వెల్ఫేర్ గురించి ఒక బిల్లు పెడుతున్నారు. అసలు దీనికి సంబంధించి ఇంతవరకూ ఎంతమందికి జిల్లాల వారీగా ఏమైనా ఇచ్చారా? రాష్ట్ర హైకోర్టు వారికి అయినా ఏమైనా పేమెంటు ఇచ్చారా? ఆ విధంగా పేమెంటు ఇవ్వడం వల్ల వాటి వివరాలు ఇక్కడ మీరు చెప్పి ఉంటే కొంత బాగుండేది. ఇంకా కొంత అదనంగా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ సందర్భంగా బి.సి. అడ్వకేట్స్ వెల్ఫేర్‌కు సంబంధించిన యాక్టివిటీస్ చూస్తే వారి పరిస్థితి

చాలా దయనీయమైనది గా ఉంది. గవర్నమెంటుకు సంబంధించి ఖచ్చితంగా వారిని ఆదుకోడానికి ప్రయత్నించాలి. వారిని అభివృద్ధి చెయ్యాలి. అదే విధంగా ఎస్సి,ఎస్టిలకు సంబంధించి కూడా. ఎందుకంటే, ఈ వర్గాలకు సంబంధించినటువంటి వారి విషయంలో నల్లకోటు కేవలం ధనమూ దైవమూ. అందువల్ల వారిని నిలబెట్టడం కోసం, ముందుగా రెండు మూడు సంవత్సరాలు నిలబెట్టడం కోసం ఆలోచించాలి. అది కూడా మనం వారికి చేయవలసిన వెల్ఫేర్. ఆ విధంగా ఆలోచిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను.

ఇంకో విషయం రూల్ ఆఫ్ రిజర్వేషన్ అడ్వకేట్స్ వెల్ఫేర్ లో ఇది కూడా ఉంది. ఎజిపిల, జిపిల, పిపిల విషయం గతంలో ఉండేది. ఉదయం పెద్దలు రామకృష్ణ గారు బాజాబజాయించారు. ఒక స్ఫూర్తితో గవర్నమెంటు పని చేస్తున్నది అని. మరి ఇందులో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పెట్టిస్తే నష్టం ఏమిటి? ఇంతకు ముందు కొంత మంది ఉన్నత వర్గాల వారికే మహా మేధా సంపత్తు ఉంటుందని, మేధా సంపత్తు కలవాడే గొప్ప అని ఒక నానుడి ఉండేది. ఈ రోజు డా. అంబేద్కర్ మొదలు పెడితే అనేక మంది దళితుల నుంచి మేధావులు వస్తున్నారు. వారిని మనం ఎంచుకోవడానికి అసహ్యించుకునే పరిస్థితికి సంబంధించి ఏరకమైన శాంగ్టిటీ ఉంటుందో ఒకసారి అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. రూల్ ఆఫ్ రిజర్వేషన్స్‌లో జిపి, ఎజిపి, పిపి ల విషయాలను ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రి ఇగారికి ఈఅనేక శాఖలు కాబట్టి అన్ని విషయాలు చూసుకునేందుకు ఇబ్బంది పడ్డారు. మంత్రిగారిది ఇండిపెండెంటు శాఖ కాబట్టి వారు దయచేసి ఈ విషయాన్ని ఆలోచించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దీని వల్ల ప్రభుత్వం వైపు నుంచి ఎవరికీ ఇబ్బంది ఉండదు. అందరికీ న్యాయం చేస్తాము. క్రిమినల్, సివిల్ సైడు ఆనరబుల్ హైకోర్టు జడ్జి ధర్మారావు గారు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్‌కు సంబంధించి ఒక తీర్పు ఇచ్చారు. ఇండిపెండెండు పోస్టు ఇవ్వకూడదని చెప్పారు. అది కూడా కొన్ని పేజీలతో ఎలాబరేట్ చేసి జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది . లా సెక్రటరీకి, మరి ముఖ్యమంత్రి గారితో ఎండార్స్ చేయించి జ్యూడిషియల్ నోట్‌ను నేను తీసుకు వెళ్లి ఇవ్వడం జరిగింది. సి.ఎమ్. ఎండార్స్ చేసిన హైకోర్టు జడ్జిమెంటు ఇచ్చిన తర్వాత కూడా ఆ విషయం వారి కళ్లలో తిరగడం లేదు. పైగా ధర్మారావు గారు జస్టిస్ చేసిన వాటిని మళ్లా వారు చూస్తున్నారు. అలాంటప్పుడు మిమ్మల్ని ప్రజలు ఏ విధంగా విశ్వసిస్తారు. అంత బ్లైండ్‌గా బిహేవ్ చేయడం సరికాదు. నిజానికి న్యాయ దేవతకు చెవులు తప్ప కళ్లు లేవు అంటారు, మరి సర్కారుకు కళ్లూ, చెవులూ రెండూ ఉన్నాయి కదా? కాబట్టి ఈ విషయమై ఒకసారి ఆలోచించ వలసిన బాధ్యత, సమస్యలను పరిష్కరించేలా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఈ సందర్భంగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ): అధ్యక్షా, ఈ రోజు ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ వెల్ఫేర్ యాక్టులో అమెండ్‌మెంట్స్ తీసుకు రావడానికి సంబంధించి ప్రవేశ పెట్టిన ఈ బిల్లును మా పార్టీ తరఫున పూర్తిగా సమర్థిస్తున్నాను. కానీ ఈ బిల్లులో కొన్ని మార్పులు చేర్పులు కొన్ని చేయాల్సి ఉందని మా తరఫున మీ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

ఈ రోజు వెల్ఫేర్ స్టాంప్స్‌కు సంబంధించి మన రాష్ట్రంలో సరిగా సరఫరా జరగడం లేదు. అందులో చాలా రకాలుగా మిస్‌యూజ్ అవుతున్నాయి.

సా.6.40

కాబట్టి దయచేసిఈ వెల్‌ఫేర్ స్టాంపుకు సంబంధించి మిస్‌యూజ్ జరిగే దానిని కొంచెము ఆలోచన చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అదే విధంగా వెల్‌ఫేర్ స్టాంపుకు సంబంధించి ఇతర రాష్ట్రాలలో తక్కువ చెల్లిస్తున్నారు. వెల్‌ఫేర్ ఫండ్ ఏమో ఎక్కువ పొందుతున్నారు. ఈ వ్యత్యాసాన్ని కూడా మీ ద్వారా మంత్రిగారు ఆలోచనచేయాలని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అదే విధంగా మెంబర్‌షిప్‌కు సంబంధించి చాలా వ్యయప్రయాసలకు ఓర్చి కష్టపడి చదువుకొని వచ్చిన పేద విద్యార్థుల ఎన్‌రోల్‌మెంటు కోసం గతంలో వెయ్యి రూపాయలు మెంబరుషిప్ వుండేది. దానిని రెండు వేల రూపాయలకు పెంచుతామని ఈ బిల్లులో పొందుపర్చారు. ఇది సరైనది కాదు. చాల కష్టపడి చదువుకొని, ప్రొఫెషనల్ కోర్సుకు

వచ్చి ప్రాక్టీస్ చేసుకొనే అడ్వకేట్‌కు సంబంధించిన మెంబరుషిప్ వెయ్యి రూపాయలు నుంచి రెండు వేల రూపాయలకు పెంచారు. మళ్లీ వెయ్యి రూపాయలు ఉండే విధంగా బిల్లులో పొందుపర్చాలని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అడ్వకేట్సుకు సంబంధించి ఇప్పుడు మాట్లాడిన పెద్దలు అందరూ కూడా చెప్పారు. వాస్తవానికి చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. వాళ్ల ప్రొఫెషన్స్‌ను మామూలుగా ప్రాక్టీస్‌చేసే అడ్వకేట్సు సైకిల్ మీద తిరగలేని పరిస్థితులో కూడా ఉన్నారు. ప్రాక్టీస్ బాగా నడిచే వారు, కార్లల్లో కూడా తిరిగే వాళ్లు కూడా ఉన్నారు. అలాంటి వారిని కొంచెము దృష్టిలో ఉంచుకొని ఏజ్ అయిపోయిన తరువాత వారికి కొంచెము ఓల్డు ఏజ్ పెన్షన్ లాంటిది ఇవ్వాలి. అదే విధంగా వాళ్లకి హౌసింగ్ స్కీమ్ ఏమైనా వుంటే ఆలోచన చేసి వారిని కూడా ఆదుకొనే విధంగా ఈ ప్రతిపాదనలు ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. మన రాష్ట్రంలో ఎస్.సి., ఎస్.టి. బలహీన వర్గాలకు సంబంధించి సంక్షేమం ప్రభుత్వం చెబుతున్నది మంత్రివర్యులు బాగా ఆలోచనచేయాలి. హైకోర్టుకు సంబంధించిన జిపిలు, ఎజిపిలు, ఎస్.టి. అభ్యర్ధులు ఇప్పటివరకు ఒక్కరుకూడా లేరు. నేను అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేసి వచ్చాను. ఎస్.టి. అడ్వకేట్సు చాలా మంది ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్.టిలను దృష్టిలో ఉంచుకొని పేద వర్గాల నుంచి వచ్చిన ఎస్.టిలను జిపిలు కాని ఎజిపిలు కాని హైకోర్టులో నియమించే విషయం ప్రభుత్వం ఒకసారి తప్పకుండా ఆలోచన చేయాలి అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. జిపిలకు, ఎజిపిలకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాల్సిన అవసరం వున్నది. దీనికి సంబంధించి హైకోర్టులో దీనికి సంబంధించిన కేస్ కూడా నడుస్తున్నది. ప్రభుత్వం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించే విధంగా తమరి ద్వారా ఆదేశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. ముఖ్యంగా జూనియర్ అడ్వకేట్సుకు సంబంధించిన ప్రతి జిల్లాలో వారికి ఇచ్చే ఎమౌంట్ పెంచాలని చెప్పి కూడా చాలా రోజు అడ్వకేట్సు అడుగుతున్నారు. ఈ బిల్లు మంచిదే దీనిని సమర్ధిస్తూనే మేము తెలియచేసిన అంశాలు పరిశీలన చేసి ఈ బిల్లులో ప్రవేశపెడితే బాగుంటుంది. ముఖ్యంగా ఎస్.టి. ఆడ్వకేట్సు హైకోర్టులో జిపిలు, ఎజిపిలుగా నియమించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని చెప్పి ఈ సందర్భంగా ప్రభుత్వాన్నీ కోరుతున్నాను.

డా.కె.నగేష్ (ఆలేరు): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్సు సంక్షేమ నిధి 1987ని సవరించడం కోసం దాదాపు మూడు సార్లు వాళ్ల సంఘాలతోటి అదే విధంగా బార్‌కౌన్సిల్ కార్యదర్శితో పూర్వపరాలు అన్నీ కూడా చర్చించి తీసుకొచ్చారు కాబట్టి నూటికి నూరు పాళ్లు కరక్టుగా వుంటుందని భావం మా పార్టీ తరుపున పూర్తిగా సమర్ధిస్తున్నాము. షెడ్యూల్డు బ్యాంకులు బదులు జాతీయ బ్యాంకులలో పెట్టడం చాలా మంచి పరిణామం . స్టాంపు డ్యూటీ పెంచడం అదే విధంగా ఎన్‌ట్రీ ఫీజ్ కూడా రెండు వేల రూపాయలు పెద్ద లెక్కలోకి రావు అది చాలా మంచిది. అయితే ఒకే దాంట్లో మేము కొద్దిగా విబేధిస్తున్నాము. ఎందుకంటే న్యాయవాది వృత్తి చేస్తూ అడ్వకేట్ సంక్షేమ సంఘ సభ్యునిగా చేరడానికి 65 సంవత్సరాలు నుంచి 35 సంవత్సరాలకు తగ్గించడం వాళ్లని సభ్యునిగా డినై చేయడం మటుకు కొంత ఆలోచించవలసిన అవసరం వున్నది. ఎందుకంటే ప్రొఫెషనల్‌మెన్‌కి వయస్సు పెరిగినా కూడా ప్రొఫెషనల్‌లో వారికి పట్టుపెరుగుతుంది, అనుభవం పెరుగుతుంది . ఎందుకంటే వయస్సు పెరిగిన తరువాత వాళ్లకి వచ్చే ఇబ్బందులకు ఇది కూడా ఉపయోగపడుతుంది. సంక్షేమ నిధి కాబట్టి వయస్సు 35 సంవత్సరాలు కాకుండా వుంటే బాగుంటుందని నేను భావిస్తున్నాను. అమెరికాలో, యు.కెలో కాని ఎక్కడైనా కాని , మీకు చిన్న ఉదాహరణ చెబుతున్నాను. డాక్టర్సు కూడా లాయర్సు అయిన వాళ్లు ఉన్నారు. ఎందుకంటే మెడికో లీగల్ కేసుల్ని డైరక్టుగా వాదించడం కోసం.. drug admission, drug reaction డాక్టర్సు లాయర్లుగా వాదించే వాళ్లు ఉన్నారు. 35 సంవత్సరముల తరువాత కూడా ఇప్పుడు లా చేసే అవకాశం వున్నది. ప్రొఫెషనల్ కోర్సు చేసి డాక్టరు పోస్టుకి రాజినామా చేసి లా ప్రాక్టీస్ చేసే అవకాశం వున్నది కాబట్టి 35 సంవత్సరాలని కంపల్‌సరిగా మ్యాన్‌డేట్‌గా పెట్టి ప్రొఫెషనల్ ఇంకా ఎవరు ఎన్‌టర్ కావద్దు అనే విధంగా ఇది చట్టపరంగా శాసనం చేయడం మంచిదికాదు అని భావిస్తున్నాను. ఈ ఒక్కటి తప్ప మిగతావి అన్నీ మనస్పూర్తిగా మా పార్టీ తరపున బలపరుస్తున్నాము.

శ్రీ పి.శశిధర్‌రెడ్డి (మెదక్):అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమ నిధి 1987 యాక్ట్‌ని సవరణ బిల్లును పూర్తిగా స్వాగతిస్తూ ఆహ్వానిస్తూ ఇందులో కొన్ని చిన్న చిన్న సవరణలు సూచనలు చేయడం జరిగింది. ప్రధానంగా రాష్ట్రంలో జూనియర్

అడ్వకేట్సు గురించి ఈ ప్రభుత్వం కొంచెము ఆలోచన చేయాలి. ఎన్‌రోల్‌మెంటు చేసిన రోజు నుండి కనీసం 3 సంవత్సరాల వరకు అయినా ప్రతి నెల 3 వేల రూపాయలు స్టైఫండ్ రూపంగా అడ్వకేట్సు వెల్‌ఫేర్ ఫండ్ నుంచి ఇచ్చే విధంగా దీనిని కొంచెము మార్పు చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఇటీవల హైకోర్టు యొక్క సిల్వర్ జూబ్లి సెలబ్రేషన్సు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగారు జూనియర్ అడ్వకేట్సు గురించి కొంచెము రెస్పాండ్ అయినట్టి విషయం ఈ సందర్భంగా మరొకసారి గుర్తు చేస్తున్నాను. వారు కూడా ఒక డాక్టర్, తరువాత అడ్వకేట్ ఇద్దరూ కూడా సేమ్ ప్రొఫెషనిల్స్టులు దాని గురించి కొంచెము ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. అదే విధంగా అడ్వకేటు డెత్ బెనిఫిట్సుకు సంబంధించి గతంలో ఇస్తున్నటువంటి 1,50,000 రూపాయల నుంచి 2 లక్షల రూపాయల వరకు పెంచారు . దీనిని పూర్తిగా హర్షిస్తూ ఇంకా ఏమైనా అవకాశం వుంటే 2.50 లక్షల వరకు పెంచే ఆలోచన వుంటే పెంచవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి., మైనారిటీస్, ఇబిసి ఎన్‌రోల్‌మెంట్ చేసిన అడ్వకేటులకు బార్ కౌన్సిల్ నుంచి వారికి బుక్స్ కొనడానికి బార్ కౌన్సిల్ అవకాశం కల్పిస్తుంది. అదే విధంగా అడ్వకేట్స్ యొక్క వెల్‌ఫేర్ ఫండ్ నుంచి బుక్సుకొరకు ఇచ్చే విధంగా సవరణ చేయాలి అడ్వకేట్ వెల్‌ఫేర్ ఫండ్ ద్వారా వచ్చే ఎమౌంట్ మ్యాచింగ్ గ్రాంట్‌గా ప్రభుత్వం తరుపున నుంచి కూడా కొంచెము మ్యాచింగ్ గ్రాంట్ ఇస్తూ మా అడ్వకేట్సుకు వర్తించే విధంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. లైఫ్ మెంబరు షిప్ కొరకు వెయ్యి రూపాయలు ఉన్న దానిని 2 వేల రూపాయలకు పెంచారు. తిరిగి దానిని యధాతథంగా ఉంచితే బాగుంటుందని తెలియచేస్తున్నాను. గతంలో ఆంధ్రప్రదేశ్ యువన్యాయవాదుల సంఘం రిజిష్టర్డు ఆర్గనైజేషన్ వున్నది. కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి అనేకసార్లు ఆల్ ఇండియా జ్యుడిషియల్ సర్వీస్ కమీషన్ ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేసినాము. దాని గురించి కొంచెము ఆలోచన చేయాలని కోరుతున్నాను. చివరిసారిగా స్టాంపు విషయంలో ఏ మాత్రం క్వాలిటిలేదు. దానికి ఎకౌంట్‌బుల్టీ కూడా ఏ మాత్రం కూడా లేదు. ఈ రెండింటి గురించి కొంచెము మంత్రిగారు ఆలోచన చేసి ఈ యొక్క ఎమెండ్‌మెంటు విషయంలో కొన్ని సవరణలు చేయవలసిందిగా కోరుతూ దీనిని స్వాగతిస్తున్నాము.

సా.6.50

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: అధ్యక్షా, బార్ కౌన్సిల్‌వారు, అడ్వకేట్స్ అసోసియేషన్‌వారు ఆలోచించారు, సమర్థించారు. ఈ బిల్లులో పెద్దగా అభ్యంతరకరమైన అంశం ఏమీలేదుగాని ప్రభుత్వానికి ఒక సలహా ఇవ్వదలచాను. కారుణ్య దృష్టి అనుకోండి, మరేదైనా అనుకోండి. స్టాంపుల్లో అడ్వకేట్‌గారికి ఇరవై అయిదు రూపాయలు, క్లర్‌కు అయిదు రూపాయలు వస్తాయి. క్లర్క్‌కు వచ్చేది అయిదు రూపాయలే. పాత రేటే, పెంచలేదు. క్లర్క్‌కు కూడా పది రూపాయలకు ఇవ్వండి, లేకపోతే కనీసం ఏడు రూపాయలు చేయండని ఓరల్ ఎమండ్‌మెంట్ మూవ్‌చేస్తున్నాను. క్లర్క్‌లు చాలా పేదవారు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఈ ప్రజాస్వామ్య వ్యవస్థకు న్యాయవాదులు వెన్నెముకవంటివారు. ఇబ్బందులలో ఉన్న ప్రజలను ఆదుకునేవారు న్యాయవాదులు. వారి సంక్షేమం కోసం బిల్లు ప్రవేశపెట్టటం, బార్ అసోసియేషన్‌ద్వారా వచ్చిన ఆలోచన, వారి విజ్ఞప్తికి అనుగుణంగా బిల్లు ప్రవేశపెట్టటం చాలా సంతోషకరం. అడ్వకేట్స్‌కు సంబంధించి, వారి సంక్షేమానికి సంబంధించి మునిసిఫ్ కోర్టులనుండి హైకోర్ట్‌వరకు వారికి అందుతున్న ఫెసిలిటీస్‌ను పెంచాలి. లైబ్రరీ సదుపాయం, కంప్యూటర్స్ సదుపాయం కలుగచేయాలి. సంక్షేమానికి సంబంధించిన విషయం కాబట్టి చెబుతున్నాను. ప్రాక్టీస్ తగ్గిన తరువాత, వయసు పెరిగిన తరువాత అనారోగ్యానికి గురవుతున్న న్యాయవాదులు అనేకమంది ఉన్నారు. అటువంటి అంశాలు కూడా వారి సంక్షేమం కోసం ఈ బిల్లులో పొందుపరిస్తే బాగుంటుంది. వారి సంక్షేమానికి పెట్టిన ఈ బిల్లును సపోర్ట్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్స్ సంక్షేమ చట్టం, 1987కు ఎమండ్‌మెంట్ తీసుకువస్తూ ప్రవేశపెట్టిన చట్టాన్ని స్వాగతిస్తున్నాను. బార్ కౌన్సిల్ కార్యదర్శి సిఫారసుమేరకు ఈ ఎమండ్‌మెంట్ ప్రవేశపెట్టారు కనుక దీనిని నేను స్వాగతిస్తున్నాను. అడ్వకేట్ ఎవరైనా మరణించిన తరువాత వారికి ఇచ్చే ఎమౌంట్ ఏదైనా ఉన్నదో దానిని ఒకటిన్నర లక్షలనుండి రెండు లక్షలకు పెంచటం, దానిని షెడ్యూల్డ్ బ్యాంక్‌లలో కాకుండా కమర్షియల్ బ్యాంక్‌లలో పెట్టటంవలన సేఫ్ సైడ్‌గా

ఉంటుంది. కాబట్టి ఇది మంచి ప్రతిపాదన. గతంలోనే దీనిని ఇంప్లిమెంట్‌చేయాలి. ఇప్పటికైనా ఈ ఎమండ్‌మెంట్ తెచ్చినందుకు అడ్వకేట్స్ సంతోషించటం జరుగుతోంది. పదిహేను, ఇరవై అయిదు, అయిదు రూపాయలుగా సవరించటం అనేది కూడా మంచిదే. 65 సంవత్సరాలనుండి 35 సంవత్సరాలకు తగ్గించటంవలన చాలామంది న్యాయం జరుగుతుంది. ఎన్‌రోల్‌మెంట్‌ను వెయ్యి రూపాయలనుండి రెండు వేల రూపాయలకు పెంచటం జరిగింది. చిన్న ఎమౌంట్ కాబట్టి పెద్ద ఇబ్బంది ఉండదు. ఇది కూడా మంచిదే. 30 సంవత్సరాలు అడ్వకేట్స్ వృత్తిలో ఉండి వారు రిటైర్‌మెంట్ తీసుకోవటానికి సిద్ధపడితే ప్రతి నెల రూ.3,000 చొప్పున రూ.90,000 ఇవ్వటానికి వీలుగా దీంట్లో సవరణ చేయటం జరిగింది. మంచి సవరణలు తీసుకువచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తూ ఈ బిల్లును స్వాగతిస్తున్నాను.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, గౌరవసభ్యులందరూ ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదిస్తూ సమర్థించినందుకు మీద్వారా వారికి అభినందనలు తెలియచేస్తున్నాను. గంటా శ్రీనివాసరావుగారు, నోముల నర్సింహయ్యగారు, రవికుమార్‌గారు, నగేష్‌గారు, శశిధర్‌రెడ్డిగారు, ఇంద్రకరణ్‌రెడ్డిగారు, పెద్దలు రాజేశ్వరరావుగారు దీనిపై ముఖ్యమైన సలహాలు ఇచ్చారు. వాస్తవానికి రాజేశ్వరరావుగారికి వచ్చిన అనుమానమే నాకు కూడా వచ్చింది. గతంలో రూ.20 ఉన్నప్పుడు రూ.5గా పెట్టినప్పుడు రూ.30 రూపాయలకు పెంచినప్పుడు కూడా రూ.5 మాత్రమే క్లర్క్‌లకు ఎందుకు ఉంచటం జరుగుతుందని, దానిని కూడా ప్రపోర్షనేట్‌గా పెంచాలని నేను కూడా అడిగాను. ఎన్‌రోల్‌మెంట్ విషయానికి వస్తే అడ్వకేట్స్ 22,000 మందిదాకా ఉన్నారు. అదే క్లరికల్ స్టాఫ్ 2,500 మంది మాత్రమే. ప్రపోర్షనేట్‌గా చూసినప్పటికీ రూ.2.42 కోట్లు వచ్చే అవకాశం ఉన్నది. వారందరూ కూర్చుని మాట్లాడుకుని ప్రపోర్షనేట్‌గా సరిపోతుందని వారిచ్చిన ప్రతిపాదనమేరకు మేము పెట్టటం జరిగింది. ఇది వారందరూ అంగీకరించి ఇచ్చిన ప్రతిపాదన. మెంబర్‌షిప్ విషయంలో గౌరవసభ్యులు చేసిన సూచనను పరిగణనలోకి తీసుకుని ఏమైనా అవకాశం ఉంటే తప్పకుండా పరిశీలిస్తాము. నరసయ్యగారు మాట్లాడుతూ వారికి ఎంతవరకు నిధులు ఇచ్చారు, ఇదేమైనా ఖర్చు అయినదా, ఇది క్లియర్ చేశారా అని అడిగారు. గత ఏడాది 2.42 కోట్లు వసూలు చేస్తే అందులో అడ్వకేట్స్‌కు డెత్ బెనిఫిట్‌క్రింద రూ.1.91 కోట్లు ఇవ్వటం జరిగింది. రిటైర్‌మెంట్ బెనిఫిట్‌క్రింద రూ.3.79 లక్షలు ఇవ్వటం జరిగింది. ఫైనాన్షియల్ అసిస్టెన్స్ రూ.19.20 లక్షలు ఇవ్వటం జరిగింది. క్లరికల్ స్టాఫ్‌కు గత ఏడాది డెత్ బెనిఫిట్‌క్రింద రూ.31 లక్షలు ఇవ్వటం జరిగింది. రిటైర్‌మెంట్ బెనిఫిట్‌క్రింద రూ.2.86 లక్షలు, ఫైనాన్షియల్ అసిస్టెన్స్ రూ.4.33 లక్షలు ఇవ్వటం జరిగింది. నరసయ్యగారు ఒక ముఖ్యమైన సూచనతో చర్య తీసుకోవాలని ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇస్తే ఆ రిప్రజెంటేషన్‌ను గౌరవ హైకోర్ట్‌కు వారు పరిశీలన నిమిత్తం పంపించటం జరిగింది. స్టాంప్స్ విషయంలో సభ్యులు ఇచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకుని ఆ స్టాంప్స్ ఎవైలబుల్‌గా ఉండేట్లు చూస్తాము. క్వాలిటి స్టాంప్స్ లేవని కొంతమంది గౌరవసభ్యులు చెప్పారు. వాటిగురించి కూడా తగు చర్యలు తీసుకుంటాము. జుడిషియల్ కమిషన్ ఏర్పాటుచేయాలని శశిధర్‌రెడ్డిగారు అడిగారు. వాటిగురించి కూడా పరిశీలించి ఏరకంగా మేము రియాక్ట్ అవ్వగలమో మేము ఆలోచిస్తాము. ఏజ్ లిమిట్ విషయానికి వస్తే గతంలో 65 సంవత్సరాలవారు ఎన్‌రోల్ చేసుకోవటానికి అవకాశం ఉంటే దానిని 35 సంవత్సరాలకు తగ్గించటం జరిగింది. ఆ నిర్ణయం ప్రకారం 65 సంవత్సరాలు ఉంటే రిటైర్ అయిన తరువాత ప్రాక్టీస్‌లోకి వచ్చేవారు లేదంటే ఎన్‌రోల్‌మెంట్ ఆఖరుగా చేసుకున్నవారికి బెనిఫిట్స్ పాసాన్ కావటంలేదని, దానిని 35 సంవత్సరాలకు తగ్గించమని బార్ కౌన్సిల్ చేసిన సిఫారసులమేరకు దీనిని బిల్లులో పొందుపరచటం జరిగింది. ఈ బిల్లువలన బాగా ఉపయోగం ఉంటుంది. వారి సబ్‌స్క్రిప్షన్‌పరంగా వచ్చింది మాత్రమే వారికి ఇవ్వటం తప్ప వేరే రకంగా ఇచ్చేది లేదు. కొంతమంది స్టైఫండ్‌గురించి అడిగారు. మరికొంతమంది గవర్నమెంట్ తరఫున పెన్షన్స్ అడుగుతున్నారు, హౌసింగ్ సైట్స్ అడుగుతున్నారు, తప్పనిసరిగా పరిశీలిస్తాము. ఈ బిల్లును పాస్ చేయమని మీద్వారా గౌరవసభ్యులను కోరుతూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమరిద్వారా మంత్రిగారిని ఒక చిన్న క్లారిఫికేషన్ అడగదలచాను. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ మన సిఫారసుమేరకు ఇస్తారా లేక హైకోర్ట్ డైరెక్ట్‌చేస్తే అపాయింట్ చేస్తున్నారా? దయచేసి చెప్పాలి. నేను డీటెయిల్డ్‌గా హైకోర్ట్ జడ్జ్‌మెంట్‌తో సహా నా లెటర్‌కు ఎటాచ్ చేశాను. నాకు తెలిసినంతవరకు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ అనేది

మనకు సంబంధించిన విషయం. It is not related to the High Court. ఆయన విషయంలో మన సిఫారసును హైకోర్ట్ ఆమోదిస్తుందా లేక హైకోర్ట్ డైరెక్ట్ చేస్తుందా?

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారి సమాధానంతో కొంతమేరకు సంతృప్తిచెందినప్పటికీ జూనియర్ అడ్వకేట్స్‌గురించి వారు క్లియర్‌గా చెప్పలేదు. ఈ జూనియర్ అడ్వకేట్స్ సీనియర్ అడ్వకేట్స్‌తో పోటీపడలేరు. ఎన్‌రోల్‌మెంట్ అయిన రోజునుండి మూడు సంవత్సరాలపాటు జూనియర్ అడ్వకేట్స్ సీనియర్ అడ్వకేట్స్‌వద్ద పనిచేయాలి. అందువలన వారికి స్టైఫండ్ ఇవ్వాలి. దాని విషయంలో మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి.

శ్రీ జి. శ్రీనివాసరావు: అధ్యక్షా, మినిస్టర్‌గారు అన్నీ బాగానే చెప్పారు. సలహాలు బాగానే చెప్పారు. మేము బిల్లును స్వాగతిస్తూ దానితోపాటు చిన్నచిన్న సలహాలు చెప్పాము. రెండువేల రూపాయలను వెయ్యి రూపాయలకు తగ్గించమంటే రెస్పాండ్ కాలేదు. ఎడ్యుకేషన్, మెడికల్ ఫెసిలిటీస్ విషయంలో చేస్తామనిగాని, చేయమనిగాని చెప్పలేదు. దానిపైన రెస్పాండ్ అవ్వాలి.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్: అధ్యక్షా, జి.పి.లు, ఎ.జి.పి.ల విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించటం లేదని మేము అడిగాము. రెండుసార్లు రిపీట్ చేశాను. జి.పి.లు, ఎ.జి.పి.లుగా హైకోర్ట్ స్థాయిలో ఎస్.టి.లు లేరు. దానిమీద ప్రభుత్వానికి ఆలోచన ఉన్నదా, లేదా? దానిపై ప్రభుత్వం స్పెసిఫిక్‌గా చెప్పాలి.

శ్రీ కొణతాల రామకృష్ణ : అధ్యక్షా, జి.పి., ఎ.జి.పి.లను అపాయింట్ చేసేప్పుడు అన్నీ పరిశీలించి సాధ్యమైనంతమేరకు ఎకామడేట్‌చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఎస్.టి.లు కూడా ఉన్నారు. కాని వారు అనుకున్న స్థాయిలో అపాయింట్ కావటంలేదు. ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. అపాయింట్ చేసేప్పుడే అన్ని కేటగిరీలవారు ఉండేట్లు తగు చర్యలు తీసుకుంటున్నాము. రిజర్వేషన్స్ ప్రవేశపెట్టమని అడుగుతున్నారు. వాటిగురించి పరిశీలిస్తాము. అదేవిధంగా జూనియర్ అడ్వకేట్స్ విషయంపై అడిగారు. వారిలో అయిదు సంవత్సరాల సర్వీస్ ఉన్నవారికి లైబ్రరీగురించి ఇంట్రెస్ట్ ఫ్రీ ఋణాలు ఇవ్వటం జరుగుతోంది. మెడికల్ కోసం రూ.30,000 వరకు ఎమౌంట్ ఇవ్వటం జరుగుతోంది. నరసయ్యగారు మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ విషయం ప్రస్తావించారు. వారిని అపాయింట్ చేసేప్పుడు గౌరవ హైకోర్ట్‌నుండి మనకు సిఫారసు వస్తుంది. వారి సిఫారసుమేరకే మన ప్రభుత్వం తీసుకుంటుంది తప్ప ఇండిపెండెంట్‌గా ప్రభుత్వం చేసేది లేదు. వారి సిఫారసు మేరకే జరుగుతోంది.

CHAIRMAN: The question is :

" That the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2005 be taken into consideration. "

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**<u>Clauses 2-9, Clause 1, Enacting Formula and Long Title :</u>**

CHAIRMAN: The question is :

" Clauses 2 - 9, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and Clauses 2-9, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

" That the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2005 be passed. "

CHAIRMAN: Motion moved. The question is :

" That the Andhra Pradesh Advocates' Welfare Fund (Amendment) Bill, 2005 be passed. "

(PAUSE)

The motion was carried and the Bill was passed.

## 5. 2005, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనుసూచిత కులములు, అనుసూచిత జన జాతుల కమీషను (సవరణ) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.41 )(ఆమోదించబడినవి )

SRI D.S. REDYA NAIK: Sir, I beg to move :

" That the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes (Amendment) Bill, 2005 be taken into consideration. "

CHAIRMAN: Motion moved. The Minister may now explain the salient features of the Bill.
రా.7.00

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, మన రాష్ట్రంలోగల ఎస్.సి., ఎస్.టి.లపై జరుగుతోన్న అస్పృశ్యత మరియు అత్యాచారాలను నివారించటానికి ఏర్పాటుచేసిన ఏకసభ్య విచారణ సంఘం సిఫారసుల ఆధారంగా డా. జస్టిస్ కె. పున్నయ్యగారి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్.సి., ఎస్.టి. కమిషన్‌ను ఏర్పాటుచేయటం జరిగింది. ఆ ప్రకారం 2003లో 9వ చట్టాన్ని రూపొందించిన దరిమిలా తేది:6, జూన్, 2003, సోషల్ వెల్ఫేర్ (పి.ఓ.ఎ.) శాఖ ఎమ్.ఎస్.నంబర్.33 అనే జి.ఓ. జారీచేయటమైనది. సదరు చట్టంలో ఈ కమిషన్ ఛైర్మన్, సభ్యులయొక్క వయోపరిమితికి సంబంధించి ఎట్టి నిబంధన చేయలేదు. కమిషన్ ఛైర్మన్, ఇతర సభ్యులు పదవీబాధ్యతలు స్వీకరించిన తేదీనుండి మూడు సంవత్సరాల కాలంపాటు నామినేట్ చేస్తూ జి.ఓ. ఇస్యూ చేయటం జరిగింది. రాష్ట్రంలో ఉన్నటువంటి చాలా దళితసంఘాలనుండి, ఉద్యోగసంఘాలనుండి ఎస్.సి., ఎస్.టి. కమిషన్ ఛైర్మన్ మరియు సభ్యులయొక్క వయోపరిమితి ఉండాలని ఎన్నో విజ్ఞప్తులు వచ్చాయి. వాటిని పరిశీలించి మేము న్యాయశాఖకు పంపాము. న్యాయశాఖవారు ఇది సమంజసమని భావించి 2003, 9వ చట్టంలోని 6వ విభాగాన్ని సవరించాలని చెప్పారు. అందుకు అనుగుణంగా ఈ సవరణను తెచ్చాము. ఇది ఎ.జి.పి.కి సంబంధించింది తప్ప మరొకటి కాదు. కనుక దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం): అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఎమండ్‌మెంట్‌ను ఒక్కసారి ఆలోచనచేయాలి. ఈ కమిషన్‌ను 2003 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం వేసిన సంగతి అందరికీ తెలిసినదే. దీని కాలపరిమితి మూడు సంవత్సరాలు. ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తి అయినది. సుమారు సంవత్సరం టైమ్ ఇంకా ఉన్నప్పటికీ ఈ ఎమండ్‌మెంట్ తీసుకురావటంలో మంత్రిగారి ఆలోచన ఏమిటో అర్థంకావటంలేదు. జస్టిస్ పున్నయ్యగారు ఈ కమిషన్‌కు అధ్యక్షులుగా ఉన్నారు. వారు ఉత్తరాంధ్రకు సంబంధించిన వ్యక్తి. ఆ మూడు జిల్లాల్లో హైకోర్ట్ న్యాయమూర్తిగా వచ్చిన ఎస్.సి.

వ్యక్తి పున్నయ్యగారు. వారు చాలా సీనియర్ నాయకులు. గతంలో వారు ప్రభుత్వానికి అనేకమైన సూచనలు ఇచ్చారు. గతంలో రెండుసార్లు శాసనసభ్యులుగా సభకు ఎన్నికయ్యారు. అటువంటి సీనియర్ వ్యక్తి సూచనలు మన ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కనుక కాలపరిమితి ఉన్నంతవరకు మీరు ఎమండ్‌మెంట్‌ను పోస్ట్‌పోన్ చేసుకోవాలి. మంత్రిగారి ఆలోచన వెనుక ఏదో ఉద్దేశ్యం ఉన్నది. పున్నయ్యగారి కుమార్తె ప్రతిభా భారతి తెలుగుదేశంపార్టీ మెంబర్ కాబట్టి ఈనాడు పున్నయ్యగారిని తొలగించాలనే ఉద్దేశ్యంతో కాలపరిమితి కోసం ఈ ఎమండ్‌మెంట్ తీసుకువస్తున్నారు. నేషనల్ లెవెల్‌లో కూడా ఒక కమిషన్ ఉంటుంది. దానికి ఏజ్ లిమిట్స్ లేవు. దానికి లేనప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న కమిషన్‌కు ఏజ్ లిమిట్ తీసుకురావటం కోసం ఈ ఎమండ్‌మెంట్ ఎందుకు తీసుకువస్తున్నారో నాకు అర్థంకావటంలేదు. వారం రోజుల క్రితం వారిని తీసుకువచ్చి శాసనసభ స్వర్ణోత్సవాల సందర్భంగా సన్మానం చేశాము. వారం రోజులు తిరగకముందే మంచి బహుమతి ఇవ్వటం కోసమున్నట్లు ఈ ఎమండ్‌మెంట్‌ను తీసుకురావటం ఎంతవరకు సమంజసం? ఈ కమిషన్ టర్మ్ ఇంకా ఒక సంవత్సరంపాటు ఉన్నది కాబట్టి వారిని కొనసాగించాలని కోరుతున్నాను. ఎంతో సీనియర్ అయిన వారి సూచనలు తీసుకోవాలని, విజ్ఞతతో ఆలోచించాలని మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను.

రా.7.10

అధ్యక్షా, నేషనల్ లెవెల్‌లో ఎస్‌టి లకు ఒక కమిషన్, ఎస్‌సి లకు ఒక కమిషన్ సెపరేటుగా ఉన్నాయి. ఆంధ్ర రాష్ట్రంలో కూడా సెపరేటుగా కమిషన్స్ ఏర్పాటు చేయాలని గతంలో ఆలోచన చేయడం జరిగింది. దాన్ని ఇప్పుడు ప్రభుత్వం ఆలోచన చేస్తుందా లేదా తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, 21.9.1999 నుంచి 2001 వరకు రెండు సంవత్సరాలలో అన్ని జిల్లాలలో తిరిగి సుమారుగా 8301 పిటిషన్స్ ను స్వీకరించి 42 సిఫారసులు చేయబడిన మొదటి వ్యాల్యూము ఇది. దయచేసి ముఖ్యమంత్రిగారు కాస్త కాన్‌సంట్రేట్ చేయాలి. (తన ముందున్న పెద్ద పెద్ద పుస్తకాలను చూపిస్తూ) ఇది మొదటి వ్యాల్యూమ్, ఇది రెండవ వ్యాల్యూమ్, ఇది మూడవ వ్యాల్యూమ్. వయోపరిమితి ఉన్న వారు ఇన్ని వ్యాల్యూమ్స్‌తో ఇన్ని సిఫారసులు చేయగలుగుతారా? Face is the index of the mind అంటారు అధ్యక్షా, యువకుడిగా, విద్యావేత్తగా మీకు ఇది బాగా తెలుసు . రెండు సంవత్సరాలలో ఇంత పెద్ద సిఫారసులు చేస్తే తిరగకుండా పోయిందెక్కడ? 42 సిఫారసులకు సంబంధించి 105 నుంచి 120 జీ.ఓ.లను ప్రభుత్వం ఇచ్చింది. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా, రెండు గ్లాసులకు వ్యతిరేకంగా, ఎస్‌సి, ఎస్‌టి అట్రోసిటీస్‌కు వ్యతిరేకంగా ఇచ్చారు. సదరు జీ.ఓ.లను సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు మాత్రం అమలు చేయడం లేదు, సిఫారసులను పట్టించుకోరు. కమిషన్ ఛైర్మన్‌కు వయో పరిమితి విధించాలని ఏ ఎస్‌సి, ఎస్‌టి సంఘాలు చెప్పాయో మంత్రిగారిని సెలవివ్వమని చెప్పండి. ఏమి చేస్తున్నావమ్మా అని అడిగితే, ఏమీ దొరకక మంది ఇళ్లు అలకడానికి పోతున్నా అన్నదట ఒకామె. ఎల్లక ఇళ్లలకడానికి పోయిందంటారు మా దగ్గర . మీరు ఇచ్చిన జీఓలు అమలు చేయరు, చేసిన సిఫారసులను ముట్టుకోరు. ఆ పెద్ద మనిషిని జిల్లా జడ్జిగా చూశాను, I was an advocate. పోలీసులను ప్రాసిక్యూషన్ సైడ్ ఒంటి కాలి మీద నిలబెట్టిన నిజాయితీపరుడాయన. పోలీసులతో ఏ ఒక్క రోజు కూడా ఆయన కుమ్మక్కు కాలేదు. రాజకీయాలకు, ఆయన కుటుంబానికి సంబంధించిన విషయాలను మాట్లాడను I don't want to press it. కాని ఆయన విషయాన్ని విషయంగానే చూసే వారు. సోషియలిస్ట్ భావాలున్న వ్యక్తి ఆయన . అటువంటి వ్యక్తికి వయోపరిమితి పెట్టారు. ఇంకా మహా అయితే 8,9 మాసాలుంది. ఇంత పెద్ద వ్యాల్యూమ్స్‌తో సిఫారసు చేసిన పెద్ద మనిషిని ఇప్పుడు తీసేసి తప్పుడు అర్థం రాకుండా మీరు ఆలోచించండి. ఏ కమిషన్‌కు లేని వయోపరిమితి దీనికి ఎందుకు పెడుతున్నారు? దాని వల్ల కలిగే ప్రయోజనమేమిటి? మీరు చేసిన దగ్గర వచ్చిన హార్డిల్స్ ఏమిటి? ఆయన వయసుకు, మీ పని కాకపోవడానికి సంబంధం ఏమిటి? ఈ సంవత్సరం అక్టోబర్, సెప్టెంబర్ నెలల్లో నల్గొండ జిల్లాలో దళితులకు వ్యతిరేకంగా 75 సంఘటనలు జరిగాయని హోంమంత్రిగారు ఒప్పుకున్నారు. వాటి దగ్గర మాత్రం ఏమీ చేత కాలేదు, ప్రభుత్వం ఏమీ పట్టించుకోదు . ముఖ్యమంత్రిగారిని మిస్‌లీడ్ చేస్తున్నారు అక్కడ బాక్సులో కూర్చున్న ఆఫీసర్లు . తొమ్మిది నెలల కోసం ఈ బిల్లు

ఎందుకు? పుట్టుస్వామి కమిషన్‌కు ఎంత వయసుందండీ? వయోపరిమితి పెట్టదలుచుకుంటే మీరు అన్ని కమిషన్లకు పెట్టండి. ఏమనుకుంటారు మిమ్మల్ని? ఆయన జిల్లాలకు వచ్చినపుడు తెలుగుదేశం ప్రభుత్వం ఉంది. ఆయన వెంట నేను ఒకటి, రెండు జిల్లాలు తిరిగాను. ఆయనకు ఏ ఒక్క గవర్నమెంటు ఆఫీసర్ కూడా సపోర్టు చేయలేదు, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు నుంచి ఎవ్వరూ రాలేదు. తానే ఎస్‌సి, ఎస్‌టిలలో చొరబడి తిరిగాడు. అది అర్థం చేసుకోకుండా తెలుగుదేశానికి సంబంధం ఉందంటే ఎలా? తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పనులు చేసింది, తర్వాత పోయింది. అదెక్కడికి అయిపోయింది, మీరొచ్చి 20 నెలలవుతోంది. దయచేసి ఈ బిల్లును పెట్టి జస్టిస్ పున్నయ్యగారిని మనం కళంకితం చేయవద్దు, రాజకీయాలు అంటగట్టవలసిన పని లేదు. ఈ విషయంలో ఆలోచించమని కోరుతున్నాను. ఎస్‌సి, ఎస్‌టి కమిషన్‌కు సంబంధించిన విషయంలో వయోపరిమితి ఉండాలని ఏ ఉద్యోగ సంఘాల వారు చెప్పారో స్పష్టంగా చెప్పాలని సోషల్ వెల్ఫేర్ మినిష్టర్‌గారిని చెప్పమనండి. కనీసం మమ్ములను కన్‌విన్స్ చేయమనండి. ముఖ్యమంత్రిగారు గమనించాలి, ఏ ఒక్క కమిషన్ కూడా ఇంత పెద్దగా వ్యాల్యూమ్స్ తయారు చేసి సిఫారసులు చేయలేదు. ఆరోజు గవర్నమెంటు వాటిని సపోర్టు చేయలేదు. దయచేసి ఒకసారి ఆలోచించండి. తొమ్మిది మాసాల కోసం అనవసరంగా ఈ బిల్లును తీసుకరాకండి. ఒక కేజీ మాంసం కోసం ఆవును కోసుకుంటామా సార్. అర్థ సేరు మాంసం కోసం ఆవును కోసుకున్నట్లు అనే సామెత మాదగ్గర ఉంది. దయచేసి అటువంటి పనులు చేయకండని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్): అధ్యక్షా, అనుసూచిత కులాలు, అనుసూచిత జన జాతుల కమిషన్ చట్టం –2003 ను సవరించడానికి గౌరవ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును మా సిపిఐ పార్టీ తరపున బలపరుస్తున్నాం . ప్రధానంగా వయోపరిమితికి సంబంధించి న సవరణకోసం ఈ బిల్లు తీసుకరావడం జరిగింది. ఈ కమిషన్ ఛైర్మన్ మరియు సభ్యులు 2003లో నియమించబడ్డారని ఇందులో తెలియజేశారు. ఈ కమిషన్‌లో 80 సంవత్సరాలు పైబడిన వారు ఉన్నందు వల్ల, వయోభారంతో తిరగలేకపోతున్నారు, హరిజన గిరిజన జాతులపై జరుగుతున్న అత్యాచారాల పట్ల వారు సరైన సమయంలో స్పందించకపోవడం, సరైన సమాచారాన్ని సేకరించకపోవడం వల్ల అన్యాయం జరుగుతోందనే ఒక మంచి ఆలోచన చేసి ఈ బిల్లును తీసుకొచ్చారు. ఈ బిల్లు ద్వారా వయో పరిమితిని 80 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాలకు తీసుకొచ్చారు. మనకందరికీ తెలుసు, అసెంబ్లీ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో స్వర్ణోత్సవాలు కూడా జరుపుకుంటున్నాం . అనేక చట్టాలు, సవరణలు తీసుకొచ్చినా వాటిని అమలు చేయడంలో, ఆచరణంలో పెట్టడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందిన పరిస్థితి మనకు కనబడుతోంది. ఈ బిల్లుకు కూడా అటువంటి పరిస్థితి రాకుండా చూడాలని కోరుతున్నాను. దళిత, గిరిజన, హరిజనులకు సంబంధించి అంటరానితనం, వెట్టిచాకిరి నిర్మూలన ఈరోజు వరకు కూడా ఆచరణలోకి రాలేదు. ఇంకా అనేక ప్రాంతాలలో మనం చూస్తున్నాం . పబ్లిక్‌లో వివస్త్రతను చేసి విచక్షణా రహితంగా వ్యవహరిస్తున్న సంఘటలను మనం టివిలు, పేపర్లలో చూస్తున్నాం . అటువంటి అమానుష సంఘటనలు జరగకుండా పకడ్బందీగా ప్రభుత్వం చట్టాలను అమలు చేయాలని కోరుతున్నాను. ఎస్‌సి, ఎస్‌టి ల సంక్షేమం కోసం , వారిని కాపాడడం కోసం ఎస్‌సి, ఎస్‌టి అట్రోసిటీస్ యాక్ట్ కూడా ఉంది. కాని అవి నిర్వీర్యమవుతున్నాయనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈ చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ బిల్లును ఆమోదిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె . లింగయ్య: అధ్యక్షా, ఈ బిల్లును టిఆర్‌ఎస్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తోంది. మారిందని అంటున్నారు గాని అసలు ఎక్కడ మారింది సార్? జస్టిస్ పున్నయ్యగారు కురువృద్ధులు, ఆయనను తీసేయాలని ఈ బిల్లు పెట్టారు వీళ్లు . ఆయన 8200 కేసులను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. ఎస్‌సి, ఎస్‌టిలకు వ్యతిరేకంగా గాని, అత్యాచారాలు గాని రోజుకు సరాసరి 300 సంఘటనలు జరుగుతున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం ఏమైనా చేస్తోందా సార్? 8200 కేసులను చెబుతూ, 42 సిఫారసులను చేస్తూ వాటిని చూడండి, అమలు చేయండని ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తే, అందులో ఒక్కటి కూడా చేయకపోతే ఎలా? ఈ హౌస్‌లో వున్న ఎస్‌సి, ఎస్‌టి మెంబర్స్, ఏ పార్టీకి చెందిన వారైనా వారిని అధికార పార్టీ కన్సిడరేషన్‌లోకి తీసుకోదు. మామాట ఎవరైనా వినే పరిస్థితి ఉందా సార్? పెద్ద మనిషి, వయోభారంతో తిరగలేరని అంటున్నారు, అసలు ప్రభుత్వ

మనసులో ఏముందో మాకైతే తెలియదు. ఆయన 8200 కేసులను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చినపుడు, ఆయన ఇక తిరగలేడని చెప్పడంలో అర్థం లేదు. ఉన్న కాలాన్ని పూర్తి చేయనీయండి. ఒక్క ఎస్‌సి, ఎస్‌టి కమిషన్‌కే పరిధులు విధిస్తున్నారా? లేక అన్ని కమిషన్లకు విధిస్తున్నారా? ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ విషయంలోనే ఎందుకు ఈ ప్రయత్నం చేస్తున్నారు? ఇది ద్రోహపూరితమైన చర్య . అధికార పార్టీలో ఉన్న సభ్యులైనా, ఏ పార్టీలో ఉన్నా ఎస్‌సి, ఎస్‌టి సభ్యులందరూ ఈ విషయంపై పునరాలోచించాలని కోరు తున్నాను. ఎందుకంటే, మన మీద ఏవిధమైన దుష్ప్రచారం చేస్తున్నారో ఆలోచించాలి, అధికార పార్టీలు మన మీద దురహంకా రాన్ని చెలాయిస్తున్నాయి. ఇటువంటి చర్యలు ఇక సాగవని మనం చాటాలి. జస్టిస్ పున్నయ్యగారు మన జాతికి అభినవ అంబే ద్కర్, వారిని తీసేయడానికి ఉద్దేశించిన ఈ బిల్లును టిఆర్‌ఎస్ పార్టీ తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం, ఒక వేళ సవరించాలను కుంటే అన్ని కమిషన్లను కూడా ఇదే విధంగా సవరించాలని మనవి చేస్తున్నాను.
రా.7.20

శ్రీ కె. రవిబాబు (శృంగవరపుకోట): అధ్యక్షా, రాష్ట్ర ఎస్ సి, ఎస్‌టికమీషన్ అధికారాలు, విధులు వీటన్నిటి గురించి ముఖ్యంగా మాట్లాడవలసిన సమయమిది. ఈ దేశంలో వున్న జనాభాలో దాదాపు 22 శాతం దళితులు, గిరిజన ప్రజానీకం వున్నారు. భారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత బి. ఆర్. అంబేద్కర్ గారు రాజ్యాంగంలోని 15, 16, 17 ఆర్టికల్స్ ప్రకారం దళితులకు, గిరిజనులకు విస్తృతమైన అధికారాలిచ్చి రాజ్యాంగంలోని ఆర్టికల్ 338 ప్రకారం నేషనల్ కమీషన్ ఫార్ ఎస్‌సి, ఎస్‌టి ని ఏర్పాటు చేసుకోవడం కోసం సంబంధిత ప్రొవిజన్‌ను కూడా పెట్టడం జరిగింది. అయితే రాష్ట్రంలో కానివ్వండి, దేశంలో కానివ్వండి అంటరానితనం, కుల వివక్షత, బహిరంగ స్థలాలలో, సామాజిక, సాముదాయిక ప్రదేశాలలో సామూహిక ప్రవేశాలు కానివ్వండి, ఇలాంటివి ఇంకా కొనసాగుతున్న సందర్భాలలో ముఖ్యంగా రాష్ట్రంలో, దేశంలో అత్యాచారాల నిరోధకానికి అనేక రకాలైన చట్టాలు తీసుకొచ్చిన పరిస్థితి మన భారత రాజ్యాంగంలో వుంది. 1959లో మనంపౌర హక్కుల పరిరక్షణ చట్టాన్ని తెచ్చుకున్నాము. ఈ చట్టాన్ని అనుసరించి ఆ సంఘానికి సంబంధించిన చైర్మన్ మ రియు సభ్యులకు వయోపరిమితి 70 సంవత్సరాలుగా విధించుకున్నాము. అలాగే దేశంలో అందరికన్నా ముందు ఆనాటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి 1976లోనే ఎస్‌సి., ఎస్‌టి లపై జరిగే అత్యాచారాల విషయంలో క్రైమ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో విచారణ జరిపించి ప్రత్యేకమైనచర్యలు తీసుకోవాలనే ఆలోచన చేయడం జరిగింది. అలాగే 1989లో ఎస్‌సి., ఎస్‌టి. అత్యాచారాల చట్టాన్ని మన రాష్ట్రంలో తీసుకువచ్చాము. అదేవిధంగా 1989 నుండి 2001 వరకు రాష్ట్రంలో దళితుల మీద గిరిజనుల మీద జరుగుతున్న అత్యాచారాలకు స్పందించి అనేక దళిత, గిరిజన సంఘాల విజ్ఞప్తుల మేరకు ఈ రాష్ట్రంలో 2001లో జస్టిస్ పున్నయ్య గారి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని వారి అమూల్యమైన సలహాల మేరకు 2003వ సంవత్సరంలో కేంద్రంలో లాగా మన రాష్ట్రంలో కూడా ఒక కమీషన్ ఫార్ ఎస్‌సి., ఎస్‌టిస్ పేరుతో అత్యాచార నిరోధక చట్టం మేరకు ఏర్పాటు చేసుకున్నాము. ఇంతకు ముందు కొంతమంది పెద్దలు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య గారి విషయాన్ని రాజకీయ దృక్పథం కోణంలో చూసి మాట్లాడడం చాలా బాధాకరం . పున్నయ్య గారంటే ఈసభలోనే కాదు, ఈ రాష్ట్రంలోని, ఈ దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన, అన్ని దళిత ప్రజాప్రతినిధులకు, అందరు ఎమ్ ఎల్ ఎ లకుపరిపూర్ణమైన అభిమానం వుంది. అందులో ఏ మాత్రం సందేహంలేదు. లేదు. పెద్దలు మాట్లాడుతూ వారు దాదాపు రాష్ట్రంలో తిరిగి ఎన్నో ఎంక్వయిరీలు చేసి ఎంతో అవగాహనతో రెండు వేల పేజీలతో వారు ఇచ్చిన నివేదికలోని అంశాలతో, ఆలోచనలను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాము. ఈ రోజున మనం ఆ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాము. అయితే వ్యక్తి వేరు. వ్యవస్థ వేరు. మన రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మరియు సభ్యులకు 65 సంవత్సరాల వయోపరిమితి విధించుకున్నాము. రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ చైర్మన్‌కు 70 సంవత్సరాల వయో పరిమితి పెట్టుకున్నాము. అలాగే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ విషయంలో కూడా వయో పరిమితి వుంది. ఆ విధంగా రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన కమీషన్లకు ప్రతి దానికి వయో పరిమితి విధించుకున్నాము. జస్టిస్ పున్నయ్య గారి విషయం రాజకీయ కోణంలో చూడడం దురదృష్టకరం. దీనికి కూడా రాజకీయ రంగు పులమడం ఒక దురదృష్టకర పరిణామం. ఎందుకంటే ఈ కమీషన్ చాలా యాక్టివ్‌గా పని చేయాలి. పున్నయ్య గారు మంచి సమర్థులన్న విషయంలో ఎటువంటి సందేహం లేదు.అలాంటి సమర్థులను గౌరవించడం సత్సాంప్రదాయం. వారిని

అగౌరవపరిచే ఉద్దేశం ప్రభుత్వానికి ఎంత మాత్రం లేదు.అయితే వ్యక్తి వేరు, వ్యవస్థ వేరు కాబట్టి ఏదైనా నిబంధనల ప్రకారమే చేయవలసివుంటుందన్నది అందరికీ తెలిసిందే.కాని పున్నయ్య గారిని పదవి నుంచి తొలగించడం కోసమే ఈ బిల్లు తెచ్చారనడం అత్యంత బాధాకరం. రాష్ట్రంలో దళితుల మీద, గిరిజనుల మీద జరిగిన అత్యాచారాలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదుల గురించి, వాటి దర్యాప్తు విషయంలో కమీషన్ పని తీరు గురించి నేను కొంత డేటా చెప్పదలచుకున్నాను. రాష్ట్రంలో 2000 నుంచి 2003 వరకు దళిత మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించి 452 ఫిర్యాదులు వస్తే వాటిలో కనీసం పది శాతం కూడా పరిష్కారం కాలేదన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను.

అలాగే 2001-2002వ సంవత్సరంలో 474 కేసులు నమోదయితే అందులో కమీషన్ పరిష్కరించింది 12 శాతం మాత్రమే. అలాగే 2002-2003వ సంవత్సరంలో 268 కేసులు నమోదయితే అందులో పరిష్కరించింది 22 శాతం మాత్రమే. అలాగే దళిత మహిళల అత్యాచారాలకు సంబంధించి గత నాలుగు సంవత్సరాల్లో నమోదయిన కేసులు 478 అయితే అందులో అతి తక్కు కేసులు మాత్రమే పరిశీలించడం జరిగింది. అలాగే మాన భంగాల కేసులకు సంబంధించి 2000 సంవత్సరం నుండి 2003 సంవత్సరం వరకు మొత్తం 193 కేసులు నమోదయితే అందులో పరిశీలించింది అతి తక్కువ.

కాబట్టి ప్రత్యేకంగా నా రిక్వెస్ట్ ఏమిటంటే ఈ కమీషన్ ఇంకా యాక్టివ్‌గా పని చేయాల్సిన అవసరముంది. ఈ కమీషన్ పట్ల ఆయా వర్గాల ప్రజలో ఏయే ఆశలు, ఏయే భావనలు వున్నాయో వాటిని సంపూర్ణంగా నెరవేర్చవలసిన అవసరముంది. అంటే వ్యవస్థను స్థిరీకరించవలసిన అవసరముంది. కాబట్టి ఈ వ్యవస్థ ఇంకా చురుకుగా, ఫాస్ట్‌గా గట్టిగా, పకడ్బందీగా పని చేయవలసిన అవసరముంది కాబట్టి అందులో భాగంగానే ఈ బిల్లును తీసుకొచ్చారని నేను అనుకుంటున్నాను. ఏదియేమైనా ఈ బిల్లు తీసుకువచ్చినందుకు నేను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ బిల్లును మనస్ఫూర్తిగా సమర్థిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్: అధ్యక్షా, ఈ బిల్లు మీద ఇప్పటి వరకు శ్రీ అయ్యన్నపాత్రుడు గారు, శ్రీ నోముల నర్సింహయ్య గారు, శ్రీ వెంకటేశ్వర్లు గారు, శ్రీ లింగయ్య గారు, శ్రీ రవి బాబు గారు మాట్లాడారు. అయ్యన్న పాత్రుడు గారు మాట్లాడుతూ వారి కుమార్తె తెలుగుదేశం పార్టీ కనుక వారిని తొలగించాలనే వుద్దేశంతో ఈ బిల్లు తీసుకొచ్చారన్నారు. అది వాస్తవం కాదు. జస్టిస్ పున్నయ్య గారంటే మా ప్రభుత్వానికి ఎనవలేని గౌరవం. నాకు అత్యంత గౌరవం. వారు నాకు తండ్రి సమానులు. ఆయన హైకోర్టు రిటైర్డ్ జడ్జ్. అంతకుముందు సభ్యులు మాట్లాడుతూ అన్నట్లు వారు కురువృద్ధులు.

గతంలోకాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు కాబట్టి మాకు వారి మీద గౌరవం లేదనే మాట వాస్తవం కాదు. వారిని తీసివేయడానికే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అది కూడా వాస్తవం కాదు. నిజంగా ఈ ప్రభుత్వానికి జస్టిస్ పున్నయ్య గారిని తీసివేయాలని వుంటే ఒక సంవత్సరంన్నర తరువాత ఇప్పుడు ఈ బిల్లు ఎందుకు తేవాలి అధ్యక్షా? మేము అధికారంలోకి వచ్చిన నెలకో, రెండు నెలలకో తీసుకురావచ్చు కదా? కాబట్టి మీరు చెప్పేది వాస్తవం కాదు. ఏదైనా కమీషన్ కాని, సంస్థ కాని వ్యక్తిని బట్టి నిర్ణయాలు జరగవు అధ్యక్షా. ఒక వ్యక్తిని బట్టి అందులో కార్యక్రమాలు చేయడం జరగదు. మిగతా కమీషన్లకు ఇలాంటివి లేదని కొంతమంది సభ్యులన్నారు. ఇంతకుముందే గౌరవ సభ్యులు రవి బాబు గారు చెప్పినట్లు ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ మరియు సభ్యులకు వయో పరిమితి వుంది. అదేవిధంగా హైకోర్టు న్యాయమూర్తులకు వయో పరిమితి వుంది. క్రింది స్థాయి కోర్టులకు చెందిన న్యాయమూర్తులకు కూడా వయో పరిమితి వుంది. మానవ హక్కుల కమీషన్‌కు వయో పరిమితి వుంది. చాలా వాటికి వయో పరిమితి వుంది. వయెవ పరిమితి ఏవో ఒకదానికో, రెండింటికో లేకపోవచ్చు కాని చాలా వాటికి వున్నది. మేము కూడా స్వతహాగా ఈ బిల్లు తీసుకురాలేదు. రాష్ట్రంలోని ఎన్నో దళిత సంఘాలు గౌరవ ముఖ్యమంత్రి గారిని, నన్ను తరచుగా కలిసి వయో పరిమితి విధించాలని చెప్పి ఎన్నో సార్లు విజ్ఞప్తులు చేసుకున్న తరువాత ప్రభుత్వం

పరిశీలించింది. అదేవిధంగా న్యాయ శాఖ పరిశీలనకు కూడా పంపించవలసిన అవసరముందని భావించి ఆ విధంగా పంపించిన తరువాత కేబినెట్‌లో కూడా చర్చించి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందనిఈ సందర్భంగా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

రా.7.30

అధ్యక్షా, ఎన్నో విజ్ఞప్తులు వచ్చిన మేరకు ప్రభుత్వం పరిశీలించింది. అదే విధంగా న్యాయ శాఖకు కూడా పరిశీలనకు పంపించవలసిన అవసరం ఉందని భావించిన మీదట, చర్చించిన మీదట ఈ కార్యక్రమం చేపట్టారు. అందుకోసం గౌరవసభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. మనం ఏ చట్టం తెచ్చినా ఒక వ్యక్తి కోసం చెయ్యము, ఒక సంస్థ కొరకు చేస్తాము. ప్రజలందరికీ మేలు చేయడానికి చేస్తాము. కాబట్టి ఈ చట్టం తీసుకురావడం జరిగిందని మనవి చేస్తున్నాను. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అట్రాసిటీస్ విషయంలో కాని అస్పృశ్యత విషయంలో గాని గౌరవనీయ జస్టిస్ పున్నయ్య గారు రికమండ్ చేసిన 42 రికమండేషన్స్ మీద మేము టైం టు టైం రెవ్యూ చేస్తున్నాము. వారి సూచనల మేరకు, వారి రికమండేషన్స్ మేరకు, ప్రభుత్వం తీసుకున్న చర్య మేరకు ఈ సంవత్సరం కాలంలో ఎక్కడా కూడా మేజర్ ఇన్సిడెంట్స్ జరగలేదు. గతంలో ఎన్నో మేజర్ ఇన్సిడెంట్స్ జరిగాయి. అనేక మంది ఎస్.సిలు ప్రాణాలు కోల్పయారు. ఉదాహరణకి కారంచేడు. నేను వాటి జోలికి వెళ్లడం లేదు. ఈ ప్రభుత్వానికి, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్.సి, ఎస్.టిల మీద ప్రేమ ఉంది. మా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి వారి మీద ఎంతో గౌరవం ఉంది, వారి మద్ధత్తుతో అధికారంలోకి వచ్చాము కాబట్టి ఈ మధ్యనే ఇంకొక నాలుగు కోట్లు ఈ రాష్ట్రంలో అత్యాచార కేసులు పరిష్కరించడం కోసం కేటాయించడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్.సి, ఎస్.టిలకు మేలు చెయ్యాలని మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కళాశాలలో చదివేటువంటి ఎస్.సి, ఎస్.టి పిల్లలకు గత ఏడెనిమిది సంవత్సరాలుగా గత ప్రభుత్వంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ పెంచకపోతే, వారికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ పెంచిన ఘనత మా ప్రభుత్వానికి ఉందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎనిమిదిన్నర లక్షల మంది ఎస్.సి, ఎస్.టి, బి.సి పిల్లలకు గత కొన్నేళ్లుగా పెంచనటువంటి స్కాలర్‌షిప్స్ ఇరవై అయిదు శాతం పెంచాలని నిర్ణయం తీసుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదని రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. అందుకోసం వేరే ఆపాదించకుండా, తప్పకుండా నిబంధన ఉండవలసిన అవసరం ఉంది. ఈ కమీషన్ బాగా పనిచెయ్యవలసిన అవసరం ఉంది. కాబట్టి దయచేసి అందరూ ఏకగ్రీవంగా ఈ బిల్లును అందరూ ఆమోదించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇక్కడే ఉన్నారు. మాట్లాడిన సభ్యులందరూ కూడా పున్నయ్య గారి పైన ఉన్న గౌరవాన్ని వ్యక్తం చేసారు. పున్నయ్య గారి కమీషన్ మేము వేసాము. తరువాత క్యాబినెట్‌లో ఆ రోజు కమీషన్ రిపోర్ట్ మీద డిస్కషన్ వచ్చింది. క్యాబినెట్ సబ్‌కమిటీకి ఆ రోజు నన్ను ఛైర్మన్‌గా వేసారు. ఇందులో ఏ పోర్షన్ డిలీట్ చెయ్యొచ్చు, ఏమి పెట్టొచ్చో స్టడీ చేయమని అన్నారు. ఆ రిపోర్ట్ అంతా నేను చూసాను. ఆ పెద్ద ఆయన ఎంటైర్ స్టేట్ అంతా తిరిగాడు. ప్రతి సంఘటనను చాలా బ్యూటిఫుల్‌గా రికార్డ్ చేసారు. అది చూసిన తరువాత, నెక్స్ట్ క్యాబినెట్‌లో ఆ రిపోర్ట్ సబ్మిట్ చేసేటప్పుడు ఒకటే చెప్పాను. ఇందులో తొలగించవలసిన అంశాలు లేవు, దీనిని యాజిటీస్‌గా ఆమోదించాలని నేను రికమండ్ చేసి, దానిని ఆమోదించాము. కమీషన్ ఛైర్మన్‌గా కాకుండా, వారు చేసిన కార్యక్రమాలను కాకుండా, వారికున్న కమిట్‌మెంట్ కాకుండా ఆ గౌరవంతో వారిని ఛైర్మన్‌గా పెట్టడం జరిగింది. ఇంతకు ముందు నరసింహయ్య గారు చెప్పారు. ఎంతో మందిని ఎన్నో కమీషన్స్‌కి ఛైర్మన్లను పెట్టాము. వర్క్ ఇంత పర్‌ఫెక్ట్‌గా, ఇంత సిస్టమ్యాటిక్‌గా, ఇంత ఎలాబరేటెడ్‌గా చేసిన కమీషన్ ఏదైనా ఉంటే దయచేసి చెప్పమనండి. ఆ విధంగా పనిచేసినటువంటి గౌరవనీయులైన వ్యక్తి అతను. పేద వర్గం నుండి, దళిత వర్గం నుండి ఆ స్థాయికి వచ్చిన వ్యక్తి చాలా తక్కువగా ఉన్నారు. గౌరవించదగిన వ్యక్తి ఆయన. వర్క్ పర్‌ఫెక్ట్‌గా చేస్తారు. మీ ఉద్దేశ్యాలు ఏమిటి, మీ ఇంటెన్షన్ ఏమిటి అని నేను వాటి జోలికి పోదలచుకోలేదు. ఆవిధంగా గౌరవప్రదమైన వ్యక్తులు చాలా తక్కువ మంది ఉన్నారు. అలాంటి ఆయన ఈనాడు, కమీషన్ హెడ్‌గా ఉన్నారు. చాలా సిన్సియర్‌గా ఆయన వర్క్ చేస్తారు. ఆయన కాలపరిమితి

ఎనిమిది, తొమ్మిది నెలల కంటే ఎక్కువ లేదు. అంత కంటే ఎక్కువ కూడా లేదు. ఆయన మీద గౌరవంతోనైనా తొమ్మిది నెలల తరువాత ఈ బిల్లును మీరు పెట్టుకోండి. ఆ యొక్క వయోపరిమితి అయిన 65 సంవత్సరాలు చాలా కమీషన్లకు పెట్టలేదు. ప్రస్తుతానికి నా దగ్గర ఇన్‌ఫర్మేషన్ కూడా లేదు. నాకు తెలిసినంతవరకు ఏజ్ లిమిట్ పెట్టలేదు. ఇది డెలిబరేట్‌గా ఆయనను తొలగించడానికి పెట్టుకున్నారు తప్ప మరొకటి కాదు. 9 నెలల తరువాత దీనిని ఏ విధంగా అమలులోకి తీసుకొస్తారో తీసుకరండి. దీనిని పెట్టడంవల్ల ఎఫెక్ట్ అయ్యే పర్సన్ గౌరవప్రదమైన వ్యక్తి , ఈ కాజ్ కోసం ఎంతో కష్టపడుతున్న వ్యక్తి, అలాంటి వ్యక్తిని తొలగించడంలో శాసనసభ చట్టం చేస్తున్నదంటే అది మంచి పద్ధతి కాదు. ఈ బిల్లును నేను టోటల్‌గా అపోజ్ చెయ్యడం లేదు. వారి పైనున్న గౌరవంతో, వారిని దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. ఈ యాక్ట్ మూలంగా పున్నయ్య గారు తొలగించబడ్డారు అనే అపవాదు మనం తెచ్చుకుకోవద్దని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఎస్.సి కమీషన్ ఒక భూత్‌బంగళా. దాంట్లో స్టాఫ్ ఎంత మంది ఉన్నారు? ఆ స్టాఫ్‌కి సంబంధించిన వివరాలు, ఈ కమీషన్ స్టార్ట్ అయ్యాకా ఎన్ని నోటీసులు వచ్చాయి? మూడవది ఎన్ని డిస్పోజ్ అయ్యాయి. ఈ మూడు అంశాలు క్లారిఫై చెయ్యాలని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ బిల్లుకి సంబంధించి చాలా మంది సభ్యులు వారికున్న గౌరవాన్ని వ్యక్తం చేసారు. మేముకూడా ఈ బిల్లును వ్యతిరేకించడం లేదు. ఎనిమిది, తొమ్మిది మాసాల కొరకు జస్టిస్ పున్నయ్య గారిని పదవి నుండి తొలగించడానికి ఆలోచన చేస్తున్నారు. ఆయన కాంగ్రెస్ సభ్యులని కూడా చెప్పారు. ఈ ఎనిమిది, తొమ్మిది నెలల కొరకు జస్టిస్ పున్నయ్య గారిని పదివిలో కొనసాగించడానికి ఆలోచన చేస్తారా?

డా.జి.విజయరామారావు: అధ్యక్షా, ప్రస్తుతం కమీషన్ ఛైర్మన్‌గా సారధ్యం వహిస్తున్నటువంటి ఛైర్మన్ గారు పున్నయ్య గారు. నిజంగా వారికి వయోభారం అయినా కాని, వారు పర్టిక్యులర్‌గా ఎస్.సి, ఎస్.టిల కోసం చాలా సుదీర్ఘమైన అధ్యయనం చేసారు. వారు అధ్యయనం చేసిన తరువాత అనేక సమస్యలకు పరిష్కార మార్గం కనుగొని ప్రభుత్వానికి సూచించారు. అలాంటిది ఈ బిల్లు ద్వారా వారిని తీసివేయడం కాకుండా.... (మైక్ కట్ చేసారు)

**(అంతరాయం)**

**రా.7.40**

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు గౌరవ జస్టిస్ పున్నయ్య గారి గురించి ఆ విధంగా మాట్లాడడం అంత గౌరవంగా లేదు. ఆయన చాలా గొప్ప వ్యక్తి. నేను కాదనడం లేదు. ఒక వ్యక్తి గురించి చేసిన చట్టం కాదు. వ్యవస్థ గురించి చేసిన చట్టం. వయో పరిమితికి సంబంధించి చేసిన చట్టం. ఇది చిన్న సవరణ. పున్నయ్య గారి కుమార్తె ప్రతిభా భారతి కాబట్టి ఇది చేస్తున్నారు అని మాట్లాడడం అంటే సబబు కాదు. గౌరవ పున్నయ్య గారి కుమార్తె ప్రతిభా భారతి అని చెప్పండి. దానికీ దీనికీ ఏమి సంబంధం ఉంది? దయచేసి మీరు ఈ చిన్న సవరణను ఆమోదించాలని కోరుతున్నాను.

ఛైర్మన్:- నౌ ది క్వశ్చన్ ---

(అంతరాయం)

శ్రీ ఇ.దయాకర రావు (వర్ధన్నపేట):- మేము ప్రొటెస్ట్ చేస్తాము.

శ్రీ నోముల నర్సింహయ్య:- నేను సబ్జెక్ట్‌లోకి పోలేదు. పున్నయ్య గారి గురించి కానీ, ప్రతిభా భారతి గారి గురించి కానీ రెండవ సారి అడిగినప్పుడు నేను ప్రస్తావించలేదు. నేను అడిగింది - మీరు ఇచ్చిన స్టాఫ్ ఎంత? వచ్చిన కంప్లయింట్స్ ఎన్ని? ఎన్ని డిస్పోజ్ చేశారు? డిస్పోజ్ చేసిన వాటి మీద సర్కారు తీసుకున్న చర్యలు ఏమిటి చెప్పమంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, నిజంగా ఈ రోజు ఎస్.సి. కమిషన్‌కు సంబంధించి ఏజ్ పెంచే విషయంలో అభ్యంతరం లేదు. కానీ సభలో వస్తున్న విషయాలకు ప్రభుత్వం ఇచ్చిన క్లారిఫికేషన్స్ సంతృప్తికరంగా లేవు. కమిషన్‌కు సంబంధించి ఆదరాబాదరా బిల్లు ప్రవేశ పెట్టవలసిన అవసరం లేదు. మీరు కమిషన్‌కు సంబంధించి అధికారాలు పూర్తిగా ఇచ్చారా? ఈ రోజు అధికారులు ఇచ్చిన రికమెండేషన్స్ ఇంప్లిమెంట్ చేస్తున్నారా? ఇంప్లిమెంట్ చేయని అధికారులపైన ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? దళితుల సమస్యలకు సంబంధించి ఎలాంటి పరిష్కారం చెప్పకుండా ఏజ్‌కు సంబంధించి బిల్ ప్రవేశ పెట్టడం ఎంతవరకు సమంజసం? దళితులకు మేలు ఏమి జరుగుతుంది? ఈ 9 మాసాలైనా కంటిన్యూ చేస్తారా?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- వ్యక్తి ప్రధానం కాదు. వ్యవస్థ ప్రధానం. దాని గురించి చట్టం తీసుకువస్తున్నాము. కేసుల విషయం గురించి అడిగారు. మీరు వేరే రూపంలో రండి. నేను డీటెయిల్డ్‌గా జవాబు చెబుతాను. ఇది చిన్న సవరణ కాబట్టి గౌరవ సభ్యులందరినీ ఆమోదించాలని కోరుతున్నాను.

CHAIRMAN : Now, the question is :

" That the Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes (Amendment) Bill, 2005 be taken into Consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CHAIRMAN : Now, I will put the clauses to vote. There are no amendments to Clauses-2, 1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

" Clauses-2,1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses-2,1, Enacting Formula and Long Title were added to the Bill.

CHAIRMAN : Now, i will request the Minister to move the Bill for Passing.

SRI D.S. REDYA NAIK : Sir, with your permission, I beg to move :

" That Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes (Amendment) Bill, 2005, be Passed."

CHAIRMAN : Motion moved. Now, the question is :

" That Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes (Amendment) Bill, 2005, be Passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

శ్రీ ఇ. దయాకర రావు:- మేము ప్రొటెస్ట్ చేస్తాము.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:- ప్రొటెస్ట్ కూడా చేయనివ్వరా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- బిల్ పాస్ చేసుకున్న తరువాత ఇప్పుడు ప్రొటెస్ట్ చేయమంటే ఎట్లా? మేము ప్రొటెస్ట్ చేయడానికి కూడా లేదా?

## 2005, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (రెండవ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది )

SRI KONERU RANGA RAO : Sir, with your permission, I beg to move :

" The Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 2005, be taken into Consideration."

CHAIRMAN : Motion moved.

## అనధికార తీర్మానము

## 1. 2005, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (రెండవ సవరణ) ఆర్డినెన్స్ (ఆర్డినెన్స్ నెం.26/2005)ను నిరాకరిస్తూ

Now, I will request Sri MA Gafoor to move the Statutory Resolution.

ఎమ్.ఏ. గఫూర్ (కర్నూలు):- మా రిజల్యూషన్ పెట్టిన తరువాత రిజల్యూషన్ మీద డిస్కషన్ అయిన తరువాత ఇది నెగిటివ్ అయితే అప్పుడు బిల్ చేయమనండి. ఇది ఒకవైపు హౌస్ డిసెంబరు 3 న మీట్ అవుతోంది. ఇప్పుడు మేము ఎందుకు వ్యతిరేకిస్తున్నామంటే ---

ఛైర్మన్:- గఫూర్ గారు ఒక్క నిముషం. The Bill has already been moved. Now, you can move the Statutory Resolution.

SRI MA GAFOOR : Sir, with your permission, I beg to move :

" That this House disapproves the Andhra Pradesh Municipalities (Second Amendment) Ordinance, 2005 (AP Ordinance No. 26 of 2005) promulgated by the Governor on 24th November, 2005."

## ప్రభుత్వ బిల్లు

## 6. 2005, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (రెండవ సవరణ) బిల్లు (2005/ఎల్.ఎ.బిల్లు నెం.44) (ఆమోదించబడినది )

CHAIRMAN : Statutory Resolution moved. Now, discussion on the bill.

ఎమ్.ఏ. గఫూర్:-డిసెంబరు 3 న ఈ సభ సమావేశం అవుతుందని సభ్యులందరికీ తెలియజేయడం జరిగింది. సభ సమావేశం అవుతున్నప్పుడు నవంబరు 24 న ఆర్డినెన్స్ వచ్చింది. ఆర్డినెన్స్‌ల రాజ్యం అయితే ఇది ఎట్లా న్యాయం జరుగుతుంది? సభ లేదా? సమావేశం జరగడం లేదా? సభ లేదు కాబట్టి మేము ఇచ్చాము అంటే అర్థం ఉంది. 3 వ తేదీ సమావేశం జరుగుతుంది అని మాకు నోటీసులు కూడా ఇచ్చారు. 24 నవంబరు ఆర్డినెన్స్ జారీ చేయడం అంటే ఇంతకన్నా రాజ్యాంగ స్ఫూర్తి, ప్రజాస్వామ్య స్ఫూర్తి కి కానీ వ్యతిరేకం ఏమి లేదు. రెండవది – ఈ పెట్టిన బిల్లు 62 ఎ, 62 బి అన్న సెక్షన్ మునిసిపాలిటీ యాక్ట్ లోయాడ్ చేశారు. దీనిలో ఎన్ని సంవత్సరాలు అధికారంలో ఉండాలి అన్న పరిమితి లేదు. ఎంతవరకు అంటే పార్లమెంట్‌లో చట్టం సవరించేంతవరకు, లేదా పార్లమెంట్ తీర్మానం చేసేంతవరకు. అంటే పార్లమెంట్ ఎప్పుడు తీర్మానం చేస్తుందో అన్నది మన పరిధిలో లేదు. అంటే షెడ్యూల్ ఏరియాస్‌లో ఉండే మునిసిపాలిటీస్ ఏవైతే షెడ్యూల్ ట్రైబ్ ఏరియాస్ ఉన్నాయో వాటిలో చాలా షెడ్యూల్ ఏరియాలలో ఉన్న మునిసిపాలిటీలకు ఎప్పుడు ఎలక్షన్స్ జరుగుతాయి అన్నది భగవంతుడికి తప్ప మానవ మాత్రుడికి తెలియదు. ఈ రకమైన చట్టం మా ముందుకు తీసుకు వచ్చి సభ సమావేశం కాబోయే ముందు ఆర్డినెన్స్ తీసుకు వచ్చి ఆర్డినెన్స్ ద్వారా రాజ్యాంగ విరుద్ధమైన చట్టం ప్రవేశ పెట్టాలని చూస్తున్నారు. ఈ చట్టం ప్రవేశ పెట్టడం అన్యాయం. ప్రజాస్వామ్య విరుద్ధం. రాజ్యాంగానికి వ్యతిరేకం. ఈ రకంగా ప్రజాస్వామ్య దేశంలో ఎన్ని సంవత్సరాలకు ఎన్నికలు వస్తాయో తెలియని పద్ధతిలో బిల్లు పాస్ చేయడం చాలా అన్యాయం. ఈ బిల్లు అంగీకరించము అని సభ ముందు మేము తీర్మానం ప్రవేశ పెడుతున్నాము.

శ్రీ కోనేరు రంగారావు:- అధ్యక్షా, ఈ బిల్లు చాలా చిన్న బిల్లు. చాలా స్వల్పమైన ఎమెండ్‌మెంట్. గఫూర్ గారికి తెలియకపోవచ్చు కానీ నోముల నర్సింహయ్య గారికి, చాడా వెంకటరెడ్డి గారికి అదే విధంగా సంతకాలు పెట్టిన వీరభద్రయ్య గారికి వెంకట నర్సయ్య గారికి తెలుసు. ఈ షెడ్యూల్ ఏరియాలకు చాలా సమీపంలో ఉన్న జిల్లాకు సంబంధించిన వారు. ఈ చిన్న బిల్లుకు ఎమెండ్‌మెంట్ తీసుకురావడం చేయకపోతే షెడ్యూల్ ఏరియాలో 10 సంవత్సరాలకు మించి అక్కడ స్పెషల్ ఆఫీసర్ ఉండడానికి లేదు. మునిసిపాలిటీలలో ఎక్కడా ఎన్నికలు జరగడానికి కూడా అధికారం లేదు. చిన్న ప్రాంతానికి షెడ్యూల్ ఏరియాకి సంబంధించి ఉన్నటువంటి ఇబ్బందులను తొలగించడానికి మాత్రమే. ఈ బిల్లు ఎక్కడా రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం కానీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమైన బిల్లు మాత్రం కాదు. అందుచేత చాలా అనుభవం కలిగిన పెద్దలు ఉన్నారు. రాజేశ్వర రావు గారు వారి అభిప్రాయం చెప్పారు. వారికి కూడా మా అభిప్రాయాలు చెప్పాము. అందుకని తాత్కాలికంగా ఏర్పడిన ప్రతిష్ఠంబనను తొలగించడానికి, రాజ్యాంగ సవరణ తీసుకువచ్చేంత వరకు మనం ఈ మునిసిపాలిటీలను పరిపాలించే దానికి కొన్ని కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాటు చేసుకున్నటువంటి ఎమెండ్‌మెంట్ తప్ప ఇది ఎవరి హక్కులను హరించేది కాదు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమైనది కాదు. ఈ బిల్లు ఇతర చోట్ల విస్తరింపచేసేది కాదని చెప్పి నేను తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మీరు ఆలోచన చేయండి. రాజ్యాంగ సవరణ జరగాలి. అది మనం చేసేది కాదు. కానీ అది మనం ఇక్కడ చేయడానికి అవకాశం

ఉన్నదా? ఎందుకు పెట్టాలి అనడానికి అవకాశం లేదు. అందుచేత రాజ్యాంగ సవరణ జరిగేవరకు తాత్కాలికంగా ఈ షెడ్యూల్ ఏరియాలను కాపాడడానికి పెట్టాము.

రా.7.50

అధ్యక్షా, దీని మీద చర్చ కూడా అవసరం లేదు. గౌరవసభ్యులు దీనిని ఆమోదించినట్లయితే ప్రస్తుతం ఉన్నటువంటి ప్రతిష్టంబన, పరిపాలనా ఇబ్బందులు తొలగిపోతాయని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్: అధ్యక్షా, ఒక మున్సపల్ ఏరియాలో పది సంవత్సరాల వరకు కమీషనర్ స్పెషల్ ఆఫీసర్‌గా ఉండడానికి ప్రస్తుతం ఉన్న చట్టంలో అవకాశం ఉంది. పది సంవత్సరాల తరువాత కూడా మీరు ఎన్నికలు జరపదలచుకోలేదు. జరపడానికి వీలు లేదు అంటున్నారు. లీగల్ కాంప్లికేషన్స్‌ని ఓవర్‌కమ్ చేయడానికి రాజ్యాంగసవరణ అవసరం లేదు. రాజ్యాంగసవరణ ఆల్‌రెడీ జరిగింది. రాజ్యాంగసవరణలో 243జెడ్.సికి తీర్మానం పార్లమెంట్‌లో చేయించాలి, ఎందుకు చేయించలేకపోతున్నారు? ఎన్నికలు లేకుండా, ఒక అధికారి పది సంవత్సరాల తరువాత కూడా రాజ్యాన్ని పరిపాలిస్తామంటే ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉందా, రాజ్యాంగ స్ఫూర్తి ఉందా అని అడుగుతున్నాను. ప్రజాస్వామ్య దేశం లో మనం ఉన్నాము. ఎన్నికలు 5 సంవత్సరాలకు ఒకసారి జరగాలి. పార్లమెంట్ తీర్మానం ఎప్పుడైతే చేయరో అంతవరకు నో ఎలక్షన్స్ అంటున్నారు. ఈ బిల్లులో మీ హర్డిల్స్ ఓవర్‌కమ్ కావాలంటే ఒకటే మార్గం. యూపిఎ గవర్నమెంట్ ఉంది. పార్లమెంట్‌కి వెళ్లి అక్కడ తీర్మానం చేయించుకోవాలి. అది చేయకుండా ఇక్కడ మాకు మెజారిటీ ఉంది కాబట్టి ట్రైబల్ ఏరియాస్‌లో ఎలక్షన్స్ పెట్టం అంటే ఎట్లా? ఇది కరెక్ట్ కాదు. పార్లమెంట్‌కి వెళ్లి రెండు సంవత్సరాలు పర్మిషన్ తీసుకోవాలి. ఈ బిల్లు మూవ్ చేయడం అన్యాయం.

శ్రీ కె. కళావెంకట్రావు (ఉనుకూరు): అధ్యక్షా, వాళ్లు స్టాట్యుటరీ రిజల్యూషన్ మూవ్ చేసిన తరువాత దాని మీద చర్చిస్తున్నారా లేక రెండూ కంబైండ్ చేసారో చెప్పవలసిన అవసరం ఉంది.

ఛైర్మన్: కంబైండ్ చేసారు.

శ్రీ కె. కళావెంకట్రావు: అందువల్ల అది పూర్తి అవనివ్వండి. దాని తరువాత మేము మాట్లాడుతాము.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, 74 అమెండ్‌మెంట్ జరిగింది. కాని ఆ అమెండ్‌మెంట్ ప్రకారమే ఎన్నికలు జరపడానికి షెడ్యూల్డ్ ఏరియాలలో అవకాశం లేదు. ఆ షెడ్యూల్డ్ ఏరియాలలో ఎన్నికలు జరపడం కాని మళ్లీ స్పెషల్ ఆఫీసర్ నియామకంలో కేంద్రప్రభుత్వంలో తప్పకుండా పార్లమెంట్‌లో అమెండ్‌మెంట్ జరగాలి. జరగాలని వారు కూడా ఒప్పుకుంటున్నారు, జరిగేంతవరకు కూడా మనం ఈ పరిపాలన కొనసాగించడానికి ఆలోచన చెయ్యాలి. అందుచేత తాత్కాలికంగా మేము 62(a) కి 62(b) అని ఒక చిన్న క్లాజ్ పెట్టి, ఇప్పుడున్న ఇబ్బందులను తొలగించడానికి, అధిగమించడానికి ఈ అమెండ్‌మెంట్ పెట్టాము. దీని మీద ఎవరూ ఏ విధమైన ఆలోచన చేయవలసిన అవసరం లేదు. పాల్వంచ, మంత్రిబంద ఇటువంటి మున్సిపాలిటీస్‌కి పది సంవత్సరాలు అయిపోతుంది. ఈ రెండు మున్సిపాలిటీస్‌కి టైం అయిపోతుంది. అందుచేత, ఆ మున్సిపాలిటీల పరిస్థితి ఏమిటని మనం ఆలోచించాలి. తాత్కాలికంగా చిన్న అమెండ్‌మెంట్ తేవాలి. ఎన్నికలు జరపక, స్పెషల్ ఆఫీసర్ లేక దానిని రద్దు చేసే అవకాశం లేకపోతే ఎట్లా? పనులు జరగాలి కదా. ప్రజల యొక్క సమస్యలు పరిష్కారం కావాలి కనుక వారిని నియమించడానికి మాత్రమే ఈ అమెండ్‌మెంట్ చేస్తున్నాము. గఫూర్ గారు దాని మీద సుదీర్ఘమైన ఆలోచన చెయ్యవలసిన అవసరం లేదు. ఈ చిన్న అమెండ్‌మెంట్‌ని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాము. తప్పకుండా రాజ్యాంగ సవరణ చేయడానికి మేముకూడా ప్రయత్నం చేస్తాము. ఉన్నటువంటి ఇబ్బందులను తొలగించడానికి మెదలకుండా కూర్చోము. ఈ విషయం పైన ఇబ్బందులు

ఉన్నాయని ఇప్పటికే కేంద్రప్రభుత్వానికి మేము లేఖలు రాసాము. తప్పకుండా రాజ్యాంగ సవరణ చేయవలసిన అవసరం ఉంది. అందుచేత, గౌరవసభ్యులందరూ కూడా ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను. దీనిని ఏ విధంగా కూడా ప్రభుత్వప్రయోజనాలకు ఉపయోగించము, ఇతరులను ఇబ్బంది పెట్టము, ఇతర ప్రాంతాలకు దీనిని విస్తరింపచేయము. కేవలం ఈ ప్రాంతాన్ని మాత్రమే రక్షించడానికి తాత్కాలింగా ప్రజలకు కావాలసిన సౌకర్యాలు కల్పించడానికి ఇది చేస్తున్నాము. మన గఫూర్ గారికి తెలియదు. వెంకటరెడ్డి గారు దీని మీద సంతకం పెట్టలేదు. అన్నీ తెలిసినటువంటి వారు. షెడ్యూల్డ్ ఏరియాస్‌కు దగ్గర ఉన్నటువంటి వారు, ఆ ఇబ్బందులు తెలిసిన వారు కాబట్టి ఈ డిస్‌ప్రపోర్షనేట్ రిజల్యూషన్‌ని ఉపసంహరించుకోవాలని కోరుతూ నాకు ఈ బిల్లును మూవ్ చెయ్యడానికి పర్మిషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. కళావెంకట్రావు: అధ్యక్షా, ఈ షెడ్యూల్డ్ ఏరియాస్‌లో ఉన్నటువంటి మున్సిపాలిటీస్‌కి వచ్చేసరికి లీగల్ హర్డిల్స్ చెబుతున్నారు. 1987లో 74 అమెండ్‌మెంట్ రాజీవ్ గాంధి గారు తీసుకొచ్చారు. అమెండ్‌మెంట్ తీసుకొచ్చిన తరువాత పంచాయతీరాజ్‌లో ఉండేటువంటి మండలాలకి, పంచాయితీలకు ఎన్నికలు జరిగాయి. మండలాలలో కూడా షెడ్యూల్డ్ ఏరియాలు ఉన్నాయా లేవా? according to 74 amendment ద్వారా అక్కడ వాళ్లు ఫంక్షన్ చెయడానికి ఒప్పుకునేటప్పుడు ఇక్కడకి వచ్చేసరికి హర్డిల్ ఏమిటి? ఒకవేళ హర్డిల్ ఉందనుకోండి, అప్పుడు కూడా రెండేళ్లు మండల ఎన్నికలు అయిన తరువాత zptc లో కాని షెడ్యూల్డ్ ఏరియాస్‌లో కాని యం.పి.టిసిలు కాని ప్రమాజస్వీకారం చెయ్యకుండా ఉండిపోయారు. రెండేళ్ల తరువాత గవర్నమెంట్ అఫ్ ఇండియా నుండి క్లారిఫికేషన్ వచ్చిన తరువాత వాళ్లు ప్రమాజస్వీకారం చేసారు. టెన్ ఇయర్స్ అయ్యింద ంటున్నారు. ఎమెండ్‌మెంట్ వచ్చి 18 ఇయర్స్ అయ్యింది. ఇంకా టెన్ ఇయర్స్ అంటే ముప్పై, నలభై ఏళ్లు అవుతుంది. అన్‌లిమిటెడ్‌గా పెడుతున్నారు. 74 అమెండ్‌మెంట్ వచ్చినతరువాత ఇది రెక్టిఫై చేసారు. ఎక్స్‌టెండ్ చేసే యాక్ట్ ఏదైతే ఉందో 65 యాక్ట్ అది నల్ అండ్ వాయిడ్. According to that act, స్టేట్ గవర్నమెంట్‌లో నల్ అండ్ వాయిడ్ అయిపోయింది. అక్కడ పంచాయతీరాజ్‌లో అట్లా ఉండి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కి వచ్చేసరికి ఎందుకు రాలేకపోతుంది? దీనికి ఉన్నటువంటి ప్రత్యేక హర్డిల్ ఏమిటి? గవర్నమెంట్ ఏమి చెబుతుంది?

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, Amendement of Section (3) Act 6 of 1965 దాని ప్రకారం ఈ బిల్లులో గ్రామాలను విలీనం చేసేటువంటి అవకాశం పెట్టుకున్నారు. ఈ మధ్యన అనేక గ్రామాలు మున్సిపాలిటీలలో కలుపుతున్నప్పుడు, ఎన్నికైనటువంటి గ్రామ పంచాయితీల అభిప్రాయం కాని అక్కడున్నటువంటి ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా ప్రభుత్వం ఏకపక్షాన వీలీనం చేస్తూ మరిన్ని అధికారాలు వచ్చే విధంగా ప్రభుత్వం చట్టాన్ని రూపొందించడం జరుగుతుంది.
రా.8.00

కాబట్టి గ్రామాల్ని మున్సిపాల్టీల్లో విలీనం చేసే ప్రక్రియ రాజకీయ దుర్బుద్ధితో కాకుండా, 73,74వ రాజ్యాంగ సవరణల ప్రకారం ప్రజలు తాము మున్సిపాల్టీల్లో ఉండాలా, గ్రామాల్లో ఉండాలా అని నిర్ణయించుకునే అధికారం ప్రజలకు ఉంది.......

(అంతరాయం )

రెండు అమెండ్‌మెంట్లూ ఇందులో ఉన్నాయి. మున్సిపాల్టీల్లో గ్రామాల్ని విలీనం చేయడం కాని, తొలగించే అధికారాల్ని కాని ఈ చట్టంలో పెట్టారు కాబట్టి మున్సిపాల్టీల మరియు గ్రామాల్లో ఉండే ప్రజల అభిప్రాయాల్ని తీసుకోకుండా ఏకపక్షాన నిర్ణయం తీసుకోకూడదు. చట్టం చేసే ముందు ఆ విషయం కూడా ఇందులో పొందుపరచవలసిన అవసరం ఉంది.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు వివరణ ఇచ్చారు. అయితే సమస్య ఏమిటంటే, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా మున్సిపాల్టీలకు 18 అంశాలను ధారాదత్తం చేయవలసి ఉంది. ట్రైబల్ ఏరియాలకు సంబంధించి ఎన్నికలు జరపడానికే వీల్లేని పరిస్థితి ప్రస్తుతం ఉంది. అక్కడ స్పెషల్ ఆఫీసర్ల పదవీ కాలాన్ని పొడిగిస్తూ పోతున్నారు. ఇప్పుడే పాల్వంచ వంటి

మున్సిపాల్టీకి పది సంవత్సరాలు కూడా అయిపోయిందని చెపుతున్నారు. ఇంకా పెంచుకోవడానికే ఈ బిల్లు రూపకల్పన చేయబడింది. మేము దానిని ఏమీ కాదనడం లేదు. అయితే ఇట్లా ఎంత కాలం పొడిగించుకుంటూ పోతారు? పార్లమెంటులో అమెండ్‌మెంట్ తీసుకుని వచ్చే విషయంలో గతంలో నిర్లక్ష్యం చేయబడింది. కాబట్టి ఆ బిల్లును తీసుకుని రావడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలని చెప్పి, దానికి సిపిఐ పార్టీ సంపూర్ణ మద్ధతు ఇస్తుందని చెపుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, వెంకటరెడ్డిగారు చెప్పిన దానికి సెంట్రల్ గవర్నమెంట్ 40/96 అనే అమెండ్‌మెంట్ తీసుకుని వచ్చింది. అందుచేత షెడ్యూల్డు ఏరియాల్లోని పంచాయితీలకు ఎన్నికలు జరపడానికి అవకాశం ఉంది. కాని మున్సిపాల్టీల చట్టంలో ఆ అవకాశం లేదు. మీరు ఎందుకు ఇంత కాలం ఊరుకున్నారని వెంకటరెడ్డిగారు అడిగారు. మేము వచ్చి సంవత్సరన్నర అయింది. కాని ఈ సమస్య పది సంవత్సరాల నుండి ఉంది. ఇక్కడ ఈ ఇబ్బంది తొలగించడానికి గాను మా ముఖ్యమంత్రిగారు సెంట్రల్ గవర్నమెంట్‌కు రెండు, మూడుసార్లు లెటర్లు కూడా వ్రాశారు. చేయవలసింది వారే, మేము కాదు. గౌ.సభ్యులు కిషన్‌రెడ్డిగారు అన్నింటికి అడ్డగోలుగా మాట్లాడుతుంటారు. అది తప్పో కాదో నాకు తెలియదు. ఈ బిల్లు తీసుకుని రావడంలో ఎటువంటి దురుద్దేశ్యం లేదు. రాజకీయ ప్రయోజనం లేదు. కాని ఉన్న ఇబ్బందుల్ని తొలగించడానికి, మనమందరం ఆశించే పరిస్థితులు కల్గడానికి ఈ అమెండ్‌మెంటు తీసుకుని వచ్చాము తప్ప ఇంకొకటి కాదు......

(శ్రీ జి. కిషన్‌రెడ్డి నుండి అంతరాయం )

ఆ పదం (అడ్డగోలు) నెగిటివ్‌గా ఉంటే క్షమించండి. దానిని ఉపసంహరించుకుంటున్నాను. అయితే వారు ప్రతిదానికి నెగిటివ్‌గా మాట్లాడటం బాగుండలేదు.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు : అధ్యక్షా, ఒక విషయాన్ని మన సభ దృష్టికి తేకుండా ఉండలేను. కాబట్టి ఈ బిల్లుయొక్క సదుద్దేశ్యాన్ని శంకించడం కానే కాదు. దీనికి రాజకీయ ఉద్దేశ్యం గాని, మరో ఉద్దేశ్యాన్ని కాని ఆపాదించడం లేనే లేదు. తప్పకుండా ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఏదో ఒక విధంగా గందరగోళం నుండి బయటపడి, ఆ పరిపాలన కొనసాగించాలి కదా అనేటటువంటి చింతనతో, ఆలోచనతో మంత్రిగారు బిల్లును ప్రవేశపెట్టారు. నేను దాన్ని బలపరుస్తున్నాను, వ్యతిరేకిని కాదు. కాని ఈ సభ యొక్క దృష్టికి ఒక విషయాన్ని తేకుండా ఉంటే నేను నా బాధ్యతల్ని నిర్వర్తించిన వాడిని కాదు. అధ్యక్షా, ఇప్పుడే చూశారు. రాజ్యాంగం యొక్క 9 ఏ విభాగాన్ని మనకు వర్తింపచేయడం జరగలేదు. జరగలేదు కాబట్టి, మనకు గత్యంతరం లేదు. మీరు ఎన్నో లెటర్లు వ్రాసి ఉంటారు, మళ్లీ కోరండి. కాని అది జరగనంతవరకు మనం సాఫీగా ఎన్నికలు జరిపించుకునే ఆస్కారం లేదు. మీకు ఒక ఇబ్బంది ఉంది. ఆ ఇబ్బందికి మీరు పరిష్కారం చేస్తున్నారు. ఏమిటి? మన 1965 మున్సిపాల్టీల చట్టం యొక్క సెక్షన్ 17ను ఉపయోగిస్తున్నారు. దాని ప్రకారం 5 సంవత్సరాలలోపు ఎన్నికలు జరగడాకి వీలు లేకపోతే, ఎక్స్‌టెన్షన్ చేయవలసి వస్తే, ఆరేళ్లు, తరువాత పదేళ్ల వరకు మనం స్పెషల్ ఆఫీసర్లను పెట్టుకునే అధికారం మనకు ఇది వరకు ఉన్న చట్టం ద్వారా ఉంది. ఆ ఆయుధాన్ని ఉపయోగించుకుని ఈ రాజ్యాంగబద్ధంగా వచ్చినటువంటి ఇబ్బందిని తొలగించడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారు. నేను ఒకవేళ వాదిస్తే, అసలు ఆ 1965 చట్టం యొక్క సెక్షన్ కూడా 74వ రాజ్యాంగ సవరణ తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ, ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక పురపాలక సంఘానికి 5 సంవత్సరాలు మించిన కాలానికి స్పెషల్ ఆఫీసరును పెట్టి, పొడిగించే వీలే లేదు. ఉన్న వీలు–రెండు, మూడు మాసాలు ప్రత్యేక పరిస్థితుల్లో పొడిగించుకునే వీలుంది. ఇప్పటికే కొన్ని సంవత్సరాలైంది. మరి అదే ఆయుధాన్ని ఉపయోగిస్తున్నారు. మొండిబారిన ఆయుధం అది. 1965 మున్సిపాల్టీల చట్టం ఇప్పుడు Null and Void under the Constitutional Amendment of 1975. అదీ నా పాయింటాఫ్ ఆర్డర్. కాబట్టి మీరు ఏ జబ్బును అయితే ఏ ఆయుధంతో ఆపరేషన్ చేస్తున్నారో, ఆ ఆయుధమే తుప్పు, డొల్ల. ఆ ఆయుధం లేదు. 74వ అమెండ్‌మెంట్ తరువాత మీకు అధికారం లేదు. మరి గతి ఏమిటి? గతి లేదు, మీరు చేసిన దానిని ఒప్పుకుని ముందుకు పోవాలి. కాని అది Constitutional anomaly. మీరు సెంట్రల్‌గవర్నమెంట్‌కు, Law డిపార్టుమెంటుకు వ్రాసిన తరువాత, పార్లమెంటు,

సెంట్రల్ గవర్నమెంట్ రీయాక్ట్ అయి దీనిని 9 ఏ కు ఎక్స్‌టెండ్ చేయాలి. ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎక్స్‌టెండ్ చేసే అవకాశం ఇవ్వాలి. అప్పుడే మనం ఇబ్బంది లేకుండా ముందుకు వెళ్లగల్గుతాము. వారు చేయరు. మీరు మాత్రం ఆ ఆయుధాన్నే ఉపయోగిస్తున్నారు. 74వ రాజ్యాంగ సవరణ తరువాత కూడా ఆ ఆయుధాన్ని ఉపయోగిస్తున్నారు. మేము వద్దని చెప్పితే మంత్రిగారు కోప్పడుతారని మీరన్నట్లుగానే కానివ్వమని అంటున్నాము. వ్యక్తిగతంగా మీ పట్ల మాకు గౌరవం ఉంది. మీ ఉద్దేశ్యం మంచిదే. కాని ఇబ్బంది వచ్చింది. రాజ్యాంగబద్ధమైన Constitutional anomaly. Conflict of Laws. దానిని నుండి ఎట్లా బయటపడాలి? మీరు చెప్పగల్గుతారా? లేకపోతే అందరం కలిసి తప్పు చేద్దామని అనుకొని తప్పు చేద్దామా? కనుక ఈ ఇబ్బందిని సభ దృష్టికి తేవాలని చెప్పి తీసుకుని వస్తూ, మంత్రిగారిని బలపరుస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, మన రాజేశ్వరరావుగారి యొక్క అభిప్రాయాల్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా రాజ్యాంగ సవరణ చేయించడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. అందుచే ఈ బిల్లును అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

CHAIRMAN : Now, I will put the Statutory Resolution to vote.
The question is :

" That this House disproves the Andhra Pradesh Municipalities (Second Amendment ) Ordinance, 2005 (AP Ordinance No.26 of 2005) promulgated by the Governor on 24th November, 2005."

(Pause)

The motion was negatived and the Statutory Resolution was lost.

CHAIRMAN : Now, the question is :

" That the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 2005, be taken into Consideration."

(Pause)

The motion was adopted and the bill was Considered.

CHAIRMAN : Now, I will put the Clauses to vote. There are no amendments to Clauses-2, 3, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

" Clauses-2,3, Clause-1, Enacting Formula and Long Title and they are before the House do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and Clauses-2,3, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

CHAIRMAN : Now, I will request the Minister to move the bill for passing.

SRI KONERU RANGA RAO : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 2005, be Passed."

` CHAIRMAN : Now, the question is :

" That the Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 2005, be Passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

CHAIRMAN : Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

( The House then adjourned at 8-07 PM to meet again at 8-30 AM on Wednesday, the 14th of December, 2005)